అనుదినం... జనస్వరం
నవతెలంగాణ
www.navatelangana.com
ఆదివారం 14-4-2024
సమగ్ర తెలుగు దినపత్రిక
సంపుటి : 10 సంచిక : 104
Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar
14 పేజీలు + వెబ్‌లో (సోపతి) వెల : 8.00

మేఘా లంచాలు



- ఎంఇఐఎల్‌పై సీబీఐ ఎఫ్‌ఐఆర్ నమోదు
- 10 మంది అధికార్లపై కూడా..
- రూ.78 లక్షల ముడుపులు..!
- రూ.315 కోట్ల అవినీతి..
- బీజేపీ ఎలక్టోరల్ బాండ్ల కొనుగోలులో టాప్2 కంపెనీ

6లో..

కంటైనర్ షిప్ ఇరాన్ స్వాధీనం



- హర్మజ్ జలసంధి సమీపంలో ఐఆర్‌జీసీ బలగాల చర్య
- నౌకలో 17మంది భారతీయులు సహా 25మంది
- అంతర్జాతీయ చట్టాలను ఉల్లంఘించిందన్న ఇజ్రాయిల్
- అండగా వుంటామన్న బైడెన్

6లో..

ఏం చేద్దాం!

రాష్ట్రంపై కాంగ్రెస్ అధిష్టానం స్పెషల్ ఫోకస్

- ఎన్నికలు, రాజకీయ పరిస్థితులపై ఆరా
- నేడు కీలక భేటీ
- హాజరుకానున్న సీఎం, మంత్రులు, ఇన్‌చార్జీలు, ముఖ్యనేతలు
- దిశా నిర్దేశం చేయనున్న కేసీ వేణుగోపాల్
- ఆ రెండు సీట్లపై స్పష్టత వచ్చేనా?



నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

కాంగ్రెస్ అధిష్టానం రాష్ట్రంపై స్పెషల్ ఫోకస్ పెట్టింది. పార్లమెంటు ఎన్నికల్లో సానుకూల వాతావరణం ఉండటమే అందుకు కారణం. ఎప్పటికప్పుడు తెలంగాణపై ఓ కన్నేసి ఉంచుతున్న అధిష్టానం...అవసరమైనప్పుడు నేరుగా రంగంలోకి దిగుతున్నది. రాష్ట్రంలో ఎన్నికల వాతావరణం, రాజకీయ పరిణామాలు, ఇతర పార్టీల పరిస్థితులు, ప్రభుత్వ పాలనా తీరుపై సమీక్షలు నిర్వహిస్తోంది. తద్వారా ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై చర్చిస్తోన్న హస్తం పార్టీ...ఆదివారం సాయంత్రం ఓ కీలక భేటీ నిర్వహిస్తోంది. ఈ సందర్భంగా ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ హైదరాబాద్‌కు రానున్నారు. ముఖ్యమంత్రి, మంత్రులు, పార్లమెంటు నియోజకవర్గాల ఇన్‌ఛార్జీలు, అభ్యర్థులతో ఆయన ఓ ప్రముఖ హోటల్‌లో సమావేశం కానున్నారు. ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై ఆయన వారికి దిశా నిర్దేశం చేయనున్నారు. టీపీసీసీకి భారీ లక్ష్యాన్ని నిర్దేశించిన అధిష్టానం...దాన్ని చేరుకునేందుకు కూడా ఏం చేయాలో తగిన సూచనలు, సలహాలు ఇచ్చేందుకు సిద్ధమైంది. దీని కోసమే కేసీ వేణుగోపాల్ క్లోజ్ మీటింగ్ ఏర్పాటు చేసినట్టు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థులను ప్రకటించిన తర్వాత పార్టీ నేతల మధ్య కొంత అసంతృప్తి నెలకొంది. పార్టీని నమ్ముకున్న వారిని కాదనీ, గెలుపు గుర్రాల పేరుతో ...5లో

బీజేపీ నేతలకు కాంగ్రెస్ తీర్థం



కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన రేవంత్

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్


బీజేపీకి చెందిన పలువురు నేతలు కాంగ్రెస్‌లో చేరారు. శనివారం జూబ్లీహిల్స్‌లోని సీఎం రేవంత్‌రెడ్డి నివాసంలో వారు ఆ పార్టీ తీర్థం ...13లో

కోరలు లేని ఈసీ : ఎన్నికల తేదీల ప్రకటనకు ముందే కేంద్ర ప్రభుత్వం ఎలక్షన్ కమిషన్ సభ్యుల ఎంపికకు సంబంధించిన నిబంధనను మార్చేసింది. గతంలో ఎంపిక కమిటీలో భారత ప్రధాన న్యాయమూర్తి, ప్రధాని, ప్రతిపక్ష నేత ఉండేవారు. ప్రభుత్వం ఈ నిబంధనను మార్చేసి, ప్రధాన న్యాయమూర్తిని ఎంపిక కమిటీ నుండి తప్పించింది. ఆయన స్థానంలో కేంద్ర మంత్రిని చేర్చింది. అంటే దీనర్థం ఎన్నికల కమిషన్ నియామకంలో ప్రభుత్వం మాటే చెల్లుబాటు అవుతుంది. ప్రతిపక్ష నేత అభిప్రాయానికి విలువే ఉండదు. పోటీ పడే అనేక జట్లలో ఒక జట్టు కెప్టెనే అంపైర్‌ను నియమిస్తే ఏమవుతుంది? అప్పుడు ఆయన నిస్పాక్షికత గురించి ఇక చెప్పేదేముంటుంది?

అరెస్టుల పర్వం : ఎన్నికల ప్రకటన తర్వాత ఢిల్లీ ముఖ్యమంత్రి, ఆమ్‌ఆద్మీ పార్టీ నేత అరవింద్ కేజ్రీవాల్‌ను అరెస్ట్ చేశారు. దానికి ఒక నెల రోజుల ముందే జార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సొరేన్‌ను కటకటాల వెనక్కి నెట్టారు. బీఆర్‌ఎస్ నాయకురాలు కల్వకుంట్ల కవిత ఇప్పటికే జైలులో ఉన్నారు. ఆమ్‌ఆద్మీ పార్టీకే చెందిన మరో ముగ్గురు నేతలు... ఢిల్లీ మాజీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియా, ఆరోగ్య శాఖ మాజీ మంత్రి సత్యేందర్ జైన్, రాజ్యసభ సభ్యుడు సంజయ్ సింగ్ కూడా జైలు జీవితం గడుపుతున్నారు.

పోటీదారే రిఫరీనా?!

- ఎన్నికల వేళ మోడీ ఎత్తుగడలు
- మత విభజనకు శ్రీకారం
- కోరలు తీసిన పాములా ఈసీ
- పతిపక్ష నేతలపై వేధింపులు, అరెస్టులు
- బీజేపీలో చేరగానే పరిశుద్ధులు
- కాషాయ పార్టీ కొమ్ముకాస్తున్న కార్పొరేట్ మీడియా
- ప్రత్యామ్నాయ మీడియాకు బెదిరింపులు



న్యూఢిల్లీ : 2012లో వచ్చిన కామెడీ చిత్రం 'ది డైరెక్టర్' గుర్తుందా? అందులో బాగా ప్రాచుర్యం పొందిన ఓ సన్నివేశం ఉంది. వంద మీటర్ల పరుగు పందెంలో డైరెక్టర్ పాల్గొంటున్నారు. పోటీ ప్రారంభమైందని చెప్పే ఓ పిస్టల్ ఆయన వద్ద ఉంటుంది. ముందు పరుగు మొదలెట్టి ఆ తర్వాత ఆయన ఆ పిస్టల్ పేలుస్తాడు. పోటీదారుల్లో ఒకరి తర్వాత ఒకరిని కాల్చుకుంటూ పరిగెత్తుతుంటాడు. వారేమో కిందపడతారు. చివరికి ఆయన ఒక్కడే పోటీలో నిలుస్తాడు. రేసులో చివరి పాయింట్ వద్ద రిబ్బను పట్టుకొని నిలుచుకున్న వారు దానిని తీసుకొని ముందుకు వస్తారు. ఆ రిబ్బనును దాటేసిన డైరెక్టర్ విజేతగా నిలుస్తాడు. ఈ విధంగా తానే నిర్వహించిన ఒలింపిక్స్‌లో డైరెక్టర్ అలాడిన్ 14 పతకాలు గెలుచుకుంటాడు !

18వ లోక్‌సభ షెడ్యూలు విడుదలైన తర్వాత 'ది డైరెక్టర్' చిత్రంలోని ఆ సన్నివేశం సోషల్ మీడియాలో బాగా వైరల్ అవుతోంది. భారత్‌లో ఇదే జరుగుతోందంటూ ప్రజలు వ్యాఖ్యలు రాస్తున్నారు. అలా చెప్పడానికి ఓ కారణం ఉంది మరి. భారత్‌ను నియంతృత్వ దేశం అని పిలవలేము. అయితే ఎన్నికలకు ముందు జరుగుతున్నది చూస్తుంటే ఆ సినిమాలోని సన్నివేశం గుర్తుకు వస్తోంది. ఎందుకంటే ఎన్నికల తేదీలు ప్రకటించడానికి ముందే మోడీ ప్రభుత్వం పెద్ద ఎత్తున సర్కారు సొమ్ముతో ప్రచారం ప్రారంభించింది. ఫలితంగా ప్రచారంలో ప్రత్యర్థుల కంటే ముందుంది. ఎన్నికలు ప్రకటించడానికి ముందు జరిగిన పరిణామాలను గమనిస్తే ఈ ...3లో

మోడీకి పోటీ సామాన్యుడే

బీజేపీకి మేమిచ్చే సమాధానం ఇదే : కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఇంటర్వ్యూ



మోడీ వర్సెస్ ఎవరు అని బీజేపీ ప్రశ్నిస్తే 'మోడీ వర్సెస్ కామన్ మ్యాన్' అనే సమాధానమిస్తానని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే అన్నారు. 2022 అక్టోబర్‌లో కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన 81 ఏండ్ల ఖర్గే లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే కూటమిని ఓడించడమే లక్ష్యమని ఉద్ఘాటించారు. 'ది వీక్' పత్రికకు ఇటీవల ఇచ్చిన ఇంటర్వ్యూలో ఖర్గే రామాలయ ...3లో

ఐరాస వ్యాఖ్యలు

ప్రపంచదేశాలన్నీ ఈ పరిణామాలను గమనిస్తున్నాయి. సార్వత్రిక ఎన్నికలపై ఐక్యరాజ్య సమితి సెక్రటరీ జనరల్ ప్రతినిధి వ్యాఖ్యానాలు చేయడం స్వతంత్ర భారత చరిత్రలో ఇదే మొదటిసారి. భారత్‌లోని ప్రతి ఒక్కరి పౌర, రాజ్యాంగ హక్కులకు రక్షణ లభిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఎన్నికల ప్రక్రియలో భారత ప్రజలందరూ స్వేచ్ఛగా భాగస్వాములు కావాలన్న ఆకాంక్షను వ్యక్తం చేశారు. ఆయన ఆందోళన నిరాధారమా? ఏదేమైనా ఈ ఎన్నికలు దేశ భవిష్యత్తుకు ఎంతో ముఖ్యమైనవి. బీజేపీ పక్షాన పని చేయాలని దేశంలోని రాజ్యాంగ సంస్థలన్నీ నిర్ణయించు కున్నాయి. కార్పొరేట్ మీడియా ఏమో బీజేపీ ప్రచారకురాలి పాత్ర స్వీకరించింది. ప్రతిపక్షాల చేతులు, కాళ్లు కట్టేశారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రజలే ఓ నిర్ణయానికి రావాల్సి ఉంది. వారికి అన్నీ తెలుసు. తమ పాత్ర ఏమిటో కూడా బాగా తెలుసు.

ఏపీ సీఎం జగన్‌పై దాడి



- విజయవాడలో రాయి విసిరిన అగంతకులు
- కనుబొమ్మపై గాయం
- మెరుగైన వైద్యం కోసం ప్రభుత్వ ఆస్పత్రికి
- వెలంపల్లికి కూడా గాయం

5లో..

మూడు గంటలపాటు ఇంటరాగేషన్

ఢిల్లీ మద్యం కేసులో కవిత నుంచి సీబీఐ ఆరా

దశలవారీగా స్టేట్‌మెంట్ రికార్డు



నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

ఢిల్లీ మద్యం కుంభకోణంలో అరెస్ట్ అయిన బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను తొలిరోజు సీబీఐ అధికారులు సుమారు మూడు గంటల పాటు విచారించారు. కోర్టు ఆదేశాలు, ...13లో

మతం మత్తులో పడొద్దు

బీజేపీది మోడీ, ఈడీ ఫార్ములా

- నూకలు తినమన్న పార్టీతో నూకలు బుక్కించాలి
- రాష్ట్రంలో గత పదేండ్ల కిందటి పరిస్థితులు..
- కాంగ్రెస్‌వి 420 వాగ్దానాలు
- దళితబంధు ఇవ్వకపోతే సచివాలయం ఎదుట ధర్నా చేస్తా
- చేవెళ్ల బీఆర్‌ఎస్‌ను గెలిపించాలి : ప్రజా ఆశీర్వాద సభలో మాజీ సీఎం కేసీఆర్



6లో..

400 సీట్లు..గోబెల్స్ ప్రచారమే

ఎన్డీఏ పాలనలో దేశం ప్రమాదకరస్థాయికి..

- అభద్రతా భావంతోనే బీజేపీ దుశ్చర్యలు
- ఓటమి భయంతోనే ఈడీ, సీబీఐ దాడులు
- బీజేపీకి అవినీతి గురించి మాట్లాడే హక్కు లేదు : సీపీఐ(ఎం) ఖమ్మం జిల్లా విస్తృతస్థాయి సమావేశంలో పొలిట్‌బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు



వివరాలు 13లో



బోర్నవీటా హెల్త్‌డ్రింక్ కాదు

కేంద్రం కీలక ప్రకటన

న్యూఢిల్లీ : బోర్నవీటాను తయారు చేస్తున్న మోండెలెజ్ ఇండియా ఫుడ్స్‌కు కేంద్ర వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వశాఖ భారీ షాక్ ఇచ్చింది. బోర్నవీటా హెల్త్ డ్రింక్ కాదని స్పష్టం చేసింది. ఈ విషయమై ఆ సంస్థ సహా, ఈ కామర్స్ కంపెనీలకు కీలక ఆదేశాలు జారీ చేసింది. బోర్నవిటా సహా ఇతర పానియాలను 'హెల్త్ డ్రింక్స్' కేటగిరీ నుంచి తొలగించాలని ఇ-కామర్స్ వేదికలకు కేంద్రం ఏప్రిల్ 10న జారీ చేసిన నోటిఫికేషన్‌లో స్పష్టం చేసింది. పిల్లల హక్కుల పరిరక్షణ చట్టం- 2005 సెక్షన్ 3 ప్రకారం ...13లో

అక్కడ ఎండాకాలం వస్తే..


ప్రాజెక్టుకు కేటాయించిన భూములు సాగుకు.. పరిహారం ఇచ్చిన భూములు లీజుకు !

- ప్రభుత్వానికిచ్చిన నిర్వాసితుల భూములను కబ్జా చేసి కౌలుకు ఇస్తున్న పెద్దలు
- శ్రీశైలం ప్రాజెక్టు రిజర్వాయర్ ముంపు భూముల్లో వింత పరిస్థితి

చిన చేపను పెద్ద చేప తినేసినట్టు.. ఎండాకాలం వస్తే చాలు..శ్రీశైలం ప్రాజెక్టుపై కన్నేయటానికి పెద్దలు రెడీ అయిపోతారు. వలసపక్షుల్లా ..ఎక్కడెక్కడ నుంచో అక్కడికి (గద్దల్లా)వాలిపోతారు. ఈ భూములు మావంటూ చెప్పి.. కౌలుకిచ్చేసి..క్యాష్ చేసుకుని పోవటం ఆనవాయితీగా మారింది. ఈ యవ్వారం అధికారులకు తెలిసినా.. అమ్యామ్యాలకు అలవాటుపడి చూసిచూడనట్టుగా వ్యవహరిస్తున్నారంటూ స్థానిక రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి,

40 ఏండ్ల క్రితం శ్రీశైలం ప్రాజెక్టుకు రైతులు భూములు అప్పగించారు. ప్రాజెక్టు ముంపులో భూములు కోల్పోయిన వారికి అప్పట్లో ఆనాటి ప్రభుత్వం కొంతమేరకు పరిహారం అందించింది. ఇందులో సన్న, చిన్న, మధ్యతరగతి రైతులూ ఉన్నారు. అయితే, ఈ ప్రాజెక్టు రిజర్వాయర్‌లో వేసవికాలం రాగానే వేలాది ఎకరాల్లో నీళ్లు ఉండవు. మామూలుగానే చదునుచేసినట్టు ఉంటుంది. ఈ భూములపై కొంతమంది కన్నుపడింది. ఎక్కడెక్కడో స్థిరపడిన వారంతా ఆ భూములు మావని చెప్పి ప్రాజెక్టుకు కేటాయించిన భూములను కబ్జా చేసుకొని స్థానికులకు కౌలుకు ఇచ్చి లక్షలు వసూలు చేస్తుండటం గమనార్హం. ఇదంతా వేసవికాలంలో బహిరంగంగానే జరుగుతున్నా అధికారులు చూసీచూడనట్టు పోతున్నారు. ఈ వ్యవహారం మరింత



ఎక్కువ కావడంతో స్థానిక రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఏక్ సాల్ పట్టా కింద శ్రీశైలం ముంపు భూములపై పేదలకు హక్కులు కల్పించాలని పలు రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు ప్రభుత్వాన్ని కోరుతున్నాయి. 1986కు ముందే శ్రీశైలం రిజర్వాయరు ఏర్పాటు కోసం లక్షా 25 వేల ఎకరాలను అప్పటి ప్రభుత్వం సేకరించింది. 50 వేల కుటుంబాలు ఈ ప్రాంతం నుంచి ఖాళీ చేసి నగరాలకు వలసపోయాయి. ఈ రిజర్వాయరుతో ఒక అలంపూర్‌లోనే 60 గ్రామాలు నీట మునిగాయి. కొల్లాపూర్, వనపర్తి, పెబ్బేర్ మండలాల పరిధిలో సుమారు 18 గ్రామాలు నీట మునిగాయి. ముంపులో భూములు కోల్పోయిన రైతులకు ప్రభుత్వం అరకొర పరిహారాన్ని మాత్రమే అందించింది. శ్రీశైలం నిండుగా ఉన్నప్పుడు ప్రాజెక్టుకు ఇచ్చిన భూములు మునిగిపోతాయి. ఎండాకాలంలో అయితే రిజర్వాయరు ఖాళీ అయ్యి ...5లో




పరాజయం పరిపూర్ణం

- చివరి టెస్టులోనూ భారత్ ఓటమి
- 5-0తో హాకీ టెస్టు సిరీస్ ఆసీస్ వశం



పెర్త్ (ఆస్ట్రేలియా) : హాకీ ఇండియా దారుణంగా నిరాశపరిచింది. 2024 పారిస్ ఒలింపిక్స్ సన్నద్ధతలో భాగంగా ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లిన భారత జట్టు.. అక్కడ ఐదు మ్యాచుల్లోనూ పరాజయం పాలైంది. ఐదు మ్యాచుల టెస్టు సిరీస్‌ను 0-5తో వైట్‌వాష్ చేసుకుని పరిపూర్ణ పరాజయం చవిచూసింది. శనివారం జరిగిన ఐదో టెస్టు మ్యాచ్‌లో ఆతిథ్య ఆస్ట్రేలియా 3-2తో గెలుపొందింది. నామమాత్రపు మ్యాచ్‌లో హాకీ ఇండియా ఆరంభంలోనే ఆధిక్యం సాధించింది. కానీ ఆసీస్ ఎదురుదాడిని సమర్థవంతంగా నిలువరించటంలో విఫలమైంది. నాల్గో నిమిషంలో లభించిన పెనాల్టీ కార్నర్‌ను కెప్టెన్ హర్మన్‌ప్రీత్ సింగ్ గోల్‌గా మలిచాడు. 20 నిమిషంలో ఆసీస్‌కు పెనాల్టీ కార్నర్ లభించగా జెరెమీ హేవార్డ్ గోల్ కొట్టాడు.

దీంతో ఆసీస్, భారత్ 1-1తో సమవుజ్జీగా నిలిచాయి. 38, 39 నిమిషాల్లో వరుసగా గోల్స్ కొట్టిన ఆస్ట్రేలియా 3-1తో ముందంజ వేసింది. విలియట్, బ్రాండ్‌లు ఆసీస్‌కు వరుస గోల్స్ అందించారు. 21 ఏండ్ల బాబీ సింగ్ 53వ నిమిషంలో గోల్ సాధించినా.. భారత్ స్కోరు సమం చేయలేకపోయింది. దీంతో 5-0తో టెస్టు సిరీస్‌ను ఆస్ట్రేలియా క్లీన్‌స్వీప్ చేసింది. హాకీ ఇండియాకు కనీసం ఊరట విజయమైనా దక్కలేదు. ఇదిలా ఉండగా, టోక్యో ఒలింపిక్స్‌లో కాంస్యం సాధించిన హాకీ ఇండియా పారిస్ ఒలింపిక్స్‌లో కఠిన డ్రా ఎదుర్కొంది. ఆస్ట్రేలియా, బెల్జియం, న్యూజిలాండ్, అర్జెంటీనా, ఐర్లాండ్‌తో కలిసి గ్రూప్ దశలో పోటీపడనుంది.



ఎదురులేని రాయల్స్

- పంజాబ్‌పై రాజస్థాన్ గెలుపు
- ఛేదనలో రాణించిన హెట్‌మయర్

పంజాబ్ 147/8, రాజస్థాన్ 152/7

నవతెలంగాణ-ముల్లాపూర్

ఐపీఎల్ 17లో రాజస్థాన్ రాయల్స్ ఐదో విజయం సాధించింది. గత మ్యాచ్‌లో ఓటమి నుంచి పుంజుకున్న రాజస్థాన్ శనివారం పంజాబ్ కింగ్స్‌పై 3 వికెట్ల తేడాతో ఉత్కంఠ విజయం సాధించింది. 148 పరుగుల స్వల్ప ఛేదనలో రాయల్స్‌కు పంజాబ్ కింగ్స్ గట్టి పోటీ ఇచ్చింది. కగిసో రబాడ (2/18), శామ్ కరన్ (2/25) విజృంభణతో రాయల్ ఒత్తిడిలో పడింది. జైస్వాల్ (39), తనుష్ (24), సంజు శాంసన్ (18), రియాన్ పరాగ్ (23) మెరిసినా.. ఎవరూ క్రీజులో నిలదొక్కుకోలేదు. షిమ్రోన్ హెట్‌మయర్ (27 నాటౌట్, 10 బంతుల్లో 1 ఫోర్, 3 సిక్స్‌లు) ఆఖర్లో మెరుపు ఇన్నింగ్స్‌తో రాయల్స్‌కు విజయాన్ని కట్టబెట్టాడు. 19.5 ఓవర్లలో 152 పరుగులు చేసిన రాయల్స్ సీజన్లో ఐదో విజయంతో అగ్రస్థానంలో నిలిచింది. అంతకుముందు, తొలుత బ్యాటింగ్ చేసిన పంజాబ్ కింగ్స్ 20 ఓవర్లలో 8 వికెట్లకు 147 పరుగులు చేసింది. వికెట్ కీపర్ జితేశ్ శర్మ (29, 24 బంతుల్లో 1 ఫోర్, 2 సిక్స్‌లు), ఆషుతోశ్ శర్మ (31, 16 బంతుల్లో 1 ఫోర్, 3 సిక్స్‌లు), లివింగ్‌స్టోన్ (21, 14 బంతుల్లో 2 ఫోర్లు, 1 సిక్స్) సమయోచిత ఇన్నింగ్స్‌లతో పంజాబ్ కింగ్స్‌కు గౌరవప్రద స్కోరు అందించారు.

టాస్ నెగ్గిన రాజస్థాన్ రాయల్స్ ఛేదనకు మొగ్గుచూపింది. సొంతగడ్డపై తొలుత బ్యాటింగ్‌కు వచ్చిన పంజాబ్ కింగ్స్‌కు రాజస్థాన్ రాయల్స్ బౌలర్లు పదునైన పేస్‌తో స్వాగతం పలికారు. పంజాబ్ కింగ్స్ ఓపెనర్లు అతర్వ (15), జానీ బెయిర్‌స్టో (15) మంచి ఆరంభమే అందించారు. 3.4 ఓవర్లలో 27 పరుగులు జోడించారు. కానీ అవేశ్ ఖాన్ పవర్‌ప్లేలోనే వికెట్ల వేటకు తెరతీశాడు. రెండు ఫోర్లతో జోరుమీదున్న అతర్వ నిష్క్రమణ తర్వాత పంజాబ్ కింగ్స్ బ్యాటర్లు తడబాటుకు గురయ్యారు. ప్రభుసిమ్రన్ సింగ్ (10) మరోసారి విఫలం కాగా.. జానీ బెయిర్‌స్టో కథను స్పిన్నర్ కేశవ్ మహరాజ్ ముగించాడు. ఫామ్‌లో ఉన్న శామ్ కరన్ (6) సైతం మహరాజ్ ఉచ్చులో పడ్డాడు. 52/4తో పంజాబ్ కింగ్స్ ఒత్తిడిలో పడింది. రాయల్స్ పేసర్లు, స్పిన్నర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేయటంతో పంజాబ్ కింగ్స్ రన్‌రేట్ పడిపోయింది. 8.6 ఓవర్లలో 50 పరుగులు చేసిన పంజాబ్.. 100 పరుగుల మార్క్‌ను 16 ఓవర్లకు అందుకుంది. వికెట్ కీపర్ జితేశ్ శర్మ (29) మిడిల్ ఓవర్లలో పంజాబ్‌ను ఆదుకోగా.. డెత్ ఓవర్లలో లియాం లివింగ్‌స్టోన్ (21), ఆషుతోశ్ శర్మ (31) నిలబెట్టారు. ఆషుతోశ్ శర్మ మూడు సిక్సర్లు, ఓ ఫోర్‌తో మెరువగా.. లివింగ్‌స్టోన్ రెండు ఫోర్లు, ఓ సిక్సర్‌తో కదం తొక్కాడు. దీంతో పంజాబ్ కింగ్స్ 20 ఓవర్లలో 8 వికెట్లకు 147 పరుగులు చేసింది. రాజస్థాన్ రాయల్స్ బౌలర్లలో అవేశ్ ఖాన్, కేశవ్ మహరాజ్ రెండేసి వికెట్లు పడగొట్టారు.



ఐపీఎల్ 2024 పాయింట్ల పట్టిక

జట్టు	మ్యా	వి	ఓ	పా
1 రాజస్థాన్	06	05	01	10
2 కోల్‌కత	04	03	01	06
3 చెన్నై	05	03	02	06
4 లక్నో	05	03	02	06
5 హైదరాబాద్	05	03	02	06
6 గుజరాత్	06	03	03	06
7 ముంబయి	05	02	03	04
8 పంజాబ్	06	02	04	04
9 ఢిల్లీ	06	02	04	04
10 బెంగళూర్	06	01	05	02

మ్యా : మ్యాచులు, వి : విజయాలు, ఓ : ఓటములు, పా : పాయింట్లు

ప్లేఆఫ్స్ బెర్త్ తృటిలో చేజారే

- 1-2తో భారత్‌పై కివీస్ గెలుపు
- బిల్లీ జీన్ కింగ్ కప్ టెన్నిస్



బీజింగ్ (చైనా) : ప్రతిష్టాత్మక బిల్లీ జీన్ కింగ్ కప్‌లో భారత మహిళల జట్టు తృటిలో ప్లే ఆఫ్స్ బెర్త్ చేజార్చుకుంది. గ్రూప్ దశలో తొలి మూడు మ్యాచుల్లో విజయాలు నమోదు చేసిన భారత్.. నాల్గో మ్యాచ్‌లో నిరాశపరిచింది. శనివారం న్యూజిలాండ్‌తో మ్యాచ్‌లో భారత అమ్మాయిలు 1-2తో ఓటమి పాలయ్యారు. తొలి సింగిల్స్‌లో రుతుజ 6-2, 7-6(7-5) వరుస సెట్లలో విజయం సాధించగా.. రెండో సింగిల్స్‌లో అంకిత రైనా 2-6, 0-6తో లులు సన్‌కు కనీస పోటీ ఇవ్వలేదు. కీలక డబుల్స్ మ్యాచ్‌లో అంకిత, ప్రార్థన జోడీ అంచనాలను అందుకోలేదు. తొలి సెట్‌ను 1-6తో చేజార్చుకున్న మన అమ్మాయిలు రెండో సెట్‌లో 1-5తో వెనుకంజ వేసినా వరుస గేములు నెగ్గి 5-5తో సమవుజ్జీగా నిలిచారు. ఈ సమయంలో విశేష అనుభవం కలిగిన న్యూజిలాండ్ అమ్మాయిలు ఒత్తిడిలో మ్యాచ్‌ను లాగేసుకున్నారు. దీంతో భారత్ 1-2తో కీలక మ్యాచ్‌లో పరాజయం పాలైంది. ఈ మ్యాచ్ ఫలితం అనంతరం భారత్ సహా దక్షిణ కొరియా, న్యూజిలాండ్‌లు వరల్డ్ ప్లేఆఫ్స్‌లో చోటు కోసం రెండో అర్హత జట్టుగా ముందంజ వేసేందుకు సమవుజ్జీలుగా నిలిచాయి. దీంతో ఓవరాల్ మ్యాచుల ఫలితాలు కాకుండా.. వ్యక్తిగత మ్యాచుల ఫలితాలతో దక్షిణ కొరియా ముందంజ వేసింది. దక్షిణ కొరియా ఓవరాల్‌గా 11 మ్యాచుల్లో నెగ్గగా.. భారత్ 8, న్యూజిలాండ్ 7 విజయాలు సాధించాయి. చైనాతో పాటు దక్షిణ కొరియా ప్రపంచ ప్లే ఆఫ్స్‌కు చేరుకుంది. వచ్చే ఏడాది సైతం భారత్, న్యూజిలాండ్‌లు ఆసియా ఓసియాన గ్రూప్-1లోనే పోటీపడనున్నాయి. ఇదిలా ఉండగా, బిల్లీ జీన్ కింగ్ కప్ ఫైనల్లో ఆస్ట్రేలియా, జపాన్ తలపడనున్నాయి.

నాదల్ వస్తున్నాడు

బార్సిలోనా ఓపెన్‌తో రీ ఎంట్రీ



పారిస్ : స్పెయిన్ బుల్, 22 గ్రాండ్‌స్లామ్ టైటిళ్ల చాంపియన్ రఫెల్ నాదల్ పునరాగమనానికి రంగం సిద్ధం చేసుకున్నాడు. హిప్ గాయంతో బాధపడుతున్న నాదల్.. ఇటీవల ఓ ఎగ్జిబిషన్ మ్యాచ్ మినహా ఎక్కడా రాకెట్ పట్టలేదు. ఏటీపీ కాంపిటీషన్ బార్సిలోనా ఓపెన్‌తో రఫెల్ నాదల్ రీ ఎంట్రీ ఇవ్వనున్నాడు. ఈ ఏడాది జనవరి తర్వాత నాదల్ ఆడనున్న తొలి టోర్నీ ఇదే కానుంది. జూన్‌లో 38వ వసంతంలోకి అడుగుపెట్టనున్న నాదల్.. గాయం నుంచి కోలుకుంటూ ఫ్రెంచ్ ఓపెన్‌లో చారిత్రక 15వ టైటిల్ సొంతం చేసుకునే దిశగా వ్యూహాత్మక అడుగులు వేస్తున్నాడు. వచ్చే వారం ఆరంభం కానున్న బార్సిలోనా ఓపెన్‌లో నాదల్‌తో వరల్డ్ నం.63 కొబాలి పోటీపడనున్నాడు. కార్లోస్ అల్కరాజ్, డానిల్ మెద్వదేవ్ సైతం పోటీపడుతుండగా బార్సిలోనా ఓపెన్‌పై మరింత ఆకర్షణ వచ్చింది. గాయంతో 2023 సీజన్ మొత్తానికి దూరమైన నాదల్ కేవలం బ్రిస్బేన్ ఓపెన్‌లో మాత్రమే పోటీపడ్డాడు.

డోపింగ్‌లో దొరికిన స్టార్ అథ్లెట్

భారత్‌లో కొనసాగుతున్న డోపింగ్ కలకలం



న్యూఢిల్లీ : ఇటీవల వాడా విడుదల చేసిన నివేదికతో భారత క్రీడా రంగం ప్రతికూల ప్రభావానికి గురైంది. అంతర్జాతీయ క్రీడా సమాజం దృష్టిలో భారత్‌లో అత్యధిక డోపింగ్ కేసులు వస్తున్నాయనే ప్రచారం జరిగింది. ఇది అథ్లెట్లను కలవరపాటుకు గురి చేస్తుండగా.. మరోవైపు డోపింగ్ పాజిటివ్ కేసులు కొత్తగా వస్తున్నాయి!. ఆసియా క్రీడల్లో స్వర్ణ పతకం సాధించిన ఓ స్టార్ మహిళా అథ్లెట్ తాజాగా డోపింగ్‌లో దొరికిపోయింది. ఫిబ్రవరి 16న సేకరించిన శాంపిల్స్‌లో మహిళా అథ్లెట్ నిషేధిత ఉత్ప్రేరకాలు వాడినట్టు తేలింది. శాంపిల్ పాజిటివ్‌గా తేలినా.. అథ్లెట్‌పై ఎటువంటి సస్పెన్షన్ విధించలేదు. రానున్న టోర్నమెంట్లలో పోటీపడేందుకు ఎటువంటి నిషేధం విధించలేదు. సంతాన సాఫల్యత కోసం సదరు మహిళా అథ్లెట్ వైద్య చికిత్స తీసుకోగా.. ఆమె శాంపిల్స్‌లో క్లోమిఫెనె ఉన్నట్టు వెల్లడైంది. వాడా నిబంధనల ప్రకారం సంతాన సాఫల్యత చికిత్సలో భాగంగా నిషేధిత ఔషధాలు తీసుకునే మహిళా అథ్లెట్లు ముందుగా మినహాయింపు కోసం దరఖాస్తు చేయాల్సి ఉంటుంది. భారత అథ్లెట్ ఈ మినహాయింపు కోసం దరఖాస్తు చేసిందా? లేదా? అనేది తెలియాల్సి ఉంది. రెండు దశాబ్దాల సుదీర్ఘ కెరీర్‌లో ఈ అథ్లెట్ డోపింగ్‌లో దొరకటం ఇది మూడోసారి అని సంబంధిత వర్గాల సమాచారం.

ఫోన్‌ట్యాపింగ్ కేసులో..

ఇద్దరు మాజీ అదనపు ఎస్పీలపై స్పెషల్ టీం గురి

- ఎమ్మెల్సీ వెంకట్రామరెడ్డికి డబ్బులు మోసినట్టు ఆరోపణలు
- ఇందులో మాజీ డీసీపీ రాధాకిషన్‌రావుకూ భాగం



నవతెలంగాణ-ప్రత్యేక ప్రతినిధి

రాష్ట్రంలో సంచలనం రేపిన ఫోన్‌ట్యాపింగ్ కేసులో తాజాగా మరో ఇద్దరు మాజీ అదనపు ఎస్పీలపై స్పెషల్ టీం దర్యాప్తు అధికారులు దృష్టిని సారించారు. అదే సమయంలో ఎమ్మెల్సీ వెంకట్రామరెడ్డికి ఈ కేసుతో సంబంధాలు ఉన్నాయా? అనే విషయమై లోతుగా ఆరా తీస్తున్నట్టు తెలిసింది. ఇప్పటికి ఈ కేసులో విచారణ జరిపిన నగర టాస్క్‌ఫోర్స్ మాజీ డిప్యూటీ కమిషనర్ రాధాకిషన్‌రావు ఇచ్చిన సమాచారం మేరకే కొత్త విషయాలు వెలుగులోకి వస్తున్నట్టు తెలిసింది. ఈ నేపథ్యంలోనే మాజీ అదనపు ఎస్పీ విద్యాచరణ్‌రావుతో పాటు పేరు వెల్లడి కాని మరో అదనపు ఎస్పీలు.. వెంకట్రామరెడ్డికి ఎన్నికల సమయంలో తరచుగా డబ్బులను పంపించేవారని దర్యాప్తులో వెల్లడైనట్టు సమాచారం. ఈ విషయంలో రాధాకిషన్‌రావు సైతం తోడ్పాటును అందించేవారని తెలుస్తున్నది. తనకు అందిన డబ్బులను ఎన్నికల సమయంలోనే వెంకట్రామరెడ్డి.. రాధాకిషన్‌రావు ద్వారా ఇతర అభ్యర్థులకు పంపించేవారని కూడా దర్యాప్తులో బయటపడ్డట్టు సమాచారం.

ఈ నేపథ్యంలోనే విద్యాచరణ్‌రావు, మరో అదనపు ఎస్పీలకు ఈ కేసుతో ఉన్న సంబంధాలపై స్పెషల్ టీం అధికారులు లోతుగా ఆరా తీస్తున్నట్టు తెలిసింది. తన టీంకు చెందిన ఒక ఎస్సైకి మాయామాటలు చెప్పి రాధాకిషన్‌రావు తాను సీజ్ చేసిన రూ. లక్షల డబ్బులను పోలీసు వాహనంలోనే తాను అనుకున్న గమ్యానికి చేర్చేవాడని కూడా స్పెషల్ టీం దృష్టికి వచ్చింది. ఈ సందర్భంగా సదరు టాస్క్‌ఫోర్స్ ఎస్సైని రాధాకిషన్‌రావు ఎస్కార్ట్‌గా వాడుకునేవాడనీ, 'కారులో ఏముంద'ని అడిగితే.. 'అది ప్రభుత్వానికి సంబంధించిన విషయం, మన పని డ్యూటీ చేయటం వరకేన'ంటూ రాధాకిషన్‌రావు దాటవేసేవాడని కూడా దర్యాప్తు అధికారులకు వెల్లడైనట్టు తెలిసింది.

2018 నుంచి 2023 వరకు జరిగిన అసెంబ్లీ ఎన్నికల వరకు ఫోన్‌ట్యాపింగ్‌ల ద్వారానే రూ. కోట్ల డబ్బులను సీజ్ చేసి కొందరు అధికార బీఆర్‌ఎస్ అభ్యర్థులకు చెందినవారికి అందజేసినట్టు కూడా రాధాకిషన్‌రావు అంగీకరించినట్టు తెలిసింది. వీటన్నిటినీ క్రోడీకరించుకుంటూ దర్యాప్తును ముందుకు సాగిస్తున్న స్పెషల్ టీం అధికారులు.. దొరికే ఆధారాలను బట్టి విద్యాచరణ్‌రావు, మరో అదనపు ఎస్పీని ప్రశ్నించటానికి రంగం సిద్ధం చేస్తున్నట్టు సమాచారం.

ఇన్వెస్ట్‌మెంట్ పేరుతో రూ.26కోట్లు స్వాహా

- దుబాయ్‌లో క్రిప్టోకరెన్సీగా మార్పు
- ఇద్దరు నిందితుల అరెస్టు

నవతెలంగాణ-సిటీబ్యూరో

పెట్టుబడుల పేరుతో మోసాలకు పాల్పడుతున్న ఇద్దరు నిందితులను సైబర్‌క్రైమ్ పోలీసులు అరెస్టు చేశారు. వారి నుంచి ఐదు సెల్‌ఫోన్లు, 15 చెక్‌బుక్స్, నకిలీ రబ్బర్ స్టాంప్‌లను స్వాధీనం చేసుకున్నారు. హైదరాబాద్ బషీర్‌బాగ్‌లోని పాత పోలీస్ కమిషనరేట్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో సైబర్‌క్రైమ్ డీసీపీ డి.కవిత తెలిపిన వివరాల ప్రకారం.. కేరళకు చెందిన నౌషద్, హమీద్ కబీర్ సులువుగా డబ్బులు సంపాదించాలని నిర్ణయించుకుని.. ఇన్వెస్ట్‌మెంట్ పేరుతో దేశవ్యాప్తంగా కొంతమంది నుంచి దాదాపు రూ.26కోట్లకుపైగా కొల్లగొట్టారు. ఇదే క్రమంలో హైదరాబాద్‌కు చెందిన ఓ వ్యక్తిని టార్గెట్ చేసుకుని టెలిగ్రామ్ యాప్ ద్వారా పరిచయం చేసుకున్నారు. పార్ట్‌టైమ్ జాబ్ ఇప్పిస్తామని నమ్మించారు. ఆ తర్వాత ఓ లింక్‌ను పంపించి దాన్ని క్లిక్ చేయమని చెప్పారు. వారు చెప్పిన విధంగా బాధితుడు లింక్‌ను క్లిక్ చేసి డౌన్‌లోడ్ చేశాడు. అందులో ఇచ్చిన టాస్క్‌లను కంప్లీట్ చేశాడు. మీరు సక్సెస్‌గా టాస్క్‌ను కంప్లీట్ చేశారని, దానికి ఫైవ్ స్టార్ రేటింగ్ వచ్చిందని, బాధితున్ని నమ్మించేందుకు కొంత డబ్బులను అతని అకౌంట్‌కు ట్రాన్స్‌ఫర్ చేశారు. అయితే ఆ డబ్బులను తీసుకునేందుకు బాధితుడు ప్రయత్నించి విఫలమయ్యాడు. నగదు రిలీజ్ అవ్వాలంటే పెద్దమొత్తంలో పెట్టుబడులు పెట్టాలని చెప్పారు. వారిని పూర్తిగా నమ్మిన బాధితుడు దాదాపు రూ.9,44,492లను వారు చెప్పిన విధంగా వేర్వేరు బ్యాంక్ అకౌంట్స్‌కు ట్రాన్స్‌ఫర్ చేశాడు. అయితే అనుమానం వచ్చిన బాధితుడు సీసీఎస్‌లో ఫిర్యాదు చేశాడు. విచారణ చేపట్టిన పోలీసులు.. నిందితులు కేరళలో ఉన్నట్టు గుర్తించి అక్కడికి వెళ్లి ఇద్దరిని అరెస్టు చేశారు. విచారణలో 18 బ్యాంక్ ఖాతాలను పోలీసులు గుర్తించారు. దేశవ్యాప్తంగా దాదాపు రూ.26కోట్లు స్వాహా చేసిన నిందితులు ఆ డబ్బులను వివిధ అకౌంట్స్‌కు మళ్లించారు. ఆ తర్వాత దుబాయ్‌లో క్రిప్టోరెన్సీగా మార్చినట్టు డీసీపీ తెలిపారు. సోషల్ మీడియా ద్వారా పరిచయమయ్యే గుర్తు తెలియని వ్యక్తులను నమ్మొద్దని నగర వాసులకు డీసీపీ సూచించారు. ముఖ్యంగా టెలీగ్రామ్, వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్‌లో వచ్చే ప్రొఫైల్స్‌లకు స్పందించవద్దన్నారు. ముఖ్యంగా లింక్‌లను క్లిక్ చేయవద్దన్నారు.

ఐపీఎల్ టికెట్ల అమ్మకాలపై విచారణ జరిపించాలి :డీవైఎఫ్ఐ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ఐపీఎల్ మ్యాచ్ టికెట్ల అమ్మకాల్లో పారదర్శకతలోపించి, గోల్మాల్ జరిగినట్టుగా మీడియాలో వస్తున్న కథనాలపై ప్రభుత్వం స్పందించి సమగ్ర విచారణ జరిపించాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కోట రమేష్, అనగంటి వెంకటేశ్ శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. లోకల్ ఫ్రాంచైజీ సన్‌రైజర్స్ హైదరాబాద్ (ఎస్ఆర్‌హెచ్) టికెట్ల విక్రయాల బాధ్యతలు చేపట్టిన పేటీఎం నిర్వాహకులే వాటి అమ్మకాలను పక్కదారి పట్టిస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయని పేర్కొన్నారు.

అందుబాటులో మినీ ట్యాంకర్లు

- జంట జలాశయాల నుంచి హైదరాబాద్‌కు అదనపు నీరు : సమీక్షలో పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి ఎం.దానకిశోర్ వెల్లడి



నవతెలంగాణ-సిటీబ్యూరో

హైదరాబాద్ నగరంలో తాగునీటి సరఫరాలో ఎలాంటి అవాంతరాలు ఉండకూడదని పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి ఎం. దానకిశోర్ జలమండలి అధికారులను ఆదేశించారు.వేసవిలో తాగునీరు, ట్యాంకర్ సరఫరా తదితర అంశాలపై జలమండలి ఎండీ సుదర్శన్‌రెడ్డితో పాటు ఇతర ఉన్నతాధికారులతో హైదరాబాద్ ఖైరతాబాద్‌లోని ప్రధాన కార్యాలయంలో శనివారం సమీక్ష నిర్వ హించారు. సెక్షన్ల వారీగా నీటి సరఫరా, ట్యాంకర్ బుకింగ్స్, డెలివరీ, లైన్‌మెన్ల పనితీరు తదితర అంశాలపై ఆయన ఆరా తీశారు. మేనేజర్, జనరల్ మేనేజర్, సీజీఎంలు క్షేత్ర స్థాయిలో లైన్‌మెన్ల పనితీరుపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. నగర తాగునీటి అవసరాలకు జంట జలాశయాల నుంచి అదనంగా 20 ఎంఎల్డీల నీరు వాడుకునేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్టు చెప్పారు. భవిష్యత్తు అవసరాల కోసం నీటిని శుద్ధి చేసేందుకు మిరాలం, ఆసిఫ్ నగర్ దగ్గరున్న ఫిల్టర్ బెడ్స్ వంద శాతం పనిచేసేలా మరమ్మతులు చేపట్టాలని ఆదేశించారు. లైన్ మెన్లు ఉద్దేశ పూర్వకంగా ప్రజలకు నీటి సరఫరాలో ఆటంకాలు కల్పిస్తే విధుల నుంచి తప్పిస్తామని హెచ్చరించారు.

జలమండలి రూపొందించిన నాణ్యత యాప్‌లో నీటి సరఫరా, క్వాలిటీ వివరాలు తప్పనిసరిగా నమోదు చేయాలని చెప్పారు. సరఫరా వేళలు, నాణ్యత విషయంలో తేడా వస్తే అలాంటి వారిని తొలగించాలని ఆదేశించారు.వినియో గదారుల నుంచి డిమాండ్ ఎదుర్కొనేందుకు అదనంగా 5 కేఎల్ సామర్థ్యం కలిగిన వంద ట్యాంకర్లను సమకూర్చుకుంటున్నట్టు తెలిపారు. ఇరుకుగా ఉన్న కాలనీలు, బస్తీలు, కలుషిత నీటి ప్రభావిత ప్రాంతాలకు నీటి సరఫరా చేసేందుకు 2.5 కేఎల్ సామర్థ్యం కలిగిన 70 మినీ ట్యాంకర్లను కూడా తీసుకోవడానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. ట్యాంకర్ డిమాండ్ అధికంగా ఉన్న ప్రాంతాల్లో అదనపు ఫిల్లింగ్ స్టేషన్స్, ఫిల్లింగ్ పాయింట్స్ ఏర్పాటు చేసుకోవాలన్నారు.

నాగార్జున సాగర్‌లో ఎమర్జెన్సీ పంపింగ్‌కు ఏర్పాట్లు

నాగార్జున సాగర్‌లో ఎమర్జెన్సీ పంపింగ్ కోసం ఏర్పాట్లు సిద్ధం చేస్తున్నట్టు ఎం. దానకిశోర్ స్పష్టం చేశారు. ఈ నెల 15వ తేదీ తర్వాత ఏ క్షణమైనా పంపింగ్ చేసే అవకాశముందని వివరించారు. హైదరాబాద్‌లో జలమండలి ఏర్పాటు చేసిన చలివేంద్రాలకు మంచి ఆదరణ వస్తున్నట్టు తెలిపారు. ఇప్పటికే 101 కేంద్రాలను ఏర్పాటు చేశామని వీలైతే మరిన్ని కేంద్రాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సమీక్షలో ఈడీ. డా. ఎం. సత్యనారాయణ, రెవెన్యూ డైరెక్టర్ వీఎల్. ప్రవీణ్ కుమార్, టెక్నికల్ డైరెక్టర్ రవి కుమార్, ఆపరేషన్స్ డైరెక్టర్-2 స్వామి, సీజీఎంలు, జీఎంలు, మేనేజర్లు తదితరులు పాల్గొన్నారు.

19న నామినేషన్.. వేలాదిగా తరలిరండి

- రైల్వే స్టేషన్ నుండి భారీ ర్యాలీ అంబేద్కర్ చౌరస్తా వద్ద రోడ్ షో
- బీవీ రాఘవులు, తమ్మినేని వీరభద్రం రాక

సీపీఐ(ఎం) భువనగిరి పార్లమెంటు అభ్యర్థి ఎండి. జహంగీర్

నవతెలంగాణ-భువనగిరి

ఈ నెల 19న వేయనున్న నామినేషన్‌కు వేలాదిగా తరలిరావాలని సీపీఐ(ఎం) భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి ఎండి.జహంగీర్ పిలుపునిచ్చారు. శనివారం భువనగిరి పట్టణ కేంద్రంలో ఇంటింటి ప్రచారం నిర్వహించి అనంతరం ఆయన మాట్లాడారు. 19న భువనగిరి పట్టణంలోని రైల్వే స్టేషన్ నుండి జగదేపూర్ చౌరస్తా వరకు భారీ ర్యాలీ నిర్వహించనున్నట్టు తెలిపారు.



నామినేషన్ ర్యాలీకి సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు, సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, కేంద్ర కమిటీ సభ్యులు సీతారాములతో పాటు కేంద్ర, రాష్ట్ర నాయకులు పలువురు హాజరుకానున్నారని తెలిపారు. సీపీఐ(ఎం) పోటీ చేయడాన్ని స్వాగతిస్తూ కవులు, కళాకారులు, ప్రజాతంత్ర వాదులు, అభ్యుదయ వాదులతో పాటు కార్మికులు మద్దతు పలుకుతున్నారని తెలిపారు. భువనగిరి పార్లమెంటు నియోజకవర్గ వ్యాప్తంగా అనేక సమస్యలు తిష్టవేశాయని, గతంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు అభివృద్ధిని మరిచిపోయి కుర్చీని కాపాడుకునే పనిలో పడ్డారన్నారు. భువనగిరి జిల్లా కేంద్రంలో నేటికీ పరిష్కారం గాని అనేక సమస్యలు ఉన్నాయని వాటి పరిష్కారం కోసం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో అనేక దఫాలుగా ప్రజా ఉద్యమాలు జరిగాయని అన్నారు. ప్రభుత్వ జిల్లా ఆసుపత్రి అరకొర వసతులతో సరైన వైద్యం అందించలేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. సమస్యల పరిష్కారం కోసం సీపీఐ(ఎం)కు ఓటేసి గెలిపించాలని, 19న జరిగే నామినేషన్‌కు ప్రజల అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. వీరితోపాటు రాష్ట్ర కమిటీ సభ్యులు బట్టుపల్లి అనురాధ, పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ, శాఖ కార్యదర్శి దండు గిరి, సీనియర్ నాయకులు దండు యాదగిరి, నాయకులు దండు పద్మారావు, ఆడెపు గిరి, మాయ రాణి, దండు స్వరూప, దండు ధనలక్ష్మి, నాగరాణి, స్వాతి, బట్టు లక్ష్మి, బట్టుపల్లి నవీన్ కుమార్, ఎనబోయిన లింగం, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

దేశరాజకీయాల్లో కమ్యూనిస్టులది నిర్మాణాత్మక పాత్ర : ఎండీ జహంగీర్

రంగారెడ్డి ప్రతినిధి : భువనగిరి పార్లమెంట్‌లో సీపీఐ(ఎం)ను గెలిపిస్తే దేశ రాజకీయాల్లో నిర్మాణాత్మక పాత్ర పోషిస్తామని భువనగిరి పార్లమెంట్ సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండీ జహంగీర్ అన్నారు. ప్రజలను కులాల వారీగా చీల్చుతున్న బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండల సీపీఐ(ఎం) విస్తృత స్థాయి సమావేశం మున్సిపల్ కార్యదర్శి ఎల్లేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి కాడిగల్ల భాస్కర్‌తో కలిసి జహంగీర్ పాల్గొన్నారు.



పోరాడేది ఎర్రజెండానే

జూలకంటి రంగారెడ్డి

మునుగోడు : అవకాశవాదులకు, మతోన్మాదులకు వ్యతిరేకంగా పోరాడేది ఎర్రజెండానే అని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి అన్నారు. శనివారం నల్లగొండ జిల్లా మునుగోడు మండల కేంద్రంలో జరిగిన సీపీఐ(ఎం) మండల జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజా సమస్యలపై అనునిత్యం పోరాడే సీపీఐ(ఎం) భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి జహంగీర్‌ను పార్లమెంటుకు పంపేందుకు ఓటు వేయాలని ప్రజలను కోరారు. మండల సహాయ కార్యదర్శి వరుకుప్పల ముత్యాలు అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బండ శ్రీశైలం, డీవైఎఫ్ఐ రాష్ట్ర నాయకులు అయితగొని విజయ్, జీఎంపీఎస్ జిల్లా అధ్యక్షులు సాగర్ల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌పై భ్రమలు తొలిగాయి : కేటీఆర్

- నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ ముఖ్యనేతల సమావేశంలో కేటీఆర్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలకున్న భ్రమలు వంద రోజుల్లోనే తొలిగిపోయాయని బీఆర్ఎస్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు, ఎమ్మెల్యే కల్వకుంట్ల తారకరామారావు అన్నారు. అతి తక్కువ సమయంలోనే గారడీ మాటలు తప్ప చేతలు లేని సర్కారు అని తేలిపోయిందని చెప్పారు. శనివారం హైదరాబాద్‌లో నాగర్ కర్నూలు పార్లమెంట్ నియోజకవర్గ ముఖ్యనేతలతో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. నాగర్ కర్నూలు పార్లమెంట్ స్థానం నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా బరిలో నిలిచిన ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ వందకు వందశాతం గెలవబోతున్నారని కుండబద్దలు కొట్టారు. నేతలు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి.. అత్యధిక మెజారిటీ సాధించేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. తనకు వ్యతిరేకంగా కుట్రలు జరుగుతున్నాయని సీఎం అసహనంతో మాట్లాడుతున్నారని దుయ్యబట్టారు.



మోడీకి పోటీ సామాన్యుడే



(మొదటి పేజీ తరువాయి)

ప్రారంభోత్సవం, మోడీ నిరంకుశత్వ పాలన, ప్రజాస్వామ్యం, రాజ్యాంగానికి ఎదురవుతున్న ప్రమాదాలు తదితర అంశాలపై తనదైన రీతిలో స్పందించారు. ఆ ఇంటర్వ్యూలోని విశేషాలు...

▸▸'మోడీ వర్సెస్ ఎవరు' అనే ప్రశ్నకు ప్రతిపక్షాలు ఏం సమాధానమిస్తాయి?

మోడీ నియంత, నిరంకుశుడు. అటువంటి ఆయన లేదా ఆయన వందిమాగధులు అడుగుతున్నారు 'మోడీ వర్సెస్ ఎవరు?' అని. ప్రజాస్వామ్యంపై మాకు నమ్మకం ఉంది. ఎన్నికల తర్వాత కూటమి పార్టీలు కూర్చొని నిర్ణయం తీసుకుంటాయి. ఇలాంటివి చాలా సార్లు జరిగాయి. జనతా పార్టీ హయాంలో మొరార్జీ దేశాయ్ ఆవిర్భవించారు. ఆ తర్వాత విశ్వనాథ్ ప్రతాప్ సింగ్, దేవెగౌడ, ఐకె గుజ్రాల్ ఆ విధంగా ప్రధానులైనవారే. 'మోడీకి పోటీ ఎవరు' అని బీజేపీ ప్రశ్నిస్తే 'మోడీకి పోటీ సామాన్యుడు'. ఇదే మా సమాధానం.

▸▸మీరు , కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ రామ మందిర ప్రారంభోత్సవానికి హాజరు కాలేదు. మిమ్మల్ని హిందూ వ్యతిరేకి అనడానికి బిజెపికి అస్కారమిచ్చినట్లు మీరు భావించట్లేదా?

ఇది ప్రభుత్వ కార్యమా? ట్రస్ట్ ఫంక్షన్ కాదా? అలాంటప్పుడు మోడీ ఆ క్రెడిట్ ఎందుకు తీసుకుంటున్నారు? అలాగే, మీరు భారత రాష్ట్రపతికే చోటివ్వలేదు. అటువంటిది అంటరాని నాయకుడైన నాకు ప్రధాన మంత్రి దగ్గర చోటిస్తారా? రాజకీయాల కోసం మీరు (మోడీ అండ్ కోను ఉద్దేశించి) నా వైపు, సోనియా గాంధీ వైపు వేలు పెడుతున్నారు.

▸▸మీరు నా ప్రజలను ఏ దేవాలయాలలోకి అడుగు పెట్టనివ్వరు. తాగునీరు కూడా ముట్టుకోనివ్వరు. పల్లెటూళ్ళలో వాళ్ళకి చదువు చెప్పనివ్వరు. మా చిన్నపిల్లలు గుర్రం మీద ఊరేగింపుగా వెళితే మీరు వారిని కిందకి లాగి కొడతారు. అలాంటి వారు మమ్మల్ని అడుగుతున్నారు, ' రామ మందిరం ప్రారంభోత్సవానికి మీరు ఎందుకు రాలేదని?

నేను గుల్బర్గాలో భారీ బుద్ధ విహార్‌ను నిర్మించాను. నా సొంత నియోజకవర్గంలో ప్రజలు భిన్నమైన విశ్వాసాలు కలిగినవారున్నారు. ఎమ్మెల్యేగా 90 హనుమాన్ ఆలయాలు నిర్మించాను. ఒకటి కాదు, రెండు కాదు తొంభై. మేం మత వ్యతిరేకులం కాదు.

▸▸ 2024 లోక్‌సభ ఎన్నికల ప్రాముఖ్యత ఏమిటి?

ప్రతి ఎన్నిక కొన్ని సవాళ్లను ముందుకు తెస్తుంది. ప్రతి ఎన్నిక భిన్నంగా ఉంటుంది. నేను రాజకీయాల్లోకి వచ్చిన తర్వాత చూస్తున్న 14వ లోక్‌సభ ఎన్నికలివి. గత పదేండ్ల మోడీ ప్రభుత్వం దేశానికి పెద్ద విపత్తు. ఆర్థిక వ్యవస్థ నిర్వహణలో ఘోరంగా విఫలమైంది. కాంగ్రెస్ నేతత్వంలోని యూపీఏ ప్రభుత్వం 26 కోట్ల మంది ప్రజలను పేదరికం నుంచి బయటపడేయగలిగితే, ఈ ప్రభుత్వం 80 కోట్ల మంది ప్రజలను ఉచిత రేషన్‌తో జీవించే స్థితికి నెట్టింది. నిరుద్యోగ సమస్య చూడండి. 83 శాతం మంది నిరుద్యోగులు 34 ఏండ్లలోపు యువకులే. నోట్ల రద్దు ప్రహసనం సరేసరి. పెట్రోల్, డీజిల్, గ్యాస్ వంటి ఇంధనధరలు ఎన్ని వందల రెట్లు పెరిగాయో చూస్తున్నాం. కోవిడ్ పరిస్థితిని ఎదుర్కోవడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైంది.

▸▸ఈ ఎన్నికల్లో మీరు ఎదుర్కొంటున్న ప్రధాన సవాళ్లు ఏమిటి?

రాజ్యాంగం , ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకోవడం మా ముందున్న అతి పెద్ద సవాల్. ఈ రెండు లక్ష్యాల సాధనకు పోరాడుతున్నాం. అందుకే 'ఇండియా బ్లాక్' ఏర్పాటు చేసి, పొత్తులు పెట్టుకున్నాం.

▸▸ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ దాదాపు 300 స్థానాల్లో మాత్రమే పోటీ చేస్తుంది. ట్రిపుల్-డిజిట్ మార్క్‌ను చేరుకోవడానికి మీకు చాలా ఎక్కువ స్ట్రైక్ రేట్ అవసరం కదా?.

మాకు చాలా ఎక్కువ స్ట్రైక్ రేట్ అవసరమన్నదాంతో నేను అంగీకరిస్తున్నాను, అయితే మనం పరిస్థితికి అనుగుణంగా పోరాడాలి. ఈసారి మాకు వనరులు లేవు, కానీ మా కార్యకర్తలు క్షేత్ర స్థాయిలో, యూ ట్యూబ్, ఇతర మీడియా ద్వారా తమ వంతు కషి చేస్తున్నారు. మేము మనసులో ఏ లక్ష్యాన్ని నిర్దేశించుకున్నామో, దానిని సాధిస్తాము.

▸▸మోడీ కా గ్యారెంటీ'కి కాంగ్రెస్ న్యాయమే సమాధానమా?

మోడీ కా గ్యారెంటీలను ప్రజలు నమ్మడం లేదు. గతంలో ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలిస్తామని మోడీ ఇచ్చిన హామీ ఏమైంది? ప్రతి ఖాతాలో రూ.15 లక్షలు వేస్తామన్న హామీ ఏమైంది? రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని హామీ ఇచ్చారు. అది ఎక్కడికెళ్లింది? అహ్మదాబాద్ నుంచి ముంబయికి బుల్లెట్ రైలు నడుపుతామన్న హామీని కూడా ఆయన నెరవేర్చలేకపోయారు. ఎన్నికల ముందు చెప్పకపోయినా, యూపీఏ ప్రభుత్వం ఏర్పడ్డాక (జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం) పథకం, ఆహార హక్కు, విద్య హక్కు, సమాచార హక్కు , ఆరోగ్య మిషన్ వంటివి తెచ్చాము.. మోడీ ఏం చేశారు? ఇచ్చిన హామీలన్నిటిని తుంగలో తొక్కారు..

▸▸మీ మ్యానిఫెస్టో ముస్లిం లీగ్ ముద్రను కలిగి వుందని మోడీ ఆరోపించారు. దీనిపై మీరేమంటారు?

1940ల తొలినాళ్లలో వీరు ముస్లిం లీగ్‌తో జతకలిశారు. ఎన్నికల్లో శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ ముస్లిం లీగ్‌తో చేతులు కలిపారు. అలాంటి వాళ్లు మమ్మల్ని నిందిస్తున్నారు. మహిళలకు ప్రయోజనం కల్పించడం, స్త్రీ శక్తి ఇవన్నీ ముస్లింలీగ్ ఎజెండానా?శ్రామికులకు సరైన వేతనాలు ఇవ్వడం కూడా ముస్లిం లీగ్ ఎజెండానేనా? యువత కోసం 30 లక్షల ఖాళీలను భర్తీ చేసి వారికి అప్రెంటిస్‌షిప్ ఇస్తామనడాన్ని కూడా ఆయన ముస్లిం లీగ్ అజెండా అని చెప్పారు. కిసాన్ (రైతు) కి సహాయం చేయడం కూడా ముస్లిం లీగ్ అజెండానేనా? మోడీ నియంతలా వ్యవహరించాలనుకుంటున్నారు. ఇదే వైఖరి కొనసాగితే భవిష్యత్తులో అస్సలు ఎన్నికలే ఉండవు. ఆయన రాజ్యాంగాన్ని మార్చేస్తారు. ఆయన ఇప్పటికే ప్రజాస్వామ్య సంస్థలను నాశనం చేస్తున్నారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్, విజిలెన్స్, ఆదాయపు పన్ను శాఖను పెద్దయెత్తున దుర్వినియోగం చేస్తున్నారు.

▸▸దక్షిణాదిపై బీజేపీ ప్రత్యేకంగా కేంద్రీకరించడాన్ని మీరు ఎలా చూస్తారు?

ఆయన (మోడీ) తన పార్టీ పునాదిని విస్తరించాలనుకుంటున్నారు.. ప్రధానిగా ఆయనకు చాలా వనరులు ఉన్నాయి. అందుకే దాన్ని పూర్తిగా వినియోగించుకుంటున్నారు.. ఆయనకు పాలనపై శ్రద్ధ లేదు. నిజంగా శ్రద్ధ ఉంటే మారణకాండతో అల్లాడిన మణిపూర్‌లో పర్యటించేవారు. మారణ కాండ సాగిన ఆ ఆరేడు మాసాల్లో ఆయన 14 దేశాలను సందర్శించారు. కానీ ఒక్క రోజైనా మణిపూర్ వెళ్లారా? ఆయన 300కు పైగా ఎన్నికల ప్రసంగాలు, ప్రారంభోత్సవాలు చేశారు. కానీ ఆయన మణిపూర్ వెళ్లి మాట్లాడలేరు. 'నా నిర్ణయం దఢమైనది' అని, 'నాకు 56 అంగుళాల ఛాతీ ఉంది' అని చెబుతారు. మణిపూర్‌లో 'నేను పోరాడతాను, నేను నిన్ను రక్షిస్తాను' అని ఎందుకు చెప్పలేకపోతున్నారు?

▸▸కాంగ్రెస్ మ్యానిఫెస్టో పౌరసత్వ సవరణ చట్టంపై మౌనంగా ఉంది. ఎందువల్ల?

మేం మ్యానిఫెస్టోలో అన్నింటినీ చేర్చలేము. ఎన్నికల కోసమే కొందరు ఇలా చేస్తున్నారు. మేము అలా చేయము. చట్టం ద్వారా దాదాపు 30,000 మంది లబ్ది పొందుతారని ప్రభుత్వం పేర్కొంది. ఈ వ్యక్తులు ఎల్లప్పుడూ భారతీయ పౌరసత్వం పొందడానికి ఇతర ఏర్పాటు విధానాలను కలిగి ఉన్నారు .జాతీయ పౌరసత్వ నమోదు(ఎన్ఆర్సీ), పౌరసత్వ సవరణ చట్టం (సీఏఏ) అమలులోకి వచ్చాయి. ఫలితం 30 సంవత్సరాలు పనిచేసిన ఆర్మీ అధికారి డిటెన్షన్ క్యాంపులో పెట్టారు. అసోంలో దాదాపు 20 మంది పారామిలటరీ జవాన్లను ఎన్ఆర్సీ నుంచి తప్పించారు. ఒక దళిత ఎమ్మెల్యేను కూడా ఎన్ఆర్సీ నుంచి తప్పించారు. దీనిని ప్రభుత్వం ఏ విధంగా సమర్థించుకుంటుంది ?

ఎన్నికల తర్వాత కేటీఆర్ జైలుకే

- మరిన్ని కుంభకోణాలు బయటపడతాయ్ : ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ

నవతెలంగాణ-కామారెడ్డి

లోక్‌సభ ఎన్నికల తర్వాత కేటీఆర్ జైలుకు వెళ్తారని ప్రభుత్వ సలహాదారు షబ్బీర్‌అలీ అన్నారు. కామారెడ్డి లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బీఆర్ఎస్ పార్టీలో చాలామంది జైలుకు వెళ్తారనీ, ఫోన్ ట్యాపింగ్‌లో భార్యాభర్తలు మాటలు వినడం సిగ్గుచేటు అని అన్నారు. ఎంపీ ఎన్నికలు కాగానే కేటీఆర్‌తో పాటు మరికొంత బీఆర్ఎస్ ముఖ్య నాయకులు జైలుకు వెళ్లడం ఖాయమని అన్నారు.గత ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ పోలీస్ ఉన్నత అధికారుల పర్య వేక్షణలో పోలీసు వాహనాలలో డబ్బులు తరలించడం సిగ్గుచేటు అన్నారు .పార్లమెంట్ ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ కనుమరుగవు తుందన్నారు.10 సంవత్సరాలు బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉండి రైతుల ను పట్టించుకోలే దన్నారు.కానీ ఇప్పుడు రైతుల పట్ల మొసలి కన్నీళ్లు కారుస్తున్న దనీ, రైతుల పండించిన ప్రతీ గింజ కాంగ్రెస్ ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, నష్టపోయిన ప్రతి రైతును ఆదుకుంటామని ఆయన భరోసా ఇచ్చారు.



పోటీదారే రిఫరీనా?!



(మొదటి పేజీ తరువాయి)

విషయం అర్థమవుతుంది.

ఇదేమి న్యాయం?

వీరిలో సంజయ్ సింగ్‌కు ఇటీవలే సుప్రీంకోర్టు బెయిల్ ఇచ్చింది. ఇక్కడ ఆసక్తికరమైన విషయమేమంటే సంజయ్ సింగ్ బెయిల్ అభ్యర్థనను తోసిపుచ్చిన ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తే కేజ్రీవాల్ అరెస్టును సమర్థించారు. సంజయ్ తన వాదనలను సుప్రీంకోర్టులో పునరుద్ఘాటిం చారు. హైకోర్టు ఆదేశాలను తోసిపుచ్చిన సుప్రీంకోర్టు ఆయనకు బెయిల్ మంజూరు చేసింది. కేజ్రీవాల్ ముఖ్యమంత్రి అని, ఆయన ముఖ్యమైన రాజకీయ నాయకుడని అంటూ వెసులుబాటు కల్పించేందుకు ఢిల్లీ హైకోర్టు నిరాకరించింది. అయితే అదే న్యాయమూర్తి మరో నాయకుడు దిలీప్ రే శిక్షను వాయిదా వేశారు. దిలీప్ ముఖ్య రాజకీయ నేత అని, ఆయన ఎన్నికల్లో పోటీ చేయాల్సి ఉన్నదని చెప్పారు. దిలీప్ రేకు ఇప్పటికే శిక్ష పడింది. కానీ కేజ్రీవాల్‌పై కేసు ఇంకా పూర్తి కాలేదు. దిలీప్ రే బీజేపీ తరఫున ఎన్నికల్లో పోటీ చేస్తారని లేదా ఆ పార్టీకి మద్దతు ఇస్తారని వదంతులు వినవస్తున్నాయి. న్యాయమూర్తి పక్షపాత వైఖరిని అందరూ గుర్తించారు.

నోటీసులతో చికాకులు

రాజకీయ నాయకుల అరెస్టులు ప్రతిపక్షాల ఎన్నికల ప్రచారంపై తప్పనిసరిగా ప్రభావం చూపుతాయి. అరెస్టులే కాదు...వివిధ కేంద్ర ప్రభుత్వ సంస్థలు ప్రతిపక్ష పార్టీలకు చెందిన ఇతర నేతలకు వేర్వేరు అంశాలపై నోటీసులు పంపుతున్నాయి. దాదాపు పాతిక సంవత్సరాల నాటి కేసులో బీహార్ మాజీ ముఖ్యమంత్రి, ప్రముఖ ప్రతిపక్ష నేత లాలూ ప్రసాద్ యాదవ్‌కు మధ్యప్రదేశ్ నుండి అరెస్ట్ వారంట్ పంపారు. ప్రతిపక్ష నేతలను గందరగోళంలో పడేయాలని, ఎన్నికల ప్రచారంపై పూర్తి స్థాయిలో దృష్టి సారించకుండా వారిని చికాకు పెట్టాలని కేంద్ర దర్యాప్తు సంస్థలు భావిస్తున్నట్లు స్పష్టమవుతోంది.

కాంగ్రెస్‌ను టార్గెట్ చేసి

కేజ్రీవాల్ అరెస్టుతో కేంద్రం శాంతించలేదు. దేశంలోని అతి పెద్ద ప్రతిపక్ష పార్టీ అయిన కాంగ్రెస్‌కు ఐటీ శాఖ నోటీసు పంపింది. రూ.1,800 కోట్ల బకాయిలు చెల్లించాలని కోరింది. దానికి ముందే ఎలాంటి సమాచారం ఇవ్వకుండా కాంగ్రెస్ బ్యాంక్ ఖాతా నుంచి ప్రభుత్వం రూ.135 కోట్లను తీసేసుకుంది. అంతే కాదు...ఆ పార్టీకి చెందిన బ్యాంక్ ఖాతాలన్నింటినీ స్తంభింపజేసింది. డబ్బు లేకపోతే ప్రచారం చేయలేదన్న ఉద్దేశంతోనే ప్రభుత్వం ఈ చర్యకు పాల్పడిందని కాంగ్రెస్ ఆరోపించింది.

బీజేపీలో చేరగానే అటకెక్కిన కేసులు

అరెస్టులు, వేధింపుల సంగతి పక్కన పెడితే ప్రతి రోజూ ఎవరో ఒక ప్రతిపక్ష నాయకుడుబీజేపీలో చేరిపోతున్నారు. ప్రభుత్వ దర్యాప్తు సంస్థల భయంతోనే వారంతా ప్రతిపక్ష పార్టీలను వదిలి బీజేపీ తీర్థం పుచ్చుకుంటున్నారన్నది వాస్తవం. ఉదాహరణకు అమ్‌ఆద్మీ పార్టీ నాయకుడొకరు పార్టీకి గుడ్‌బై చెప్పారు. ఇటీవలే ఆయన నివాసంపై ఈడీ దాడి చేసింది. మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, కాంగ్రెస్ సీనియర్ నేత అశోక్ చవాన్, మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎన్సీపీ నాయకుడు అజిత్ పవార్ బీజేపీ గూటికి చేరారు. వారిద్దరినీ జైలుకు పంపుతామని అంతకుముందే సాక్షాత్తూ ప్రధాని మోడీ హెచ్చరించారు. ఇలా బీజేపీలో చేరుతున్న ప్రతిపక్ష నేతలపై 'ది ఇండియన్ ఎక్స్‌ప్రెస్' పత్రిక ఓ కథనాన్ని ప్రచురించింది. పాతిక మంది నాయకుల రికార్డులను ఆ పత్రిక పరిశీలించింది. బీజేపీలో చేరగానే వారిలో 23 మందిపై ఉన్న కేసులను మూసేశారని తెలిపింది.

ప్రత్యామ్నాయ మీడియాపై వేధింపులు

ఇక బడా మీడియా సంస్థల విషయానికి వస్తే అవన్నీ ప్రభుత్వానికి కొమ్ము కాస్తున్నాయి. బీజేపీని, నరేంద్ర మోడీని ఆకాశానికి ఎత్తుతూ కథనాలు వండి వారుస్తున్నాయి. ఎన్నికల తేదీలు ప్రకటించిన తర్వాత మీడియా వేదికలు కొన్ని కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయి. వీటిని ప్రధాని మోడీ, ఆయన మంత్రులు ప్రచారం కోసం పూర్తిగా వినియోగించుకుంటున్నారు. ప్రతిపక్షాలు బలహీ నంగా ఉన్నాయని, మోడీకి జనాదరణ బాగా ఉన్నదని, ఆయనకు ప్రత్యామ్నాయమే లేదని కార్పొరేట్ మీడియా సంస్థలు ఊదరగొడుతున్నాయి. ఈ మీడియాకు సమాం తరంగా ప్రతిపక్షాల గొంతుకను వినిపిస్తున్న మీడియాను ప్రభుత్వం అణచివేస్తోంది. ప్రభుత్వాన్ని విమర్శిస్తున్న పలు యూట్యూబ్ ఛానల్స్‌కు నోటీసులు ఇస్తోంది. కొన్నింటిని బలవంతంగా మూసివేస్తోంది. ఇలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వం తప్ప ఇతర పార్టీల అభిప్రాయాలను తెలుసుకునే అవకాశం ప్రజలకు లేకుండా పోయింది.

మళ్లీ మొదలైన మత రాజకీయాలు

ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించిన మొదటి రోజు నుండే ప్రధాని సహా బీజేపీ ప్రచారకులు అందరూ మత ప్రాతిపదికన ఓటర్లను విభజించే ప్రయత్నాన్ని ప్రారంభించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలోని ప్రతి పేజీలోనూ ముస్లింలీగ్ ముద్ర కన్పిస్తోందని ప్రధాని మోడీ ఆరోపించారు. అంతేకాదు...ప్రతిపక్ష పార్టీలు శ్రీరాముడికి వ్యతిరేకమని నిందించారు. అలాంటి పార్టీలకు బుద్ధి చెప్పాలని ప్రజలకు పిలుపునిచ్చారు. బీజేపీ నేతలు తమ విద్వేష ప్రసంగాల ద్వారా ఎన్నికల ప్రవర్తనా నియమావళిని బాహాటంగానే ఉల్లంఘిస్తున్నారు. అయితే ప్రధాని నియమించిన ఎన్నికల కమిషన్ ఆ పార్టీని నిషేధించగలదా?





సంపాదకీయం

వెలుగు తొవ్వ



'అతడు జాతిబువ్వ, అతడు వెలుగుతొవ్వ, అతడు పాలబువ్వ, అతడు నిప్పురవ్వ' అని అంబేద్కర్ ఏమిటో కవితాత్మకంగా చెబుతారు ఎండ్లూరి సుధాకర్. నిజమే భారతదేశంలోని సామాజిక విభజనపై, అసమానత్వంపై, అస్పృశ్యతా దుర్మార్గంపై జీవితాంతమూ పోరాడిన యోధుడు అంబేద్కర్. సమానతా విలువను హక్కుగా చేసిన రాజ్యాంగ నిర్మాణ నాయకుడు, దేశంలోని అణగారిన జనుల గుండె చప్పుడూ అయిన బాబాసాహెబ్ రాంజీ అంబేద్కర్ చిరస్మరణీయ నాయకుడు. ఆ మహనీయుని జన్మదిన సందర్భంగా ఆయన మనకందించిన విలువల్ని, ఆశయాలనూ మననం చేసుకుని, నేడు వాటికి ఎదురౌతున్న సవాళ్లను ఎలా అధిగమించాలో ఆలోచించాల్సిన అవసరం ఏర్పడింది. మాటల్లో అంబేద్కర్‌ను పొగుడుతూనే ఆయన ఆశయాలను నిలువునా పాతేస్తున్న పాలకుల దుష్ట పన్నాగాలను పసికట్టకపోతే, రేపు పబ్లిక్‌గానే హత్యకు పూనుకుంటారనేది నిష్టుర సత్యం. ముఖ్యంగా సామాన్య ప్రజల, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం జీవితపర్యాంతమూ చేసిన కృషికి పూర్తి విరుద్ధమైన పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి.ఆ ప్రజల హక్కులకు, జీవితాలకు పెద్ద ప్రమాదం ఎదురుకాబోతున్నది.


> భారత ప్రజలమైన మనకు మనమే ఏర్పాటు చేసుకున్న స్వేచ్ఛా పత్రంగా రాజ్యాంగం నిర్మితమైంది. మహిళలను బానిసలుగా చూసిన విధానం నుంచి, వారికీ ఆస్తి హక్కును, విద్యను, సమానతను అందించింది రాజ్యాంగమే. మత స్వేచ్ఛను కలిగించి, అంటరానితనం, అన్నిరకాల వివక్షతలను చట్ట విరుద్ధం చేయడం రాజ్యాంగం ద్వారానే సాధ్యమయింది. భారత రాజ్యాంగంలో అభాగ్యులకు, అనాథలకు, పరాజితులకు అవకాశాలతో పాటు అస్తిత్వం, ఆత్మగౌరవం పొందేలా అంబేద్కర్ కృషి చేశారు.

అంబేద్కర్ అణగారిన వర్గాల ప్రజలకోసం ప్రత్యేక కృషి చేసినప్పటికీ, ఈ దేశ ప్రజలందరి క్షేమం కోసం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం కోసం పనిచేసిన సమతా సంపన్నుడాయన. ఆయన పనిచేసిన ముఖ్యమయిన విషయాలు, కుల నిర్మూలన, అస్పృశ్యతా నివారణ, ఆర్థిక సమత, మానవ హక్కులు, బలహీనవర్గాల సాధికారత. వీటి సాధన ప్రాతిపదికగానే మన దేశానికి రాజ్యాంగ నిర్మాణాన్ని గావించిన మేధోఘనుడు. అంబేద్కర్ ఆశయాలనే కాదు, ఆయన్ను కూడా కించపరిచే విధంగా రాజ్యాంగం ఆయనొక్కడేమీ రాయలేదని, 288 మందిలో ఆయనొకడనీ ప్రేలాపిస్తున్న ఘటనలూ చూస్తున్నాము. ఎంతమంది కమిటీలో వున్నా ప్రధాన పాత్ర వహించింది అంబేద్కరే. 'రాజ్యాంగం నైపుణ్యం కలిగిన పైలట్ పనిని అంబేద్కర్ నిర్వహించాడనీ' అధ్యక్షుడు బాబు రాజేంద్రప్రసాద్ కొనియాడాడు. 'రాజ్యాంగ నిర్మాణంలో డా॥ అంబేద్కర్ కంటే ఎక్కువ శ్రద్ధ, ఇబ్బంది ఎవరూ తీసుకోలేదు' అని నాటి ప్రధాని నెహ్రూ అన్నారు. 1948లోనే డ్రాఫ్టింగ్ కమిటీ సభ్యులు టి.టి. కృష్ణమాచారి మాట్లాడుతూ 'మరణం, అనారోగ్యం, ఇతర ఆందోళనల కారణంగా చాలామంది సభ్యులు గణనీయమైన రచనలు చేయలేకపోయినందున, ఈ రాజ్యాంగాన్ని రూపొందించే భారం అంబేద్కర్‌పై పడింది' అని అన్నారు. కాబట్టి ఒక దాడి జరిగే ముందు చేసే నీచ ప్రచారం ఇది.

ప్రపంచంలోనే పేరెన్నికగన్న మేధావి, దార్శనికుడు అయిన అంబేద్కర్, రాజ్యాంగం ద్వారా మనకేమిచ్చాడు అని పరిశీలిస్తే, రాజ్యాంగానికి పూర్వం భారతదేశం మనుస్మృతి రాజ్యం. అప్రజాస్వామ్య రాజ్యం. లౌకికేతర రాజ్యం, నియంతృత్వ రాజ్యం, రాజ్యాంగం వచ్చాక లౌకిక ప్రజాస్వామిక దేశం అయింది. స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వాలు భారత ప్రజలకు లభించడానికి కారణాలయ్యాయి. ముఖ్యంగా భారత ప్రజలమైన మనకు మనమే ఏర్పాటు చేసుకున్న స్వేచ్ఛా పత్రంగా రాజ్యాంగం నిర్మితమైంది. మహిళలను బానిసలుగా చూసిన విధానం నుంచి, వారికీ ఆస్తి హక్కును, విద్యను, సమానతను అందించింది రాజ్యాంగమే. మత స్వేచ్ఛను కలిగించి, అంటరానితనం, అన్నిరకాల వివక్షతలను చట్ట విరుద్ధం చేయడం రాజ్యాంగం ద్వారానే సాధ్యమయింది. భారత రాజ్యాంగంలో అభాగ్యులకు, అనాథలకు, పరాజితులకు అవకాశాలతో పాటు అస్తిత్వం, ఆత్మగౌరవం పొందేలా అంబేద్కర్ కృషి చేశారు. అన్నింటికంటే ముఖ్యంగా భారతీయ వాస్తవిక జీవన విలువ అయిన 'భిన్నత్వంలో ఏకత్వం' స్ఫూర్తినిచ్చింది రాజ్యాంగమే.

ఇంతటి మహత్తరమైన రాజ్యాంగాన్ని మార్చేందుకు కుట్ర పన్నుతున్నది ఆరెస్సెస్, బీజేపీ దాని మిత్రపక్షాలు. 1927లో మహద్ పోరాటంలో మనుస్మృతిని తగులబెట్టి, అదెంత విచ్ఛిన్నకర బోధనో, దాన్ని నిర్మూలించాలని పిలుపునిచ్చాడు అంబేద్కర్. కానీ తమ ప్రాచీన భారత రాజ్యాంగం మనుస్మృతి మాత్రమే అని ఆరెస్సెస్ ప్రకటించింది. మన నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ బహిరంగంగానే రాజ్యాంగాన్ని మారుస్తామని చెప్పాడు. ఇక కర్నాటక బీజేపీ ఎంపీ అనంత కుమార్ హెగ్డె, మాకు 400 ఎంపీ సీట్లిస్తే రాజ్యాంగాన్ని సమూలంగా మార్చేస్తామని, రద్దుచేస్తామని ప్రకటించాడు. ఇప్పటికి మనకున్న హక్కులన్నీ రాజ్యాంగం ఇచ్చినవే. రాజ్యాంగపు విలువలన్నీ ధ్వంసం చేస్తున్నారు వీళ్లు. ఇంకోవైపు ప్రభుత్వ రంగాన్ని ప్రయివేటుపరం చేసి, సామాజిక న్యాయాన్నీ రిజర్వేషన్లనూ లేకుండా చేసేస్తున్నారు. ప్రజాస్వామ్యం, ఫెడరలిజంపైనా దాడి ఆరంభించారు. ఇప్పుడు, అంబేద్కర్ జయంతి స్ఫూర్తితో, రాజ్యాం గాన్నీ, ప్రజాస్వామిక విలువలనూ వారి నుంచి రక్షించుకోవాలి. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో, రాజ్యాంగం మనకిచ్చిన ఓటుహక్కుతో ఈ పనికి మనం పూనుకోవడమే అంబేద్కర్ ఆశయానికి నిజమైన కొనసాగింపు.

ఎన్డీయే హ్యాట్రిక్' ఎంత నిజం?



తెలకపల్లి రవి

మరో వారం రోజుల్లోనే భారత దేశంలో ఎన్నికల ఓటింగు తొలిదశ మొదలవుతుంది. నెల రోజుల్లో అంటే మే13వ తేదీన తెలుగు రాష్ట్రాల్లో పోలింగ్ జరుగునుంది. ఈ విధంగా ఎన్నికల తేదీ దగ్గర పడుతున్న కొద్దీ రాజకీయ కథనాల సమూర్పణలో చాలా మార్పు గమనించవచ్చు. పోల్ నారేటివ్స్ అనబడే ఈ ఎన్నికల కథనాలు రెండు మాసాల కిందటికీ ఇప్పటికీ ఎలా మారిపోతున్నాయో చూస్తే ఆశ్చర్యం కలగొచ్చు. నమో మోడీ తప్ప మరో మాటే లేని పరిస్థితి మారిపోవడం ఎవరైనా ఒప్పుకోకతప్పని స్థితి.అదే తెలంగాణలో చూస్తే మూడు నాలుగు నెలల కిందట కేసీఆర్ బీఆర్ఎస్ నామజపమే. అంతకుముందు తెలంగాణలో రాబోయేది బీజేపీనే అన్న మోతలో ప్రధాని మోడీ హోంమంత్రి అమిత్ షాలు పదేపదే ప్రదక్షిణలు చేసేవారు. ఇప్పుడు అది గతం. ఏపీలోనూ బీజేపీ, జనసేనలున్న ఎన్డీయేతో టీడీపీ కలిస్తే ఏదో మంత్రజాలం జరిగిపోతుందని వారి అనుకూల మీడియా మోతమోగిస్తుండేది. ఇప్పుడు చూస్తే వారి కూటమి ఏర్పడి మోడీ కూడా సందర్శించి వెళ్లారు గానీ సీట్ల సర్దుబాటు, ఎన్నికల ఎజెండా ఏదీ స్పష్టత లేని స్థితి. పాలక వైసీపీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మోడీకి చాలా దగ్గర గనక పొత్తుకు ఒప్పుకోరనే కథనం వారి వైపు నుంచి వినిపిస్తూనే వుండేది. ఎంత సేపటికీ టీడీపీని, ఏపీ బీజేపీ నాయకత్వాన్ని తప్ప జాతీయ బీజేపీని కనీసం ప్రస్తావించేవారు కాదు. మొత్తంపైన ఇరు పక్షాలూ బీజేపీ దిశలోనే వున్నా మరోవైపు చూస్తే 2014లో బీజేపీ,టీడీపీ,జనసేన కూటమి ఏపీని మోసం చేసిందని ముఖ్యమంత్రి జగన్ అనక తప్పనిస్థితి. దాన్ని బట్టి ఆయన ఏదో మోడీపై పోరాడుతున్నారనుకున్నా పొరబాటే. ఆ మాటకొస్తే పొత్తు పెట్టుకున్న టీడీపీని కూడా కేంద్ర బీజేపీని ప్రసన్నం చేసుకోవడానికి నానా తంటాలు పడుతున్న పరిస్థితి. ప్రతి సభలో ఎన్డీయే పొత్తును సమర్థించుకోలేక తంటాలు పడుతున్న చంద్రబాబు తీరు ఆసక్తి గొల్పుతుంది. సీపీఐ(ఎం) నాయకులు చెబుతున్నట్టు పొత్తుపార్టీలు, తొత్తు పార్టీలు కూడా భరించలేని విధంగా బీజేపీ వ్యవహరిస్తుందంటే దానికి కారణం దేశవ్యాపితంగా ఆ పార్టీ ఎదుర్కొంటున్న గడ్డు పరిస్థితులే.

ఈ స్థానాలైనా ఎలా నిలుస్తాయి?

మోడీ బిల్డప్‌ను మోయవలసిన అగత్యం లేదని గత వారం ఈ శీర్షికలో చెప్పుకున్న విషయం. ఎంతటి ప్రతికూల పరిస్థితుల్లోనైనా ఒక రాజకీయ ప్రత్యామ్నాయం కోసం ప్రయత్నం కొనసాగవలసిందేనన్నది దాని సారాంశం. జాతీయ మీడియా దాదాపుగా బీజేపీ గుప్పిట్లో వుండిపోయింది గనక ఇప్పటి వరకూ బీజేపీ కోణంలోనే నడిచిన ఎన్నికల కథనాలు మరింత సమగ్రంగా వీక్షిస్తే తప్ప సంపూర్ణదృశ్యం బోధపడదు.మోడీకి 400 స్థానాలు వస్తాయనేది కేవలం మైండ్‌గేమ్ మాత్రమేనని ఇప్పుడు అందరూ ప్రస్తావిస్తున్న మాట. అదే సమయంలో రెండోవైపున కాంగ్రెస్ ఇండియా వేదికల మాటేమిటని కూడా చూడాలి. ప్రేమ్ ఫణిక్కర్ అనే ఓ జర్నలిస్టు ఇదే భావనతో వైర్ పత్రికలో కీలకమైన వ్యాఖ్యలు చేశారు. బీజేపీకి ఇప్పుడు పార్లమెంటులో వున్నది 289 మాత్రమే వున్నాయని ఆయన మొదట తేల్చేశారు. ఈ స్థానాలన్నీ ఎలా నిలుపకోవడమనేది పెద్ద సవాలు కాగా ఏకంగా అది రెట్టింపు కావడమేంటని ఆయనప్రశ్న వేశారు.ఇప్పటికిప్పుడే మోడీ ఓడిపోతాడని తాను చెప్పడం లేదని కూడా ఆయన స్పష్టం చేస్తూనే ఆయన ఈ పోల్‌నారేటివ్ ఎంత అవాస్తవమో నిరూపించే ఉదాహరణలిచ్చారు.ఒక విధంగా ఇది 'ఇండియా' గురించిన కథనం కూడా.



రద్దయ్యే పదిహేడవ లోక్‌సభలో బీజేపీ 303 స్థానాలతో బయలుదేరిన మాట నిజమే. 303 స్థానాలు గెలిచినప్పటికీ అందులో 14 మంది వివిధ కారణాల వల్ల రాజీనామా చేయడం,ఇద్దరు చనిపోవడం ఇందుకు కారణం. ఛత్తీస్‌గఢ్‌లో ముగ్గురు, మధ్యప్రదేశ్‌లో ఐదుగురు,రాజస్థాన్‌లో ముగ్గురు అసెంబ్లీలకు మారారు. ఇది నిస్సందేహంగా ఆ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలలో సవాలును చెబుతుంది. ఇక ఇద్దరు మహారాష్ట్ర, రాజస్థాన్‌లలో ఇద్దరు చనిపోయారు. బెంగాల్‌లో బీజేపీ ఎంపీ స్థానం శతృఘ్నసిన్హా టీఎంసీ తరపున గెలిచారు. కనుక ఇప్పుడు 370 లేదా 400 స్థానాలంటే ఉన్నవన్నీ గెలుచుకోవడమే గాక మరో 67 తెచ్చుకోవాలి. ఆ అవకాశం ఎక్కడుంది? కర్నాటకలో గతంలో 28కి 25 వచ్చాయి.ఇప్పుడు ఇందులో సగమైనా కాంగ్రెస్‌కు పోతాయి.ఢిల్లీలో

> జాతీయ మీడియా దాదాపుగా బీజేపీ గుప్పిట్లో వుండిపోయింది గనక ఇప్పటి వరకూ బీజేపీ కోణంలోనే నడిచిన ఎన్నికల కథనాలు మరింత సమగ్రంగా వీక్షిస్తే తప్ప సంపూర్ణదృశ్యం బోధపడదు.మోడీకి 400 స్థానాలు వస్తాయనేది కేవలం మైండ్‌గేమ్ మాత్రమేనని ఇప్పుడు అందరూ ప్రస్తావిస్తున్న మాట.అదే సమ యంలో రెండోవైపున కాంగ్రెస్ ఇండియా వేదికల మాటేమిటని కూడా చూడాలి. ప్రేమ్ ఫణిక్కర్ అనే ఓ జర్నలిస్టు ఇదే భావనతో వైర్ పత్రికలో కీలకమైన వ్యాఖ్యలు చేశారు. బీజేపీకి ఇప్పుడు పార్లమెంటులో వున్నది 289 మాత్రమే వున్నాయని ఆయన మొదట తేల్చేశారు. ఈ స్థానాలన్నీ ఎలా నిలుపకోవడమనేది పెద్ద సవాలు కాగా ఏకంగా అది రెట్టింపు కావడమేంటని ఆయన ప్రశ్న వేశారు.

గతసారి మొత్తం ఏడు స్థానాలు తెచ్చుకుంది. ఈ సారి తమవే సందేహం వుండి దాదాపు అభ్యర్థులందరినీ మార్చినా ముఖ్యమంత్రి కేజ్రీవాల్ అరెస్టు తర్వాత కాంగ్రెస్, ఆప్ కలసి పోటీ చేస్తున్నందున ఏమయ్యేది చెప్పలేని పరిస్థితి. మహారాష్ట్రలో గతంలో అవిభక్త శివసేనతో కలసి 23 తెచ్చుకుంటే ఇప్పుడు ముక్కలు ముక్కలైపోయిన పార్టీలతో కలసి ఆ ఫలితం రావడం అసాధ్యం. ఉత్తరప్రదేశ్‌లో గతంలో 80కి 62 వచ్చాయి. కానీ ఇప్పుడు సమాజ్‌వాదీ పార్టీ కాంగ్రెస్‌లు పూర్తి అవగాహనతో ఢీకొంటున్నాయి. ఆప్ పూర్తి మద్దతు ప్రకటించింది. కనుక తగ్గడమే తప్ప పెరగడం ఉండదు.(మాయావతి ఊగిసలాట కూడా ఇందుకు దోహదం చేయొచ్చు) బీహార్‌లో గతంలో 40కి 17 వచ్చాయి కానీ ప్రతిష్ట కోల్పోయిన నితీశ్ కుమార్ నాయకత్వంలోని ఎన్డీయేకన్నా తేజస్వి యాదవ్ నాయకత్వంలో పూర్తి అవగాహనకు వచ్చిన 'ఇండియా' అవకాశాలు మెరుగ్గా వుండబోతాయి. గతసారి ఉన్న 29లో28 తెచ్చుకున్న మధ్యప్రదేశ్‌లోనూ తగ్గడమే,(శాసనసభలో కాంగ్రెస్ ఓటింగు కూడా అదే చెబుతుంది) హర్యానాలో రైతాంగ ఉద్యమ ప్రభావం బీజేపీకి వ్యతిరేకంగానే వుంది.ఇక రాజస్థాన్‌లో కాంగ్రెస్ ప్రచార బాధ్యత యువనేత సచిన్ పైలెట్‌కు అప్పగించడం వల్ల బీజేపీ గతంలో వలె 25కు 24 తెచ్చుకోవడం జరిగేపని కాదు. అంటే ఈ రాష్ట్రాల్లో గతసారి 285లో 210 తెచ్చుకున్న బీజేపీ కోల్పోయే అవకాశాలే అత్యధికం. అంటే తక్కిన దేశంలో 128 స్థానాలున్న దక్షిణాదిన, 42స్థానాలు గల బెంగాల్‌లో, పంజాబ్ 13లో ఫలితాలు తారు మారు కావాలి. ఎందుకంటే 2019లో ఇక్కడ 128లో బీజేపీ కేవలం29 మాత్రమే గెలవగలిగింది. అందులోనూ 24 కర్నాటకను తుడిచిపెట్టడం వల్లనే. మరోనాలుగు తెలంగాణ, ఇప్పుడు కర్నాటకలో సగం కోల్పోవడం అనివార్యం. తెలంగాణలో ఒకటో అరో పెరగొచ్చు తప్ప మరెక్కడా ఆ అవకాశం లేదు, కనుక 400, 370 సీట్ల కథలు ఎన్ని వందల సార్లు చెప్పినా అవి కథలే తప్ప నిజాలు కాబోవు.

బీజేపీయేతర శక్తుల బలం

ఇంకోవైపున ఇండియా వేదిక సంగతి చూస్తే తెలంగాణ, కర్నాటక, తమిళనాడు, కేరళ, బెంగాల్, ఢిల్లీ, పంజాబ్ వేదిక పార్టీల ఆధ్వర్యంలో ఉన్నాయి. మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, బీహార్‌లలో ఇండియా పూర్తి అవగాహనతో ముందుకు పోతున్నది. కేరళ, బెంగాల్‌లో ఇండియాలోని పార్టీలే అటూ ఇటూ వున్నాయనేది ప్రతికూలంగా చూపుతుంటారు గానీ నిజానికి అది ఎన్డీయేకు వ్యతిరేకమైన అంశమే. ఎందుకంటే ఎటూ అవి ఇండియాతోనే వుంటాయి. కాశ్మీర్‌లో లోక్‌సభ సీట్లు రెండే అయినా జాతీయ ప్రాధాన్యత వుంటుందనేది వాస్తవం, ఒరిస్సాలో బీజేడీ ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ బీజేపీతో చర్చలు జరిపినా పొత్తుకు సిద్ధం కాలేదు. ఏపీలో వైసీపీ బీజేపీనే బలపరుస్తున్నా పొత్తు వుండదు. ఈ విధంగా చూస్తే బీజేపీయేతర పార్టీల బలం ఎక్కువగా వుంటుంది. వాస్తవానికి ఈ మొత్తంలో ఇద్దరు నితీశ్ కుమార్,చంద్రబాబు నాయుడు అటు మారకపోయి వుంటే పరిస్థితి మరింత భిన్నంగా వుండేది. కానీ బీజేపీవల్ల టీడీపీకి నష్టం తప్ప లాభం వుండదనే అత్యధికుల

> ఇండియా గెలిస్తే దేశ ఆయుధ శక్తిని దెబ్బతీస్తుందని మోడీ తాజాగా ఆరోపించడం చూస్తే రెచ్చ గొట్టడానికి ఎంతగా ప్రయత్నం జరుగుతున్నదీ తెలుస్తుంది. కాశ్మీర్‌లోనూ ఇదే విధమైన ప్రచారం చేసి వచ్చారు. కాంగ్రెస్ రామమందిరం కట్టనివ్వలేదని మరోచోట ఆరోపించారు. ఏదో విధంగా మతపరమైన ఉద్వేగాలను పొరుగుదేశాలతో వివాదాలను ముందుకు తెచ్చే పాత ఎత్తుగడ పునరావృతం చేస్తున్నారు. ఇవన్నీ కూడా ఎన్డీయే మరీ ముఖ్యంగా బీజేపీ కంగారునే సూచిస్తాయి. ఏపీలో టీడీపీతో పొత్తు కుదర్చుకోవడంలోనూ ఈ అనివార్యతే గోచరిస్తుంది. అయితే ఇవన్నీ మెజార్టీ తెచ్చిపెట్టబోవు. ప్రతిపక్షాలపై మోడీ నిరంకుశ దాడని కేజ్రీవాల్ అరెస్టుతో పరాకాష్టకు చేరిందనీ, ఇదే బీజేపీకి నష్టదాయకమవుతుందని కేంద్ర కేబినెట్ మాజీ కార్యదర్శి కెఎం చంద్రశేఖర్ రాస్తున్నారు.

అభిప్రాయంగా వుంది. ఆ భయం వారి నాయకత్వంలోనూ వుంది. మోడీ నాయకత్వం అనేదే ఎన్డీయేకు పెద్ద అనుకూలాంశమని చెప్పుకోగా తాజా సర్వేల్లో అది కూడా బాగా పడిపోతున్నది. ఉదాహరణకు లోక్‌నీతి సిఎస్‌డిస్ సర్వేలో మోడీ పట్ల మొగ్గుచూపినవారు 48శాతం మాత్రమే ఉన్నారు. ఇది గతంలో 67శాతం వరకూ వుండేది.కొద్దిగానో పూర్తిగానో ఈ ప్రభుత్వం పట్ల అసంతృప్తి వ్యక్తం చేసినవారి శాతం 30 నుంచి 39కి పెరిగింది.నిరుద్యోగం పేదల సంక్షేమం వంటి విషయాల్లో కేవలం 90 శాతం వరకూ అసంతృప్తి నెలకొంది. మోడీకి 48శాతం రాహుల్‌గాంధీకి 27శాతం వుంది గనక ఆయనకు తిరుగులేదని చిత్రించవచ్చు గాని వాస్తవానికి రాహుల్ ప్రధాని అభ్యర్థి అని ఇండియా ప్రకటించిందేమీ లేదు.కనుక ఈ పోలికే నిరాధారమైంది. వివిధ జాతీయ రాష్ట్ర స్థాయి అంశాలు విజయాలు కలిసి బీజేపీయేతర కలయికకు దారితీసే అవకాశం కాదనలేనిది.

సిద్ధరామయ్య జోస్యం

ఈ విషయంలో కర్నాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఆసక్తికరమైన కోణం ఆవిష్కరించారు. ఇండియాకూ స్పష్టమైన ఆధిక్యత రాకపోయినా ఎన్డీయేకు కూడా ప్రభుత్వ ఏర్పాటుకు తగినన్ని సీట్లు రాబోవని అంచనా చెప్పారు. బీజేపీ లేకుండా కేంద్రంలో సర్కారు ఏర్పాటుకు అవకాశం వుంటుందన్నారు.దేశవ్యాపితంగా బీజేపీకి వ్యతిరేకంగా కనిపించని నిరసన వున్నదనీ, ఈ నిశ్శబ్ద ఓటింగు మోడీ సర్కారును ఓడిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. బీజేపీకి 200కు పైన సీట్లు రావచ్చేమో గాని మెజార్టీ చేరుకోజాలదని స్పష్టం చేశారు.దక్షిణాది పార్టీలు బీజేపీ వ్యతిరేక శక్తులు కలిస్తే నవీన్ పట్నాయక్ కూడా చేతులు కలపొచ్చని వ్యాఖ్యానించారు. 1991లో, 1996లో కూడా దక్షిణాది బలమే ప్రత్యామ్నాయ ప్రభుత్వాలకు దారితీయడం ఇక్కడ గుర్తుచేసుకోవచ్చు.రాబోయే కాలంలో దక్షిణాదిన ప్రధాని రావచ్చని రేవంత్‌రెడ్డి కూడా వ్యాఖ్యానించడం గమనార్హం.ఎవరికీ మెజార్టీ రాకూడదని జగన్ కూడా పదేపదే చెబుతుంటారు. కనుక ఎన్నికల అనంతర దృశ్యాన్ని ఏకపక్షంగా అంచనా వేయడం పొరబాటే. ఇండియా గెలిస్తే దేశ ఆయుధ శక్తిని దెబ్బతీస్తుందని మోడీ తాజాగా ఆరోపించడం చూస్తే రెచ్చ గొట్టడానికి ఎంతగా ప్రయత్నం జరుగుతున్నదీ తెలుస్తుంది. కాశ్మీర్‌లోనూ ఇదే విధమైన ప్రచారం చేసి వచ్చారు. కాంగ్రెస్ రామమందిరం కట్టనివ్వలేదని మరోచోట ఆరోపించారు. ఏదో విధంగా మతపరమైన ఉద్వేగాలను పొరుగుదేశాలతో వివాదాలను ముందుకు తెచ్చే పాత ఎత్తుగడ పునరావృతం చేస్తున్నారు. ఇవన్నీ కూడా ఎన్డీయే మరీ ముఖ్యంగా బీజేపీ కంగారునే సూచిస్తాయి. ఏపీలో టీడీపీతో పొత్తు కుదుర్చుకోవడంలోనూ ఈ అనివార్యతే గోచరిస్తుంది. అయితే ఇవన్నీ మెజార్టీ తెచ్చి పెట్టబోవు. ప్రతిపక్షాలపై మోడీ నిరంకుశ దాడని కేజ్రీవాల్ అరెస్టుతో పరాకాష్టకు చేరిందనీ, ఇదే బీజేపీకి నష్టదాయకమవుతుందని కేంద్ర కేబినెట్ మాజీ కార్యదర్శి కెఎం చంద్రశేఖర్ రాస్తున్నారు. ఈ పరిస్థితులలో ఇండియా వేదికలో పెద్దపార్టీగా ఉన్న కాంగ్రెస్ తన పాత్ర సక్రమంగా నిర్వహించడం చాలా కీలకం. ఏపీలో ఎలాగో చర్చలు సీపీఐ(ఎం) సర్దుబాట్ల తర్వాత ఒక అవగాహన కుదిరింది గాని తెలంగాణలో ఇప్పటికీ ఇంకా వామపక్షాలతో చర్చలకు చొరవ తీసుకున్నదే లేదు.కాంగ్రెస్ బలంగా ఉన్న చాలా రాష్ట్రాలలోనే ఇండియా పొత్తులు కుదరకపోవడం ఒక నిజం. బీజేపీ మత రాజకీయాలు ఏకపక్ష ధోరణులపై నిరసన ప్రజల తీర్పులో ప్రతిబింబించాలంటే కాంగ్రెస్ మరింత వాస్తవికంగా వ్యవహరించాలి. ■

> డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ వేల సంవత్సరాల భారతదేశ చరిత్రని, ముఖ్యంగా హిందూ సమాజాన్ని మరీ ముఖ్యంగా హిందూ మత ఆవిర్భావం, దాని పెరుగుదలను అత్యంత లోతుగా అధ్యయనం చేసిన మీదట ఆయన చేసిన మరో అతి ముఖ్యమైన హెచ్చరిక ఏమంటే "హిందూ రాజ్యమనేదే ఒక వాస్తవ రూపం తీసుకుంటే ఎటువంటి అనుమానం లేకుండా అది ఈ దేశానికి అత్యంత విధ్వంసపూరితమైనది అవుతుందని చెప్పవచ్చు. అందువలన హిందూ రాజ్యస్థాపన అనేదాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ నిలువరించి తీరాలి". అని ఆయన చేసిన హెచ్చరిక ఈ జయంతి సందర్భంగా కేవలం అంబేద్కరైట్లు మాత్రమే కాదు, దేశంలోని లౌకిక శక్తులు, ప్రజాతంత్ర వాదులు, ప్రగతిశీల వాదులు, వామపక్ష శక్తులు అందరూ తీసుకోవాల్సిన ముఖ్యమైన హెచ్చరిక.

అంబేద్కర్ హెచ్చరికలు నిజమవుతున్నాయి...



ఆర్.రఘు
9490098422

డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతిని మనదేశంలో ఆయన ఆశయాలకి, ఆలోచనలకు పూర్తి విరుద్ధమైన రాజకీయ వాతావరణంలో జరుపుకుంటున్నాము. ఆయన నాయకత్వాన రచించబడ్డ భారత రాజ్యాంగం పెను ప్రమాదంలో పడింది. రాజ్యాంగం చాటుతున్న లౌకికతత్వం, సామాజిక న్యాయం, సమాఖ్య వ్యవస్థ, ఆర్థిక స్వావలంబనలను అధికారంలో ఉన్న ఎన్డీఏ కూటమి అంతం చేయచూస్తున్నది. భారత రాజ్యాంగంపై ప్రమాణం చేసి ఒక రాజకీయ పార్టీగానున్న బీజేపీ, ఆ రాజ్యాంగం పైనే దాడి ఎక్కుపెట్టింది. రాజ్యాంగాన్ని అంగీకరించబోమని, రాజ్యాంగం ఏర్పడిన నాలుగు రోజుల్లోనే ప్రకటించిన ఆర్ఎస్ఎస్, కాషాయ కూటమి 70 ఏండ్లలో ఎలా బలపడిందీ, రాజ్యాంగాన్ని ఆమోదిస్తున్నామన్న లౌకిక పార్టీలు ఎందుకు బలహీనపడ్డాయన్న కీలకమైన అంశాన్ని రాజ్యాంగ నిర్మాత జయంతి సందర్భంగా పరిశీలించుకోవాల్సిన అవసరం ఉంది. గడిచిన ఈ 75 ఏండ్ల స్వతంత్ర భారత చరిత్రను గమనిస్తే డాక్టర్ అంబేద్కర్ హెచ్చరికలు నిజమవుతున్నట్లు స్పష్టంగా కనబడుతున్నది. అలాగే ఆయన ఆశయాలు, సైద్ధాంతిక నిర్ధారణలు అన్నీ ఒకటొకటిగా వమ్మవుతూ వస్తున్నాయి. ఈ ప్రక్రియను నిలవరించకపోతే తదుపరి అంబేద్కర్ జయంతి నాటికి భారత రాజ్యాంగం మరింత బలహీన పడుతుంది. ఆ రాజ్యాంగం ఆధారంగా నిర్మించబడ్డ రాజకీయ ప్రజాస్వామ్యం కునారిల్లుతుంది.


రాజకీయ ప్రజాస్వామ్యం నిలబడాలంటే...

ఏ మాత్రం నేటి రాజకీయ పరిస్థితులపై అవగాహన ఉన్నవారికైనా దేశంలో రాజకీయ ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని అర్థమవుతుంది. అంబేద్కర్ చాలా స్పష్టంగా "సాంఘిక ప్రజాస్వామ్యం భూమికగా ఏర్పడకపోతే రాజకీయ ప్రజాస్వామ్యం ఎక్కువకాలం మనజాలదు" అన్నారు. ఈ సందర్భంగానే ఆయన దీనిపై మరింత వివరణ ఇస్తూ "భారతదేశం ఒక రాజకీయ ప్రత్యామ్నాయ వ్యవస్థగా కాకుండా సాంఘిక ప్రజాస్వామ్య వ్యవస్థగా రూపొందడానికి కృషి చేయాల్సి ఉంటుంది. 1950 నవంబర్ 26న (రాజ్యాంగం అమల్లోకి వచ్చిన రోజు) మనం ఒక వైరుధ్య భరితమైన జీవితంలోకి ప్రవేశిస్తున్నాం. రాజకీయాలలో సమానత్వం ఉంటుంది. కానీ సాంఘిక, ఆర్థిక జీవితంలో అసమానతలు ఉంటాయి. ఈ వైరుధ్యాన్ని ఎంత తొందరగా పరిష్కరించగలిగితే అంతగా ఈ ప్రజాస్వామ్య వ్యవస్థని నిలబెట్టుకోగలుగుతాము". అని చెప్తూ ఆయన మరో హెచ్చరిక కూడా చేశారు. అదేమంటే, "అలా జరగకుంటే ఈ అసమానతల వలన నలిగిపోతున్న ప్రజలు ఎంతో కష్టానికోర్చి నిర్మించిన ఈ రాజకీయ ప్రజాస్వామ్య వ్యవస్థని బద్దలు కొట్టేస్తారు" అన్నారు. కానీ, వాస్తవానికి ఈరోజు ఈ రాజకీయ ప్రజాస్వామ్య వ్యవస్థని లేక పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థని బద్దలు కొడుతున్నది బాబాసాహెబ్ ఊహించినట్లుగా పీడిత ప్రజలు కాదు, మతోన్మాద ఫాసిస్ట్ పాలక శక్తులే.

డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ వేల సంవత్సరాల భారతదేశ చరిత్రని, ముఖ్యంగా హిందూ సమాజాన్ని మరీ ముఖ్యంగా హిందూ మత ఆవిర్భావం, దాని పెరుగుదలను అత్యంత లోతుగా అధ్యయనం చేసిన మీదట ఆయన చేసిన మరో అతి ముఖ్యమైన హెచ్చరిక ఏమంటే "హిందూ రాజ్యమనేదే ఒక వాస్తవ రూపం తీసుకుంటే ఎటువంటి అనుమానం లేకుండా అది ఈ దేశానికి అత్యంత విధ్వంసపూరితమైనది అవుతుందని చెప్పవచ్చు. అందువలన హిందూ రాజ్యస్థాపన అనేదాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ నిలువరించి తీరాలి". అని ఆయన చేసిన హెచ్చరిక ఈ జయంతి సందర్భంగా కేవలం అంబేద్కరైట్లు మాత్రమే కాదు, దేశంలోని లౌకిక శక్తులు, ప్రజాతంత్ర వాదులు, ప్రగతిశీల వాదులు, వామపక్ష శక్తులు అందరూ తీసుకోవాల్సిన ముఖ్యమైన హెచ్చరిక. కారణాలు ఏమైనప్పటికీ ఈ హెచ్చరికను తీవ్రంగా పరిగణించడంలోనూ, పరిగణించే వారు కూడా అందరినీ ఐక్యం చేసి హిందూరాజ్య స్థాపన ప్రక్రియను నిలువరించడంలోనూ కృతకృత్యులు కాలేదన్నది మాత్రం వాస్తవం. కాబట్టి అదే నేడు దేశం ముందున్న అత్యంత కీలక కర్తవ్యం.

లోపం ఎక్కడుంది?

పై కర్తవ్య సాధనలో ఒక ప్రశ్న ముందుకు వస్తుంది. దీనికి సమాధానం భారతదేశ చరిత్రలో మనకి కనబడుతుంది. స్వాతంత్రోద్యమం ఊపందుకున్న దశలో అంటే 1920ల తరువాత దేశం ముందుకు ఆ స్వాతంత్రోద్యమం కొన్ని కీలకమైన ప్రశ్నలను తెచ్చింది. ఒకవైపు స్వాతంత్రోద్యమానికి నాయకత్వం వహిస్తున్న సంపన్న వర్గాల ప్రతినిధులైన కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ పార్టీకి వెన్నుదన్నుగా నిలిచిన మేధావులు, సంఘసంస్కర్తలు. మరోవైపు సాంఘిక ఉద్యమాన్ని కులవ్యవస్థ వ్యతిరేక ఉద్యమంగా నిర్మించబూనుకున్న సంఘ సంస్కర్తలు ముందుకు తెచ్చిన వాదనలు మనం పరిశీలించాలి. ఇందులో మొదటి తరహాకు చెందిన రాజా రామ్మోహన్‌రాయ్, బాలగంగాధర తిలక్, లాలా లజపతిరాయ్ వంటి వారు. రెండవ తరగతిలో ప్రముఖులు జ్యోతిబాపూలే, నారాయణగురు,



అయ్యంకాళి, రామస్వామి నాయకర్, త్రిపురనేని రామస్వామి అంతిమంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్. ఈ రెండవ తరగతికి చెందినవారు మొత్తం ఈ వ్యవస్థలో సాంస్కృతిక ఆర్థిక రాజకీయ స్థాయిలలో జరుగుతున్న అణచివేతను ఎదిరించారు. వారు అప్పుడే పెరుగుతున్న హిందూ జాతీయవాదాన్ని సవాల్ చేశారు. హిందూ జాతీయవాదం అప్పటికే భారతదేశాన్ని, సమాజాన్ని హిందూ పరిధిలోకి తేవాలని చేస్తున్న ప్రయత్నాలను వారు తిరస్కరించారు. హిందూయిజం అనేది భారతదేశంలోని అత్యధిక మందికి సంబంధించిన మతం కాదని, అది కృత్రిమంగా రుద్దపడుతున్న వాదన అనీ, దీనిని అల్పజాతులన్నీ ఐక్యంగా తిరస్కరించాలని ఎలుగెత్తారు. పూలే కొత్త తరహా నాస్తికవాద మతాన్ని రూపొందించారు. పెరియార్ నాస్తిక వాదాన్ని, నారాయణగురు (కేరళలో) 'ఒకే మతం, ఒకే కులం, ఒకే దేవుడు' అని ఆయన అనుచరుడైన అయ్యప్ప మరో అడుగు ముందుకేసి 'మతం లేదు, కులం లేదు, మానవ జాతికి దేవుడు లేడు' అని, అంబేద్కర్ హిందూ మతాన్నే వదిలి బౌద్ధమతాన్ని స్వీకరించడం, వీటన్నింటిలో మనకి కనబడే ఒక సాధారణ అంశం ఏమంటే హిందూయిజాన్ని తిరస్కరించడం. అందులో భాగంగా కులవ్యవస్థ వ్యతిరేక రాడికల్ వైఖరులను తీసుకోవడం జరిగింది. ఈ వైఖరి స్థూలంగా రాజా రామ్మోహన్‌రాయ్, స్వామి వివేకానందల నుంచి గాంధీ వరకు (వివిధ తేడాలున్నప్పటికీ) తీసుకున్న వైఖరికి విరుద్ధమైనది. ఆనాటి నుంచి కూడా అంబేద్కర్ హిందూ మతాన్ని, కుల వ్యవస్థను విడదీయరానివిగా పరిగణించారు. గాంధీ వంటి జాతీయోద్యమ అగ్ర నాయకులు ఆ రెండింటిని విడగొట్టి చూడడం, అందులోనూ కుల వ్యవస్థను (చాతుర్వర్ణ వ్యవస్థను) సంస్కరించాలని తద్వారా అంటరానితనాన్ని నిర్మూలించగలుగుతామని వసుధా చాతుర్వర్ణ వ్యవస్థ ఆచరణీయమైనదేనని వాదించారు. నేటికీ ఈ వైరుధ్యం కొనసాగుతున్నది.

1935 ఆగస్టు నెలలో గుజరాత్‌లోని 'కవిత' అనే గ్రామంలో దళితులు తమ పిల్లలను పాఠశాలకు పంపారు. అది గమనించిన అగ్రవర్ణాల వారు పాఠశాల నుండి తమ పిల్లలను వెనక్కి తీసుకొని ఆ పాఠశాలపైన, దళిత పిల్లలపైన దాడి చేశారు. వాళ్ల ఇండ్లమీద పడి చితక్కొట్టి, ఇండ్లు ధ్వంసం చేశారు. వారు నీళ్లు తాగే బావిలో కిరసనాయిల్ పోశారు. తమ పిల్లలను ఇంకెప్పటికీ ఆ పాఠశాలకి పంపమని ఆ దళిత పెద్దలు హామీ ఇచ్చేవరకు ఈ దమనకాండ సాగింది. దీనిపై స్పందించిన అంబేద్కర్ 'నేను దళిత కుటుంబంలో పుట్టాను. పుట్టుక నా చేతుల్లో లేదు. కానీ హిందువుగా మాత్రం చావను' అని ప్రకటించాడు. ఈ ఘటనకి 7,8 సంవత్సరాల ముందే మహద్ గ్రామంలో ఆయన చేసిన చెరువు పోరాటం మన గమనంలో వుండాలి. దీనిపై గాంధీజీ స్పందిస్తూ, అంబేద్కర్ ప్రకటన తొందరపాటుతో కూడుకున్నదని, క్షణికావేశానికి గురయ్యాడని చెప్పిన దానికి సమాధానంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 'కవిత' ఘటన మొత్తం అనాదిగా దేశంలో జరుగుతున్న తీవ్రమైన సామాజిక సమస్య అని, ఇది హిందూమతంలోని విడదీయరాని ఓ క్రూరమైన ధోరణి అని ప్రకటించాడు. అలాగే 1932లో 'పూనా ప్యాక్ట్' సందర్భంగా జరిగిన చర్చలలో అంబేద్కర్ వైఖరిని విమర్శిస్తూ గాంధీజీ అది హిందువులలో విభజన తెస్తుందన్నారు. దీనికి అంబేద్కర్ సమాధానం చెబుతూ "నన్ను దగ్గరలో ఉన్న వీధి దీపపు స్తంభానికి ఉరితీసినా నా ప్రజల న్యాయబద్ధమైన ప్రయోజనాలు కాపాడటానికి నా పవిత్రమైన కర్తవ్యం నుండి వైదొలగనని ప్రకటించాడు". ఈ విధంగా నాడు మన దేశ స్వాతంత్ర్యానికి ముందే ఒకటి, రెండు దశాబ్దాల పాటు జరిగిన ఈ చర్చలు అటు రాజకీయ రంగంలోనూ,సాంస్కృతిక రంగంలోనూ తీవ్రమైన, పరస్పర విరుద్ధమైన వాదనలను, ఉదంతాలను ముందుకు తెచ్చాయి. వీటి పర్యవసానం స్వాతంత్ర్యానంతరం కూడా కొనసాగాయి. పదేండ్ల హిందూ మతోన్మాదుల పాలనలో చాతుర్వర్ణ వ్యవస్థను బలపరిచే మనువాదుల బలం పెరిగింది. మరోపక్క దీన్ని ఎదిరించే, ఎదిరించాల్సిన శక్తుల మధ్య ఐక్యత కొరవడింది.

అంబేద్కర్ ఆలోచనల కొనసాగింపుగా...

అంబేద్కర్ జయంతి, వర్ధంతులని దేశవ్యాప్తంగానే కాదు, ప్రపంచవ్యాప్తంగా ఘనంగా జరుపుకుంటున్నాము. ఆయన జయంతి రోజును భారత ప్రభుత్వం "సమానత్వ దినం"గా జరపాలని ప్రకటించింది. ప్రపంచవ్యాప్తంగా కూడా "అంతర్జాతీయ సమానత్వ దినం"గా ప్రకటించాలని ఐక్యరాజ్యసమితిని కోరడం జరిగింది. కానీ అంబేద్కర్ ఆలోచనలను, సాంఘిక రంగంలో ఆయన ముందుకు తెచ్చిన శాస్త్రీయమైన, వర్గ దృక్పథంతో కూడుకున్న వాదనలను మాత్రం పాలకవర్గాలు ఉద్దేశపూర్వకంగానే కప్పేయడానికి ప్రయత్నిస్తున్నాయి. డాక్టర్ అంబేద్కర్ కమ్యూనిస్టు కానప్పటికీ భూ సమస్యపై, కార్మికవర్గ సమస్యలపైన, మహిళల సమస్యలపైన చేసిన కృషి, మంత్రివర్గంలో ఉన్న కొద్దికాలంలో ముందుకు తెచ్చిన చట్టాలు తెలుసుకుంటే ఆయన కేవలం కులవ్యవస్థ గురించే కాకుండా మొత్తం దేశంలో ఏ పీడనాలేని ఆధునిక సమాజం కోసం చేసిన అద్వితీయ కృషి మనకి కనపడుతుంది. నిజానికి 1937లో జరిగిన ఎన్నికలలో ఆయన ప్రారంభించిన ఇండిపెండెంట్ లేబర్ పార్టీ (కమ్యూనిస్టు పార్టీ నిషేధంలో వుంది) బాంబే ప్రాంతంలో 15కి గాను 13 స్థానాలు గెలుపొందింది. రెండు జనరల్ సీట్లు కూడా గెలుచుకుంది. వ్యవసాయ కార్మికుల బానిసత్వ రద్దుకు భారతదేశంలో బిల్లు తీసుకొచ్చిన తొలి శాసనసభ్యుడు అంబేద్కర్. ప్రభుత్వం వారి సమస్యలను పరిష్కరించకపోతే ప్రభుత్వాన్ని ప్రాసిక్యూట్ చేయాలన్న తన ఆకాంక్షను ప్రకటించాడు. వ్యవసాయ కార్మికుల కష్టాలు, భూకామందుల జల్సాలతో ఉత్పన్నమవుతాయని ఆయన పేర్కొన్నాడు. సాగుచేయని భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకుని భూమిలేని వ్యవసాయ కార్మికులకు అప్పగించడం ద్వారా వారి తక్షణ సమస్యని పరిష్కరించవచ్చని ఆయన వాదించాడు. చివరగా పార్లమెంటరీ ప్రజాస్వామ్య వైఫల్యానికి తప్పుడు సిద్ధాంతం కంటే చెడు నిర్వహణ ఎక్కువ కారణం అనిపిస్తుందని ఆయన పదేపదే హెచ్చరించారు. ఈ సందర్భంగా "రాజ్యాంగం ఎంత గొప్పదైనా అమలు చేసేవారు చెడ్డవారయితే రాజ్యాంగం చెడుగానే పరిణమిస్తుంది" అని కూడా హెచ్చరించారు.

అంబేద్కర్ కలలు నెరవేర్చాలి

అంబేద్కర్ ఆలోచనలు, ఆయన ఆశయాలు, ఆయన కలలు కన్న నూతన ఆధునిక భారతదేశం, అసమానతలు లేని సమాజం సాధించాలంటే అందుకు తొలిమెట్టు భారత రాజ్యాంగాన్ని నిష్కర్షగా పట్టుదలతో అమలుచేయించుకోవటమే. నేటి పరిస్థితులలో హిందూ మతోన్మాదం మనువాదులు అందలం ఎక్కిఉన్న తరుణంలో భారత రాజ్యాంగాన్ని అమలు చేయించడానికి చేయవలసిన కృషే ప్రధానమవుతుంది. లౌకిక, ప్రజాతంత్ర, రిపబ్లిక్‌ని నిర్మించడం భారత పెట్టుబడిదారీ పాలకుల వల్ల కాదని స్వాతంత్ర్యానంతర చరిత్ర నిరూపిస్తున్నది. ఆ కర్తవ్య నిర్వహణ బాధ్యత కీలకంగా శ్రామిక వర్గ పార్టీ అయిన కమ్యూనిస్టుల మీద, విప్లవ శక్తులమీద వుంటుంది. ఈ సందర్భంగా డబ్ల్యు ఎన్ కుబేర్ చెప్పినట్లు (అంబేద్కర్ విశ్లేషణాత్మక అధ్యయనం) "విప్లవాత్మక శక్తులను పటిష్టం చేయడంలో ఎదురయ్యే ఇబ్బందులను గురించి మనకి స్పష్టమైన అవగాహన వుండాలి. నేడు కావలసింది ఏమంటే భారత సామాజిక వ్యవస్థకి అనుగుణంగా అంబేద్కర్ ఆలోచనల అన్వయంతో మార్క్సిస్టు విప్లవోద్యమాన్ని నిర్మించడం.

(నేడు డా॥ బి.ఆర్. అంబేద్కర్ జయంతి) ■

ఎమర్జెన్సీని మించి నిరంకుశ విధానం

- రాజ్యాంగ మౌలిక స్వరూపాన్ని మార్చేందుకు బీజేపీ ప్రయత్నం
- ప్రబీర్ పుర్కాయస్థ 'అలుపెరుగని పోరాటం' నాటి ఎమర్జెన్సీ నుంచి నేటి దాకా
- పుస్తక ఆవిష్కరణలో సీపీఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు

నవతెలంగాణ-ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

నాటి ఎమర్జెన్సీని మించిన నిరంకుశ విధానాన్ని బీజేపీ అవలంబిస్తోందని సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు అన్నారు. కార్పొరేట్లకు కొమ్ముకాస్తూ.. రాజ్యాంగ మౌలిక స్వరూపాన్ని మార్చేందుకు ప్రయత్నిస్తుందని విమర్శించారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా ఆగకుండా పోరాటం చేయాల్సిన ఆవశ్యకత ఉందని ప్రబీర్ పుర్కాయస్థ 'అలుపెరుగని పోరాటం' పుస్తకంలో వివరించారన్నారు.



నాటి ఎమర్జెన్సీ నుంచి నేటి దాకా అవే పరిస్థితులు ఉన్నాయని అన్నారు. నవతెలంగాణ సాహితీ సంస్థ ఆధ్వర్యంలో ఖమ్మంలోని మంచికంటి మీటింగ్ హాల్‌లో శనివారం ఏర్పాటు చేసిన పుస్తక ఆవిష్కరణ సభలో రాఘవులు మాట్లాడారు. ఎమర్జెన్సీలో జైల్లో ఉండి బయటకు వచ్చి మళ్ళీ పోరాటం.. ఆపై అరెస్టు.. మళ్లీ నిర్బంధం ఆనవాయితీగా పుర్కాయస్థ కొనసాగించారన్నారు. ప్రస్తుతం ఉపా చట్టం కింద ఆయన జైలు జీవితం గడుపుతున్నారని తెలిపారు. ఎంత కష్టం అయినా ఓ విప్లవకారుడు ఎంత సులభంగా ఎదుర్కొంటాడో ఈ పుస్తకం ద్వారా పరిచయం చేశారని వివరించారు. ఇది అలుపెరుగని పోరాటం కాదు.. ఆగిపోని పోరాటంగా అభివర్ణించారు. కాంగ్రెస్, బీజేపీల అధికార మార్పిడి జరిగింది తప్పా జైళ్లు, నిర్బంధాలు మారలేదన్నారు. కారణం లేకుండా జైళ్లో పెట్టొచ్చని నాటి ఎమర్జెన్సీ పరిస్థితులు చాటగా.. నేటి బీజేపీ పాలనలో అంతకుమించిన అత్యవసర పరిస్థితులు ఉన్నాయని తెలిపారు. ఎమర్జెన్సీలో దుకాణం ముందు ధరల పట్టిక పెట్టలేదని అరెస్ట్ చేశారు... కానీ నేడు ఏ కారణం లేకుండా నిర్బంధించే విధానాన్ని బిజెపి అవలంబిస్తుందని తెలిపారు. భయపడే వారికి నిరాశ ఉంటుంది... కానీ ఎదురు తిరిగేవాడికి ఆత్మవిశ్వాసం ఉండాలని పుర్కాయస్థ

ఈ పుస్తకంలో సూచించారన్నారు. బిజెపి పాలనలో స్వావలంబన కూడా లేకుండా పోతున్నదన్నారు. రాజకీయాల్లో కలిసి ఉంటారేమో కానీ కులం విషయంలో కాంప్రమైజ్ అయ్యే పరిస్థితులు లేవన్నారు. బీజేపీకి సంపూర్ణ మెజార్టీ వస్తే 254 ప్రభుత్వ రంగ పరిశ్రమలను ప్రైవేటీకరిస్తారని హెచ్చరించారు. అంతా స్వదేశీ అని చెప్పే బిజెపి, ఆర్ఎస్ఎస్ విదేశీ పెట్టుబడులను ఆహ్వానించే విషయం కూడా వేదాల్లో ఉండవచ్చేమో..! అని వ్యాఖ్యానించారు. ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేని చిప్స్ కంపెనీకి రూ.లక్ష కోట్ల సబ్సిడీ ఇచ్చిన ప్రభుత్వం నిరుద్యోగ సమస్యకు పరిష్కారం చూపించలేక పోయిందన్నారు. నవతెలంగాణ బుక్ హౌస్ ఎడిటర్ ఆనందాచారి అధ్యక్షతన జరిగిన ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో సీపీఐ (ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్, జిల్లా కార్యదర్శి నున్నానాగేశ్వరరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి మందుల రాజేంద్రప్రసాద్, ప్రముఖ విద్యావేత్త రవిమారుత్, డాక్టర్ ఎంఎఫ్ గోపీనాథ్, జేఎన్‌యూ పూర్వ విద్యార్థి నెల్లూరు నరసింహారావు, విజయ్, ఐద్వా నాయకురాలు మాచర్ల భారతి, పుస్తక అనువాదకులు బోడపట్ల రవీందర్, నవతెలంగాణ ఖమ్మం రీజనల్ మేనేజర్ ఎస్‌డీ.జావీద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రముఖ రైతు సంఘ నేత కె.వి.రామకృష్ణన్ కన్నుమూత

- ఏఐకెఎస్ సంతాపం


(ఫైల్)

న్యూఢిల్లీ : శాస్త్రీయ దృక్పథం కలిగిన నేత, ప్రముఖ రైతు సంఘ నాయకుడు కామ్రేడ్ కె.వి.రామకృష్ణన్ (74) కన్నుమూశారు. కేరళ కర్షక సంఘం మాజీ రాష్ట్ర కార్యదర్శి, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులైన రామకృష్ణన్ పాలక్కాడ్ జిల్లా పొన్నాని తాలుకా కుమరనెల్లార్‌లో 1950 ఏప్రిల్ 8న జన్మించారు. అఖిల భారత కిసాన్ సభ కేంద్ర కిసాన్ కమిటీ సభ్యుడిగా కూడా ఆయన వున్నారు. కేరళలో రైతాంగ ఉద్యమాన్ని నిర్మించడానికి తన జీవితాన్ని ధారపోసిన ఆయన మంచి నిర్మాణదక్షుడు. కేరళ కర్షక సంఘం రాష్ట్రంలో అతిపెద్ద ప్రజా సంఘంగా అవతరించడంలో ఆయన ప్రధాన పాత్ర పోషించారు. కేరళ రాష్ట్ర వ్యవసాయ ప్రణాళిక రూపకల్పనలో కూడా ఆయన ప్రమేయం వుంది. సంయుక్త కర్షక సమితి కన్వీనర్ అయిన కేరళ కర్షక సంఘం మేగజైన్ కర్షక నాదమ్ మేనేజర్‌గా వున్నారు. కేరళ రాష్ట్ర రైతు రుణ రిలీఫ్ కమిషన్‌కు సభ్యుడుగా కూడా పనిచేశారు. వరి, కొబ్బరి, రబ్బర్ వంటి పంటల విషయాల్లో ఆయన విశేషమైన కృషి చేశారు. రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై ఆయన చాలా అధ్యయనం చేశారు. వాటినన్నింటినీ ఉద్యమంగా మార్చడంలో ముందుండేవారు.

కె.వి.రామకృష్ణన్ మృతికి ఎఐకెఎస్ తీవ్ర సంతాపం తెలిపింది. వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేసింది. రైతాంగ ప్రయోజనాల పట్ల ఆయనకు గల నిబద్ధత తిరుగులేనిదని అఖిల భారత కిసాన్ సభ వ్యాఖ్యానించింది. దేశంలో వ్యవసాయ ఉద్యమానికి ఆయన అందించిన సేవలను గుర్తు చేసుకుంటూ, ఆయన మృతికి గౌరవ సూచకంగా ఎఐకెఎస్ పతాకాలను అవనతం చేశారు.

అక్కడ ఎండాకాలం వస్తే..



(మొదటిపేజీ తరువాయి)

భూములు తేలతాయి. ఈ సమయంలో భూముల్లో వేరుశనగ, మక్క, ధనియాలు, కుసుమలు, ఆవాలతో పాటు కూరగాయలు, ఆరుతడి పంటలు సాగు చేసుకునే అవకాశాన్ని అప్పటి అధికారులు కల్పించినట్టు తెలిసింది. ఇక్కడి భూములను వదిలిపెట్టిన భూస్వాములు కొందరు.. ఇది గమనించి వారు స్థిరపడిన హైదరాబాద్ నుంచి వచ్చి తేలిన భూములు మావంటూ కబ్జా చేసుకున్నారు. వీరికీ సాగు భూములకు సంబంధం లేకున్నా.. కబ్జాలకు పాల్పడుస్తతన్న వీరిని అడిగేవారు లేకుండాపోయారు. ఆ భూములను కబ్జాదారులు దర్జాగా స్థానికరైతులకు

కౌలుకు ఇస్తూ రూలక్షల్లో ఆదాయం పొందుతున్నారు.

అధికారులకు తెలియకుండానే సాగునా..?

లక్షా 25 వేల ఎకరాల్లో 25 వేల ఎకరాలు సాగుకు యోగ్యం కాని గుట్టలు, కాల్వలు లాంటి భూములున్నాయి. ఇందులో 15 వేల ఎకరాలు ప్రభుత్వ భూములు కాగా, మిగతా భూములను రైతుల నుంచి సేకరించారు. ఆయా భూములను ప్రభుత్వ రికార్డులోకి ఎక్కించారు. ధరణి ప్రకారం ఈ భూముల.. పట్టాల మార్పిడికి గాని, అక్రమంగా సాగు చేయడానికి గాని వీలుకాదు. కానీ కృష్ణా పరివాహక ప్రాంతంలో జరుగుతున్నది ఇదే. ఇందులో సుమారు 15 వేల మంది 50 వేల ఎకరాల్లో గతంలో పట్టాలు ఉన్నవారు ఉన్నారు. మిగతా భూములు ఇతరుల కబ్జాలో ఉన్నాయి. కొంత మంది హైదరాబాద్‌లో ఉండి ఇక్కడి భూములను కబ్జా చేసుకున్నారు. దాంతో సన్న చిన్న కారు రైతులు కౌలు చెల్లించలేక ఇబ్బందులు పడుతున్నారు. ఇంత జరుగుతున్నా..

అధికారులకు తెలియకపోవడం విడ్డూరం. శ్రీశైలంతో పాటు అనేక రిజర్వాయర్లలో సైతం సాగు భూములు ముంపునకు గురయ్యాయి. పాలమూరు- రంగారెడ్డి కల్వకుర్తి ఎత్తిపోతల ప్రాజెక్టుల్లో సుమారు 50 వేల ఎకరాలకు పైగా సాగు భూములు మునిగిపోయాయి. కొన్ని రిజర్వాయర్లలో ఇంకా నీటిని నింప లేదు. ఇక్కడ సైతం రైతులు పంటలు సాగు చేసుకుంటున్నారు. రిజర్వాయర్ల కోసం తవ్విన కాల్వలు, సర్వీసు రోడ్లల్లో సైతం కొందరు అక్రమంగా కబ్జాలకు పాల్పడుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కలుగచేసుకొని కబ్జాలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని, నిజమైన లబ్ధిదారులకే సాగుకు అవకాశం ఇవ్వాలని రైతు సంఘాల నాయకులు కోరుతున్నారు.

మా భూములకే మేము కౌలు ఇచ్చుకునే దుస్థితి

శ్రీశైలం, రైతు, సోమశీల, కొల్లాపూర్ మండలం

శ్రీశైలం రిజర్వాయరులో సర్వం కోల్పోయాం. ఇల్లు, భూములు నీట మునిగాయి. వేసవిలో తేలిన భూములు తమవేనని చెప్పి నేటికీ కౌలుకు ఇస్తున్నారు. మా భూములను సాగు చేసుకోవడానికి మాకే పట్టాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం.

పేదలకు పట్టాలు ఇవ్వాలి.

ఎండీ జబ్బార్, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి, వనపర్తి

శ్రీశైలం రిజర్వాయరులో అనేక మంది పేదల భూములు కోల్పోయారు. అయితే కొంత మంది భూస్వాములు మునిగిన భూములు తమవేనని నేటికీ కౌలుకు ఇవ్వడం విచిత్రంగా ఉంది. గతంలో మంత్రి జూపల్లి కృష్ణారావు ఎంగంపల్లి గ్రామానికి వచ్చి వాస్తవంగా పంటలు సాగు చేసుకుంటున్న వారికి పట్టాలు ఇస్తామని హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీని నిలబెట్టుకొని ప్రతి రైతుకు పట్టాలు ఇవ్వాలి.

ఐక్య ఉద్యమాలు బలోపేతం కావాలి

- రాష్ట్ర వ్యాప్తంగా టీఎస్‌యూటీఎఫ్ దశాబ్ది ఉత్సవాలు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ప్రభుత్వ విద్యారంగ అభివృద్ధి, ఉపాధ్యాయ, ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ఐక్య ఉద్యమాలు బలోపేతం కావాలనీ, అందుకు టీఎస్‌యూటీఎఫ్ క్రియాశీలక పాత్ర పోషిస్తుందని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె జంగయ్య, చావ రవి తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్‌యూటీఎఫ్) పదకొండో ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం హైదరాబాద్‌లోని ఆ సంఘం రాష్ట్ర కార్యాలయంలో పతాకాన్ని అధ్యక్షులు జంగయ్య ఆవిష్కరించారు. అనంతరం సంఘం సీనియర్ నాయకులు, సాహితీ వేత్త మోతుకూరి నరహరి మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో ప్రాంతాలు, మేనేజిమెంట్లు, క్యాడర్ల అడ్డు గోడలను బద్దలుగొట్టి ఉపాధ్యాయులందరికీ ఒకే సంఘం ఉండాలనే ఆశయంతో 1974లో యూటీఎఫ్ ఆవిర్భవించిందని తెలిపారు.

ఆ తర్వాతనే అన్ని సంఘాలూ రాష్ట్ర వ్యాప్త సంఘాలుగా మారాయన్నారు. రాష్ట్ర విభజన కారణంగా 2014 ఏప్రిల్ 13 న ఏర్పాటైన టీఎస్‌యూటీఎఫ్ తెలంగాణలో పోరాట సంఘంగా ఎదిగిందని అభినందించారు. చావ రవి మాట్లాడుతూ గత పదేండ్ల కాలంలో ఐక్య ఉద్యమాల నిర్మాణంలో టీఎస్ యూటీఎఫ్ చురుగ్గా వ్యవహరించిందని తెలిపారు. గత ప్రభుత్వం ఎన్ని నిర్బంధాలకు గురిచేసినా, వివక్షను ప్రదర్శించినా లొంగకుండా విద్యారంగం, ఉపాధ్యాయుల ప్రయోజనాలు కాపాడటానికే నికరంగా నిలబడిందన్నారు. ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా పాలకులు ఎవరైనా టీఎస్‌యూటీఎఫ్ ప్రజల పక్షాన నిలబడి ప్రభుత్వ విద్యాభివృద్ధి, ఉపాధ్యాయుల హక్కుల రక్షణ కోసం పాటుపడుతున్నదని గుర్తు చేశారు. కోర్టు స్టే ఎత్తేసినందున అవసరమైతే సీఈసీ అనుమతి తీసుకుని మల్టీ జోన్ 2 ప్రధానోపాధ్యాయుల పదోన్నతులివ్వాలనీ, టెట్ పై ఉపాధ్యాయుల సందేహాలు నివృత్తి చేయాలనీ, ఇన్ సర్వీస్ టెట్ నిర్వహించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా టీఎస్ యూటీఎఫ్ దశాబ్ది ఉత్సవాలు ప్రారంభమయ్యాయనీ, పార్లమెంటు ఎన్నికల అనంతరం రాష్ట్ర కేంద్రంలో దశాబ్ది ఉత్సవాలను పెద్దఎత్తున నిర్వహిస్తామని తెలిపారు. రాష్ట్ర కార్యదర్శి సింహాచలం, సీనియర్ నాయకులు మాణిక్ రెడ్డి, మస్తాన్ రావు, రాజారావు, శారద, బుచ్చిరెడ్డి, రామకృష్ణ, బాషా తదితరులు పాల్గొన్నారు.

ఏపీ సీఎం జగన్‌పై దాడి

- విజయవాడలో రాయి విసిరిన అగంతకులు
- కనుబొమ్మపై గాయం
- మెరుగైన వైద్యం కోసం ప్రభుత్వ ఆస్పత్రికి
- వెలంపల్లికి కూడా గాయం

విజయవాడ : విజయవాడలో శనివారం 'మేమంతా సిద్ధం' బస్సు యాత్ర నిర్వహిస్తున్న ఏపీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహనరెడ్డిపై గుర్తు తెలియని వ్యక్తి రాయి విసిరాడు. విజయవాడ సింగ్‌నగర్ డాబాకొట్లు సెంటరులో ఈ ఘటన చోటు చేసుకుంది. ఇక్కడ ప్రజలకు జగన్ అభివాదం చేస్తున్న సమయంలో ఓ వ్యక్తి పూలతోపాటు విసిరిన రాయి అత్యంత వేగంగా వచ్చి ఆయన కనుబొమ్మ పైభాగంలో తాకింది. దీంతో, సీఎంకు గాయమైంది. ఈ నేపథ్యంలో ఆయన కొద్దిసేపు యాత్రను నిలుపుదల చేశారు. అప్రమత్తమైన భద్రతా సిబ్బంది సీఎంను టాప్‌పై నుంచి బస్సులోకి తీసుకెళ్లారు. వైద్యులు ప్రాథమిక చికిత్స చేసిన అనంతరం సీఎం జగన్ బస్సులోనే కూర్చొని యాత్రను కేశరపల్లి వరకు కొనసాగించారు. అయితే వైద్యుల సలహా మేరకు మెరుగైన చికిత్స కోసం అక్కడి నుంచి విజయవాడ ప్రభుత్వ సాధారణ ఆస్పత్రి (జిజిహెచ్)కు వెళ్లి ఆయన చికిత్స అందుకున్నారు. ముఖ్యమంత్రి భార్య వైఎస్ భారతి ఆస్పత్రికి వెళ్లి పరామర్శించారు. కాగా దాడి సమయంలో ముఖ్యమంత్రి సీఎం పక్కనే ఉన్న వైసిపి సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు, అభ్యర్థి వెలంపల్లి శ్రీనివాస్‌కు కూడా రాయి తగిలి గాయమైంది. రోడ్ షోకు వచ్చిన ఆదరణను చూసి ఓర్వలేకే టీడీపీ వారు దాడికి పాల్పడ్డారని వెలంపల్లి ఆరోపించారు.



త్వరగా కోలుకోవాలి : ప్రధాని మోడీ

ఈ ఘటనపై ప్రధానమంత్రి నరేంద్రమోడీ సామాజిక మాధ్యమాల్లో స్పందించారు. 'ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ త్వరగా కోలుకోవాలి' అని ఆయన పేర్కొన్నారు.

స్టాలిన్, చంద్రబాబు ఖండన

జగన్‌పై దాడిని తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్, టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు తదితరులు ఖండించారు. జగన్‌పై జరిగిన దాడి ఘటనను ఖండిస్తున్నట్లు స్టాలిన్ తెలిపారు. రాజకీయాలు ఎప్పుడూ హింసాత్మంగా మారకూడదని ఆయన పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో సభ్యత, గౌరవాన్ని కాపాడుకోవాలని తెలిపారు. ముఖ్యమంత్రిపై జరిగిన దాడి ఘటనపై నిష్పక్షపాతంగా విచారణ జరిపించాలని చంద్రబాబు డిమాండ్ చేశారు. సంబంధింత అధికారులపై చర్యలు తీసుకోవాలని కేంద్ర ఎన్నికల సంఘాన్ని ఆయన కోరారు.

సమగ్ర విచారణ జరిపించాలి : సీపీఐ(ఎం)

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిపై రాయి విసిరిన ఘటనపై సమగ్ర విచారణ జరిపించాలని సీపీఐ(ఎం)ఏపీ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. ఈ ఘటనను ఖండిస్తున్నట్లు ఆ పార్టీ రాష్ట్రకార్యదర్శి వి శ్రీనివాసరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సమగ్ర విచారణ జరిపి దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

ఘటన దురదృష్టకరం: షర్మిల

జగన్‌పై జరిగిన దాడి బాధాకరం, దురదృష్టకరమని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తెలిపారు.

ఏం చేద్దాం !

(మొదటి పేజీ తరువాయి)

కొత్త వారికి టిక్కెట్లు కేటాయించడం పట్ల కొంత మంది గుర్రుగా ఉన్నారనే విషయం అధిష్టానం దృష్టికి వచ్చింది. ఈ క్రమంలో ఈ కీలక భేటీ ద్వారా వేణుగోపాల్ అభ్యర్థుల ఎంపిక వన్‌సైడ్‌గా జరిగిందన్న ఆరోపణలకు చెక్ పెట్టనున్నారని తెలిసింది. రాత్రికి రాత్రికే కొంత మందికి టిక్కెట్లు ఇచ్చిన నేపథ్యంలో అలా ఎందుకు ఇవ్వాల్సి వచ్చిందనే దానిపై అధిష్టానం తరుపున ఓ క్లారిటీ ఇచ్చేందుకు ఆయన రంగంలోకి దిగినట్టు పార్టీ నేతలు చెబుతున్నారు. నామినేషన్ల ప్రక్రియకు ముందే ఇలాంటి ఓ సమావేశాన్ని ఏర్పాటు చేయడం ద్వారా పార్టీ నేతలను గాడిలో పెట్టాలనేది అధిష్టానం ఆలోచనగా ఉన్నది. అందుకే ఆదివారం జరగనున్న సమావేశానికి అత్యంత ప్రాధాన్యత ఏర్పడింది. నామినేషన్ల ప్రక్రియ నుంచి ఎన్నికల ప్రచారానికి సంబంధించిన అనేక విషయాలపై ఈ భేటీతో స్పష్టత ఇవ్వనున్నారు. మంత్రులుగానీ, ఇన్‌ఛార్జీలుగానీ ఏకపక్షంగా వ్యవహరించకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలంటూ దిశా నిర్దేశం చేయనున్నారు. ముఖ్యంగా జాతీయ నాయకులు రాహుల్‌గాంధీ, ప్రియాంకగాంధీ వంటి నేతల పర్యటనలు, రోడ్‌షోలు, సభలు, సమావేశాలకు సంబంధించి పక్కా ప్లాన్ రూపొందించుకుని ప్రజల్లోకి పోవాలని ఆదేశించనున్నారు. మొత్తంగా అత్యధిక సీట్లను కైవసం చేసుకునేందుకు వీలుగా అన్ని అవకాశాలను ఉపయోగించుకునేందుకు కార్యాచరణను అమలు చేయాలని కాంగ్రెస్ అధిష్టానం భావిస్తోంది.

ఆ రెండు సీట్ల సంగతి తేలనుందా?

ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ హైదరాబాద్ రానుండటంతో ఖమ్మం, కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గాల అభ్యర్థుల సంగతి తేలనుందా? అంటే అవుననే సమాధానమే వస్తోంది. రాష్ట్రంలో 17 నియోజకవర్గాలకుగానూ 14 సీట్లకు అభ్యర్థులను ప్రకటించిన కాంగ్రెస్ పార్టీకి హైదరాబాద్‌తో పెద్ద ఇబ్బంది లేదు. కానీ ఖమ్మం, కరీంనగర్ సీట్లపై ఆయా జిల్లాల కీలక నేతలు పేచి పెడుతున్నారు.ముఖ్యంగా ఖమ్మం విషయంలో డిప్యూటీ సీఎం, మంత్రుల మధ్య తీవ్రమైన పోటీ నెలకొంది. తమ పంతాన్ని నెగ్గించుకునేందుకు అన్ని రకాల ప్రయత్నాలు చేస్తున్నారు. వాళ్లే కాకుండా హైదరాబాద్‌కు చెందిన మాజీ ఎంపీ వి హనుమంతరావు కూడా ఆ సీటు దక్కించుకునేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. వీరితోపాటు కమ్మ సామాజికతరగతికి చెందిన కొంత మంది నేతల పేర్లు కూడా తెరపైకి వస్తున్నాయి. కరీంనగర్ స్థానంపై కూడా తేలని పరిస్థితి ఉంది. ఈ క్రమంలో ఆ జిల్లాకు చెందిన మంత్రులు... తమ అనుయాయులకు టిక్కెట్ ఇప్పించుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ రెండు సీట్ల పంచాయతీపై ఇప్పటికే ముఖ్యమంత్రి అటు అధిష్టానంతోనూ, ఇటు సహచర మంత్రులతోనూ సంప్రదింపులు జరిపినట్టు తెలిసింది. అయినప్పటికీ ససేమిరా అనడంతో ఆ పంచాయతీ అధిష్టానం కోర్టులోకి పోయింది. ఈ సమస్యలకు ఆదివారం జరగనున్న సమావేశంలో క్లారిటీ వచ్చేనా? లేదా? అనేది వేచి చూడాల్సిందే...

గెస్ట్ లెక్చరర్లను పట్టించుకోని బీఆర్ఎస్ సర్కార్

- వారి డిమాండ్లు న్యాయమైనవే
- కాంగ్రెస్ ప్రభుత్వం సానుకూలంగా ఉంది
- ఎన్నికల తర్వాత వాటికి పరిష్కారం : తెలంగాణ జనసమితి అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

గెస్ట్ లెక్చరర్ల సమస్యలను గత బీఆర్ఎస్ సర్కార్ పట్టించుకోలేదని తెలంగాణ జనసమితి అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. తెలంగాణ డిగ్రీ గెస్ట్ లెక్చరర్ల అసోసియేషన్(టీఎస్‌డీజీఎల్ఏ) ఆధ్వర్యంలో శనివారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన ఆత్మీయ సమ్మేళనానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. విద్యను ప్రయివేటీకరించాలనే కుట్రతో గత ప్రభుత్వం యూనివర్సిటీల్లో ఖాళీలను భర్తీ చేయలేదని ఆరోపించారు. క్రమంగా కార్పొరేట్లకు విద్యను అప్పగించాలనే ఉద్దేశంతో ఆ రంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.

ఎన్టీఆర్ హయంలో మొదలైన వివక్ష చంద్రబాబు పాలనలోకొచ్చేసరికి... రెగ్యులర్ అధ్యాపకులు కాస్తా కాంట్రాక్ట్ లెక్చరర్లుగా మారారని గుర్తు చేశారు. మన బతుకులు బాగుపడుతాయిని ఏరి కోరి తెచ్చుకున్న తెలంగాణలో కేసీఆర్ మరో అడుగు



ముందుకేసి... కాంట్రాక్ట్ లెక్చరర్లను గెస్ట్ లెక్చరర్లుగా మార్చారని ఆరోపించారు. చదువులు ఖరీదుగా మారిన ప్రస్తుత తరుణంలో ఉన్నత విద్య సామాన్యులకు అందాలంటే ప్రభుత్వం మరిన్ని డిగ్రీ కాలేజీలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. గత పదేండ్లుగా ఉన్నత విద్యావంతులను తీర్చి దిద్దుతున్న గెస్ట్ లెక్చరర్లకు ఉద్యోగ భద్రత కల్పించాల్సిన అవసరం ఉందని తెలిపారు. రాష్ట్రంలో కొత్తగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం గెస్ట్ లెక్చరర్ల పట్ల సానుకూలంగా ఉందనీ, ఎన్నికల తర్వాత తగు నిర్ణయం వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ వార్ రూం చైర్మెన్ పవన్ మల్లాది మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడ్డ తర్వాత విద్యారంగం చిన్నాభిన్నమైందని ఆందోళన వ్యక్తం చేశారు. కేసీఆర్ కమీషన్ల కోసం కక్కుర్తి పడి ఈ రంగాన్ని భ్రష్టు పట్టించారని ఆరోపించారు. ప్రభుత్వం అనుసరించిన విధానాల వల్ల విద్యార్థుల్లో నైపుణ్యం కొరవడిందన్నారు. గెస్ట్ లెక్చరర్ల డిమాండ్లను కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో పెట్టామనీ, అధికారం చేపట్టిన తర్వాత వాటిపై చర్చించామని గుర్తు చేశారు. త్వరలో సానుకూల నిర్ణయం వెలువడుతుందని పేర్కొన్నారు. తెలంగాణ డిగ్రీ గెస్ట్ లెక్చరర్ల అసోసియేషన్ అధ్యక్షులు కె. ఈశ్వర్ లాల్ మాట్లాడుతూ రాష్ట్రంలోని 145 కాలేజీల్లో పని చేస్తున్న 1,600 మంది లెక్చరర్లను ఆటో రెన్యూవల్ చేయడంతో పాటు సుప్రీంకోర్టు తీర్పు ననుసరించి సమాన పనికి సమాన వేతనం ఇచ్చి యూజీసీ మార్గదర్శకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు.

అందరికి ప్రమాద ఆరోగ్య భీమా అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌డీజీఎల్ఏ కార్య నిర్వాహక అధ్యక్షులు నవీన్, దేవేందర్, సతీష్ ప్రధాన కార్యదరిర్శి గణేష్ , ఉపాధ్యక్షులు. రాజు రెడ్డి, గంగాధర్ రాష్ట్రంలోని 33 జిల్లాల నుంచి విచ్చేసిన లెక్చరర్లు తదితరులు పాల్గొన్నారు.

టీచర్లకు ప్రత్యేక టెట్ నిర్వహించాలి

- టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావా రవి
- ఇబ్రహీంపట్నంలో 11వ ఆవిర్భావ వార్షికోత్సవ దినోత్సవం

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి

టీచర్లకు ప్రభుత్వం ప్రత్యేక టెట్ నిర్వహించాలని టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావా రవి డిమాండ్ చేశారు. టీఎస్‌యూటీఎఫ్ 11వ ఆవిర్భావ దినోత్సవాన్ని రంగారెడ్డి జిల్లా ఇబ్రహీం పట్నం మండల కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాటా ్లడుతూ.. ఉపాధ్యాయ సమస్యలపై యూటీఎఫ్ రాజీలేని పోరాటాలు నిర్వహిస్తోందని చెప్పారు. స్పెషల్ విద్యావాలంటీర్లను ఉపాధ్యాయులు గా గుర్తింపును సాధించిన ఘనత యూటీఎఫ్ సంఘానిదేన్నారు. అప్రెంటీస్ విధానాన్ని రద్దు చేసే వరకూ ఆమరణ దీక్ష వంటి రాజీలేని పోరాటాలు నిర్వహించిందన్నారు. సీపీఎస్ అంతమయ్యే వరకు ఉపాధ్యాయ లోకమంతా ఏకం కావాలని పిలుపునిచ్చారు. ఉపాధ్యాయుల కుటుంబ క్షేమం కోసం ఫ్యామిలీ వెల్ఫేర్ ఫండ్ అనే సంస్థను ఏర్పాటు చేసిందన్నారు.

దురదృష్టవశాత్తు ప్రాణాలు కోల్పోయిన 22 మంది ఉపాధ్యాయులకు ఒక్కో కుటుంబానికి రూ.ఆరు లక్షలుగా ఇప్పటి వరకు రూ.కోటీ 32 లక్షలు సహాయం అందించి కొండంత అండగా నిలిచిందన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయులు రిటైర్మెంట్ గురించి 33సంవత్సరాలు, 61 సంవత్సరాల వయస్సుకు సంబంధించిన వార్త అవాస్తవమన్నారు.

అనంతరం సభలో పాల్గొన్న ప్రతినిధులకు అంబేద్కర్, జ్యోతిరావ్‌బాపూలే పుస్తకాలు, మెమెంటో అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి గాలయ్య, రాష్ట్ర కమిటీ సభ్యులు సుగంధ, జిల్లా కార్యదర్శి కిషన్ చౌహాన్, రామకృష్ణా, జగన్నాథ శర్మ, నాగేంద్రం, అర్జున్‌రెడ్డి, కల్పన, శ్యామల, కృష్ణ కుమారి, భాగ్యశ్రీ, మండల నాయకులు కిరణ్‌కుమార్, జహీర్, బాలునాయక్, నర్సింహా, అంజయ్య, సుభాష్, సుమలత, పుష్ప, రవి, శ్రీనివాస్, ఆనంద్, లక్ష్మన్‌నాయక్, తదితరులు పాల్గొన్నారు.

టీఎస్‌కేసీ మెంటార్స్‌కు జీతాలు పెంచండి

- కోదండరామ్‌కు అసోసియేషన్ వినతి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలోని ప్రభుత్వ డిగ్రీ కాలేజీల్లో కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్న తెలంగాణ స్కిల్స్ అండ్ నాలెడ్జ్ సెంటర్ (టీఎస్‌కేసీ) ఫుల్‌టైం మెంటార్స్ జీతాలను పెంచాలని అసోసియేషన్ ప్రభుత్వాన్ని కోరింది. ఈ మేరకు టీజేఎస్ అధినేత కోదండరామ్‌ను శనివారం హైదరాబాద్‌లో ఆ అసోసియేషన్ ఉపాధ్యక్షులు కరుణాకర్, సంయుక్త కార్యదర్శి సిహెచ్ కిశోర్‌కుమార్ నేతృత్వంలో కలిసి



వినతిపత్రం సమర్పించారు. కాంట్రాక్టు అధ్యాపకులకు అప్పుడు రూ.8,500 చెల్లించారనీ, ప్రస్తుతం రూ.58,850 ఇస్తున్నారని గుర్తు చేశారు. తమకు రూ.ఎనిమిది వేలు ఇచ్చే వారని తెలిపారు. ప్రస్తుతం రూ.17,500 ఇస్తున్నారని పేర్కొన్నారు. తమకు రూ.22,750 జీతం చెల్లించాలని కోరారు. ఈ అంశాన్ని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని కోదండరామ్ హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌కేసీ మెంటార్స్ అసోసియేషన్ నాయకులు రాజశేఖర్, సంతోష్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

'డబుల్' ఇండ్ల బాధితుల ధర్నా

- కంటోన్మెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి నందిత ఇంటి ముందు
- ఇండ్లు ఇస్తామని రూ. 1.46 కోట్లు వసూలు చేశారని ఆందోళన
- తీసుకున్న డబ్బులు తిరిగివ్వాలని డిమాండ్

నవతెలంగాణ-కంటోన్మెంట్

డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను ఇప్పిస్తామని మాజీ ఎమ్మెల్యే సాయన్న కుటుంబం తమను మోసం చేసిందని పలువురు బాధితులు శనివారం బీఆర్ఎస్ కంటోన్మెంట్ అభ్యర్థి లాస్య నందిత ఇంటి ముందు ధర్నా చేశారు. 'మాకు న్యాయం చేయాలి... మా డబ్బులు మాకు తిరిగి ఇచ్చేయండి' అంటూ బాధితులు నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఆందోళన చేసిన వారిలో బీఆర్ఎస్ నాయకులు ఉండడం చర్చనీయాంశమవుతోంది. ధర్నా సందర్భంగా పలువురు బాధితులు మాట్లాడుతూ.. సుమారు 30 మందికి డబుల్ బెడ్ రూం ఇండ్లు ఇప్పిస్తామని ఎమ్మెల్యేగా సాయన్న ఉన్నప్పుడు ఒక్కొక్కరి వద్ద నుంచి సుమారు రూ. 5 లక్షల నుంచి రూ. 7 లక్షల వరకు వసూలు చేశారని ఆరోపించారు. అలా రూ. కోటీ 46 లక్షలు వసూలు చేశారని తెలిపారు. లాస్య నందిత, నివేదిత, ఆర్డీవో వసంత్, ఎమ్మార్వో సమక్షంలోనే డబ్బులు ఇచ్చినట్టు చెప్పారు. అయితే నాలుగేండ్లయినా ఇప్పటికీ డబుల్ బెడ్ రూం ఇండ్లు ఇవ్వక పోగా, డబ్బులు కూడా తిరిగి ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

డబ్బులు అడిగితే ఇప్పుడు ఇస్తాము.. అప్పుడు ఇస్తాము.. అంటూ సాయన్న బిడ్డలు తప్పించుకుంటూ వచ్చారని అన్నారు. సమస్య తీర్చకపోతే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. ప్రస్తుతం కొంతమందే నిరసన కార్యక్రమంలో



పాల్గొన్నారని..తర్వాత చేయబోయే ఆందోళనలో భారీ సంఖ్యలో పాల్గొంటారని వారు హెచ్చరించారు. ఈ విషయాన్ని మాజీ సీఎం కేసీఆర్ దృష్టికి కూడా తీసుకుపోతామన్నారు. బీఆర్ఎస్ పార్టీ అధిష్టానం నివేదితపై చర్యలు తీసుకోవాలని కోరారు. తమకు న్యాయం జరిగే వరకూ పోరాటం చేస్తామని నివేదితను ఎన్నికల ప్రచారంలో తిరగనియ్యబోమని..ఆమె ఎక్కడ ప్రచారం చేసినా అక్కడకు వెళ్లి అడ్డుకుంటామని హెచ్చరించారు. అప్పులు చేసి బంగారం కుదవ పెట్టి వడ్డీలకు తెచ్చి డబ్బులు ఇచ్చినట్టు బాధితులు చెప్పారు. అటు ఇల్లు రాక ఇటు డబ్బులు తిరిగిరాక తాము ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకోవాలని కోరుతున్నారు.

ఈ నిరసనలోబీఆర్ఎస్ నాయకులు సదానందగౌడ, తేజ్పాల్, రమేష్, రాజేష్‌గౌడ్, అజయ్, పరశురామ్ యాదవ్, వాటియా రమేష్, బాబా, లావణ్య, మీనాకుమారి, హేమలత, నాగమణి, బగ్గారెడ్డి, సురేష్ బాబు, నరేందర్, వంగ నరేందర్, మహమ్మద్ అమిత్ తదితరులు పాల్గొన్నారు.నిరసన కార్యక్రమం జరిగేటప్పుడు ఇంట్లో నివేదిత లేదని సమాచారం.



మహిళలు కనెక్ట్ అవుతారు

సత్యం రాజేష్ హీరోగా నటిస్తున్న ఫ్యామిలీ ఎమోషనల్ థ్రిల్లర్ 'టెనెంట్'. వై.యుగంధర్ దర్శకుడు. మహాతేజ క్రియేషన్స్ బ్యానర్ పై మోగుళ్ళ చంద్రశేఖర్ రెడ్డి నిర్మిస్తున్నారు. రవీందర్ రెడ్డి.ఎన్ సహ నిర్మాత. ఈనెల 19న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు వస్తోంది. ఈ నేపథ్యంలో మేకర్స్ గ్రాండ్‌గా రిలీజ్ ట్రైలర్ లాంచ్ ఈవెంట్ నిర్వహించారు.
ఈ ఈవెంట్‌లో ముఖ్య అతిథిగా పాల్గొన్న హీరో ప్రియదర్శి మాట్లాడుతూ,'నటుడిగా రాజేష్ ప్రయాణం, ట్రాన్స్‌ఫర్మేషన్ స్ఫూర్తిదాయకం. ముందు రిలీజ్ చేసిన ట్రైలర్‌తో పాటు ఇప్పుడు రిలీజ్ చేసిన ట్రైలర్ బాగా నచ్చింది. నిర్మాతల కళ్ళలో ఆనందం చూస్తుంటే సినిమా ఎంత అద్భుతంగా వచ్చిందో తెలుస్తోంది. కంటెంట్ చాలా కొత్తగా ఉంది' అని తెలిపారు.
'దర్శకుడు యుగంధర్ ఈ కథని ఎంత అద్భుతంగా చెప్పారో అంతే అద్భుతంగా సినిమాని తీశారు. డబ్బింగ్ చెబుతున్నప్పుడు క్లైమాక్స్‌లో కన్నీళ్లు వచ్చేశాయి. నిర్మాత చంద్రశేఖర్ రెడ్డి ఈ సినిమాని చాలా ప్రేమించి చేశారు' అని హీరో సత్యం రాజేష్ చెప్పారు. దర్శకుడు వై.యుగంధర్ మాట్లాడుతూ, 'ప్రతి ఇంట్లో మహిళలకు కనెక్ట్ అయ్యే కథ ఇది. మహిళలు చూస్తే తప్పకుండా చూడాలని అబ్బాయిలకి చెబుతారు. ప్రేక్షకులకు గుర్తుండిపోయే సినిమా' అని తెలిపారు. "టెనెంట్.. బలగం, కాంతార లాంటి సహజత్వంతో కూడుకున్న సినిమా. ఇందులో ఎమోషన్ అద్భుతంగా ఉంటుంది' అని నిర్మాత చంద్రశేఖర్ రెడ్డి అన్నారు.

భిన్న ప్రేమకథ



గంగిరెద్దుల అబ్బాయి, జోగిని అమ్మాయి ప్రేమలో పడితే ఏం జరిగింది?, ఆ ఊరి దొర, గ్రామ ప్రజలు వీరిపై ఎలాంటి వ్యతిరేకత చూపించారు అనే పల్లెటూరు నేపథ్యంలో సాగే కథాంశంతో వస్తున్న జీరో బడ్జెట్ చిత్రం 'శరపంజరం'.
దోస్తాన్ ఫిలింస్, అరుణశ్రీ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌లపై టి. గణపతిరెడ్డి సహకారంతో, మామిడి హరికృష్ణ ఆశీస్సులతో నవీన్‌కుమార్ గట్టు, లయ జంటగా, నవీన్‌కుమార్ గట్టు దర్శకత్వంలో తెరకెక్కించారు. ఈనెల 19న ఈ చిత్రం భారీ ఎత్తున విడుదల కానుంది. ఈ సందర్భంగా శుక్రవారం ప్రసాద్ ల్యాబ్‌లో ఈ చిత్రం ట్రైలర్ రిలీజ్‌తోపాటు ప్రీ రిలీజ్ వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ విచ్చేశారు. టి. గణపతిరెడ్డి మాట్లాడుతూ,'ఇలాంటి చిత్రాలు మరిన్ని వస్తేనే అనేక వర్గాలు, జాతుల ప్రజల నిజజీవితాలు ప్రపంచానికి తెలుస్తాయి. అందరూ ఆదరించాలని కోరుతున్నాను' అని అన్నారు.
'ఈ సినిమా విషయంలో నాకు ఎంతోమంది స్నేహితులు సహకరించారు. గణపతిరెడ్డి రూపంలో ఆ దేవుడే మాకు సహకరించినట్లు అనిపించింది. జీరో బడ్జెట్‌తో కేవలం స్నేహితుల సహకారంతో మొదలు పెట్టిన ఈ యజ్ఞం ఇప్పుడు విడుదలకు రావడం మేం సక్సెస్ అయ్యామనే అనిపిస్తోంది. మల్లిక్ సినిమాను తన భుజాలపై వేసుకుని మాతో కలిసి నడిచారు' అని హీరో, దర్శకుడు నవీన్ గట్టు చెప్పారు.

నవచిత్రం

ఆద్యంతం వినోదభరితం



గురు చరణ్, కృష్ణ మంజూష ప్రధాన పాత్రల్లో అభిమాన థియేటర్ పిక్చర్స్ బ్యానర్ నిర్మాణంలో అవినాష్ కుమార్ తీసిన చిత్రం 'కొంచెం హట్కే'. ఈ సినిమాకు కృష్ణ రావూరి కథ అందించారు. ఈనెల 26న ఈ చిత్రం విడుదల కాబోతోంది. ఈ సందర్భంగా దర్శకురాలు నందినీ రెడ్డి మాట్లాడుతూ, 'ట్రైలర్ చూసి చాలా నవ్వుకున్నాను. ఇంతలా నవ్వుకుని చాలా రోజులైంది. చిత్ర దర్శకుడు అవినాష్ విజన్ కనిపిస్తోంది. కృష్ణ రైటింగ్ బాగుంది. కేఎం రాధాకృష్ణ ఈ సినిమా వెనకాల ఉండటం అదృష్టం' అని తెలిపారు.
'ట్రైలర్ అందరికీ నచ్చుతుందని భావిస్తున్నాను. కళాతపస్వీ విశ్వనాథ్ వల్లే కొత్త కథ, డిఫరెంట్ కాన్సెప్ట్‌తో సినిమా తీయాలని అనుకున్నాను. అందుకే టైటిల్ కూడా కొత్తగా పెట్టాం. ఇందులో హీరో హీరోయిన్లుండరు. పాత్రలే ఉంటాయి. వేరే వేరే ప్రపంచాల్లోంచి వచ్చిన మనుషులంతా కలిసి సినిమా తీసే కాన్సెప్ట్‌తో ఈ మూవీ సాగుతుంది. ఎంతో వినోదాత్మకంగా ఉండేలా సినిమాను తీశాం' అని దర్శకుడు అవినాష్ అన్నారు. రచయిత కృష్ణ రావూరి మాట్లాడుతూ, ' 'కష్టపడితే సక్సెస్ వచ్చిందని కొందరు, లక్ వల్లే సక్సెస్ వచ్చిందని ఇంకొందరు అనుకుంటూ ఉంటారు. కానీ టైం వల్లే అంతా జరుగుతుంది. అన్నీ కలిసి వస్తేనే సక్సెస్ వస్తుంది. కష్టపడితేనే విజయం వరిస్తుంది. బయటి ప్రపంచాన్ని చూస్తే కొత్త పాత్రలు, కొత్త కథలు వస్తాయి. సినిమా ఆద్యంతం నవ్విస్తూనే ఉంటుంది' అని చెప్పారు. గురు చరణ్ మాట్లాడుతూ, 'ఈ చిత్రంలో మాధవ్ పాత్రను పోషించాను. నటుడిగా ఎదగాలనే ప్రయత్నాలు చేసే కారెక్టర్‌లో కనిపిస్తాను. సినిమాలో సినిమా తీయడం బాగుంటుంది. అందరినీ నవ్వించేలా ఈ మూవీ ఉంటుంది' అని అన్నారు.

వాటికి సమాధానమే గీతాంజలి 3

అంజలి 50వ సినిమా 'గీతాంజలి మళ్లీ వచ్చింది'. శివ తుర్లపాటి దర్శకత్వంలో ఎంవివి సినిమాస్‌తో కలిసి కోన ఫిల్మ్ కార్పొరేషన్‌పై కోన వెంకట్ నిర్మించారు. హర్రర్ కామెడీ జోనర్‌లో భారీ బడ్జెట్‌తో రూపొందిన ఈ చిత్రాన్ని ఈనెల 11న విడుదల చేశారు. సినిమాకు వస్తున్న స్పందన గురించి గీతాంజలి 3 గురించి దర్శకుడు శివ తుర్లపాటి మీడియాతో మాట్లాడారు.
'మా సినిమాకి రెస్పాన్స్ చాలా బావుంది. రివ్యూలను కూడా చూశాను. రివ్యూల్లో చెప్పే విషయాలను నేనెప్పుడూ పాజిటివ్‌గా తీసుకుంటాను. సినిమాలో చాలా వాటికి ఆన్సర్ చేయకుండా వదిలేశారని కొందరు రాశారు. అయితే, ఆ లాజిక్కుల న్నింటికీ సమాధానం చెబుతూ పోతే, మూడు గంటల నిడివి వస్తుంది.వాటన్నింటికీ సమాధానంగా గీతాంజలి 3 తీయబోతున్నాం. ఇది అవుట్ అండ్ అవుట్ ఫ్యామిలీ సినిమా. కాంజూరింగ్ టైప్ హర్రర్ ఇందులో చేయాలనే థాట్ మాకు లేదు. ఎంటర్‌టైనింగ్ సినిమాగానే చేశాం. కోన మార్క్ రైటింగ్‌ని ఆస్వాదించేవారికి చాలా బాగా నచ్చుతోంది. సునీల్, సత్య కామెడీ సెకండాఫ్‌లో పేలింది. క్లైమాక్స్‌ని కొందరు ఎక్స్‌ట్రార్డినరీ అని మెచ్చుకుంటున్నారు. అలాగే సడన్‌గా సినిమా అయిపోయిందని కూడా చెప్పారు' అని అన్నారు.



శివ తుర్లపాటి

ఈ జితేందర్‌రెడ్డి ఎవరు?



రాకేష్ వర్రే

ముదుగంటి క్రియేషన్స్ పై ముదుగంటి రవీందర్ రెడ్డి నిర్మాతగా విరించి వర్మ దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం 'జితేందర్‌రెడ్డి'. రాకేష్ వర్రె లీడ్ రోల్‌లో నటించారు. 1980 కాలంలో జరిగిన వాస్తవిక సంఘటనలతో పొలిటికల్ డ్రామాగా ఈ సినిమా తెరకెక్కుతోంది.
వైశాలి రాజ్, రియా సుమన్, ఛత్రపతి శేఖర్, సుబ్బరాజు, రవి ప్రకాష్ ఇతర ముఖ్య పాత్రల్లో నటించారు. తాజాగా ఈ సినిమా నుంచి 'అ ఆ ఇ ఈ ఉ ఊ..' అంటూ సాగే యూత్‌ఫుల్ లిరికల్ సాంగ్‌ని విడుదల చేశారు. ఈ పాటకి గోపి సుందర్ మ్యూజిక్ అందించగా, రాంబాబు గోసాల లిరిక్స్ రాశారు. రాహుల్ సిప్లిగంజ్ పాటని చాలా బాగా పాడారు. కాలేజీలో జరిగే ఎలక్షన్స్, గ్యాంగ్స్ మధ్య ఉండే రైవలరీస్‌ను ఈ లిరికల్ సాంగ్‌లో చూపించారు. 1980లో జితేందర్ రెడ్డి అనే వ్యక్తి గురించి అందరూ తెలుసుకోవాలి అని ఈ సినిమాని తెరకెక్కించారు. కాలేజ్ స్టూడెంట్ లీడర్‌గా, అదేవిధంగా ఆ ప్రాంతంలో జరుగుతున్న అన్యాయాలను ఎదుర్కొనే నాయకుడిగా జితేందర్ రెడ్డి చేసిన సేవలను ఈ సినిమాలో చూపిస్తున్నారు.
ఈ సందర్భంగా ప్రొడ్యూసర్ ముదిగంటి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ, 'ఈ సినిమాకి సంబంధించిన ఫస్ట్‌లుక్ పోస్టర్ రిలీజ్ చేసినప్పుడే సినిమా పై అంచనాలు పెరిగాయి. ఇటీవల విడుదల చేసిన గ్లింప్స్ ప్రేక్షకులను బాగా ఆకట్టుకుంది. ఇప్పుడు ఈ సాంగ్ యూత్‌కి బాగా కనెక్ట్ అవుతుంది. కచ్చితంగా ఈ సినిమా ప్రేక్షకులకు నచ్చుతుంది' అని అన్నారు.

పొలిటికల్ సెటైర్స్‌తో కాప్



రవిశంకర్ ప్రధాన పాత్రలో నిఖిల్, రాజశేఖర్, తేజ హీరోలుగా శ్రీమతి రాధా సురేష్ సమర్పణలో స్వశ్రీ క్రియేషన్స్- వాయుపుత్ర ఆర్ట్స్ బ్యానర్స్ పై యువ వ్యాపార వేత్త మాధవన్ సురేష్ నిర్మిస్తున్న చిత్రం 'కాప్'. బి.సోముసుందరం దర్శకుడు. ఈ చిత్ర ట్రైలర్ లాంచ్ ఇటీవల తిరుపతి ఎస్‌వి ఇంజినీరింగ్ కాలేజ్‌లో వందలాదిమంది స్టూడెంట్స్ మధ్య వైభవంగా జరిగింది. జ్యోతి ప్రజ్వల అనంతరం ఎస్వీ కాలేజ్ డైరెక్టర్ డా.యన్. సుధాకర్ రెడ్డి స్వశ్రీ బ్యానర్ లోగోనీ ఆవిష్కరించారు.
దర్శకుడు సోముసుందరం మట్లాడుతూ, "శత్రుపురం, మన్యం రాజు' చిత్రాల తర్వాత నేను డైరెక్ట్ చేస్తున్న మూడవ చిత్రం ఇది. ట్రైలర్ అందరికీ నచ్చుతుంది. సినిమా కూడా ప్రతి ఒక్కరికీ నచ్చేలా ఉంటుంది. ఈ వేసవిలోనే సినిమా విడుదల చేయడానికి ప్లాన్ చేస్తున్నాం' అని అన్నారు.
సమర్పకురాలు రాధా సురేష్ మాట్లాడుతూ, 'సోము కథ నాకు బాగా నచ్చింది. మా అబ్బాయి మాధవన్ సురేష్ నిర్మాతగా ఈ సినిమా స్టార్ట్ అయింది. అవుట్‌పుట్ చాలా బాగా వచ్చింది. సినిమాని ఆదరించి పెద్ద హిట్ చేయాలని ప్రేక్షకులను కోరుకుంటున్నాను' అని చెప్పారు. నిర్మాత మాధవన్ సురేష్ మాట్లాడుతూ. 'పొలిటికల్ సెటైర్స్‌తో పాటు కమర్షియల్ ఎంటర్‌టైనర్‌గా రూపొందిన ఈ చిత్రంలో సమాజానికి ఉపయోగపడే ఒక మంచి సందేశంతో అందర్నీ ఆలోచింపజేసే విధంగా ఉంటుంది. ట్రైలర్ అద్భుతంగా ఉంది. సినిమా కూడా అదే రేంజ్‌లో ఉంటుంది' అని తెలిపారు.

మేకప్ మ్యాన్ షూటింగ్ షురూ..

అభిరామ్ మూవీస్ బ్యానర్ పై సీనియర్ మేకప్ మ్యాన్ కుమార్ మెట్టుపల్లి నిర్మాతగా, దివాకర్ యడ్ల దర్శకుడిగా పరిచయం అవుతున్న చిత్రం 'మేకప్ మ్యాన్'. నటుడు ధర్మవరపు సుబ్రహ్మణ్యం మేనల్లుడు శ్రీకాంత్ అవుటూరి ఈ చిత్రంతో హీరోగా పరిచయం అవుతున్నారు. పోలూరు ఘటిక చలం డైలాగ్స్, ఎం ఎం శ్రీలేఖ సంగీతం అందిస్తున్నారు. శనివారం ఈ చిత్ర ప్రారంభోత్సవం ఫిల్మ్ ఛాంబర్‌లో గ్రాండ్‌గా జరిగింది. దర్శకుడు రవి కుమార్ చౌదరి క్లాప్ కొట్టగా, లయన్ సాయి వెంకట్ కెమెరా స్విచ్ ఆన్ చేశారు. భరత్ పారేపల్లి తొలి షాట్‌కు గౌరవ దర్శకత్వం వహించారు.
ఈ సందర్భంగా హీరో శ్రీకాంత్ కవుటూరి మాట్లాడుతూ,'నాకు కామెడీ అంటే చాలా ఇష్టం. చిన్నప్పట్నుంచీ మామయ్యను చూసి పెరగడంతో సినిమాలపై ఆసక్తి కలిగింది. ఇలాంటి మంచి కాన్సెప్ట్‌తో హీరోగా పరిచయం అవడం చాలా ఆనందంగా ఉంది. ఇది అందరికీ కచ్చితంగా అలరిస్తుంది' అని అన్నారు.



శ్రీకాంత్ అవుటూరి, రవికుమార్ చౌదరి

'చిత్ర పరిశ్రమలో మేకప్ మ్యాన్ ప్రాముఖ్యత చాలా కీలకంగా ఉంటుంది. అలాంటి మేకప్ మ్యాన్‌ల జీవితాలను ఇందులో చూపిస్తాము. వాళ్ళ లైఫ్ స్టైల్, వాళ్ళు ఎదుర్కొంటున్న సమస్యలను ఇందులో చూపించబోతున్నాం. త్వరలో షూటింగ్ మొదలు పెడుతున్నాం' అని చిత్ర దర్శకుడు దివాకర్ యడ్ల చెప్పారు. నిర్మాత కుమార్ మెట్టుపల్లి మాట్లాడుతూ,'సినిమా నిర్మించాలని ఎప్పటినుంచో ప్లాన్ చేస్తున్నా. ఇన్నాళ్లకు మంచి కథతో ప్రొడక్షన్ స్టార్ట్ చేయడం హ్యాపీగా ఉంది' అని తెలిపారు.
సీనియర్ రచయిత ఘటిక చలం, నటులు కట్టా రంజిత్ ఆనంద్ భారతి చిట్టిబాబు, రచయిత నాగరాజు చిత్ర యూనిట్‌కు అభినందనలు తెలియజేశారు. కట్టా రంజిత్, ఆనంద్ భారతి, చిట్టిబాబు తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి స్టోరీ, స్క్రీన్ ప్లే, డైరెక్టర్ : దివాకర్ యడ్ల, డైలాగ్స్ : ఘటక చలం, డిఓపి, ఎడిటర్ : వాసు వర్మ సంగీతం : ఎం ఎం శ్రీలేఖ, రచనా సహకారం : శ్రీను గ్రంధి.

కంటైనర్ షిప్ ఇరాన్ స్వాధీనం

- హర్మజ్ జలసంధి సమీపంలో ఐఆర్‌జీసీ బలగాల చర్య
- నౌకలో 17మంది భారతీయులు సహా 25మంది
- అంతర్జాతీయ చట్టాలను ఉల్లంఘించిందన్న ఇజ్రాయిల్ అండగా వుంటామన్న బైడెన్



టెహరాన్ : పశ్చిమాసియావ్యాప్తంగా ఉద్రిక్తతలు చెలరేగుతున్న నేపథ్యంలో హర్మజ్ జలసంధి సమీపంలో కంటైనర్ షిప్‌ను ఇరాన్ సాయుధ బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ (ఐఆర్‌జీసీ) ఈ నౌకను తమ ఆధీనంలోకి తెచ్చుకున్నట్టు ఇరాన్ ప్రభుత్వ మీడియా ఇర్నా శనివారం తెలిపింది. ఆ నౌకలో 25మంది సిబ్బంది వున్నారని, వారిలో 17మంది భారతీయులని ఇటాలియన్-స్విస్ షిప్పింగ్ కంపెనీ ఎంఎస్‌సీ ఒక ప్రకటనలో తెలిపింది. మిగిలిన వారిలో నలుగురు ఫిలిప్పీన్ జాతీయులు, ఇద్దరు పాకిస్తానీలు, ఒక రష్యన్, ఒక ఎస్తోనియా జాతీయుడు వున్నారు. సంబంధిత అధికారులతో మాట్లాడుతున్నామని, వారందరూ సురక్షితంగా వుండేలా, నౌక సజావుగా ముందుకు సాగేలా చూస్తున్నామని వెల్లడించింది. టెహరాన్‌లో, ఢిల్లీలో దౌత్య మార్గాల ద్వారా ఇరాన్ అధికారులతో మాట్లాడుతున్నామని, త్వరలో వారిని విడిపించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపింది. ఇరాన్ ప్రాదేశిక జలాల వైపునకు ఈ నౌక కదులుతోందని తెలిపింది.
పోర్చుగీస్ పతాకంతో వున్న ఈ నౌకను ఎంఎస్‌సీ అరీస్‌గా గుర్తించారు. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లోని ఓడరేవు నుండి ఈ ఓడ భారత్‌కు వెళ్లేందుకు బయలుదేరింది. ఇజ్రాయిల్ బిలియనీర్ అయిన ఇయాల్ ఓఫర్, ఆయన కుటుంబం నిర్వహిస్తున్న జోడియాక్ గ్రూపులో భాగమైన జోడియాక్ మారిటైమ్‌తో ఈ నౌకకు సంబంధముంది. హెలికాప్టర్ నుంచి సైనికులు ఓడలోకి దిగుతున్న దృశ్యం మీడియాకు లభించింది. సోవియట్ రూపొందించిన మిల్ ఎంఐ-17 హెలికాప్టర్‌లో ఐఆర్‌జీసీ నావికా బలగాలు వున్నాయి. ప్రపంచ వాణిజ్యానికి కీలకమైన జలమార్గంగా భావిస్తున్న యూఏఈ పుజారియాకు ఈశాన్యంగా 50నాటికల్ మైళ్ల దూరంలో ప్రాంతీయ అధికారులు ఈ నౌకను అదుపులోకి తీసుకున్నారని బ్రిటన్ మారిటైమ్ ట్రేడ్ ఆపరేషన్స్ (యుకెఎంటిఓ) తెలిపింది. శుక్రవారం ఈ నౌక దుబాయ్ తీరం నుంచి హర్మజ్‌జలసంధి వైపు కదులుతోంది. తన ట్రాకింగ్ డేటాను ఈ నౌక ఆఫ్ చేసింది. ఈ ప్రాంతంలో తిరిగే ఇజ్రాయిల్ అనుబంధ నౌకలకు ఇది సర్వసాధారణమే.

ఇరాన్‌పై ఆంక్షలు విధించండి : ఇజ్రాయిల్

ఇరాన్ తీసుకున్న ఈ చర్యను ఇజ్రాయిల్ విదేశాంగ మంత్రి కట్జ్ ఖండించారు. ఈ మేరకు ఆయన ఎక్స్‌లో పోస్టు పెడుతూ అంతర్జాతీయ చట్టాన్ని ఉల్లంఘించి ఇరాన్ సముద్ర చౌర్యానికి పాల్పడిందని వ్యాఖ్యానించారు. తక్షణమే ఇరాన్ రివల్యూషనరీ గార్డ్స్‌ను తీవ్రవాద సంస్థగా ప్రకటించి, ఇరాన్‌పై ఆంక్షలు విధించాలని ఆయన యురోపియన్ యూనియన్‌ను కోరారు. ఇజ్రాయిల్, గాజా, లెబనాన్, సిరియా ప్రజలను ఇస్లామిక్ రిపబ్లిక్ బెదిరించలేదని ఇజ్రాయిల్ మిలటరీ ప్రతినిధి డేనియల్ హగారి వ్యాఖ్యానించారు. ఇరాన్ ఒకవేళ దాడి చేస్తే తగురీతిలో స్పందించడానికి సిద్ధంగా వున్నామని స్పష్టం చేశారు. సిరియాలో ఇరాన్ కాన్సులేట్‌పై ఇజ్రాయిల్ దాడి నేపథ్యంలో ఇరాన్ ఏ క్షణంలోనైనా దాడి చేయవచ్చని ఊహిస్తున్న తరుణంలో మధ్యప్రాచ్యానికి మరిన్ని మిలటరీ సామగ్రిని అమెరికా మిలటరీ తరలిస్తోంది. ఈ ప్రాంతంలోని అమెరికా బలగాలను మరింతగా కాపాడుకునేందుకే ఈ చర్య అని అమెరికా రక్షణాధికారి ఒకరు వ్యాఖ్యానించారు. ఎప్పుడో ఒకప్పుడు ఇరాన్‌పై ప్రతీకార చర్య తప్పదని, ఇజ్రాయిల్‌ను రక్షించేందుకు అమెరికా చర్యలు తీసుకుంటుందని అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ చెప్పారు.

'మేఘా' లంచాలు..

ఎంఇఐఎల్‌పై సీబీఐ ఎఫ్ఐఆర్ నమోదు

- 10 మంది అధికార్లపై కూడా..
- రూ.78 లక్షల ముడుపులు..!
- రూ.315 కోట్ల అవినీతి..
- బిల్లుల క్లియరెన్స్‌కు తప్పుడు మార్గాలు
- బీజేపీ ఎలక్ట్రోల్ బాండ్ల కొనుగోలులో టాప్2 కంపెనీ

న్యూఢిల్లీ: హైదరాబాద్ కేంద్రంగా పని చేస్తోన్న మేఘా ఇంజనీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్(ఎంఇఐఎల్)పై లంచం కేసులో సీబీఐ ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. మెకాన్, ఎన్ఐఎస్‌పీ, ఎన్ఎండీసీకి చెందిన 10 మంది అధికారులు రూ.315 కోట్ల అవినీతికి పాల్పడ్డారని ప్రధాన అరోపణ. జగదల్‌పూర్ ఇంటిగ్రేటెడ్ స్టీల్ ప్లాంట్ పనులకు సంబంధించి రూ.174 కోట్ల బిల్లులను పొందడానికి మెకాన్ అధికారుల చేతులు తడిపినట్టు ప్రధాన అరోపణ. ఈ ప్రాజెక్టులో అధికారులకు దాదాపు రూ.78 లక్షలు లంచాలు ముట్టజెప్పిందని ప్రాథమిక విచారణలో తేలింది. ముడుపుల ఆరోపణలపై ఎన్ఐఎస్‌పీ, ఎన్ఎండీసీకి చెందిన ఎనిమిది మంది అధికారులు, మెకాన్‌కు చెందిన ఇద్దరు అధికారుల పేర్లను ఎఫ్ఐఆర్‌లో చేర్చింది. మేఘా ఇంజనీరింగ్‌కు ఎన్ఎండీసీ సంబంధించిన ఐరన్ అండ్ స్టీల్ ప్లాంట్ లిమిటెడ్ (ఎన్ఐఎస్‌పీ) ఐదేండ్ల పాటు ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ కాంట్రాక్ట్ వచ్చింది. దాంతో పాటు నిస్ప్ ప్రాజెక్ట్ ఇంటేక్ వెల్ అండ్ పంప్ హౌస్, క్రాస్ కంట్రీ పైప్‌లైన్ పనులు మేఘాకు కేటాయించారు. అయితే తమకు ఈ ప్రాజెక్ట్ వచ్చేలా చేసుకునేందుకు.. అనంతరం బిల్లుల క్లియరెన్స్‌లో అధికారులకు లంచాలు ముట్ట జెప్పిందనే ఆరోపణలు ఉన్నాయి. గతనెల ఎన్నికల సంఘం విడుదల చేసిన డేటా ప్రకారం.. మేఘా ఇంజనీరింగ్ అధికంగా రూ.966 కోట్ల విలువైన ఎలక్టోరల్ బాండ్ల(ఈబీ)ను కొనుగోలు చేసి రెండో స్థానంలో ఉంది. అత్యధికంగా దాదాపు రూ.586 కోట్లను బీజేపీకి విరాళంగా ఇచ్చింది. అలాగే బీఆర్ఎస్‌కు రూ.195 కోట్లు, వైసీపీకి రూ.37 కోట్లు, టీడీపీకి రూ.25 కోట్లు చొప్పున నిధులను విరాళంగా సమకూర్చింది. కాగా.. అధికార, ప్రతిపక్ష పార్టీలకూ కోట్ల రూపాయల్లో విరాళాలు అందించిన మేఘా ఇంజనీరింగ్‌పై లోక్‌సభ ఎన్నికల ముందు సీబీఐ చర్యలు తీసుకోవటం చర్చనీయాంశంగా మారింది.
జగదల్‌పూర్‌లోని మెకాన్ కంపెనీకి దక్కిన ఇంటిగ్రేటెడ్ స్టీల్ ప్లాంట్ వద్ద ఇంటెక్ వెల్, పంప్ హౌస్, క్రాస్ కంట్రీ పైప్‌లైన్ పనులకు సంబంధించి రూ.174 కోట్ల బిల్లుల చెల్లింపుల్లో అధికారులకు లంచాలను ముట్టజెప్పింది. ఈ ఆరోపణలపై సీబీఐ గతేడాది ఆగస్టు 10న ప్రాథమిక విచారణను నమోదు చేసింది. ప్రాథమిక విచారణలో తేలిన వివరాల ఆధారంగా మార్చి 31న సాధారణ కేసు నమోదైంది. ఎన్ఐఎస్‌పీ, ఎన్ఎండీసీ లిమిటెడ్‌కు చెందిన ఎనిమిది మంది అధికారుల పేర్లను సీబీఐ పేర్కొంది.. వీరు రూ. 73.85 లక్షల లంచం అందుకున్నారని ఆరోపించింది. అలాగే.. రూ. 5.01 లక్షల చెల్లింపును అందుకున్నారన్న ఆరోపణలతో మెకాన్ లిమిటెడ్‌కు చెందిన ఇద్దరు అధికారుల పేర్లనూ సీబీఐ చేర్చింది. ఈ కేసులో ఎన్ఎండీసీ, ఎన్ఐఎస్‌పీ మాజీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రశాంత్ దాస్, డైరెక్టర్ (ప్రొడక్షన్) డికె మోహంతి, డీజీఎం పికె భుయన్, డీఎం నరేష్ బాబు, సీనియర్ మేనేజర్ సుబ్రో బెనర్జీ, రిటైర్డ్ సీజీఎం (ఫైనాన్స్) ఎల్ క్రిష్ణ మోహన్, జీఎం (ఫైనాన్స్) కె రాజ శేఖర్, మేనేజర్ (ఫైనాన్స్) సోమ్నాత్ ఘోష్‌లు రూ.73.85 లక్షలు తీసుకున్నట్టు ఎఫ్ఐఆర్‌లో సీబీఐ చేర్చింది. మెకాన్‌కు సంబంధించి ఏజీఎం (కాంట్రాక్ట్స్) సంజీవ్ సహయ్, డీజీఎం కె ఇల్లవర్సులు రూ.174.41 కోట్ల చెల్లింపుల్లో రూ.5.01 లక్షల లంచం తీసుకున్నారని సీబీఐ తెలిపింది. ఎంఇఐఎల్ జనరల్ మేనేజర్ సుభాష్ చంద్రకు చెందిన 73 ఇన్‌వాయిస్‌ల చెల్లింపులు జరగడంతో ఆయన పేరును ఎఫ్ఐఆర్‌లో చేర్చింది.

బంగారు తెలంగాణతో బాగుపడ్డది కేసీఆర్ కుటుంబమే

- నన్ను ఓడించిన వాళ్లందరికీ రిటర్న్ గిఫ్ట్ ఇచ్చా
- మతం పేరుతో వస్తున్న బూర నర్సయ్యకు బుద్ధి చెప్పాలే : ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి



నవతెలంగాణ-యాదగిరిగుట్ట
బంగారు తెలంగాణతో బాగుపడ్డది కేసీఆర్ కుటుంబం మాత్రమేనని పేదలకు పదేండ్లలో కనీసన్యాయం జరగలేదని భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. శనివారం యాదాద్రిభువనగిరి జిల్లా యాదగిరిగుట్టలో జరిగిన ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ తనను ఓడించిన వాళ్లందరికీ అసెంబ్లీ ఎన్నికలలో రిటర్న్ గిఫ్ట్ ఇచ్చానన్నారు. ఒకసారి కులం పేరుతో గెలిచి, ఈసారి మతం పేరుతో వస్తున్న బూర నర్సయ్యకు ప్రజలే బుద్ధి చెప్పాలన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి కిరణ్ కుమార్ రెడ్డికి ఆలేర్‌లో లక్ష ఓట్ల మెజార్టీ ఇవ్వాలని కోరారు. 2019లో భువనగిరి ఇన్‌చార్జిగా కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని గెలిపించానని ప్రస్తుతం తమ్ముడు కిరణ్ కుమార్ రెడ్డిని గెలిపిస్తానన్నారు. భువనగిరి గడ్డ అంటే కాంగ్రెస్ పార్టీ అడ్డా అని అన్నారు. 20 ఏండ్ల నుండి కాంగ్రెస్ పార్టీ గురించి పోరాటం చేస్తున్న వ్యక్తి కిరణ్ రెడ్డి అన్నారు. భువనగిరి సీటును ఏనాడూ నా కుటుంబం ఆశించలేదని ప్రజలే తన బార్య పోటి చేయాలని కోరుకున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎవరికి టికెట్ ఇచ్చినా క్రమశిక్షణ కలిగిన కార్యకర్తగా గెలిపించుకోవాల్సిన బాధ్యత అందరిదన్నారు. నత్తి నత్తిగా మాట్లాడుతూ నక్కలాగా వ్యవరిస్తున్న బూర నర్సయ్యను నమ్మొద్దన్నారు. భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గంలో కులం, మతం పనిచేయదన్నారు. ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య మాట్లడుతూ కేసీఆర్ 10 ఏండ్లు పరిపాలించి తెలంగాణను అప్పుల పాలు చేశాడని అన్నారు. ప్రజలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వకుండా ఆయన మాత్రం పెద్దగా ఫామ్ కట్టుకున్నాడని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను తీసుకొచ్చి ప్రజాపాలన చేస్తోందన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లడూతూ కరోనా సమయంలో ప్రజలకు సేవ చేసిన గొప్ప వ్యక్తి బీర్ల ఐలయ్య అన్నారు. పార్లమెంట్ పరిధిలో ప్రతి ఎకరానికి సాగునీరు అందిస్తామన్నారు.

మతం మత్తులో పడొద్దు

- మోడీ, ఈడీ ఫార్ములా బీజేపీది
- నూకలు తినమన్న ఆ పార్టీతో నూకలు బుక్కించాలి
- రాష్ట్రంలో గత పదేండ్ల కిందటి పరిస్థితులు..
- కాంగ్రెస్‌వి 420 వాగ్దానాలు
- దళితబంధు ఇవ్వకపోతే సచివాలయం ఎదుట ధర్నా చేస్తా
- రాష్ట్రంలో ప్రతిపక్షం అవసరం..
- చేవెళ్ల బీఆర్ఎస్‌ను గెలిపించాలి : ప్రజా ఆశీర్వాద సభలో మాజీ సీఎం కేసీఆర్

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రాంతీయ ప్రతినిధి
మతం ముసుగులో భావోద్వేగాలు రెచ్చగొడుతున్న మత పిచ్చిగాళ్ల మత్తులో పడి ఆగం కావొద్దని బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ అన్నారు. దేశంలో బీజేపీ మోడీ, ఈడీ ఫార్ములాతో ఉందని, వస్తే బీజేపీలోకి రావాలి.. లేదంటే జైలుకు పోవాలన్న ఫార్ములాను అమలు చేస్తోందని కేసీఆర్ విమర్శించారు. దేశంలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న బీజేపీకి ఎందుకు ఓటేయాలని ప్రశ్నించారు. రాష్ట్రంలో మాయమాటలు చెప్పి మోసం చేస్తున్న కాంగ్రెస్ అసమర్థుల ఉచ్చులో నుంచి బయట పడాలని సూచించారు. పార్లమెంట్ ఎన్నికల్లో ఆ రెండు పార్టీలను చిత్తుచిత్తుగా ఓడించాలని కేసీఆర్ పిలుపునిచ్చారు. పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా శనివారం రంగారెడ్డి జిల్లాలోని చేవెళ్లలో మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి , చేవెళ్ల బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ఆధ్వర్యంలో ప్రజా ఆశీర్వాద సభ నిర్వహించారు. ఈ సభకు కేసీఆర్ ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. ఈ సభ ద్వారా కేసీఆర్ పార్లమెంట్ ఎన్నికల శంఖారావాన్ని పూరించారు. ఈ సందర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ దేశంలో పదేండ్లు అధికారం ఉన్న బీజేపీ ప్రభుత్వం ఏ ఒక్క వర్గానికైనా మేలు చేసిందా అని ప్రశ్నించారు. భావోద్వేగాలను రెచ్చగొట్టి .. మత పిచ్చిలేపడం తప్ప బీజేపీ ప్రభుత్వం చేసింది ఏమీ లేదన్నారు. మోటర్లకు మీటర్లు పెట్టాలని తనపై బీజేపీ ప్రభుత్వం ఒత్తిడి చేసినా రైతుల ప్రయోజనాల కోసం మీటర్లు పెట్టలేదన్నారు. దాంతో కేంద్రం రాష్ట్రానికి రావాల్సిన రూ. 30 వేల కోట్లు ఇవ్వలేదన్నారు. ఎన్ని తిప్పలు పెట్టినా రైతులు ప్రయోజనాల కోసం కట్టుబడి ఉన్నామన్నారు. రైతులు పండించిన ధాన్యం కొనుగోలు చేయాలని అడిగితే.. కేంద్ర మంత్రి రాష్ట్ర ప్రజలకు నూకలు తినడం నేర్పించండి అని హేళన చేశారని గుర్తు చేశారు. నూకలు తినమన్న బీజేపీకి పార్లమెంట్ ఎన్నికల్లో నూకలు బుక్కించాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అసమర్థ పాలనతో గత పదేండ్ల కిందటి పరిస్థితులు మళ్లీ కనిపిస్తున్నాయని అన్నారు. 'తెలంగాణ రాకముందుకు కరెంటు కోతలు, ట్రాన్స్‌ఫార్మర్స్ తగలబడటం చూశాం, అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నరలో రాష్ట్రంలో కరెంట్ కష్టాలు తొలగించి రైతులకు నాణ్యమైన 24 కరెంట్ ఇచ్చాం. కేసీఆర్ పక్కకు పోగానే కరెంట్ ఎక్కడ పోయింది' అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ప్రపంచం గర్వించదగ్గ మిషన్ భగీరథను చేపట్టి.. ఇంటింటికీ తాగునీరు అందించామని తెలిపారు. ఇప్పుడు ఎందుకు తాగునీటి కష్టాలు వచ్చాయని ప్రశ్నించారు. కాంగ్రెస్ ఎన్నికల ముందు 420 హామీలు ఇచ్చిందన్నారు. అందులో ఒక్కటి కూడా అమలు చేయలేదన్నారు. ఆడబిడ్డలకు స్కూటీలు ఇస్తామని హామీ ఇచ్చి, ఇప్పుడు ఆ హామీ మరిచి లూటీ చేస్తోందని ఆరోపించారు. దళితులకు రూ. 12 లక్షల దళిత బంధు ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. దళితబంధు అమలు చేయకపోతే లక్ష మంది దళితలతో సచివాలయం ఎదుట ధర్నా చేస్తామని హెచ్చరించారు. రైతులకు బోనస్ ఇవ్వకపోతే యుద్ధం చేస్తామన్నారు. పార్లమెంట్ ఎన్నికలో బీజేపీకి, కాంగ్రెస్‌కు బుద్ధిచెప్పాలన్నారు. రాష్ట్రంలో బలమైన ప్రతిపక్షం అవసరమని.. ప్రతిపక్షం ఉంటే ప్రభుత్వంపై కొట్లాడి హక్కులను సాధించుకోవచ్చాన్నారు. అందుకు లోక్‌సభ ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో బీఆర్ఎస్‌ను గెలిపించాలని రాష్ట్ర ప్రజానీకానికి విజ్ఞప్తి చేశారు. చేవెళ్ల బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థిగా కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపిస్తే.. బీసీల బతుకుల్లో మార్పు వస్తోందన్నారు. ఈ ప్రాంతంలో బీజేపీ, కాంగ్రెస్ నుంచి పోటీలో ఉన్న ఇద్దరు అభ్యర్థులను ఈ ప్రాంత ప్రజలకు పరిచయం చేసిందే బీఆర్ఎస్ అని తెలిపారు. రంజిత్‌రెడ్డి పార్టీ మార్పుపై కేసీఆర్ విమర్శలు చేశారు. ఈ ప్రాంతం నుంచి మరోసారి బీఆర్ఎస్ గెలవడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, రాజేందర్ నగర్ ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్, ఎమ్మెల్యే గాంధీ, ఎమ్మెల్సీలు సూరభి వాణి, ఎగ్గె మల్లేష్, దాయనంద్ గుప్త, బీఆర్ఎస్ నాయకులు మెతుకు ఆనంద్, పైలెట్ రోహిత్‌రెడ్డి, మహేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లోకి తెలంగాణ
జన జాగృతి ఫోరం అధ్యక్షురాలు ఉషారాణి



నవతెలంగాణ - చైతన్యపురి

తెలంగాణ జన జాగృతి ఫోరం అధ్యక్షురాలు కోటగిరి ఉషారాణి శనివారం ఎల్బీనగర్ సీనియర్ నాయకులు రామ్మోహన్ గౌడ్ నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆమెకు సీఎం రేవంత్ రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఉషారాణి మాట్లాడుతూ రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో మల్కాజ్గిరి అభ్యర్థి పట్నం సునీతా మహేందర్ రెడ్డి గెలుపు కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

'ప్రతీ శనివారం మజ్జిగ వితరణ'



నవతెలంగాణ- సంతోష్‌నగర్

కుర్మగూడ హనుమాన్ దేవాలయ కమిటీ వేసవి కాలం ముగిసేవరకు ప్రతి శనివారం ఆలయం వద్ద మజ్జిగ వితరణ చేస్తున్నట్లు కమిటీ అధ్యక్షుడు సహదేవ్ యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సభ్యులు మనిక్ ప్రభు, సత్యనారాయణ, వెంకట్ రెడ్డి, సురేష్, నాగరాజు, రాజీ ఉన్నారు.

'బాబాయ్ హోటల్' మరో బ్రాంచ్ ప్రారంభం



నవతెలంగాణ - సిటీబ్యూరో

కరోనా తర్వాత జనాల మైండ్ సెట్ మారింది. మంచి ఫుడ్‌ను, హైజీన్ ఫుడ్‌ను తినేందుకు ఇష్టపడుతున్నారు. అలా ఎంతో రుచికరమైన, శుచికరమైన ఫుడ్‌ను అందిస్తోంది బాబాయ్ హోటల్. బాబాయ్ హోటల్ కొన్ని రోజులుగా సెలబ్రెటీల తాకిడితో బాగానే ట్రెండ్ అవుతోంది. తాజాగా యంగ్ హీరో కిరణ్ అబ్బవరం మాదాపూర్‌లో బాబాయ్ హోటల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో సందడి చేశారు. టాలీవుడ్ నటుడు కిరణ్ అబ్బవరంతో పాటు బాబాయ్ హోటల్ ఓనర్స్ కేవీ దినేష్ రెడ్డి, శ్రేష్ఠ రెడ్డి కలసి మాదాపూర్ మెట్రో పిల్లర్ నెం.1766 వద్ద బాబాయ్ హోటల్ కొత్త బ్రాంచ్‌ను ప్రారంభించారు. మానవాళికి ఆహారం పట్ల సహజంగానే ఇష్టం, ప్రేమ ఉంటుంది. రుచికరమైన పదార్థాలు, మంచి ఆహారాన్ని తినడానికి ఇష్టపడుతుంటారు. ఇష్టమైన, నచ్చిన ఆహారం తిన్నప్పుడు మనసు సంతృప్తి చెందడం సర్వసాధారణం. ఇక కిరణ్ అబ్బవరం బాబాయ్ హోటల్ గురించి చెబుతూ.. 'బాబాయ్ ఇడ్లి, దోశ అంటే నాకు చాలా ఇష్టం. వాటిని తింటుంటే నా కడుపుతో పాటు మనసు కూడా నిండినట్టుగా అనిపిస్తుంది' అని అన్నారు.

'8 దశాబ్దాలుగా బాబాయ్ హోటల్ రుచికరమైన ఆహారాన్ని అందిస్తోంది. దోస, ఇడ్లీ, వడ, ఉప్మా మొదలైన వాటిని ఆరగించేందుకు ఫేవరేట్ ప్లేస్‌గా మారింది. ఈ వంటల్లో ప్రతి ఒక్కదానికీ ప్రత్యేకమైన రుచి ఉంటుంది. దక్షిణ భారత వంటకాలు, రుచులను కొత్తగా అందించమే లక్ష్యం' అని కేవీ దినేష్ రెడ్డి, శ్రేష్ఠ రెడ్డి తెలిపారు.

అణచివేతలకు గురైన
కార్మికుల కోసమే సామాజిక నిధి సేకరణ

సీఐటీయూ నాయకులు



నవతెలంగాణ - నాగోల్

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాల వలన దోపిడీకి, అణచివేతలకు గురైన కార్మికులకు అండగా నిలిచేందుకే సీఐటీయూ సామాజిక నిధిని సేకరిస్తున్నట్టు భవన నిర్మాణ కార్మిక సంఘం సీఐటీయూ రంగారెడ్డి జిల్లా కోశాధికారి గోకమల్ల చైతన్య, సరూర్నగర్ సర్కిల్ సీఐటీయూ కన్వీనర్ మల్లెపాక వీరయ్యలు తెలిపారు. న్యూ నాగోల్ భవన నిర్మాణ కార్మిక సంఘం సీఐటీయూ కోశాధికారి ఎండి లతీఫ్ అధ్యక్షతన సీఐటీయూ ఆధ్వర్యంలో శనివారం సామాజిక ఉద్యమ నిధి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చైతన్య, వీరయ్యలు మాట్లాడుతూ సామాజిక ఉద్యమ నిధి ద్వారా వసూలు చేసిన నిధులను సామాజిక ఉద్యమాలు, కార్మికుల కోసం ఉపయోగించడం జరుగుతుందన్నారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి మతోన్మాద విధానాలను అనుసరిస్తుందని, దీంతో అనేకమంది కార్మికులు, రైతులు, విద్యార్థులు, మేధావులు ఎంతో మంది ప్రాణాలు కోల్పోయారని ఆరోపించారు. తెలంగాణలో కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వెల్ఫేర్ బోర్డులో ఉన్న నిధులను ప్రతి కార్మికుడికి అందేలా చూడాలని, అలాగే ప్రతి అడ్డాల మీద మంచినీళ్ల సౌకర్యంతో పాటు కనీస వసతులు కల్పించాలని కోరారు. లేబర్ ఇన్సూరెన్స్ కార్డు లేని వారికోసం లేబర్ ఆఫీసర్లు ప్రతి అడ్డా మీదికి వచ్చి ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వెల్ఫేర్ బోర్డులో ఉన్నటువంటి నిధులను ఇతర కార్యక్రమాలకు మళ్లించకుండా నేరుగా కార్మికులకే అందేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో న్యూ నాగోల్ భవన నిర్మాణ కార్మిక యూనియన్ కమిటీ సభ్యులు కే చంద్రయ్య, ఎన్ ఎల్లయ్య, డి వెంకటేస్, బి బాల గౌడ్, వెంకటయ్య, వి శంకర్, జె రామస్వామి తదితర కార్మికులు పాల్గొన్నారు.

నేడు సాహిత్య సమాలోచన సదస్సు



పరిమళ సాహితీ హైదరాబాద్ అధ్యక్షులు డాక్టర్ మండల స్వామి

నవతెలంగాణ-హయత్ నగర్

ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ ఏనుగు నరసింహారెడ్డి సాహిత్య సమాలోచన సదస్సు నేడు(ఆదివారం) నల్లగొండ ఎన్జీ కాలేజీలో సృజన సాహితీ ఆధ్వర్యంలో జరగనుందని పరిమళ సాహితీ హైదరాబాద్ అధ్యక్షులు డాక్టర్ మండల స్వామి తెలిపారు. ఈ మేరకు సదస్సు పోస్టర్‌ను శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండల స్వామి మాట్లాడుతూ ఏనుగు నరసింహారెడ్డి కవిత్వం, కథ, నవల, శతకం, పద్యం, విమర్శ, అనువాదం, రుబాయి మొదలగు విభిన్న ప్రక్రియలలో మూడు దశాబ్దాలుగా కృషి చేస్తున్నారని, అందుకు నిదర్శనంగా సదస్సు నిలుస్తుందన్నారు. హయత్ నగర్ లెక్చరర్స్ కాలనీ భవిష్య జూనియర్ కళాశాలలో పరిమళ సాహితి మిత్రులు సమావేశమయ్యారన్నారు. క్రోధి నామ సంవత్సర తెలుగు ఉగాది సందర్భంగా కవితా పఠనం కార్యక్రమం నిర్వహించినట్టు తెలిపారు. పరిమళ సాహితి ప్రధాన కార్యదర్శి నకిరేకంటి శ్రీనయ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఏబూషి నర్సింహ, భవిష్య జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రాచకొండ జానయ్య, బాసరాజు యాదగిరి, కంచి రవి కుమార్, చెట్టి గణేశ్ గౌడ్, తలారి రవి, డా. పున్న దామోదర్, కొలనుపాక చంద్ర శేఖర్, వంగపల్లి గణేశ్, గడ్డం శ్రీనయ్య, సిద్దగోని పరమేశ్, దంతూరి సైదులు గౌడ్, కొండ కాటమయ్య, వంగపల్లి స్వామి, రాచకొండ సునీల్, బి.శ్రీనివాస్, కాసుల ఆంజనేయులు, కోరెంక యాదయ్య తదితరులు పాల్గొన్నారు.



మురుగు సమస్యను
పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి

నవతెలంగాణ - తుర్కయంజాల్

తుర్కయంజాల్ మున్సిపాలిటీ 24వ వార్డులో నెలకొన్న మురుగు సమస్యను పరిష్కరించాలని కోరుతూ ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి మిథాని కాలనీవాసులు శనివారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ మిథాని కాలనీలో 13 వార్డు నుండి వచ్చిన మురుగు వలన చాలా రోజుల నుంచి కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఓపెన్ నాలా ఉండడంతో చెత్త చెదారం చేరి దుర్గంధం వెదజల్లుతుందన్నారు. ఈ విషయంపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు. మురుగు సమస్యను పరిష్కరిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు.

రంజిత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిద్దాం



గడ్డం సీతా రంజిత్ రెడ్డి

నవతెలంగాణ - చైతన్యపురి

చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం రంజిత్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిద్దామని ఆయన సతీమణి గడ్డం సీతా రంజిత్ రెడ్డి అన్నారు. రంజిత్ రెడ్డికి మద్దతుగా రామ కృష్ణపురం డివిజన్‌లో శనివారం గడపగడపకూ తిరుగుతూ..రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరుగ్యారెంటీ కార్డు హామీలను ప్రజలకు తెలియజేస్తూ కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేసి, భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమెమాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను 100 రోజుల్లో అమలు చేసిందన్నారు. పార్లమెంట్ ఎన్నికలలో తుక్కుగూడ బహిరంగ సభలో ఇచ్చిన హామీలను కూడా అధికారంలోకి రాగానే అమలు చేసి తీరుతామని ధీమా వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్రంలో 14 సీట్లను సాధిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ప్రచారంలో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, పీసీసీ మెంబర్ దేప భాస్కర్ రెడ్డి, రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు పున్నా గణేష్ నేత, మధుసూదన్ రావు, మహేందర్, రంగారెడ్డి జిల్లా సీనియర్ మైనార్టీ నాయకులు ఎస్కే మహమ్మద్, భూపాల్ రెడ్డి, ముప్పిడి లింగస్వామి గౌడ్, శ్రీకాంత్ రెడ్డి, విప్లవ రెడ్డి, సుజాత రెడ్డి, శైలజ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బీసీలకు మోహన్ రెడ్డి క్షమాపణ చెప్పాలి



నాయి బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెంబర్తి శ్రీనివాస్

నవతెలంగాణ - చైతన్యపురి

బీసీ వర్గాలను కించపరుస్తూ వ్యాఖ్యలు చేసిన కాంగ్రెస్ నేత మోహన్ రెడ్డి వెంటనే బీసీలకు క్షమాపణ చెప్పాలని, లేనిపక్షంలో బీసీల ఆగ్రహానికి గురికాక తప్పదని నాయి బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెంబర్తి శ్రీనివాస్, తెలంగాణ రాష్ట్ర ఎంబీసీ కో కన్వీనర్ రాచమల్ల బాలకృష్ణలు హెచ్చరించారు. ఈ మేరకు ఆర్కేపురంలో శనివారం వారు మాట్లాడుతూ తెలంగాణ సమాజానికి వెన్నుముకగా 70శాతం ఉన్న బీసీల పట్ల చులకన భావంతో మాట్లాడే నాయకులకు మనుగడ ఉండదన్నారు. బీసీ సోదరులారా ఇప్పటికైనా ఆలోచించాలి..మన ఓట్లు మనకే మన సీట్లు మనకే అనే నినాదంతో ముందుకు పోదాం అని అన్నారు.

ఫైర్ సర్వీసెస్ వీక్ వాల్ పోస్టర్ విడుదల చేసిన సీపీ



నవతెలంగాణ - హయత్‌నగర్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా డిజాస్టర్ రెస్పాన్స్, ఫైర్ సర్వీసెస్ వీక్ కార్యక్రమం నేటి నుండి 20వ తేదీ వరకు నిర్వహించనున్నట్టు రాచకొండ పోలీస్ కమిషనర్ డాక్టర్ తరుణ్ జోషి తెలిపారు. రాచకొండ కమిషనరేట్ పరిధిలో విపత్తు నిర్వహణ అవగాహన చర్యలలో భాగంగా ఎల్బీనగర్‌లోని క్యాంప్ కార్యాలయంలో విపత్తు నిర్వహణ, అగ్నిమాపక శాఖ వారి ఫైర్ సర్వీసెస్ వీక్ పోస్టర్‌ను శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విపత్తు నిర్వహణ, అగ్ని మాపక సేవల శాఖ ఆధ్వర్యంలో జరిగే ఫైర్ సర్వీసెస్ వీక్ లో భాగంగా రాచకొండ పరిధిలో నివాస గృహాలు, పరిశ్రమలు, పాఠశాలలు, గోదాములు, షాపింగ్ కాంప్లెక్స్‌లు ఇతర ప్రదేశాల్లో ఆకస్మాత్తుగా సంభవించే అగ్ని ప్రమాదాలను నివారించడానికి పలు అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్టు తెలిపారు. వేసవిలో అగ్ని ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉంటుంది కాబట్టి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎటువంటి అగ్ని ప్రమాదం జరిగినా తక్షణమే 101 టోల్ ఫ్రీ నంబర్‌ను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వనస్థలిపురం ఏసీపీ కాశీ రెడ్డి, హయత్ నగర్ స్టేషన్ ఫైర్ అధికారి యాదగిరి హయత్ నగర్, ఎల్బీనగర్ ఫైర్ స్టేషన్ల సిబ్బంది బాలరాజు, చంద్ర శేఖర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల దాహార్తిని తీర్చేందుకే చలివేంద్రాలు



ఉప్పల శ్రీనివాస గుప్త

నవతెలంగాణ- నాగోల్


వేసవి కాలం దృష్ట్యా ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్టు రాష్ట్ర టూరిజం శాఖ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్త అన్నారు. మదర్ థెరిస్సా ఆశ్రయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎల్బీనగర్ రింగ్ రోడ్డు కూడలిలో శనివారం ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవికాలంలో తాగేందుకు గుక్కెడు నీరు లభించక ఎంతోమంది ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

దారిన పోయే వాహనదారులు, పాదాచారుల దాహార్తిని తీర్చేందుకు మదర్ థెరిస్సా ఆశ్రయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం సంతోషకరమని నిర్వాహకులను అభినందించారు. ప్రజల దాహార్తిని తీర్చేందుకు నగరంలో మరిన్ని చలివేంద్రాలను ఏర్పాటు చేసేందుకు స్వచ్ఛంద సంస్థలు, వ్యాపార సంస్థలు ముందుకు రావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మదర్ థెరిస్సా ఆశ్రయ ఫౌండేషన్ అధ్యక్షులు సి.దత్తయ్య, ప్రధాన కార్యదర్శి అనపూసల రామస్వామి, సభ్యులు మధు, దుర్గాప్రసాద్, మహేందర్ గౌడ్, ఎస్.వెంకటేష్, రోహిత్, కేశవులు తదితరులు పాల్గొన్నారు.

సంతోష్ నగర్
ట్రాఫిక్ పోలీసుల ప్రత్యేక డ్రైవ్

నవతెలంగాణ - సంతోష్ నగర్

కుర్మగూడ డివిజన్ ధోబీ ఘాట్ చౌరస్తా వద్ద సంతోష్ నగర్ ట్రాఫిక్ పోలీసులు శనివారం ప్రత్యేక డ్రైవ్ ను నిర్వహించారు. ఈ సందర్భంగా సంతోష్ నగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సీఐ నరసింహా నాయక్, ఎస్ఐ సత్యనారాయణలు మాట్లాడుతూ సౌత్ ఈస్ట్ జోన్ ట్రాఫిక్ ఏసీపీ ఆదేశం మేరకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించినట్టు తెలిపారు. సంతోష్‌నగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో ట్రాఫిక్ రద్దీ సష్టిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ డ్రైవ్‌లో ట్రాఫిక్ రద్దీకి ఇబ్బందులు కలిగిస్తున్న లోడ్ బండ్లు, గుడ్స్ ఆటోలపై కేసులను నమోదు చేసి జరిమానాలను విధించినట్టు తెలిపారు. రోడ్డుపైనే ఇరువైపులా వాహనాలను నిలిపి ట్రాఫిక్ ఇబ్బందులను సృష్టిస్తున్నారని, అదే విధంగా పండ్ల బండ్లతో ట్రాఫిక్ ఇబ్బందుల ఫిర్యాదులు వస్తున్నాయని తెలిపారు. దీనిపై కూడా ప్రత్యేక డ్రైవ్‌ను నిర్వహిస్తామని పేర్కొన్నారు. 30 టు వీలర్స్, 3 త్రీ వీలర్స్, 10 ఫోర్ వీలర్స్‌లకు చలాన్లను విధించినట్టు వెల్లడించారు. ఉద్దేశపూర్వకంగా నెంబర్ ప్లేట్ కనిపించకుండా చేసినట్టయితే వాహన యజమానికి మోటర్ వెహికల్ యాక్ట్ 129 (2) రూ. 2వేలు వరకు జరిమానా లేదా నెల రోజులు జైలు శిక్ష పడే అవకాశం ఉందని తెలిపారు. మైనర్లకు ఎట్టి పరిస్థితుల్లోనూ వాహనాలు ఇవ్వకూడదని తల్లీదండ్రులకు సూచించారు. ఈ డ్రైవ్‌లో ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం



నవతెలంగాణ - హయత్‌నగర్

ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎల్బీనగర్ నియోజకవర్గ డివిజన్ల వారీగా మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని యం.ఈ.రెడ్డి.గార్డెన్‌లో శనివారం బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీలు బొగ్గరపు దయానంద్, ఎగ్గే మల్లేశం, మల్కాజిగిరి బీఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను గాలికి వదిలేసి ప్రజా సంక్షేమాన్ని విస్మరించిందని అన్నారు. మరోసారి గారడి మాటలతో మోసం చేసేందుకు ప్రజల ముందుకు వస్తున్నారని విమర్శించారు. అట్టి వారిని తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను గెలిపించుకొని కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలని కోరారు.

ఈ సమావేశంలో సీనియర్ నాయకులు గజ్జెల మధుసూదన్ రెడ్డి, అనంతుల రాజిరెడ్డి, కుంట్లూర్ వెంకటేష్ గౌడ్, ఆయా డివిజన్ పరిధిలోని మాజీ కార్పొరేటర్లు కొప్పుల విఠల్ రెడ్డి, చెరుకు సంగీత ప్రశాంత్ గౌడ్, జిట్టా రాజశేఖర్ రెడ్డి, సామ తిరుమల రెడ్డి, డివిజన్ల అధ్యక్షులు జక్కిడి మల్లారెడ్డి, చిరంజీవి, చింతల రవి కుమార్, చెన్నగొని శ్రీధర్ గౌడ్, కటికరెడ్డి అరవింద్ రెడ్డి, ఎల్బీనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు రంగేశ్వరి, పలు డివిజన్ల మహిళా అధ్యక్షురాలు కోసనం ధనలక్ష్మి వెంకట్ రెడ్డి, అంజలి, లత, ప్రమీల, ఉద్యమకారులు, మన్సూరాబాద్, నాగోల్, వనస్థలిపురం, హయత్ నగర్, బీఎన్‌రెడ్డి నగర్ డివిజన్ల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

భువనగిరిలో కాంగ్రెస్ గెలుపు ఖాయం

ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి



నవతెలంగాణ - తుర్కయంజాల్

భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గంలో కాంగ్రెస్ గెలుపు ఖాయమని, కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి కార్యకర్తలను కోరారు. తొర్రూర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసులో శనివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్, బీజేపీ అభ్యర్థులకు డిపాజిట్లు కూడా దక్కే అవకాశం లేదన్నారు. కిరణ్ కుమార్ గెలుపు కోసం ప్రతి ఒక్క కార్యకర్త పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. సోమవారం తుర్కయంజాల్ మన్నెగూడలోని శార్వ కన్వెన్షన్ హాల్లో కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సమావేశం నిర్వహిస్తున్నామన్నారు. ఈ సమావేశానికి జిల్లా ఇంచార్జ్ మంత్రి శ్రీధర్ బాబు, కాంగ్రెస్ అభ్యర్థి కిరణ్ కుమార్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి సహా ముఖ్య నాయకులు హాజరవుతున్నట్టు తెలిపారు. ఈ సభకు కార్యకర్తలు భారీగా తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షురాలు కొత్తకుర్మ మంగమ్మ శివకుమార్, టీపీసీసీ సభ్యులు కాకుమాను సునీల్, కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ కొశికె ఐలయ్య, నాయకులు గుండ్లపల్లి ధనరాజ్ గౌడ్, కుంట గోపాల్ రెడ్డి, కొంతం వెంకట్ రెడ్డి(జానీ), పుల్లగుర్రం విజయానంద్ రెడ్డి, నారని శేఖర్ గౌడ్, తాటిచెట్టు అశోక్ గౌడ్, వెంకట్ రెడ్డి, డైరెక్టర్ అంజయ్య, గుండా ధనరాజ్, కొల్లూరు నిరంజన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మేడ్చల్-మల్కాజిగిరి-ఉప్పల్
ఆదివారం | ఏప్రిల్ 14, 2024 | www.navatelangana.com

సీసీ కెమెరాలను ప్రారంభించిన బండారి



నవతెలంగాణ-కాప్రా

కాప్రా డివిజన్‌చంద్రపూరి కాలనీ ఎక్స్ టెన్షన్‌లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల ప్రారంభ కార్యక్రమానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా కాలనీ వాసులతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. దుకాణాలు, కార్యాలయాల వద్దే కాకుండా ఇంటి వద్ద, కాలనీల్లో సైతం సీసీ కెమెరాలను అమర్చుకోవాలని సూచించారు. సీసీ కెమెరాలతో కాలనీల్లో దొంగతనాలు జరిగిన వెంటనే దొంగలను త్వరగా గుర్తించడానికి వీలుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్, కొత్త రామారావు, బీఆర్ఎస్ నాయకులు బైరి నవీన్ గౌడ్, కాలనీ ప్రెసెడెంట్ సంతోష్, జనరల్ సెక్రటరి శ్రీను, తదితరులున్నారు.

బాధితుడికి కార్పొరేటర్ శ్రీదేవి పరామర్శ



నవతెలంగాణ-కాప్రా

చర్లపల్లి డివిజన్ చెందిన రాయగిరి బాబు కుమారుడు ప్రణయ్ కుమార్ రోడ్డు ప్రమాదానికి గురై నిమ్స్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న కార్పొరేటర్ చర్లపల్లి కార్పొరేటర్ బొంతు శ్రీదేవియాదవ్ ప్రణయ్ కుమార్‌ను పరామర్శించారు. ఆమె వెంట పాండు ముదిరాజ్, బాబు ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

బీరప్ప గడ్డలో కార్పొరేటర్ పర్యటన



నవతెలంగాణ-ఉప్పల్

చిల్కానగర్ డివిజన్ పరిధిలో బీరప్ప గడ్డ, సౌత్ ప్రశాంత్ నగర్, నార్త్ ప్రశాంత్ నగర్ లో కార్పొరేటర్ బన్నాల గీతాప్రవీణ్ శనివారం విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఆయా కాలనీల అసోసియేషన్ సభ్యులు మంచినీటి పైప్‌లైన్ నిర్మాణం కోసం తవ్విన సీసీ రోడ్లకు మరమ్మతులు చేయాలని కోరారు. నూతన సేవరేజ్ పైప్‌లైన్ నిర్మించాలని, వంగిన కరెంటు స్తంభాల స్థానంలో కొత్త స్తంభాలను ఏర్పాటు చేయాలని కార్పొరేటర్‌ను కోరారు. ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే సివరేజ్ లైన్, సీసీరోడ్డు నిర్మాణం చేస్తానని కార్పొరేటర్ వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, సౌత్ ప్రశాంత్ నగర్, నార్త్ ప్రశాంత్ నగర్ అసోసియేషన్ సభ్యులు బింగి శ్రీనివాస్, బొమ్మక్ శ్రీను, మైసియా, బొమ్మల రవి, సత్యనారాయణ, పరశురామ్, తదితరులు పాల్గొన్నారు.

ఐపీఎల్ టికెట్లను బ్లాక్‌లో విక్రయిస్తున్న హెచ్‌సీఏపై చర్యలు తీసుకోవాలి



- జస్టిస్ లోథా కమిటీ సిఫార్సులను ఐపీఎల్‌కు వర్తింపజేయాలి
- ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి

నవతెలంగాణ-ఉప్పల్

బ్లాక్‌లో ఐపీఎల్ క్రికెట్ టికెట్స్ అమ్ముకుంటున్న హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ బోర్డ్ (హెచ్‌సీఏ), సన్‌రైజర్స్ యాజమాన్యంపై రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, హెచ్ సీఏ బోర్డు అవినీతి అక్రమాలపై ఉన్నత స్థాయి కమిటీతో విచారణ జరపాలని, జస్టిస్ లోథా కమిటీ సిఫార్సులను ఐపీఎల్‌కు వర్తింపజేయాలని ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి కె. ధర్మేంద్ర, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్లకంటి శ్రీకాంత్ డిమాండ్ చేశారు. శనివారం ఏఐవైఎఫ్ కమిటీ ఆధ్వర్యంలో హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ గేటు వద్ద ప్లకార్డులతో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హైదరాబాద్ క్రీడా అభిమానులకు మరోసారి నిరాశే ఎదురైందని, హైదరాబాద్ లోని ఉప్పల్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో జరిగే ఐపీఎల్ మ్యాచ్‌లకు సంబంధించిన టికెట్ల విక్రయాల్లో అక్రమాలు జరుగుతున్నా యన్నారు. ఉప్పల్ స్టేడియంలో ఈ నెల 25 సన్‌రైజర్స్ హైదరాబాద్-రాయల్ ఛాలెంజర్స్ జట్ల మధ్య ఐపీఎల్ మ్యాచ్ జరగాల్సి ఉందని, ఈ మ్యాచ్‌కు సంబంధించిన టికెట్లను శుక్రవారం విక్రయానికి పెట్టారని తెలిపారు. టికెట్లను పేటీఎంలో అమ్మకానికి పెట్టిన క్షణాల్లోనే టికెట్లను అమ్ముడు పోయాయంటూ బోర్డు ప్రకటించారని పేర్కొన్నారు. 36 వేలకు పైగా టికెట్లు అరగంట గంటలోపే ఏవిధంగా అమ్ముడుపోతాయో హెచ్‌సీఏ, సన్‌రైజర్స్ యాజమాన్యాలు ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. ఇంతకుముందు ఉప్పల్ వేదికగా ముంబై, చెన్నై సూపర్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో కూడా ఇలాంటి పరిస్థితే ఎదురైందని ఆరోపించారు. ఎక్కడా లేని విధంగా ఒక్క హైదరాబాద్‌లోనే ఇలాంటి పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. హెచ్‌సీఏ బోర్డ్, సన్ రైజర్స్ యాజమాన్యాల వికృత వ్యాపార క్రీడలో క్రీడా అభిమానులు నష్ట పోవాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. టికెట్ల వివరాలను పబ్లిక్ డొమైన్‌లో పెట్టాలన్నారు. లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర నేతలు గిరి బాబు, కళ్యాణ్, శ్రీకాంత్, అజీమ్, అనిల్, సమీర్, నదీమ్, ఇంతియాజ్, వంశీ, అరుణ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

జలియన్‌వాలా బాగ్ అమరులకు నివాళి



నవతెలంగాణ-కాప్రా

స్వాతంత్ర పోరాటంలో బ్రిటిషు ముష్కరులు జరిపిన కాల్పుల్లో వీరమరణం పొందిన జలియన్‌వాలాబాగ్ అమరులకు తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం స్ఫూర్తి గ్రూప్ ఆధ్వర్యంలో కమలానగర్ కార్యాలయంలో నివాళులర్పించారు. పీఎస్ఎన్ మూర్తి, వెంకటయ్య, శ్రీమన్నారాయణ, చంద్రశేఖర్ అమరుల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఈ కార్యక్రమానికి అధ్యక్షతన వహించిన స్ఫూర్తి గ్రూప్ బాధ్యులు గొడుగు యాదగిరిరావు మాట్లాడుతూ..జలియన్‌వాలాబాగ్ సంఘటన జరిగి 105 ఏండ్లు అవుతుందన్నారు. ఈ సంఘటన స్వాతంత్ర ఉద్యమానికి ఒక మైలురాయిలా నిలిచిందన్నారు. పీ ఎస్ఎన్ మూర్తి మాట్లాడుతూ.. దేశ ప్రజల ఆకాంక్షలను, స్వాతంత్ర ఆవశ్యకతను ప్రజలందరికీ చైతన్యం చేసేందుకు ఎంతో కృషి చేశారని చెప్పారు. శ్రీమన్నారాయణ మాట్లాడుతూ జలియన్‌వాలాబాగ్ ప్రాంతంలో ప్రజలందరూ పండగను జరుపుకుంటుంటే బ్రిటిష్ అధికారి డయ్యర్ నాయకత్వంలో కాల్పులు జరిపారని తెలిపారు. ఆడవాళ్లు, పిల్లలు, పెద్దలు అనే తేడా లేకుండా అనేక మంది మరణించారని గుర్తు చేశారు. కాల్పుల నుంచి తప్పించుకునే దశలో అక్కడే ఉన్న బావిలో దూకి అనేకమంది మరణించారని తెలిపారు. దేశ ప్రజలను ఏకం చేయడానికి ఉద్ధంసింగ్, భగత్ సింగ్ లాంటి స్వాతంత్ర పోరాటయోధులు వీర మరణం పొందారని పేర్కొన్నారు. జలియన్‌వాలాబాగ్ ఘటనతో ప్రజలు చైతన్యమై బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా పోరాటం చేశారని తెలిపారు. దాంతో బ్రిటిషు వాళ్లు భారతదేశాన్ని వదిలి పారిపోయారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీబీ చారి, కోమటి రవి, చంద్రశేఖర్, శ్రీనివాసరావు, శ్రీనివాస్, వెంకటయ్య, శోభ, గౌస్య, అంజలి, ప్రసాద్ బాబు, శివరామకృష్ణ, గణేష్, వెంకటేశ్వరరావు, అంజనా చారి, వెంకటరమణయ్య పాల్గొన్నారు.

పోచమ్మ గుడి నిర్మాణ పనులు ప్రారంభం

నవతెలంగాణ - జవహర్‌నగర్



జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ 12వ డివిజన్ శ్రీరామ్ నగర్‌లో పోచమ్మ గుడి నిర్మాణ కార్యక్రమంలో భాగంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శని వారం శాంతి పూజ చేయించి ఉద్వసన చేసి హెూమం చేయించి అమ్మవారి విగ్రహాని కదిలించారు. ఈ కార్యక్రమం లో 12వ డివిజన్ కార్పొరేటర్ మునిగాల సతీష్ కుమార్, గుడి అధ్యక్షులు సాంబయ్య, ఆలయ కమిటీ మేంబర్స్ ప్రతాప్ చారీ, లక్ష్మణ్, సుశీల, డి. శ్రీనివాస్, సత్యనారాయణ, భాను కృష్ణ, సాయి, రాధా కృష్ణ, శ్రీకాంత్, సంపత్ యాదవ్, యాదగిరి తదితరులున్నారు.

కాంగ్రెస్ జోరు..కారు బేజారు!

- చేరికలతో బలం పుంజుకున్న హస్తం
- రోజు రోజుకూ బలహీనంగా గులాబీ పార్టీ
- మేడ్చల్‌లో భారీ మెజార్టీపై వజ్రేష్ దృష్టి



నవతెలంగాణ-బోడుప్పల్

మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గంలోని కాంగ్రెస్‌లోకి రోజు రోజుకూ ఇతర పార్టీల నుంచి ప్రజాప్రతినిధులు, నాయకులు చేరుతుండడంతో హస్తం పార్టీ పటిష్టంగా మారుతోంది. రోజుకో నేత కారు దిగి హస్తం అందుకుంటుండడంతో కారు బేజారవుతుంది.

మొన్నటికి మొన్న పీర్జాదిగూడ, బోడుప్పల్ కార్పొరేషన్‌కు చెందిన సుమారు 18 మంది కార్పొరేటర్లు, కీలక నాయకులు కారు దిగి హస్తం అందుకోవడంతో కుదేలైన కారు పార్టీ శనివారం ఘట్‌కేసర్ మున్సిపల్ చైర్ పర్సన్, నాగారం వైస్ చైర్మెన్‌తో పాటు మేడ్చల్ మున్సిపల్, దమ్మాయిగూడ, తూంకుంట, గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలకు చెందిన పలువురు కౌన్సిలర్లు, బీఆర్ఎస్ నేతలు కారు దిగి హస్తం అందుకున్నారు. దీంతో గత అసెంబ్లీ ఎన్నికల కంటే ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ గులాబీ పార్టీ కంటే బలంగా కనపడుతోంది. అంతే కాదు మొన్నటి ఎన్నికలలో మల్లారెడ్డి చేతిలో స్వల్ప తేడాతో ఓటమి పాలైన కాంగ్రెస్ మేడ్చల్ ఇన్‌చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ ప్రస్తుత ఎంపీ ఎన్నికల్లో నియోజకవర్గంలో భారీ మెజార్టీ సాధించేందుకు వ్యూహాత్మకంగా కారు పార్టీని దెబ్బ తీసేందుకు పక్కా ప్రణాళికలతో ముందుకు సాగుతున్నారు.

హస్తంతో గులాబీ బేజారు..

కాంగ్రెస్ గత పదేండ్ల క్రితం ఎంత నష్టపోయిందో ఇప్పుడు రాష్ట్రంలో అధికారంలోకి రాగానే అంతకంత బలపడేందుకు తోటకూర వజ్రేష్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డిలు ప్రత్యేక దృష్టి పెట్టారు. పార్లమెంటు ఎన్నికల్లో మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి భారీ మెజార్టీ సాధించడమే లక్ష్యంగా..కారు పార్టీని కోలుకోలేని విధంగా దెబ్బ తీసేందుకు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు. అందులో భాగంగానే నియోజకవర్గంలోని మూడు కార్పొరేషన్లు, ఏడు మున్సిపాలిటీలు, ఐదు మండలాల్లో బీఆర్ఎస్ పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు కాంగ్రెస్‌లోకి వచ్చేలా కృషి చేశారు. గత ఎన్నికలకు ముందు నియోజకవర్గంలోని ప్రజాప్రతినిధులలో తొంభై శాతం ప్రజాప్రతినిధులతో కళకళలాడిన బీఆర్ఎస్ నేడు రోజుకో నేత పార్టీని వీడుతుండడంతో వెలవెల బోతుంది.

అందరి దృష్టి పార్లమెంట్ ఎన్నికలపైనే..

గత అసెంబ్లీ ఎన్నికలలో ఇక్కడ బీఆర్ఎస్ పార్టీ నుంచి పోటీ చేసిన మాజీ మంత్రి మల్లారెడ్డి తన సమీప ప్రత్యర్థి కాంగ్రెస్ అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్‌పై ముప్పై వేల ఓట్ల మెజార్టీతో గెలుపొందాడు. ఈ మెజార్టీ 2018లో వచ్చిన మెజార్టీతో పోలిస్తే చాలా తక్కువ అనే చెప్పాలి. 2018 అసెంబ్లీ ఎన్నికలలో మల్లారెడ్డి తొంభై వేల ఓట్ల మెజార్టీతో విజయం సాధించాడు. 2023లో అర్థ బలం, అంగ బలాన్ని ఉపయోగించిన మల్లారెడ్డి ఓటమి అంచులదాక వెళ్లి భారీగా ఖర్చు చేయడంతో విజయం సాధించాడు. అనంతరం రాష్ట్రంలో మారిన రాజకీయ పరిస్థితులలో మల్లారెడ్డి అధికార పార్టీలో చేరుతున్నట్లు వార్తలు వచ్చినా అతను బీఆర్ఎస్‌లోనే కొనసాగుతున్నాడు. మల్కాజిగిరి పార్లమెంటు ఎన్నికలలో బీఆర్ఎస్ తరఫున మాజీ మంత్రి మల్లారెడ్డి కుమారుడు భద్రారెడ్డి పోటీ చేసేందుకు రంగం సిద్ధం చేసుకోగా ఎమైందో ఎమో తెలియదు కానీ ఆఖరి నిమిషంలో తమ కుటుంబ సభ్యులు ఎవరూ పోటీలో ఉండడం లేదని మల్లారెడ్డి ప్రకటించాడు. దీంతో బీఆర్ఎస్ తరఫున రాగిడి లక్ష్మారెడ్డిని బరిలోకి దింపారు. ఇక కాంగ్రెస్ పార్టీ తరఫున ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు రెండు సార్లు, వికారాబాద్‌కు ఒక సారి జిల్లా పరిషత్ చైర్మెన్‌గా పని చేసిన పట్నం సునీతామహేందర్ రెడ్డికి అవకాశం ఇచ్చారు. ఇక బీజేపీ అభ్యర్థిగా మాజీ మంత్రి ఈటల రాజేందర్ పోటీలో ఉన్నారు.

కారును ఖాళీ చేయించే పనిలో ఆ ఇద్దరు నేతలు..

గత అసెంబ్లీ ఎన్నికలలో అధికారాన్ని అడ్డం పెట్టుకుని అనేక అరాచకాలకు పాల్పడిన మాజీ మంత్రి ప్రతి పక్ష పార్టీల నేతలను అనేక ఇబ్బందులకు గురి చేశారనే ప్రచారం ఉంది.

మేడ్చల్ నుంచి ఎమ్మెల్యేగా విజ యం సాధించినా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో మల్లారెడ్డి తీవ్ర నైరాశ్యంలో పడిపోయారు. అంతే కాకుండా గతంలో మల్కాజిగిరి ఎంపీగా ఉన్న ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డిని మల్లారెడ్డి నానా బూతులు తిట్టారు. వీటితో పాటు అధికారాన్ని అడ్డం పెట్టుకుని అనేక అక్రమాలకు పాల్పడ్డారనే అభియోగాలు ఉన్నాయి. అదే విషయంలో మల్లారెడ్డిపై పలు చోట్ల కేసులు కూడా నమోదు అయ్యాయి. ప్రస్తుతం మల్లారెడ్డి రాజకీయంగా సైలెంట్‌గా ఉండడంతో ఇదే అదునుగా భావించిన కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డిలు గులాబీ పార్టీని ఖాళీ చేయించే పనిలో నిమగ్నమయ్యారు.

ఇండియా కూటమి గెలుపు ఖాయం



- సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బోస్

నవతెలంగాణ-కాప్రా

పార్లమెంట్ ఎన్నికల్లో ఇండియా కూటమి విజయం తథ్యమని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వీ.ఎస్ బోస్ అన్నారు. కాంగ్రెస్ మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి సునీతామహేందర్ రెడ్డికి మద్దతుగా ఈసీఐఎల్‌లోని నీలం రాజశేఖర్‌రెడ్డి భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. నరేంద్ర మోడీ అబద్ధాలు చెప్పడంలో సిద్ధహస్తుడని విమర్శించారు. దేశంలో విచ్చిన్న రాజకీయాలు చేస్తున్న మోడీని వచ్చే ఎన్నికల్లో ఓడించాలన్నారు. మోడీ ఇటీవల ఎన్నికల ప్రచారంలో మూడోసారి అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మారుస్తామని దుర్మార్గపు మాటలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. బీజేపీ మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్ బీఆర్ఎస్‌లో ఉన్నపుడు దళితుల భూములను కబ్జా చేశాడనే ప్రధాన ఆరోపణలతో కేసీఆర్ మంత్రివర్గం నుంచి భర్తరఫ్ చేస్తే, ఆస్తులను కాపాడుకోవడం కోసం రాజేందర్ బీజేపీలో చేరారని విమర్శించారు. దళితుల భూములను కబ్జా చేసిన ఈటలకు పార్లమెంట్ అభ్యర్థిగా ఎందకు అవకాశం ఇచ్చారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈటల రాజేందర్ భూ కబ్జా చేయకుంటే రాజేందర్‌ను భర్తరఫ్ చేసిన కేసీఆర్‌ను ఎందుకు జైల్లో పెట్టలేదో సమాధానం చెప్పాలన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి మొన్నటి వరకు కాంగ్రెస్‌లో ఉన్నారని, ఇప్పుడు బీఆర్ఎస్ లో చేరి సీటు పొందారే తప్పా.. ఆయనకు ప్రజాదరణ లేదన్నారు. బీఆర్ఎస్ హయాంలో ప్రాజెక్టుల అవినీతి, ఫోన్ ట్యాపింగ్ కేసులు, లిక్కర్ మాఫియా వంటి తప్పిదాలు ఒక్కొక్కటి బయటకొస్తున్నాయని పేర్కొన్నారు. ఆ అక్రమాలతో నేడు బీఆర్ఎస్‌కు అభ్యర్థులు కరువయ్యారని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్‌కు ఓటేస్తే బీజేపీకి ఓటేసినట్లేనన్నారు. దీనిని ప్రజలు గమనించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మేడ్చల్ జిల్లా సహాయ కార్యదర్శి జీ. దామోదర్‌రెడ్డి, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్. శంకర్‌రావు, ఏఐవై ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ధర్మేంద్ర, సీపీఐ నియోజకవర్గ కార్యవర్గ సభ్యులు నర్సింహారావు, ఎం. నర్సింహా, భిక్షపతి, నర్సింగ్ రావు, మిరియాల సాయిలు, కృపాకర్, జాన్, స్వామి దాస్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నేతల సన్నాహక సమావేశం



నవతెలంగాణ-అల్వాల్

అల్వాల్ సర్కిల్ మచ్చ బొల్లారం 133 డివిజన్‌లోని సంజీవరెడ్డి గార్డెన్‌లో మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకుల సన్నాహక సమావేశం నిర్వహించారు. శనివారం ఈ సమావేశానికి నియోజకవర్గ పరిధిలోని ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు భారీగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బీఆర్ఎస్ అభ్యర్థిగా రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని కోరారు. ప్రజా సమస్యలపై ప్రశ్నించే గొంతుగా పార్లమెంట్‌లో కొట్లాడుతారని చెప్పారు. ఈ కార్యక్రమంలో నంది కంటి శ్రీధర్, రావుల అంజయ్య, శ్రీధర్‌గౌడ్, డోలి రమేష్, డిల్లి పరమేష్, వెంకన్న, శోభన్ బాబు, వియస్ రాజు, పవన్, రాజేందర్ రమేష్, నార్ల సురేష్, వెంకటేష్ యాదవ్, అతిక్ పాషా, బషీరుద్దీన్, రహమతుల్లా, రాజేందర్, సతీష్, సరిత రమేష్, సులోచన, సుభాషిని, హరితా ముదిరాజ్, మల్లీశ్వరి, వర్ష కార్యకర్తలు పాల్గొన్నారు.

'స్వచ్ఛ హైదరాబాద్‌కు అందరూ తోడ్పడాలి'



నవతెలంగాణ-అల్వాల్

సర్కిల్‌లో రోడ్లపై చెత్త వేస్తే గుర్తించి జరిమానా విధిస్తున్నామని, స్వచ్ఛ హైదరాబాద్‌కు అందరూ తోడ్పడాలని చెత్త సేకరణ ఆటోలోనే వేయాలని ముగ్గులు వేసి జీహెచ్ఎంసీ సిబ్బంది అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్, రాజు, పండరి కమలాకర్, లక్ష్మి, కవిత, మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

క్రషర్ క్వారీలలతో ప్రజల ఇక్కట్లు



- బ్లాస్టింగ్ శబ్దాలకు శ్రీరంగవరం గ్రామంలో ఇండ్లకు పగుళ్లు
- శబ్దానికి బావిలో పడుతున్న బోరు మోటార్లు

నవతెలంగాణ-మేడ్చల్

మేడ్చల్ మండల పరిధిలోని శ్రీరంగవరం గ్రామస్తులు గ్రామ శివారులో ఉన్న క్రషర్ క్వారీల నుంచి వచ్చే దుమ్ముతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. శనివారం శ్రీరంగవరం గ్రామ మాజీ సర్పంచ్ కొర్వి పోచయ్య ఆధ్వర్యంలో బాలాజీ క్రషర్ క్వారీ పరిసరాలను గ్రామస్తులతో కలిసి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామ శివారులో ఉన్న బాలాజీ క్రషర్ స్టోన్, రాక్ సాండ్, రోబో సాండ్, ఐజీఎం క్రషర్‌ల నుంచి వెలువడే దూమ్ముతో శ్రీరంగవరం గ్రామంతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. క్రషర్ల సమీపంలో ఉన్న రైతుల పొలాల్లోని బోరు మోటార్లు సైతం బ్లాస్టింగ్ శబ్దాలకు బావిలోనే పడిపోతున్నాయని రైతు అంతోల శంకరయ్య తెలిపారు. అంతేకాకుండా కరెంట్ స్తంభాలు సైతం పడిపోతున్నాయని, దీనివల్ల కరెంట్ షాక్ తగిలే ప్రమాదం ఉందన్నారు. బ్లాస్టింగ్ చప్పుడ్లకు శ్రీరంగవరంలోని తను నూతనంగా నిర్మించుకున్న ఇంటికి పగుళ్లు వస్తున్నాయని గ్రామస్తుడు వేందస్ శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేశారు. క్రషర్‌ల నుంచి టిప్పర్ల ద్వారా కాంకర, డస్ట్ తరలించే క్రమంలో రోడ్లపై యథేచ్ఛగా పడడంతో ప్రయాణికులు రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నారని అన్నారు. కాగా ఇదే విషయమై మాజీ సర్పంచ్ కొర్వి పోచయ్య జిల్లా మైనింగ్ ఏడీ సైదులుకు ఫోన్ చేసి తమ సమస్యను పరిష్కరించాలని కోరారు. క్రషర్‌లల్లో ఇష్టానుసారంగా పెట్టే బ్లాస్టింగ్ తమ పరిధిలోకి రాదని బ్లాస్టింగ్ అనుమతులపై స్థానిక పోలీస్ స్టేషన్‌లో వివరాలు తెలుసుకోవాలని సూచించారు. క్రషర్‌ల మైనింగ్ లీజులు సైతం పరిశీలించి సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

క్రీడలతో నూతనోత్తేజం : ఎమ్మెల్యే మల్లారెడ్డి



నవతెలంగాణ-జవహర్‌నగర్

క్రీడలతో నూతన ఉత్తేజం కలుగుతుందని మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. శనివారం జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కార్పొరేటర్ జిట్టా శ్రీవాణి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిట్టా సీజన్ 2జీ క్రికెట్ టోర్నమెంట్‌ను మల్లారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులను పరిచయం చేసుకొని కాసేపు సరదాగా క్రికెట్ ఆడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలతో నూతన ఉత్తేజం కలుగుతుందని తెలిపారు. ఉత్సాహంగా ఉండాలంటే ఆటలు చాలా ముఖ్యమని, శారీరక శ్రమ అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు జిట్టా శ్రీవాణి శ్రీనివాస్ రెడ్డి, మునిగాల సతీష్ కుమార్, మాజీ ఎంపీటీసీ మొగిలిపాక పరశురాం, మాజీ వార్డు సభ్యులు బండ కింది ప్రసాద్ గౌడ్, ఆలూరి రాజశేఖర్, సుధాకర్ చారి, ఆరూరి నరసింహ, మేకల అయ్యప్ప, కోనేరు భాస్కర్, ప్రకాష్, కాశీం, కేకే చారి, బోయిన్పల్లి నరసింహ, క్రీడాకారులు నాయకులు పాల్గొన్నారు.

సీఎంను కలిసిన జవహర్‌నగర్ మేయర్, డిప్యూటీ మేయర్



నవతెలంగాణ-జవహర్‌నగర్

సీఎం రేవంత్‌రెడ్డిని జవహర్ నగర్ మేయర్ దొంతగాని శాంతి కోటేష్ గౌడ్, డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్‌లు శనివారం సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీఎం నూతన పాలకవర్గాన్ని అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. మేయర్ శాంతి కోటేష్ గౌడ్, డిప్యూటీ మేయర్ శ్రీనివాస్, కార్పొరేటర్లు, కోఆప్షన్ సభ్యులతో కలిసి మేడ్చల్ జిల్లా నాయకులు మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్‌రెడ్డి, మేడ్చల్ ఇన్‌చార్జి తోటకూర జంగయ్య యాదవ్‌ల ఆధ్వర్యంలో సీఎంను కలిసి జవహర్ నగర్ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ఈ విషయమై సీఎం సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా పరిషత్ చైర్మెన్ శరత్ చంద్రారెడ్డి, బల్లి రోజా శ్రీనివాస్, లావణ్య సతీష్ గౌడ్, చింతల ప్రేమల శ్రీనివాస్, మారగోని నాగరాణి వెంకటేష్ గౌడ్, అలగిరి చిత్ర సుబ్రహ్మణ్యం, శారదా మనోధర్ రెడ్డి, బి శివాజీ, ఎడ్ల శ్రీనివాస్ రెడ్డి, కుతాడి సాయి కుమార్, పల్లపు రవి,



సీఎం సమక్షంలో పలువురు చేరిక

జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ నాయకులు కూతాడి శ్రీను, కార్పొరేటర్లు కూతడి శ్రీకాంత్, మెట్టు ఆశ కుమారి, కో ఆప్షన్ ఎండీ. నూరుద్దీన్ ఫారుక్, కో ఆప్షన్ గండి నరసింహ కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన పథకాలకు ఆకర్షితులమై పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు.

రేవంత్‌రెడ్డిని కలిసిన కంఠం కృష్ణారెడ్డి



నవతెలంగాణ-శామీర్‌పేట

మేడ్చల్ నియోజకవర్గ ఇన్‌చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ ఆధ్వర్యంలో శామీర్‌పేట మండలంలోని అలియబాద్ మాజీ సర్పంచ్ కంఠం కృష్ణారెడ్డి శనివారం సీఎం రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు.

పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

- ఎంసీపల్లి వైస్ ఎంపీపీ మంద శ్రీనివాస్‌రెడ్డి
- కాంగ్రెస్ లక్ష్మాపూర్ గ్రామ కమిటీ ఎన్నిక
- అధ్యక్షుడుగా కటికెల గోపి

నవతెలంగాణ-శామీర్‌పేట

పార్లమెంటు ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని మూడుచింతలపల్లి మండల వైస్ ఎంపీపీ మంద శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. శనివారం మూడుచింతలపల్లి మండలంలోని లక్ష్మాపూర్ గ్రామ కమిటీని మండల అధ్యక్షుడు బొమ్మల పల్లి నర్సింలు యాదవ్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఎన్నుకున్నారు. గ్రామాధ్యక్షుడుగా కటికెల గోపి, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా సంతోష్ కుమార్, వైస్ ప్రెసిడెంట్‌గా యాదగిరిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో గోనె మహేందర్ రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జగన్నాథం, దోసకాయల వెంకటేష్, వంగ లక్ష్మారెడ్డి, మండల వైస్ ప్రెసిడెంట్ కీసరి నర్సింలు, మండల కాంగ్రెస్ పార్టీ కోశాధికారి మర్యాల వీరేశం గుప్తా, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కటికెల వైద్యనాథ్, గ్రామ శాఖ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నవీన్ గౌడ్, ఎంసీపల్లి గ్రామ అధ్యక్షుడు భూపాల్ రెడ్డి, జెర్రిపోతుల నర్సింలు, ఎంసీపల్లి మాజీ ఉప సర్పంచ్ వెంకటరమణారెడ్డి , ఉద్దమర్రి మాజీ సర్పంచ్ బాల్‌నర్సింహ, రాజేందరప్రసాద్, మల్లేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



జార్జిరెడ్డి స్ఫూర్తితో ఫాసిజాన్ని విద్యార్థులు ఓడించాలి



నవతెలంగాణ-ముషీరాబాద్

జార్జిరెడ్డి స్ఫూర్తితో విద్యార్థులు ఫాసిజాన్ని ఓడించాలని టీపీటీఎఫ్ మాజీ అధ్యక్షులు నర్సింహా రెడ్డి అన్నారు. శనివారం పీడీఎస్‌యు గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు గడ్డం శ్యామ్ అధ్యక్షతన విద్యానగర్ మార్క్స్ భవన్‌లో జార్జిరెడ్డి 52వ వర్ధంతి సందర్భంగా "ఫాసిజం - విద్యార్థి ఉద్యమం" అనే అంశంపై సెమినార్ నిర్వహించారు. నర్సింహారెడ్డి హాజరై మాట్లాడుతూ దేశంలోని మోడీ ప్రభుత్వం అధికారంలో వచ్చినప్పటి నుంచి ప్రజల మధ్య కులమత విభజన, విద్వేష రాజకీయాలతో రెచ్చగొట్టు తున్నారన్నారు. బి.ప్రదీప్ మాట్లాడుతూ నేడు జార్జిని స్మరించడమంటే ఫాసిజన్ని ఓడించడమేనన్నారు. జార్జి స్ఫూర్తితో మతోన్మాదానికి అడ్డుకట్ట వేయాలని పిలుపునిచ్చారు. అనంతరం పీడీఎస్‌యు రాష్ట్ర అధ్యక్షుడు మహే ష్, గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి శ్రీను మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి గౌతం, సాయి, నాయకులు ప్రవళిక శ్రీజ, భార్గవి, మమత, జీవన్, గణేష్, మహేష్, పవన్ , కళ్యాణ్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో అపారమైన ప్రతిభ

- ఆర్యభట్ట హై స్కూల్ కరస్పాండెడ్ చంద్రశేఖర్



నవతెలంగాణ-ముషీరాబాద్

విద్యార్థుల్లో అపారమైనటువంటి ప్రతిభ దాగి ఉందని దానిని వెలికి తీస్తే ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని ఆర్య భట్ట హైస్కూల్ కరస్పాండెడ్ చంద్రశేఖర్ తెలిపారు. శనివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఆర్యభట్ట హైస్కూల్ గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ విద్యార్థులకు సర్టిఫికెట్లు అవార్డులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థిలో అపారమైనటువంటి ప్రతిమ దాగి ఉంటుందన్నారు. దానిని వెలికి తీసి వారిని ఉన్నత శిఖరాలు అధిరోహించే విధంగా తీర్చిదిద్దాలన్నారు. ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందించడమే మా స్కూల్ యొక్క ముఖ్య ఉద్దేశమని అందుకు నిరం తరం కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ సెక్రెటరీ ఆనంద రెడ్డి, టీచర్లు లావణ్య, అరవింద, నీరజ, మాధవి, విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

కేంద్ర మంత్రి ప్రచారానికి ప్రజల కరువు

నవతెలంగాణ-బంజారాహిల్స్

ఖైరతాబాద్ నియోజకవర్గంలోని వెంకటేశ్వర కాలనీ డివిజన్ పరిధిలోని బంజారా హిల్స్‌ని వివిధ ప్రాంతాలలో బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో సికింద్రాబాద్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి కిషన్ రెడ్డి ప్రచార యాత్రను ఖైరతాబాద్ మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్ర రెడ్డి తో కలిసి కొనసాగించారు. ప్రచారం జోరుగా సాగిన ప్రజలు ఎవరు అంతగా రాకపోయిన కిషన్‌రెడ్డి ప్రచారాన్ని కొనసాగించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచంలోనే భారతదేశ పేరు ప్రతిష్టలను అన్ని రకాల అభివృద్ధి ఆశయాలను కొనసాగిం చిన ఏకైక నేత మోడీనేని ఆయన నాయకత్వాన్ని బలపరచడం ఎంతో అవసరమని కిషన్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా బీజేపీ అధ్యక్షులు డా.గౌతమ్, బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు మహేందర్, బీజేవైఎం హైదారాబాద్ జిల్లా అధ్యక్షులు సందీప్ యాదవ్,బి జె వై యం నగర కార్యదర్శి ఫణి కుమార్ సాయి, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.



మోడీ విధ్వంసకర చర్యలతో ప్రమాదంలో పడ్డ భారత రాజ్యాంగం

- ఆప్ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్

నవతెలంగాణ-హిమాయత్ నగర్



ప్రధాని మోడీ ప్రభుత్వ విభజన, విధ్వంసకర చర్యల తో భారత రాజ్యాంగం ప్రమాదంలో పడిందని ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ ఆందోళన వ్యక్తం చేశారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగం, ప్రజాస్వామ్య రక్షణ అనే అంశంపై నేడు ఆదివారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో రాష్ట్ర స్థాయి సదస్సును నిర్వహించనున్నట్లు డాక్టర్ దిడ్డి సుధాకర్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఎంతో కష్టపడి నిర్మించిన ప్రజాస్వామిక సంస్థలను రాజకీయ అస్త్రాలుగా బీజేపీ వాడుకుంటుందని, రాజ్యాంగాన్ని మార్చేందుకు కుట్రలు పన్నుతూ ప్రతిపక్ష పార్టీలు, స్వతంత్ర మీడియా సంస్థలు, వ్యక్తిగత జర్నలిస్టులు, పౌర సమాజ సమూ హాల వాక్ స్వాతంత్రాన్ని మోడీ, బీజేపీలు వేగవంతమైన అణచివేతకు పాల్పడుతూ దేశంలో ప్రజాస్వామ్యం లేకుండా చేస్తుందని ఆరోపించారు.మోడీ ప్రభుత్వ నియంతృత్వ పాలనను వ్యతిరేకిస్తూ రాజ్యాంగం, ప్రజాస్వామ్య రక్షణకై ఈ సదస్సు నిర్వహిస్తున్నామని, మధ్యాహ్నం 2 గంటలకు ప్రారంభమయ్యే ఈ సదస్సులో తెలంగాణ రాష్ట్ర మైనార్టీ ఆర్థిక సంస్థ చైర్మెన్ ఉబైదుల్లా కొత్వాల్, టీజేఎస్ అధ్యక్షులు, ప్రొఫెసర్ ఎం. కోదండరాం, ప్రముఖ ఆర్థిక విశ్లేషకులు డి.పాపా రావు తదితరులు వక్తలుగా పాల్గొం టారని, భారత రాజ్యాంగ ప్రేమికులు, ప్రజాస్వామ్య వాదులు, లౌకికవాదులు అధిక సంఖ్యలో హాజరై ఈ సదస్సును జయప్రదం చేయాలని ఆయన కోరారు.

జిల్లాలో రూ.12,17,000 నగదు సీజ్

- జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్



నవతెలంగాణ-సిటీబ్యూరో

జిల్లాలో వివిధ ఎన్ఫోర్స్మెంట్ బృందాల ద్వారా శుక్రవారం ఉదయం 6 గంటల నుండి శనివారం ఉదయం ఆరు గంటల వరకు గడిచిన 24 గంటల వ్యవధిలో రూ. 12,17,000 నగదు, రూ. 63,307 విలువ గల ఇతర వస్తువులతోపాటు 86.07 లీటర్ల లిక్కర్‌ను సీజ్ చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్ తెలిపారు. నగదు, ఇతర వస్తువులపై 14 ఫిర్యాదులు రాగా వాటిని పరిశీలించి పరిష్కరించినట్లు, 9 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. 52 లైసెన్స్ గల ఆయుధాలను డిపాజిట్ చేసినట్లు వివరించారు. జిల్లాలో ఇప్పటి వరకు 13 కోట్ల 45 లక్షల 36 వేల 960 రూపాయల నగదు, ఒక కోటి 88 లక్షల 61 వేల 346 రూపాయల విలువ గల ఇతర వస్తువులు పట్టుకుని సీజ్ చేసినట్లు రోనాల్డ్ రోస్ తెలిపారు. 19,988.77 లీటర్ల మద్యం పట్టుకుని 160 కేసులు నమోదు చేసి 155 మందిని అరెస్ట్ చేశామని, నగదు ఇతర వస్తువులపై 326 ఫిర్యాదులు రాగా పరిశీలించి పరిష్కరించామని, 214 ఎఫ్ ఐ ఆర్ లు నమోదు చేశారని, 2593 లైసెన్స్ గల ఆయుధాలను డిపాజిట్ చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి వివరించారు. ఎన్నికల షెడ్యూల్ వెలువడిన నాటి నుండి ఇప్పటి వరకు ఫ్లయింగ్ స్క్వాడ్ బందాల ద్వారా రూ. 2,92,76,740, పోలీస్, ఐటీ వారు రూ. 10,36,80,530/-, ఎస్ఎస్ టీ బందాల ద్వారా రూ.15 లక్షల 79 వేల 690ల నగదు సీజ్ చేసినట్లు తెలిపారు.

జీఎస్టీ ఎగ్గొట్టిన కంపెనీల నుంచే బీజేపీ నిధుల సేకరణ

- మాజీ మంత్రి రవీంద్ర నాయక్

నవతెలంగాణ-హిమాయత్‌నగర్



అవినీతి రహిత పాలన అందిస్తామని గొప్పలు చెప్పే బీజేపీ పార్టీ జీఎస్టీ, టాక్స్ ఎగ్గొట్టిన కంపెనీల నుంచి ఎలక్ట్రోరల్ బాండ్ల రూపంలో బీజేపీ ప్రభుత్వం పెద్ద మొత్తంలో నిధులను సేకరించిందని మాజీ మంత్రి, మాజీ ఎంపీ రవీంద్ర నాయక్ ఆరోపించారు. శనివారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీజేపీ నేతలు చెప్పేది కేవలం నీతులేనని, వారు చెప్పే మాటల్లో నిజం ఉండదని విమర్శించారు. ఆదివాసీ మహిళను రాష్ట్రపతిని చేశామని గొప్పలు చెప్పే బీజేపీ నేతలు, భారత ప్రథమ పౌరురాలు, త్రివిధ దళాధిపతి, రాజ్యాంగం, పార్లమెంట్ అధిపతులైన రాష్ట్రపతిని పార్లమెంటు భవనం, రామ మందిరం ప్రారంభోత్సవాలకు కనీసం మర్యాద కోసమైన ఆహ్వానించకుండా ఆదివాసీలను ముఖ్యంగా మొత్తం మహిళా లోకాన్నే అవమానించారని విమర్శించారు. బీజేపీ కేంద్ర, రాష్ట్ర పార్టీ కమిటీలో గిరిజనులు, బంజారాలకు స్థానమెందుకు కల్పించడం లేదని ఆయన ప్రశ్నించారు. దేశ భద్రత, పౌరుల గోప్యతలను, హక్కులను కాపాడుటకు చర్యలు తీసుకోవలసిన సెంట్రల్ ఇంటెలిజెన్స్, ఐబీ, ఇతర నిఘా ఏజెన్సీలు గానీ, గత కొన్ని ఏళ్లుగా తెలంగాణ రాష్ట్రంలో జరిగే ఫోన్ ట్యాపింగ్ పై ఎందుకు నిఘా పెట్టలేదని, ముఖ్యంగా 2014 నుంచి తెలంగాణ రాష్ట్రం నుంచి కేంద్ర హోం శాఖ సహాయ మంత్రిగా ఐదేళ్ల ఉన్నప్పటికీ కేంద్ర నిఘా వర్గాలు కనీసం పట్టించుకోకుండా ఏం చేస్తున్నాయని ఆయన ప్రశ్నించారు.గత 30 ఏళ్లుగా గిరిజనుల ఏడున్నర శాతం రిజర్వేషన్లను ఇంత వరకు జనాభా పెరిగినప్పటికీ 12 శాతం వరకు ఎందుకు పెంచడం లేదని, ప్రైవేటు సంస్థలలో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు రిజర్వేషన్లు ఎందుకు కల్పించడం లేదని ఆయన ప్రశ్నించారు.ఈ సమావేశంలో ఈబీసీ జాతీయ అధ్యక్షులు రవీందర్ రెడ్డి పాల్గొన్నారు.

ఈఎన్‌టీ ఆస్పత్రిలో కూల్ డ్రింకింగ్ వాటర్ ఫిల్టర్లు ప్రారంభం



నవతెలంగాణ-సుల్తాన్ బజార్

రోగుల సౌకర్యార్థం స్వచ్ఛమైన త్రాగునీటిని అందించేందుకు మంచుకొండ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కోఠి ప్రభుత్వం ఈఎన్‌టి ఆసుపత్రిలో కూల్ డ్రింకింగ్ వాటర్ ఫిల్టర్లను ఏర్పాటు చేశారు. శనివారం ప్రభుత్వం ఈఎన్‌టి ఆస్పత్రిలో ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శంకర్, మంచుకొండ ఫౌండేషన్ చైర్మెన్ మంచుకొండ ప్రకాశంతో కలిసి కూల్ డ్రింకింగ్ వాటర్ ఫిల్టర్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శంకర్ మాట్లాడుతూ.. వేసవికాలంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు మంచుకొండ ఫౌండేషన్ వారు శుద్ధి చేసిన చల్లని త్రాగునీరు అందించేందుకు ముందుకు రావడం అభినందనీయమన్నారు. ఫౌండేషన్ చైర్మెన్ మంచుకొండ ప్రకాశం మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్సలు పొందుతున్న రోగుల దాహార్తిని తీర్చేందుకు తమ ఫౌండేషన్‌కు ఈ అవకాశం కల్పించినందుకు ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శంకర్ కు కృతజ్ఞతలు తెలిపారు. త్వరలో తమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ గాంధీ, నిమ్స్ ఆసుపత్రులతోపాటు ఉస్మానియా, పేర్ల బురుజు ఆసుపత్రుల్లో మంచినీటి కూల్ డ్రింకింగ్ వాటర్ ఫిల్టర్లను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ట్రస్టీలు రవికుమార్, సురేందర్, వరుణ్ కుమార్, అరుణ్ కుమార్, ప్రొఫెసర్ లు డాక్టర్ సంపత్ కుమార్ సింగ్, డాక్టర్ ఎల్ ఎస్ రెడ్డి, డాక్టర్ ఆనంద ఆచార్య, డాక్టర్ దుర్గాప్రసాద్, డాక్టర్ రవి శంకర్, వైద్య సిబ్బంది రవి, ఎల్ టి రాజేందర్, మధు, సురేందర్ రెడ్డి, శ్రీనివాస్, శివారెడ్డి,రజిని, మంచుకొండ ఫౌండేషన్ కో-ఆర్డినేటర్ శ్రావణ్ కుమార్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మహంకాళేశ్వరి ఆలయ వార్షికోత్సవం



నవతెలంగాణ-ధూల్‌పేట్

పాతబస్తీ మీరాలం మండి మహంకాళేశ్వరి ఆలయ 8వ వార్షికోత్సవ వేడుకలు ఆలయ కమిటీ అధ్యక్షులు గాజుల అంజయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిం చారు. స్థానిక ప్రజలు పాల్గొని భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు.

కాంగ్రెస్‌లో చేరిన మాజీ కార్పొరేటర్ మమత సంతోష్ గుప్త దంపతులు..



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

బీఆర్ఎస్ పార్టీ మాజీ కార్పొరేటర్ మమతా సంతోష్ గుప్త దంపతులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. శనివారం నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ఇన్‌చార్జీ దీపాదాస్ మాజీ కార్పొరేటర్ మమత సంతోష్ గుప్త దంపతులకు కాంగ్రెస్ కండువా కప్పి ఆహ్వానించారు. అనంతరం వారు సీఎం రేవంత్ రెడ్డిని కలిసి జ్ఞాపిక అందించి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గోషామాల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి, డీసీసీ అధ్యక్షులు రోహిన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సీఎం రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు కట్టెల సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-అంబర్‌పేట

నాయి బ్రాహ్మణ ఫెడరేషన్‌కు చైర్మెన్‌ను నియమించాలి

నవతెలంగాణ-సుల్తాన్ బజార్



తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను తెలంగాణ రాష్ట్ర నాయీబ్రాహ్మణ సమైక్య సంక్షేమ సేవా సంఘం (కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘం) అధ్యక్షులు వెంకన్న, ఉపాధ్యక్షులు కొలిపాక సతీష్, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటస్వామి, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కలిసి వినతి పత్రం అందించామన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్రంలో నాయీబ్రాహ్మణులకు ఫెడరేషన్‌ను కార్పొరేషన్‌గా ఏర్పాటు చేయాలని కోరమన్నారు. చైర్మెన్‌ను, పాలక మండలి ఏర్పాటు చేయాలని కోరామన్నారు. నాయి బ్రాహ్మణులకు ఎంఎల్‌సీతో పాటు రాష్ట ప్రభుత్వ కార్పొరేషన్ పదవుల్లో అవకాశం కల్పించాలని కోరమన్నారు. యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి కల్యాణ కట్టల్లో పనిచేస్తున్న నాయి బ్రాహ్మణులు, మహిళలను నాలుగో తరగతి ఉద్యోగులుగా రెగ్యులర్ చేయాలని కోరమన్నారు. వేములవాడ, గద్వాల, కొండగట్టు, బాసర, ధర్మపురి, కాలేశ్వరం, బాసర, మేడారం సమ్మక్క సారలమ్మ కొత్తగట్టు తదితర దేవాలయాల్లో ఉన్న కళ్యాణ కట్టల్లో నాయి బ్రా హ్మణ పోస్టులను భర్తీ చేయాలని కోరమన్నారు. జిల్లాలలో మార్కెట్ చైర్మన్ పదవులతో పాటు రాష్ట్రంలో కార్పొరేషన్ చైర్మెన్ పదవులతో పాటు రాష్ట స్థాయి డైరెక్టర్‌లుగా అవకాశాలు కల్పించాలని విజ్ఞప్తి చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సలహాదారు శ్రీహరి.వేములవాడ వెంకటస్వామి. వేణు గోపాల్, విజేందర్, శ్యామ్, కిరణ్, మల్లికార్జున్, రాఘవ, వాసు, నగేష్, రవి, కిరణ్, వెంకట్రావ్, శ్రీనివాసరావు, సందీప్, పరమేష్, తదితరులు పాల్గొన్నారు.

బస్తీ పోరాటానికి ప్రజా సంఘాల మద్దతు

నవతెలంగాణ-ముషీరాబాద్



గత 76 రోజులుగా న్యాయం కోసం పోరాడుతున్న వివేకానంద నగర్ బస్తీ పోరాటానికి ప్రజా సంఘాలు మద్దతు తెలిపాయి. డాక్టర్ బి.అర్.అంబేద్కర్, మహాత్మా ఫూలే, జగ్ జీవన్ రామ్‌ల జయంతుల మహోత్సవం సందర్భంగా జాతీయ పట్టణ పోరాటాల వేదిక ఆధ్వర్యంలో హైదరాబాదు బస్తీ ప్రజల పోరాటాలకు సంఘీభావ సదస్సు వివేకానంద నగర్ బస్తీ దీక్ష శిబిరంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ సంఘాల నాయకులు మాట్లాడుతూ బస్తీ ప్రజల నివాసాలకు పట్టణ భూమి, నివాస హక్కులకు పట్టణ శ్రామిక ప్రజలందరి పౌర హక్కులను కల్పించాలని డిమాండ్ చేశారు. నగర బస్తీలలో పేదల ఇండ్లను బలవంతంగా కూల్చివేయమని ఎన్నికల మ్యానిఫెస్టోలలో హామీ ఇవ్వాలని కోరారు. పేదలకు నగరంలోనే నివాసం కల్పించాలని పునురావాసం పేరుతో నగరం బయటకు బలవంతంగా తరలింపును నిలిపివేయాలని కోరారు. ఉమ్మడి పట్టణ వనరులను పరిరక్షించాలని, పట్టణ జీవనోపాధి హామీ చట్టం అమలులోకి తీసుకరావాలని, గౌరవప్రదంగా జీవనోపాధికి భరోసా కల్పించాలని కోరారు. కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్‌లను ఉపసంహరించుకొని అన్ని రంగాలలో పట్టణ ఆధారిత కార్మికులందరికీ న్యాయమైన చట్టపరమైన విధాన పాలనను అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ ప్రజా ఉద్యమాల వేదిక నాయకురాలు మీరా సంఘ మిత్ర, ప్రగతిశీల మహిళ సంఘం రాష్ర అధ్యక్షురాలు గాదె ఝాన్సీ, డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్, తెలంగాణా ప్రజా పీపుల్స్ జేఏసీ నాయకులు కన్నెగంటి రవి, డీబీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పులి కల్పన, ఎన్ఏపీయం నాయకులు జాన్, మానవ హక్కుల వేదిక నాయకులు ఇందిర, నిరాశ్రయుల సంఘటన వేదిక నాయకులు రామాంజన్, గృహ కార్మిక సంఘం నాయకులు మనోహర, నవనీత, మంజుల, జాతీయ పట్టణ పోరాటాల వేదిక నాయకులు జాన్, అపర్ణ, పద్మ, నవీన్, వివేకానంద నగర్ బస్తీ సంఘం నేతలు కృష్ణ, ఆనంద్, జ్ఞానేశ్వర్, సంపత్, పూజా, హిందు, సాయిరామ్, భారతమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో మోడల్ ఎప్ సెట్-నీట్ పరీక్ష నిర్వహణ



నవతెలంగాణ-హిమాయత్ నగర్

అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) ఆధ్వర్యంలో ఈ నెల 20న రాష్ట్ర వ్యాప్తంగా "మోడల్ ఎప్ సెట్-నీట్" పరీక్షను నిర్వహించనున్నట్లు ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు మణికంఠ రెడ్డి, కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ తెలిపారు. శనివారం హిమాయత్ నగర్ లోని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యాలయంలో మోడల్ ఎప్ సెట్-నీట్ పరీక్షలకు సంబంధించిన గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో అనేక సంవత్సరాల నుంచి మోడల్ ఇంజనీరింగ్, నీట్ ప్రవేశ పరీక్షలు నిర్వహిస్తున్నామని, ఈ మోడల్ పరీక్షలు విద్యార్థులకు పరీక్షల పట్ల అవగాహన కల్పిస్తూ భయాన్ని పోగొడుతుందన్నారు. ప్రభుత్వం ఎప్ సెట్-నీట్ ప్రవేశ పరీక్షల కోసం ప్రభుత్వ కళాశాలల్లో ఉచిత క్లాసులు నిర్వహించాలని, రెండు సంవత్సరాల నుంచి ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఎప్ సెట్-నీట్ ప్రవేశ పరీక్ష కోచింగ్ ఎత్తివేశారని దీంతో విద్యార్థులు ప్రైవేట్ కళాశాలల్లో కోచింగ్ తీసుకునే పరిస్థితి వచ్చిందని, వెంటనే ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఉచిత కోచింగ్ ఏర్పాటు చేసి పేద, మధ్య తరగతి విద్యార్థులకు ఎప్ సెట్, నీట్ కోచింగ్ అందుబాటులోకి తీసుకురావాలని ప్రైవేట్, కార్పొరేట్ జూనియర్ కళాశాలలు, ప్రైవేట్ కోచింగ్ సెంటర్ల సంస్థలు ఎప్ సెట్-నీట్ కోచింగ్ పేరుతో విద్యార్థుల నుంచి వేలాది రూపాయలు వసూలు చేస్తున్నారని, కనీసం వసతి సౌకర్యాలు కల్పించడం లేదని, అనుమతి లేకుండా అనేక ప్రైవేట్ కళాశాలల్లో కోచింగ్ సెంటర్లను నిర్వహిస్తున్న సంబంధిత అధికారులు, ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా 20న నిర్వహించే మోడల్ ఎప్ సెట్, నీట్ పరీక్షలను విజయవంతం చేయడానికి విద్యార్థులు కృషి చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ గ్యార క్రాంతి, గ్యార నరేష్, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు చైతన్య తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ నగర కార్యాలయంలో సమావేశం

నవతెలంగాణ-అంబర్‌పేట

పార్లమెంటు ఎన్నికల్లో యాదవ కులస్తులు బీజేపీ పార్టీకి మద్దతు తెలిపే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని మాజీమంత్రి సి.కృష్ణ యాదవ్ అన్నారు. శనివారం బీజేపీ నగర కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలో యాదవుల కులస్తులకు బీజేపీ తగిన ప్రాధాన్యత ఇస్తుందని 21న మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ పర్యటనను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి మర్రి శశిధర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి బిజెపి సెంట్రల్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎన్ గౌతమ్ రావు, నాయకులు కన్నె రమేష్ యాదవ్ పాండు యాదవ్, మధుసూదన్ యాదవ్, వినోద్ యాదవ్, దయాకర్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

'కార్పొరేట్' ప్రయోజనాలకే పనిచేస్తున్న బీజేపీ

- ప్రొఫెసర్ కంచ ఐలయ్య

నవతెలంగాణ-ముషీరాబాద్



భారతదేశంలో బడా కార్పొరేట్ కంపెనీల ప్రయోజనాల కోసమే కమలం పార్టీ పని చేస్తుందని నడిపిస్తుందని హిందుత్వ రాష్ట్ర సాధనకు రాజ్యాంగం అడ్డుగా ఉందని ఆ కంపెనీలు ఆదేశించడం వల్లే ఆర్ఎస్ఎస్ కనుసన్నల్లోని బీజేపీ రాజ్యాంగాన్ని రద్దు చేయడానికి పూనుకుంటుందని మెజారిటీ ప్రజల అభివృద్ధికి బాటలు వేసిన భారత రాజ్యాంగాన్ని రక్షించుకోవాల్సిన అవసరం ఉందని ప్రముఖ మేధావి సామాజిక రాజకీయ విశ్లేషకులు ప్రొఫెసర్ కంచ ఐలయ్య అన్నారు. శనివారం బాగ్ లింగం పల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సామాజిక సంఘాల ఆధ్వర్యంలో పూలే అంబేద్కర్ జన జాతర రాష్ట్ర సదస్సు జరిగింది. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా ప్రొఫెసర్ కంచ ఐలయ్య, కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ.స్కైలాబ్ బాబు చేతి వృత్తి దారుల సమన్వయ కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ ఉడుత రవీందర్ ఆవాజ్ రాష్ట్ర కార్యదర్శి ఎం.డి అబ్బాస్ లు హాజరై అంబేద్కర్ పూలే చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ కంచ ఐలయ్య మాట్లాడుతూ నాడు గాంధీకి అండగా నాటి బాడ కార్పొరేట్ కంపెనీలు బిర్లా గోయాంకలు ఉంటే నేడు బీజేపీ నరేంద్ర మోడీకి ఆదానీ, అంబానీలు అండగా నిలుస్తున్నారని ఆదానీ అంబానీల ప్రయోజనాల కోసమే దేశంలోని ప్రభుత్వ రంగ సంస్థలన్నీటిని బడుగు బలహీన వర్గాలకు ఉపయోగపడకుండా, బడా కార్పొరేట్ కంపెనీలకు ఉపయోగపడే విధంగా కారు చౌకగా అమ్మేస్తున్నారన్నారు. బీజేపీ అధికారంలో ఉండగా రాజ్యాంగానికి రక్షణ ఉండదన్నారు. కేవీపీఎస్ రాష్ట్ర అధ్యక్షులు జాన్ వెస్లీ మాట్లాడుతూ మే 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికలకు ముందు దేశం పలు సవాళ్లను ఎదుర్కొంటుందని రాజ్యాంగ శక్తులకు మనస్మృతి శక్తులకు మధ్య జరుగుతున్న యుద్ధంలో సామాజిక తరగతులు సామ్యవాద లౌకిక శక్తుల వైపు నిలబడాలని పిలుపునిచ్చారు. టీపీఎస్‌కే రాష్ట్ర కన్వీనర్ జి.రాములు మాట్లాడుతూ దేశంలో మూడు వేల ఏండ్లుగా మూడు రాజ్యాంగాలు అమల్లోకి వచ్చా యని మను స్మృతి రాజ్యాంగం, బ్రిటిష్ ఇండియా రాజ్యాంగం, భారత రాజ్యాంగం ఇందులో అత్యంత ప్రగతిశీలమైందిగా, అట్టడుగు పేదల పక్షాన నిలబడ్డ ఏకైక గ్రంథం భారత రాజ్యాంగం మాత్రమేనని ఆయన కొనియాడారు. ఆవాజ్ రాష్ట్ర కార్యదర్శి ఎండి అబ్బాస్ మాట్లాడుతూ భారత దేశంలో పుట్టిన ప్రజల ను మతం ప్రాతిపాదికగా పౌరసత్వం ఇవ్వడాన్ని ప్రతి ఒక్కరు ఖండించాలన్నారు. కేవీపీఎస్ తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర కార్యదర్శులు టీ స్కైలాబ్ బాబు ఆర్.శ్రీరామ్ నాయక్‌లు మాట్లాడుతూ ఏప్రిల్ 5 నుండి 14 వరకు పూలే అంబేద్కర్ జన జాతరలు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించినట్లు చెప్పారు. ఈ సందర్భంగా మతోన్మాద శక్తులను ఓడించడం రాజ్యాంగ శక్తులను గెలిపించుకోవడం తక్షణ కర్తవ్యం అన్నారు. చేతి వృత్తిదారుల సమన్వయ కమిటీ రాష్ట్ర కన్వీనర్ రాష్ట్ర కో కన్వీనర్ ఉడత రవీందర్ మాట్లాడుతూ బీసీ కులగలను బడ్జెట్‌లో బీసీలకు మొండి చేయి చూపించిన బీసీ ప్రధానమంత్రి అని చెప్పుకుంటున్న నరేంద్ర మోడీ బలహీన వర్గాలకు తీరని ద్రోహం చేశాడని విమర్శించారు. బీజేపీని ఓడిస్తేనే దేశం రక్షించబడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉస్మానియా యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ అన్నపూర్ణ, టీపీఎస్‌కే రాష్ట్ర అధ్యక్షులు భూపతి వెంకటేశ్వర్లు, మత్స్య కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి గోరెంకల, తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గుమ్మడి రాజు, నరేష్, చెన్నారం మల్లేశం, కేవీపీఎస్ నగర అధ్యక్ష కార్యదర్శులు ఎం.దశరథ్, బి.సుబ్బారావు, తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం ధర్మానాయక్ తదితరులు పాల్గొన్నారు.

బహుజనులకు రాజ్యాధికారం దక్కినప్పుడే మహనీయులకు నిజమైన నివాళి

- అఖిల భారతీయ పద్మశాలి సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి సూరెపల్లి రవికుమార్

నవతెలంగాణ-ముషీరాబాద్



బహుజనులకు రాజ్యాధికారం దక్కినప్పుడే మహనీయులకు నిజమైన నివాలర్పించినట్లని అఖిల భారతీయ పద్మశాలి సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి సూరెపల్లి రవికుమార్ అన్నారు. సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో అఖిల భారతీయ పద్మశాలి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బహుజనుల రాజ్యాధికారం-కుల సంఘాల పాత్ర అనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సూరెపల్లి రవికుమార్, పద్మశాలి సంక్షేమ సంఘం అధ్యక్షులు తుమ్మల సత్యనారాయణ మాట్లాడుతూ.. బహుజనుల్లో రాజకీయ చైతన్యం రావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కుల సంఘాలు ఓటుకు అమ్ముడు పోవడం వల్ల అగ్ర కులాల వారు రాజ్యాధికారాన్ని చేపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కుల సంఘాల్లో సామాజిక స్పృహ ఉండాలని కోరారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు ఏకతాటిపైకి వచ్చి రాజ్యాధికార సాధనే లక్ష్యంగా ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ అంబేద్కరిస్టు జె.బి. రాజు, సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ వై.కె.రత్నం, ప్రముఖ విద్యావేత్త వడ్డెపల్లి కృష్ణ, పద్మశాలి సంఘం జాతీయ నాయకులు డాక్టర్ చిక్కా దేవదాస్, కొప్పుల దేవేందర్, ఆశోక్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ముఖ్య నేతల సమావేశం



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

షాపూర్ నగర్‌లోని శుభం హెూటల్‌లో కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి కోలన్ హన్మంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంటు ఎన్నికల్లో అనుసరించవలసిన వ్యూహాలు తదితర అంశాల గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షులు కేఎం ప్రతాప్ , ఎన్నికల పరిశీలకులు శోభారాణి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి, మాజీ జెడ్పీ వైఎస్ చైర్మెన్ బొంగునూరి ప్రభాకర్ రెడ్డి, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు ఆర్.లక్ష్మి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, మున్సిపల్ అధ్యక్షులు, ఎన్ఎస్‌యుఐ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

కళ్యాణ మహెూత్సవ ఆహ్వాన పత్రిక



నవతెలంగాణ-కూకట్‌పల్లి

కూకట్‌పల్లి గ్రామంలోని శ్రీ సీతా రామచంద్ర స్వామి ఆలయంలో, ఈ నెల 17 జరిగే నవాహ్నిక బ్రహ్మోత్సవ ప్రయుక్త శ్రీ సీతారాముల కళ్యాణోత్సవానికి రావాల్సిందిగా... కూకట్‌పల్లి నియజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర రావు (జీవీఆర్) కి రాములవారి ప్రసాదం, ఆశీర్వాదాలు, అందజేశారు. రాములవారి కళ్యాణ ఆహ్వాన పత్రికను రామాయల వేదపండితులు అందజేశారు.

కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి గెలుపే లక్ష్యం



నవతెలంగాణ-దుండిగల్

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరు గ్యారెంటీ సంక్షేమ పథకాలను అమలు పరుస్తూ పేద ప్రజల కోసం అహర్నిశలు కృషి చేస్తున్నాడని, రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కోసం అందరం సమిష్టిగా కృషిచేసి గెలుపే లక్ష్యంగా సునీత మహేందర్ రెడ్డిని గెలిపించుకుందామని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్, కాంగ్రెస్ పార్టీ మల్కాజిగిరి పార్లమెంట్ ఇన్‌చార్జి మైనంపల్లి హనుమంతరావు అన్నారు. శనివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కేజీఆర్ కన్వెన్షన్ హాల్లో మేయర్ నీలా గోపాల్ రెడ్డి సీనియర్ నాయకులు కొలను గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఇతర పార్టీలకు చెందిన కార్పొరేటర్లు నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ మల్కాజిగిరి పార్లమెంట్ ఇన్‌చార్జి మైనంపల్లి హన్మంతరావు రాష్ట్ర సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ కో ఆర్డినేటర్ బంద్రు శోభారాణి ,టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డిల సమక్షంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ఆయా డివిజన్ లకు చెందిన ఇతర పార్టీ వాళ్ళ చేరడంపై సంతోషం వ్యక్తం చేశారు. వారికి కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు..ఈ సందర్భంగా ముఖ్య అతిథులు, ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు నాయకులు పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం అహర్నిశలు పాటుపడాలని తెలిపారు. అదే విధంగా మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం స్థాయిలో ప్రస్తుతం ఎటువంటి పార్టీ జెనరల్ బాడీ కమిటీలు, అనుబంధ కమిటీలు వేయకూడదని, ఒకవేళ వేసినా అవి చెల్లుబాటు కావని, పార్లమెంట్ ఎన్నికల అనంతరం నాయకులు, కార్యకర్తల పనితీరును బట్టి కమిటీలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ప్రస్తుతం పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ప్రతీ బూత్ స్థాయి సమన్వయ కమిటీలు త్వరలోనే వేస్తామని, ఆ కమిటీల ఆధ్వర్యంలోనే ఎన్నికల్లోకి వెళ్ళడం జరుగుతుందని పార్లమెంట్ ఇన్‌చార్జి మైనంపల్లి హన్మంతరావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు చిట్ల దివాకర్, సురేష్ రెడ్డి, ఆవుల పావని జగన్ యాదవ్, రాజేశ్వరీ వెంగయ్య చౌదరీస్ అధ్యక్షుడు కోలన్ రాజశేఖర్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు ఇందిరా, బి బ్లాక్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి, మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ మహిళా జెనరల్ సెక్రెటరీ రఫియా బేగం, సీనియర్ నాయకులు చల్లా సుధీర్ రెడ్డి, ఏనుగుల శ్రీకాంత్ రెడ్డి, ఆవుల జగన్ యాదవ్, సీనియర్ నాయకులు,యువ నాయకులు, మహిళా నాయకులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

నర్సింహారెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో నేషనల్ కాన్ఫరెన్స్ పోస్టర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-దుండగల్

మైసమ్మగూడలోని నర్సింహారెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో ఈ నెల 16 న స్కూల్ అఫ్ కంప్యూటర్ సైన్స్ ఆధ్వర్యంలో నేషనల్ కాన్ఫరెన్స్ ఆన్ ఎమర్జింగ్ ట్రెండ్స్ ఇన్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని కళాశాల చైర్మెన్ జక్కుల నర్సింహారెడ్డి తెలిపారు. శనివారం కళాశాలలో ఈ కార్యక్రమ పోస్టర్ ఆవిష్కరణ కళాశాల సెక్రటరీ జక్కుల త్రిశూల్ రెడ్డి చేతుల మీదుగా నిర్వహించారు. ఈ కాన్ఫరెన్స్ ద్వారా వివిధ రకాల ఎమర్జింగ్ టెక్నాల జీస్ మీద పరిశోధన ప్రచురణలు ఉపన్యాసాల ద్వారా విద్యార్థులకు, అధ్యాపకులకు అవగాహన కల్పించి వివిధ ఎమర్జింగ్ టెక్నాలజీ రంగాలలో అందరు ముందుకు దూసుకెళ్లేలా కృషి చేస్తున్నామని కాన్ఫరెన్స్ చీఫ్ ప్యాట్రన్ కళాశాల సెక్రటరీ త్రిశూల్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కాన్ఫరెన్స్‌లో డిజిటల్ ఇమేజ్ ప్రాసెసింగ్, మెషిన్ లెర్నింగ్, ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్, సైబర్ సెక్యూరిటీ, డీప్ లెర్నింగ్, బ్లాక్ చైన్ టెక్నాలజీ, బిగ్ డేటా అనలిటిక్స్, ఇంటర్నెట్ అఫ్ థింగ్స్, డేటా మైనింగ్, గ్రాఫ్ థియరీ అండ్ ఇట్స్ అప్లికేషన్స్ అనే అంశాల మీద పరిశోధక ప్రచురణలు ఆహ్వానిస్తున్నట్లు ప్యాట్రన్స్ కళాశాల డైరెక్టర్ డా.ఏ.మోహన్, ప్రిన్సిపాల్ డా.ఆర్.లోకనాథం తెలిపారు. ఈ కార్యక్రమంలో అండర్ గ్రాడ్యుయేట్, పోస్ట్ గ్రాడ్యుయేట్, పరిశోధక విద్యార్థులు అధ్యాపకులు పాల్గొననున్నారు. గత సంవత్సర కాలంలో నర్సింహారెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో ఎమర్జింగ్ టెక్నాలజీస్ అంశం మీద వివిధ వర్క్ షాప్‌లు, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ విభాగం నిర్వహించి విజయవంతం చేశామని అందుకు ఎంతో సంతోషంగా ఉంది అని కో-ప్యాట్రన్ డీన్ బి.రామసుబ్బారెడ్డి తెలిపారు. ఎమర్జింగ్ ట్రెండ్స్ మీద నిర్వహిస్తున్న నేషనల్ లెవెల్ కాన్ఫరెన్స్ కూడా ఎంతో విజయవంతంగా పూర్తి చేస్తాం అని కో-ప్యాట్రన్ సి.ఎస్.ఈ. హెచ్.ఓ.డి. డా. ఏ.వి.ఎల్.యెన్. సుజిత్ అన్నారు. ఈ నేషనల్ కాన్ఫరెన్స్‌లో విద్యార్థులు వివిధ ఇంజనీరింగ్ కళాశాలల అధ్యాపకులు పాల్గొని ఎమర్జింగ్ ట్రెండ్స్ మీద వివిధ డొమైన్స్ గురించి పార్టిసిపంట్స్ ఇచ్చే ఉపన్యాసాల, ప్రచురణల ద్వారా అవగాహనా పెంపొందించుకోవాల ని ఈ నేషనల్ కాన్ఫరెన్స్ కన్వీనర్ డా. పల్లెల దిలీప్ కుమార్ రెడ్డి తెలియజేశారు. ఈ నేషనల్ కాన్ఫరెన్స్ ఆన్ ఎమర్జింగ్ ట్రెండ్స్ ఇన్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ జక్కుల త్రిశూల్ రెడ్డి, కోశాధికారి జక్కుల త్రిలోక్ రెడ్డి, డైరెక్టర్ డా.ఏ. మోహన్, ప్రిన్సిపాల్ డా.ఆర్.లోకనాథం, బి.రామసుబ్బారెడ్డి, సి.ఎస్.ఈ. ఎమర్జింగ్ హెచ్.ఓ.డి. డా.ఎం.పార్థసారథి, సి.ఎస్.ఈ. హెచ్.ఓ.డి. డా.ఏ.వి. ఎల్.యెన్. సుజిత్, కన్వీనర్ పాల్గొన్నారు.

ద సింబల్ ఆఫ్ నాలెడ్జ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్



- నిత్య మాలధారణ కార్యక్రమంలో సింగూరు పాండు

నవతెలంగాణ-కూకట్‌పల్లి

బాబా సాహెబ్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా వందనాలు తెలుపుతూ, మన దేశం అతి పెద్ద పండగలా భావించి, ప్రతీ ఇంట్లో ఘనంగా జరుపుకోవాలని దళిత ఐక్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు సింగూరు పాండు అన్నారు. శనివారం కూకట్‌పల్లి, దయార్ గూడలోని అంబేద్కర్ పార్క్ విజ్ఞాన కేంద్రంలో, అంబేద్కర్ విగ్రహం వద్ద నిర్వహిస్తున్న నిరంతర నిత్యమాల ధారణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ మేరకు 2388 వరోజుకు చేరిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఒక్క డిగ్రీ పట్టా సాధిస్తేనే కాలర్ ఎగరేసే ఈ రోజుల్లో, అలాంటిది ఆ రోజుల్లో బిఆర్ అంబేద్కర్ ఏకంగా 32 డిగ్రీలను పూర్తి చేశారు. అందుకే ఆయన ముందు ప్రపంచం మొత్తం తలవంచిందని అన్నారు. అఖండ విశ్వం ఆరాధించే ఏకైక వ్యక్తి, "ద సింబల్ ఆఫ్ నాలెడ్జ్" అని ఆయన చదివి ఆ జ్ఞానాన్ని అందరికీ పంచి కోటాను కోట్ల మంది జీవితాల్లో వెలుగులు నింపిన అపర మేధావి అంబేద్కర్ అని పేర్కొన్నారు. ఆయన జయంతి మనదేశపు అతి పెద్ద పండుగగా భావించి ప్రతి ఇంట్లో ఘనంగ జరుపుకోవాలని సూచించారు. గ్రామ ప్రజాలతో ఆయన పాల్గొని మాలవేసి, జ్ఞాన జ్యోతినీ వెలిగించి బుద్ధ వందనం చేశారు.

డాక్టర్. బి.ఆర్. అంబేద్కర్ 133వ జయంతి వేడుకలను జయప్రదం చేయండి

కుత్బుల్లాపూర్ : నేడు నిర్వహించబోయే 133వ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను జయప్రదం చేయాలని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ దళిత సంఘాల ఐక్యవేదిక చైర్మెన్ గట్టు అశోక్ పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నవభారత నిర్మాత, ప్రపంచ మేధావి, భారతదేశ మొట్ట మొదటి న్యాయ శాఖ మంత్రి, డ్రాఫ్టింగ్ కమిటీ చైర్మెన్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని రచించారన్నారు. ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలకు రిజర్వేషన్ కల్పించారన్నారు. మహిళలకు ఓటు హక్కు కల్పించారు. రిజర్వ్ బ్యాంక్ స్థాపనలో ప్రముఖ పాత్ర వహించారన్నారు. భారతదేశ పరిపాలన దశాదిశా నిర్ణయించిన మేధావి అని కొనియాడారు. పంచాయతీ స్థాయి నుండి పార్లమెంటరీ స్థాయి వరకు పరిపాలన ఏవిధంగా జరిగాలి, అన్ని రకాల చట్టాలను రాజ్యాంగంలో పొందుపరిచాడు అన్నారు.



బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపే లక్ష్యం



- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

మల్కాజిగిరి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలిపే లక్ష్యమని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. శనివారం బాలాజీ నగర్ డివిజన్‌లో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో కూకట్‌పల్లి ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడుతూ కూకట్‌పల్లి నియోజకవర్గం నుంచి రాగిడి లక్ష్మారెడ్డి అత్యధిక మెజారిటీతో గెలిపించుకుందా మన్నారు. ఎన్నోవేల కోట్ల రూపాయలతో బి.ఆర్.ఎస్ పార్టీ హయంలో నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ కూకట్‌పల్లి నియోజకవర్గంతో పాటు తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామి రాష్ట్రంగా నిలబెట్టారన్నారు. శాంతిభద్రతలు విషయం లో అత్యాధునిక టెక్నాలజీతో పోలీస్ కంట్రోల్ రూమ్, ఎక్కడికి అక్కడ ఫ్లైఓవర్లు, భూగర్భ డ్రయినేజీ వ్యవస్థ తో పాటు సీసీ రోడ్లు, పార్కులు ఇంకా ఎంతో అభివృద్ధి చేశారన్నారు. మురుగునీటి వ్యవస్థను శుద్ధి చేయడానికి ఎస్‌టీపీ ప్లాంట్ల నిర్మాణం చేపట్టామని తెలిపారు. చేసిన అభివృద్ధికి మనం ఓట్లు వేసి బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డికి అత్యధిక మెజారిటీ ఇద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి సుభాష్ రెడ్డి, కార్పొరేటర్ పగుడాల శిరీష బాబురావు, నియోజక వర్గ కోఆర్డినేటర్ సతీష్ అరోరా, అధ్యక్షులు ప్రభాకర్ గౌడ్, పాతూరి గోపి, నాయకులు, కార్యకర్తలు అభిమా నులు తదితరులు పాల్గొన్నారు.

చేవెళ్లకు తరలిన బీఆర్ఎస్ నేతలు



నవతెలంగాణ-కూకట్‌పల్లి

కూకట్‌పల్లి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ నేతలు, శనివారం చేవెళ్లలో తలపెట్టిన సమావేశానికి భారీగా తరలి వెళ్లారు. మే నెల జరిగే పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా, చేవెళ్ల నుంచి పోటీ చేస్తున్న కాసాని జ్ఞానేశ్వర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని, శనివారం చేవెళ్లలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ముఖ్య అతిథిగా ఏర్పాటు చేసిన సమావేశానికి, శేరిలింగంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ పిలుపు మేరకు, కార్పొరేటర్ జూపల్లి సమక్షంలో, బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు ఏ.లక్ష్మీనారాయణ, పాపిరెడ్డి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఊట్ల చంద్రారెడ్డిల ఆధ్వర్యంలో, బీఆర్ఎస్ నేతలు భారీగా తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి మొగుళ్ల కనకా రెడ్డి, కొండూరు యాదగిరి, రాజు రెడ్డి, శోభా రెడ్డి, టీ.పద్మ కె.పద్మ నాయకులు, కార్యకర్తలుఅధిక సంఖ్యలో తరలి వెళ్లారు.

దుండిగల్: బీఆర్ఎస్ చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ గెలుపే లక్ష్యంగా నిర్వహిస్తున్న బహిరంగ సభకు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రానున్న నేపథ్యంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని భారత రాష్ట్ర సమితి నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు.



ప్రజల సహకారంతోనే ప్రజా సమస్యలు పరిష్కారం



- కార్పొరేటర్ రావుల శేషగిరి

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

గాజులరామారం డివిజన్ ప్రజల సహకారంతోనే ఆయా ప్రాంతాల్లో నెలకొని ఉన్న సమస్యలు దశలవారీగా పరిష్కరిస్తున్నామని స్థానిక కార్పొరేటర్, గ్రేటర్ స్టాండింగ్ కమిటీ సభ్యులు రావుల శేషగిరి అన్నారు. శనివారం డివిజన్ పరిధి సుభాష్ చంద్రబోస్ నగర్ ,పెంటయ్య బస్తీలలో ప్రజాసమస్యలపై పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి బస్తీలో, కాలనీలో దశలవారీగా మౌలిక వసతులు కల్పిస్తూ రాజకీయాలకతీతంగా ఆదర్శవంతంగా అభివృద్ధి చేయడమే తన ధ్యేయమన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రధాన కార్యదర్శి నవాబు, నాగేష్, రెహమాన్, బస్తీ వాసులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

- బీసీడబ్ల్యూ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి రత్నాకరం కోటం రాజు



నవతెలంగాణ-దుండిగల్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ గండి మైసమ్మ భవన నిర్మాణ కార్మికుల అడ్డాలోని కార్మికులతో కలిసి శనివారం గండి మైసమ్మ అడ్డ కూలీల నాయకుడు కుమార్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహిచారు. ఈ సమావేశానికి సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి రత్నాకరం కోటం రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల సమస్యలు ఎక్కువ అవుతున్నాయని ఓ వైపు ఎండాకాలం ఎండలు మండిపోతావున్న అడ్డాలలో కనీసం తాగునీరు లేకపోవడం, షెడ్లు నిర్మించకపోవడం దురదృష్టకరమని పేర్కొన్నారు. ప్రభుత్వపరంగా భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పట్టించుకోవడంలేదని అన్నారు. కార్మికులకు వారంలో నాలుగు రోజులు మాత్రమే పని దొరుకుతుందని, మిగతా రోజులు పని లేక ఇబ్బంది పడుతున్నారని వారికి ప్రభుత్వం తక్షణమే ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. గత సంవత్సరాల కాలంగా ప్రతినిధులను, మున్సిపల్ అధికారులను, నాయకులకు నిరుపేదలైన కార్మికుల కోసం గండిమైసమ్మ అడ్డాలో ఐదు రూపాయల భోజనాన్ని ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు, ఎప్పటికప్పుడు దాటవేత ధోరణితో వ్యవహరించారని, సమస్య మాత్రం పరిష్కరించలేదని, ఇప్పటికైనా వారి సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా కార్మికులం దరూ వెల్ఫేర్ బోర్డులో సభ్యులుగా చేరాలని కోరారు. కార్మికులకు సీఐటీయూ సంఘం ఎల్లవేళలా అండగా ఉంటుందని తెలిపారు. కొంతలో కొంత వారి సమస్యల పరిష్కరించేందుకు సామాజిక ఉద్యమ నిధిని వసూలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మికుల సంఘం జిల్లా కార్యదర్శి లక్ష్మయ్య శ్రీనివాస్ నరసింహ, శీను, ఉపేందర్, రవి తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శంభీపూర్ రాజు శనివారం నర్సాపూర్‌లోని శ్రీ చాకరిమెట్ల ఆంజనేయ స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, అభిమానులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు. నవతెలంగాణ-దుండిగల్

సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరికలు



నవతెలంగాణ-కీసర

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, మేడ్చల్ నియోజకవర్గ ఇన్‌చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ నేతృత్వంలో నాగారం, దమ్మాయిగూడ మున్సిపాలిటీల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి, రామరావుల ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసంలో ఆయన చేతుల మీదుగా రెండు మున్సిపల్ బీఆర్ ఎస్ పార్టీ కౌన్సిలర్‌లు నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. నాగారం మున్సిపల్ వైస్ చైర్మెన్ బండారి మల్లేష్ యాదవ్, మాజీ ఎంపీపీ స్వప్న, దమ్మాయిగూడ మాజీ సర్పంచ్ పాండల అనురాధ యాదగిరి గౌడ్, కౌన్సిలర్‌లు మాదిరెడ్డి వెంకట్ రెడ్డి, అన్నంరాజు సుమిత్ర సురేష్, సుర్వి శ్రీనివాస్ గౌడ్, మాజీ జెడ్పీటీసీ బండారి రమాదేవి, మాజీ ఎంపీపీ మాదిరెడ్డి స్వప్న, మాజీ ఎంపీటీసీ ముద్రగణం నవనీత, కో ఆప్షన్ సభ్యులు షఫీ, బీఆర్ఎస్ వైస్ ప్రెసిడెంట్ మహేందర్ యాదవ్, మైనారిటీ ప్రెసిడెంట్ ఖాజా, మాజీ వార్డు సభ్యులు సత్యం సాగర్, పీఏసీఎస్ డైరెక్టర్ మాదిరెడ్డి భూపాల్ రెడ్డి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కొండల్ రెడ్డి, బీఆర్ఎస్ వార్డు ప్రెసిడెంట్‌లు ప్రవీణ్, రామారావు, బీఆర్ఎస్ నాయకులు మాదిరెడ్డి మల్లిఖార్జున్ రెడ్డి, దయాకర్ రెడ్డి, అభినవ్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్‌లు హరిబాబు, ర్యాల ప్రియాంక అనిల్ యాదవ్, పంబాల సరితా రమేష్, వరగాంటి వెంకటేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి, సంజీవ రెడ్డి, శోభారాణి, శ్వేత, అశోక్ గౌడ్ , ప్రభాకర్ గౌడ్ పాల్గొన్నారు.



పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటుదాం



నవతెలంగాణ-దుండిగల్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నిజాంపేట్ గ్రామం మాజీ సర్పంచ్ వడ్ల నగేష్ చారి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ మేరకు సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి ఎన్ఎంసి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్ రెడ్డి సమక్షంలో శనివా రం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కొలన్ హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ మే నెలలో జరగబోయే లోక్ సభ ఎన్నికల్లో మల్కాజిగిరి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థిని పట్నం సునీత మహేందర్ రెడ్డిని అత్యధిక మెజారిటీ గెలిపించే విధంగా ప్రతి కార్యకర్త సైనికునిలా పనిచేయాలని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రతీ ఇంటికి తెలియజేసే విధంగా నాయకులు కార్యకర్తలు సమిష్టిగా పని చేద్దామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మైసమ్మ, పోచమ్మ దేవాలయాలకు శంకుస్థాపన



- ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, 132-జీడిమెట్ల డివిజన్ జయరాం నగర్‌లోని మైసమ్మ, పోచమ్మ దేవాలయ శంకుస్థాపన కార్యక్రమానికి శనివారం ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ హాజరై చండీ హెూమంలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలలో అమ్మవార్ల ఆరాధన ప్రత్యేకమన్నారు. ఇంట్లో ఏ ఆపద వచ్చిన, శుభకార్యం చేపట్టిన ప్రజలంతా మొదట అమ్మవారినే కొలుస్తారన్నారు. ఈ కార్యక్రమంలో జయరాం నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కుంటి మల్లేష్, ప్రధాన కార్యదర్శి మన్య హరి, వైస్ ప్రెసిడెంట్ బిక్షపతి, దేవాలయ కమిటీ చైర్మెన్ నర్సింహులు, పాల్గొన్నారు.

వీధి కుక్కల దాడిలో చిన్నారి మృతి

నవతెలంగాణ - కుత్బుల్లాపూర్

పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో విషాదం చోటు చేసుకుంది. అభం శుభం తెలియని రెండున్నరేండ్ల చిన్నారి వీధి కుక్కల దాడిలో చనిపోయింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. పేట్ బషీరాబాద్ , గాయత్రి నగర్ కాలనీలోని రెండున్నరేండ్ల దీపాలి శుక్రవారం సాయంత్రం ఆరుబయట ఆడుకుంటోంది. ఆ సమయంలో చిన్నారిని వీధి కుక్కలు కరిచి తీవ్రంగా గాయపరిచాయి. పాపను చికిత్స నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రిలో చికిత్స తీసుకుంటూ పరిస్థితి విషమించి శనివా రం దీపాలి మృతి చెందింది. ఈ ఘటన చిన్నారి కుటుంబ సభ్యులలో తీవ్ర విషాదాన్ని నింపింది.

రెండున్నరేండ్ల కూతురు కండ్ల ముందే చనిపోవడంతో తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరవుతున్నారు. ఇది ముమ్మాటికి అధికారుల నిర్లక్ష్యమే అని అక్కడి స్థానికులు ఫైర్ అవుతున్నారు. ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా అధికారులు తమకేం పట్టనట్టు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు.పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

వంశీ సంస్థ సాహిత్య సేవ ప్రశంసనీయం

= మాజీ ఉప రాష్ట్రపతి ఎం.వెంకయ్య నాయుడు

నవతెలంగాణ-కల్చరల్



వంశీ సాంస్కృతిక సంస్థ కళా ప్రదర్శనలు సేవా కార్యక్రమాలతో పాటు సాహిత్య రంగం లో పలువురు ప్రముఖుల రచనలు ప్రచురించి సాహిత్య సేవ చేస్తున్నారని మాజీ ఉప రాష్ట్రపతి ఎం వెంకయ్య నాయుడు ప్రశంసించారు. వెంకయ్య నాయుడు నివాస కార్యాలయం లో వంశీ ఆర్ట్స్ థియేటర్స్ స్వర్ణోత్సవ వేడుక లో భాగంగా వారణాసి మాధురి రచించిన కామన్ సేన్స్ గ్రంథాన్ని వెంకయ్య నాయుడు ఆవిష్కరించారు తొలి ప్రతి ఉగాండా లో నివాస మున్న తెలుగు వారు రాధ వ్యాస కృష్ణ బూరుగుపల్లి అందుకున్నారు.కూచి సాయి శంకర్ తదితరులు పాల్గొన్నారు

ఎన్నికల వేళ.. డయల్ 1950 సేవ..

= సమస్య ఏదైనా సంప్రదించవచ్చు
= మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్‌లో ప్రత్యేక సేవా కేంద్రం ఏర్పాటు



నవతెలంగాణ-సిటీబ్యూరో

నవసమాజ నిర్మాణానికి ఓటు కీలకం. అంతటి కీలకమైన ఓటుహక్కు మీకు ఉందా.? ఒకవేళ ఉంటే ఏ పోలింగ్ కేంద్రంలో ఉంది.? మరి కొత్తగా ఓటుహక్కు పొందాలంటే ఎవరిని సంప్రదించాలి..? ఏం చేయాలి..? వంటి అంశాల సమాచారాన్ని తెలుసుకునేందుకు వీలుగా ఎన్నికల సంఘం ప్రత్యేక చర్యలు చేపట్టింది. ప్రతి కలెక్టరేట్‌లో ప్రత్యేక సేవా కేంద్రాన్ని ఏర్పాటు చేసింది. ఓటరు సమస్యలను తెలుసుకోవడంతో పాటు అభ్యర్థులు ప్రచారంలో భాగంగా డబ్బు, మద్యం, కానుకలు వంటివి పంచినా.. నేరుగా ఫిర్యాదు చేసేలా టోల్ ఫ్రీ నెంబర్ 1950ను అందుబాటులోకి తీసుకొచ్చింది.

కంట్రోల్ రూం ఎలా పని చేస్తుందంటే..?

ఓటరు సమాచారం, ఫిర్యాదులకు రాష్ట్రవ్యాప్తంగా టోల్ ఫ్రీ నెంబర్ ఓటర్ 1950ని అందుబాటులోకి తెచ్చింది. అందులో భాగంగా జిల్లాల వారీగా కలెక్టరేట్లలో ప్రత్యేక సహాయ కేంద్రాలను ఏర్పాటు చేసింది. ఇప్పటికే మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో సేవలు అందుబాటులోకి వచ్చాయి. జిల్లాలో ఎక్కడి నుంచైనా 1950 నెంబర్‌కు డయల్ చేస్తే, ఆ జిల్లా కేంద్రంలోని కంట్రోల్ రూంకు సమాచారం వెళుతుంది. ఆయా జిల్లాలో ఎవరు లిఫ్ట్ చేయకపోతే, ప్రధాన ఎన్నికల కమిషనర్ కార్యాలయానికి కాల్ కనెక్ట్ అవుతుంది. ఇలా మనం చేసే ఫోన్ తప్పక కలిసేలా చర్యలు తీసుకున్నారు. ఓటరు చేయాల్సిందల్లా తమ చేతిలోని ఫోన్‌కు పని చెబితే చాలు. సిబ్బంది ఆ సమాచారాన్ని నమోదు చేసుకుని, ఆయా శాఖల అధికారులను అప్రమత్తం చేయడంతో పాటు ఫిర్యాదుదారుకు కావాల్సిన సమాచారం చేరవేస్తారు.

నిరంతర పర్యవేక్షణ..

ప్రతి కలెక్టరేట్‌లో కంట్రోల్ రూం ఏర్పాటు చేశారు. ఇక్కడ మూడు షిఫ్ట్‌ల్లో 24 గంటల పాటు ముగ్గురు నుంచి ఐదుగురు సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు. ఏ సందేహం ఉన్నా.. 1950 నెంబర్‌కు డయల్ చేస్తే, కంట్రోల్ రూం సిబ్బందికి సమాచారం అందుతుంది. డయల్ చేసిన వ్యక్తి ఫిర్యాదును ప్రత్యేక రిజిస్టర్‌లో నమోదు చేసి, సంబంధిత అధికారులకు సమాచారం ఇచ్చి, తగు చర్యలు తీసుకుంటారు.

సర్వే నంబర్ 172 లోని స్థలంపై ప్రభుత్వానికి ఎలాంటి హక్కులు లేవు

= శ్రీ సత్యసాయి సోసైటి ప్లాట్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కె.పార్థసారథి

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

సర్వే నంబర్ 172 లో 196 ఎకరాలలో 96 ఎకరాల స్థలం ప్రస్తుతం శ్రీ సత్యసాయి సోసైటి ప్లాట్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్, తదితర వెల్ఫేర్ అసోసియేషన్స్ ఆధీనంలో ఉందని, ఈ స్థలంపై తమ సోసైటికి , తదితర సోసైటిలకు తప్ప ప్రభుత్వానికి, ఏ ఇతర సంస్థలకు ఎలాంటి హక్కులు లేవని శ్రీ సత్యసాయి సోసైటి ప్లాట్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కె.పార్థసారథి అన్నారు. శనివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సర్వే నంబర్ 172 లో 196 ఎకరాల స్థలం సుప్రీం కోర్టు వారి జడ్జిమెంట్ 2023 జూన్ 15 వ తేది ద్వారా 185 ఎకరాల స్థలం తెలంగాణ ప్రభుత్వం వారిదని, దానిని స్వాధీన పరుచుటకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తున్నట్టు ఓ పత్రికలో తెలిపారన్నారు. సర్వే నంబర్ 172 లోని ప్రభుత్వం వారి అన్ని క్లెయిములు అనేక స్టేజిలలో అనేక కేసులలో రిజెక్టు చేయబడ్డాయన్నారు. సుప్రిం కోర్టులో మోడీ ప్రభుత్వం అభ్యర్థనలను పూర్తిగా తిరస్కరించాయన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్వతాహాగా సర్వే నంబర్ 172 లోని 196 ఎకరాలు మాది కాదు. మా స్వాధినంలో లేదని, హై కోర్టు ముందు వాగ్మూలం ఇచ్చిందన్నారు. హై కోర్టు బెంచ్ జడ్జిమెంట్ 2019 డిసెంబర్ 20న పై భూమి పట్టాదారులదేనని ప్రభుత్వమే అంగీకరించినట్టు పేర్కోందన్నారు. తెలంగాణ హై కోర్టు వారి డివిజన్ బెంచ్ జడ్జిమెంట్ 2019 డిసెంబర్ 20లో గాని , సుప్రీం కోర్టు జడ్జిమెంట్ 2023 జూన్ 15లో గాని సదరు 196 ఎకరాల స్థలం ప్రభుత్వానిదని , ఎక్కడా, ఎప్పుడు చెప్పబడలేదన్నారు. సుప్రీంకోర్టు జడ్జిమెంటు 2023 జూన్ 15లో వక్ర భాషాలను జోడించి ప్రభుత్వ స్థలమని మభ్యపెట్టి ప్లాటు ఓనర్లను భయ బ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. శనివారం ఓ పత్రికలో ప్రచురించిన హైదర్‌నగర్ భూములు పరిరక్షణకు సిద్ధం అనే శీర్షికను అధ్యక్షుడితో పాటు సభ్యులు ఖండించారు.

కరెన్సీ నోట్ల పైన అంబేద్కర్ ఫోటో ముద్రించాలి

= బీఆర్ఎస్ పార్టీ బడంపేట్ మున్సిపల్ ఉపాధ్యక్షులు తిమ్మన గిరీష్

నవతెలంగాణ-బడంగ్‌పేట్



కేంద్ర ప్రభుత్వం ఇండియన్ కరెన్సీ నోట్లపై భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.అర్.అంబేద్కర్ ఫోటోను ముద్రించాలని బీఆర్ఎస్ పార్టీ బడంపేట్ మున్సిపల్ ఉపాధ్యక్షులు తిమ్మన గిరీష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఆయన మాట్లాడుతూ భారత దేశమంతా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ భీమారావు అంబేద్కర్‌ను తలచుకుని మనసారా నివాళులర్పించుకుని మురిసిపోయే రోజు భారత జాతికి దిక్సూచిగా నిలిచి కోట్లాదిమంది పండుగ రోజుగ జరుపుకునే రోజు ఏప్రిల్ 14 అన్నారు. ఆయన134 జయంతి సందర్భంగా ఆయనకు ఘనమైన నివాళులు అర్పిస్తూ బహుజనుల జాతకాలను మార్చిన మహా రచయిత, మేధావి, పాలనా ధ్యక్షులు, ఆర్థిక నిపుణుడు, రాజకీయకోవిదుడు అంబేద్కర్ అంతర్జాతీయ స్థాయిలో భారత కీర్తి పతాకను రెపరెపలా డించిన అంబేద్కర్ ను ఐక్యరాజ్యసమితి సైతం గుర్తుం చుకుని నివాళులర్పించడం భారతీయులందరికీ గర్వకా రణం అన్నారు. చీకట్లో మగ్గుతున్న అణగారిన వర్గాల జీవితాల్లో వెలుగులు తెచ్చేందుకు వచ్చిన వేగుచుక్క డా. అంబేద్కర్ అన్నారు. భారతదేశంలో రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏర్పడిన విధానం ఒకసారి మనం చూసినట్ల యితే 1926 రాయల్ కమిషనర్ ఇండియన్ కరెన్సీ అండ్ ఫినాన్స్ కమిషన్ ఏర్పడిందని దీనినే మనం హీల్టన్ అండ్ యంగ్ కమిషన్ కూడా పిలుస్తాం అన్నారు. ఇలా పిల్చుకుంటాం అంటే ఆర్బిఐ ఏర్పడడానికి కావలసి నటువంటి పరిస్థితి కూడా చూస్తుందని, ఆ సమయంలోనే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రూపాయి సమస్య దాని మూలము, దాని పరిష్కారం అని ఆర్బిఐ ఎలా ఉండాలని దాని పనితీరు ఎలా ఉండాలని దేశానికి సంబంధించిన ప్రజలకు అనుగుణంగా ఎలా ఉండాలని ఈ బుక్ లో పొందుపరచడం జరిగిందని తెలిపారు.ది ప్రాబ్లం ఆఫ్ ద రూపీ ఇట్స్ ఆరిజిన్ ఇట్ సొల్యూషన్ అనేది అంబేద్కర్ రాసిన 257 పేజీల పుస్తకం ఇది 1923 మార్చ్ లో లండన్ స్కూల్లో ఎకనామిక్స్ కి పీహెచ్డీ కోసం అంబేద్కర్ సమర్పిం చిన పరిశోధన గ్రంథం అన్నారు. దాని ఆధారంగానే సూచనలు ఆధారంగా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 1935 ఏప్రిల్ 1న ఏర్పాటైందన్నారు. రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా ఇవాళ ఇలా ఉంది అంటే మొత్తం భారతదేశం ఆర్థిక వ్యవస్థను శాసిస్తున్నదని, ఒక బ్యాంకింగ్ వ్యవస్థ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అలాంటి బ్యాంకింగ్ వ్యవస్థ పునాదులు ఇలాగే ఉండాలని చెప్పిన ఒక అద్భుతమైన వ్యక్తి డాక్టర్ అంబేద్కర్ అని చెప్పారు. ఆయన ఆర్థిక శాస్త్రవేత్త , సామాజిక శాస్త్రవేత్త అన్నారు. మన యావత్ భారత రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పునాదులు ఇంత బలిష్టంగా ఉండటానికి అంబేద్కర్ రాసిన బుక్కు ఆధారంగానేనని.. అతను రాసిన రచనల ఆధారంగానే ఇంత బలంగా ఉన్నాయని గుర్తించాలన్నారు.అర్‌బీఐ ఏర్పడినప్పటి నుండి నేటి వరకు ఇండియన్ కరెన్సీ పై అంబేద్కర్ ఫోటో పెట్టకుండా అంబేద్కర్ ను అడుగడుగునా అవమానిస్తూనే ఉన్నారని తెలిపారు. అంబేద్కర్‌కు తీరని ద్రోహం చేస్తున్నారని, అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం నేటి బీజేపీ ప్రభుత్వం కూడా కనీసం ఇండియన్ కరెన్సీ మీద అయన ఫోటోలు ముద్రించడం లేదంటే ఆయనకు తగిన గౌరవం ఇవ్వకపోవడమే అవుతుందన్నారు. నేటికీ కూడా అంబేద్కర్ మీద ఎంత వివక్షత కొనసాగుతుందో ఒకసారి ఆలోచించాలన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు ఇండియన్ కరెన్సీ పై అంబేద్కర్ ఫోటో ముద్రించి గౌరవించాలని గిరీష్ కోరారు.

ఆవులను దొంగిలించిన ఇద్దరు అరెస్టు

నవతెలంగాణ-హాయత్ నగర్

ఆవులను,గేదెలను దొంగిలించే ఇద్దరిని వనస్థలిపురం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వనస్థలిపురం ఇన్‌స్పెక్టర్ అశోక్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మన్సూరాబాద్ లోని జడ్జిస్ కాలనీలో శివాలయం గుడి వద్ద ఉన్న గోశాలలో కొందరు గుర్తు తెలియని వ్యక్తులు వచ్చి అన్ని ఆవులకు మత్తు మందు ఇచ్చి 3 ఆవులను అపహరించారని, అందులో ఒక ఆవు చనిపోయిందని గత నెల 24న పిర్యాదు లో భీమన పల్లి వెంకటేష్ పేర్కొన్నాడు. అయితే మహ్మద్ షాబాజ్ ఖురేషి, అలియాస్ షాబాజ్, మహ్మద్ నవాజ్ ఖురేషి అలియాస్ నవాజ్ లు బహదూర్ పురా లోని వారి మామకు చెందిన కలాపత్థర్ లోని కుతుబ్ శాహే గో మాంసం దుకాణంలో పనిచేస్తున్నారు. అదే ప్రాంతంలో ఇలియాస్ ఖురేషి,మహ్మద్ తబ్రేజ్ దావుద్ షేక్, మహ్మద్ రఫిక్.లు సహచరులు వేర్వేరు దుకాణాల్లో పనిచేస్తున్నారు. పాత బస్తీలో గొడ్డు మాంసంకు బాగా డిమాండ్ ఉండడంతో రంజాన్ పండుగ ముందు రోజు రెక్కీ నిర్వహించి వనస్థలిపురం, మీర్ పేట,ఉప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలలో గేదెలు,ఆవులను దొంగిలించారు.వీరందరూ కలిసి ఎర్టిగా కార్‌లో పశువులకు మత్తు మందు ఇచ్చి మొత్తం 8పశువులను అపహరణ చేసి పరారయ్యారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని శనివారం ఇద్దరిని అరెస్ట్ చేసి వారి వద్ద నుండి మత్తు ఇంజెక్షన్,సిరంజ్ లు,పశువుల కు వాడే తాళ్ళు స్వాధీనం చేసుకున్నారు. మరో ముగ్గురు పరారీలో ఉన్నట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు.



పురస్కారాలు ఆక్సిజన్‌లా పని చేస్తాయి

= కేంద్ర పూర్వ మంత్రి డాక్టర్ సముద్రాల వేణుగోపాలాచారి

నవతెలంగాణ-కల్చరల్

ప్రతిభను గుర్తించి ఇచ్చే పురస్కారాలు గ్రహీతలకు ఆక్సిజన్ లా పనిచేస్తాయని కేంద్ర పూర్వ మంత్రి డాక్టర్ సముద్రాల వేణుగోపాలాచారి అన్నారు. శ్రీ త్యాగరాయ గానసభ ప్రధాన వేదిక పై యువ ఆర్ట్స్ థియేటర్స్ ద్విదశాబ్ది వేడుకలు సందర్భంలో వివిధ రంగ ప్రముఖులకు ఉగాది జాతీయ పురస్కారాలు ప్రదాన సభ జరిగింది. ముఖ్య అతిథిగా డాక్టర్ వేణుగోపాలాచారి పాల్గొని మాట్లాడుతూ పురస్కారాలకు తగిన వారిని ఎంపిక చేయటం సులువు కాదు అన్నారు. పురస్కారం అందుకొనే వారు సాధించిన విజయంగా భావించక వారి రంగంలో మరింతగా రాణించాలని సూచించారు. కళా పోషకుడు చిల్ల రాజశేఖర రెడ్డి అధ్యక్షత వహించిన సభలో రాష్ట్ర మాజీ మంత్రి కె పుష్ప లీల గుర్రం శంకర్, వేముల కేశవనాథ్ గౌడ్ శైలజా సుధాకర్ వసంత రాయలు తదితరులు పాల్గొనగా సంస్థ నిర్వాహకుడు వెంకట రమణ స్వాగతం పలికారు. శతమానం భవతి పేరిట దంపతులకు శతాబ్ది మహిళా సేవా రత్న పురస్కారాలు శతాబ్ది సేవా రత్న పురస్కారాలు అతిథులు బహుకరించారు

సంగీత నృత్య భరితం క్రోధి నామ సంవత్సరాది వేడుకలు

నవతెలంగాణ-కల్చరల్



వైవిధ్య కార్యక్రమాలతో గత పది సంవత్సరాలుగా రెండు తెలుగు రాష్ట్రాలలో కళాకారులను ప్రోత్సహిస్తున్న భారత్ ఆర్ట్స్ అకాడమీ పదకొండవ వార్షికోత్సవం రవీంద్ర భారతి ప్రధాన వేదిక పై క్రోధి నామ సంవత్సరాది వేడుకలలో పాటు శనివారం నిర్వహించారు. రెండు వందల మంది పైగా ఐదేండ్ల నుంచి కళాకారులు వేదిక పై తమ గాన ప్రతిభతో నాట్య ప్రావీణ్యత తో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు ఈ సందర్భం గా జరిగిన సభా కార్యక్రమంలో ప్రముఖ నటులు జ్యోతి రెడ్డి, భరణి శంకర్ లు మాట్లాడుతూ భారత్ ఆర్ట్స్ అకాడమీ నిరంతరంగా చేస్తున్న కళా ప్రదర్శనలు బాల యువ కళాకారులకు స్ఫూర్తి కలిగిస్తున్నాయని ప్రశంసించారు. సంఖ్యా శాస్త్ర వేత్త దైవజ్ఞ శర్మ ప్రముఖ నాట్య గురువు ఉషా రాణి మేము సైతం సంస్థ స్థాపకురాలు చకిలం స్వప్న శ్రీనివాస్ సామాజిక కార్యకర్తలు పద్మావతి విజయ కుమార్ పాల్గొన్న సభకు లలిత రావు స్వాగతం పలికారు భారత్ వరల్డ్ రికార్డ్స్ నిర్వాహకుడు రమణా రావు అధ్యక్షత వహించిన కార్యక్రమంలో నాట్య గురువులు భరణి శ్రీలత, లలిత, సింధు, దీప్తి లు సంగీత గురువులు పద్మ లత రాధ సతీష్ తనూజ భారతి తదితరులను సత్కరించారు

అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టలో అందెల శ్రీరాములు



నవతెలంగాణ-బడంగ్‌పేట్

నాదర్ గుల్ లో శ్రీ అభయాంజనేయ స్వామి విగ్రహ పున ప్రతిష్ట,ధ్వజ స్థంభం ఏర్పాటు.మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నాదర్ గుల్ గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీశ్రీ అభయాంజనేయ స్వామి నూతన దేవాలయంలో శనివారం హనుమాన్ విగ్రహ పున ప్రతిష్ట,ధ్వజ స్థంభంను ఏర్పాటు చేసిన పూజా కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్, బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భీభంగా వారు మాట్లాడుతూ నాదర్గుల్ గ్రామ ప్రజలందరికీ స్వామి వారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని అలాగే ప్రజలందరిపై స్వామి యొక్క కృపా కటాక్షాలు ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో బడంగ్ పేట్ మున్సిపల్ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకట్ రెడ్డి,సహకార సంఘం బ్యాంకు చైర్మన్ మర్రి నర్సింహారెడ్డి,మాజీ సర్పంచ్ మర్రి హన్మంత్ రెడ్డి,మాజీ కౌన్సిలర్లు ఏల్బల మమత సుదర్శన్ రెడ్డి, మంజుల కుమార్ గౌడ్, మాజీ చైర్మన్ పి.పుల్లారెడ్డి,ఆలయ కమిటీ అధ్యక్షులు మర్రి నర్సింహారెడ్డి,నాయకులు పుట్టగల్ల జగన్, ఏనుగు రామిరెడ్డి, కార్పొరేటర్లు శ్రీధర్ రెడ్డి, నిమ్మల సునీత శ్రీకాంత్ గౌడ్, రామోజీ అమీత శ్రీశైలం చారి,నాయకులుమంత్రిమహేష్,రవికాంత్,కే.జంగయ్య, తోట అరవింద్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు, భక్తులు,పురోహితులు తదితరులు పాల్గొన్నారు.





కాంగ్రెస్‌లో చేరిన ఘట్కేసర్ మున్సిపల్ చైర్ పర్సన్

నవతెలంగాణ-ఘట్కేసర్

ఘట్కేసర్ మున్సిపల్ ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ , కౌన్సిలర్ సల్లూరి నగజ్యోతి నర్సింగ్ రావులు శనివారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా చైర్పర్సన్ మాట్లాడుతూ ముందుగా కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ ఇంచార్జి లి తోటకూర వజ్రేష్ యాదవ్‌కు, అదేవిధంగా మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుదీర్ రెడ్డి , అదేవిధంగా జిల్లా అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి , మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరి యాదవ్, బి బ్లాక్ అధ్యక్షుడు వేముల మహేష్ గౌడ్ , మండల అధ్యక్షుడు కర్రె రాజేష్,ఆధ్వర్యంలో ఘట్కేసర్ మున్సిపాలిటీ పట్టణ అభివృద్ధి కోసం కాంగ్రెస్‌తో కలిసి పని చేయుటకు పార్టీ పెద్దలతో కలిసి కాంగ్రెస్ పార్టీ లో చేరామని, ఇక నుండి పార్టీ అభివృద్ధి కి అదేవిధంగా మున్సిపల్ పట్టణ అభివృద్ధి కోసం కష్టపడి పని చేస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో పార్టీ ఘట్కేసర్ మున్సిపల్ అధ్యక్షుడు ఎం ముత్యాల్ యాదవ్, ప్రధాన కార్యదర్శి బర్ల రాధాకృష్ణ ముదిరాజ్ , వర్కింగ్ ప్రెసిడెంట్ మచెందర్ రెడ్డి , కౌన్సిలర్లు బొక్క సంగీత ప్రభాకర్ రెడ్డి , బర్ల శశికళ దేవేందర్ ముదిరాజ్ , నస్రీన్ సుల్తాన్ , కడుపొల్లా మల్లేష్, బత్తుల నరేష్ యాదవ్ , కుతాది రవీందర్ , మాజీ సర్పంచ్ మేడబోయిన వెంకటేష్ ముదిరాజ్, నాయకులు ప్రభాకర్ రెడ్డి మల్లేష్ యాదవ్ కయుమ్ , సాయి చరణ్ రెడ్డి ,కట్ట సుధాకర్ రెడ్డి , ఉల్లి ఆంజనేయులు , సారా శ్రీనివాస్ గౌడ్ ఫాయుమ్ , విజయ్ ముదిరాజ్ , అక్బర్ , శివరాత్రి సురేష్ ,కార్తిక్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు...

IN THE COURT OF THE HON'BLE IV ADDL. DISTRICT JUDGE AT SANGAREDDY
A.S.No. 5 of 2023

Between:-
S. Dayanand and others ...Appellants
AND
S. Prameela and others ...Respondents

NOTICE

To
Smt. Ramana, W/o. Late Raghu, age 46 R/o. H.No.10835, Chengicherla Village, Ghatkeshar Mandal, Rangareddy District. ...Respondent No.9

Whereas, appellants filed the above appeal before the Hon'ble IV Addl. District Judge at Sangareddy, aggrieved by the Judgment and decree dated 20-01-2020 passed in O.S.No.117 of 2013 on the file of Hon'ble Senior Civil Judge at Sangareddy against you and others and the said appeal is now stands posted on 30-04-2024 for your appearance.

Hence, you are hereby informed to appear before the Hon'ble IV Addl. District Judge at Sangareddy on 30-04-2024 at 10.30 a.m., either in person or though counsel, failing which, the matter will be decided ex-parte as per law.

(By order of the Court)
(C. NARSING RAJ)
Advocate, Sangareddy.
Cell: 9440451769

IN THE HIGH COURT OF HON'BLE XXV ADDL CHIEF JUDGE AT C C C HYDERABAD
MVOP.NO.701 OF 2022

Between:-
RAFIA BEGUM ......PETITIONER
And
MOHD ABDUL RAZZAK and others ....DEFENDENT

To,
2) **Salman Hafeez S/o:Mohammed Abdul Hafeez** aged about 29years, Occ: E9 News channel as a chairman, R/o:18-8-377/269, Rajunagar Riyasath Nagar, Hyderabad(owner of the vehicle Baleno car bearing No.TS 11 ET 3900)
4)**ICICI Lombard General Insurance Company Ltd** Regional office, plot no 12 Nanakramguda, Financial district, Gachibowli Hyderabad T S.

NOTICE

Please take notice that the above case is coming up for your appearance **on 10.05.2024 at 10.30 AM** before the Hon'ble Court and if you intend to defend the above case you must enter an appearance before the Hon'ble Court, if no appearance is entered on your behalf by yourself, your pleader or someone by law authorized to act for you in the above case it will be heard and decided in your absence.

(BY THE ORDER OF THE HON-BLE XXV ADDL CHIEF JUDGE AT CCC HYDERABAD)
SHAIK SAIFULLAH (KHALED)
Associates/Advocates
H.No: 16-2-39/F/2 NEAR EIDGAH UJALE SHAH, AKBARBAGH, SAYEEDABAD, HYD.
CONTACT NO: +919246372248 +918179385666

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL DISTRICT JUDGE AT SANGAREDDY
O.S.No. 88 of 2023

Between:-
Pitla Raju and another ...Plaintiffs
AND
B. Subba Reddy and (6) others ...Defendants

NOTICE

To
Subrahmanyam Abhi S/o. Brahmaiah Abhi, aged about 36 years, Occ: Business, R/o. House No.8-3-884/1, A-28, Madhuranagar, Sanjeevareddy Nagar, Ameerpet, Hyderabad. ...Defendant No.3

Whereas, the plaintiffs filed the above suit O.S.No.88 of 2023 against you and others on the file of Hon'ble Principal District Judge at Sangareddy for declaration of title, consequential injunction and to declare the registered documents as null and void in respect of the suit schedule-A and B property and the said suit is now stands posted on 22-04-2024 for your appearance.

Hence, you are hereby informed to appear before the Hon'ble Principal District Judge at Sangareddy on 22-04-2024 at 10.30 a.m., either in person or though counsel, failing which, the matter will be decided ex-parte as per law.

(By order of the Court)
(C. NARSING RAJ)
Advocate, Sangareddy
Cell: 9440451769

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL DISTRICT JUDGE AT SANGAREDDY
I.A.No. 971 of 2023
in
O.S.No. 88 of 2023

Between:-
Pitla Raju and another ...Petitioners/Plaintiffs
AND
B. Subba Reddy and (6) others ...Respondents/Defendants

NOTICE

To
Subrahmanyam Abhi S/o. Brahmaiah Abhi, aged about 36 years, Occ: Business, R/o. House No.8-3-884/1, A-28, Madhuranagar, Sanjeevareddy Nagar, Ameerpet, Hyderabad. ...Respondent/Defendant No.3

Whereas, the petitioners/plaintiffs filed the above I.A.No.971 of 2023 in O.S.No.88 of 2023 against you and others on the file of Hon'ble Principal District Judge at Sangareddy for interim injunction in respect of the suit schedule-A and B property and the said I.A. is now stands posted on 22-04-2024 for your appearance.

Hence, you are hereby informed to appear before the Hon'ble Principal District Judge at Sangareddy on 22-04-2024 at 10.30 a.m., either in person or though counsel failing which, the matter will be decided ex-parte as per law.

(By order of the Court)
(C. NARSING RAJ)
Advocate, Sangareddy
Cell: 9440451769

IN THE COURT OF THE HON'BLE VI ADDL DISTRICT& SESSIONS JUDGE: RANGA REDDY DISTRICT: AT: KUKATPALLY
O.S. No. 233 OF 2023

Between:
M/s. GSMH INFRASTRUCTURE DEVELOPERS INDIA PVT.LTD & 1 Other. ...Petitioners
And
27 ADITRI INFRA, Rep by its Managing Partner-R Raghuveer reddy, S/o.Narsimha Reddy, Aged 42 Years, R/o. Plot No.11, Madhava Nagar,Miyapur, Serlingampally Mandal, R.R. District
41 Rayudu Venkata Ramani W/o. R.Mohan Rao Age 68 years, Occ: House wife, R/o.Vallivari village, Tenali Taluka, Guntur District. ...Respondents / Defendants

PUBLIC NOTICE

M/s.GSMH INFRASTRUCTURE DEVELOPERS INDIA PVT.LTD and another, in O.S.No.233 OF 2023, on the file of **VI ADJ,** Kukatpally, R.R.District gives this public notice. The above defendants herein are informed to appear either in person or through their Counsel before the Honourable **VI ADJ** Court, Kukatpally, R.R. District **on 22-04-2024 at 10.30** either in person or counsel failing which the matter will be decided in your absence.

Sd/-
Smt. A.V.S. Laxmi
Advocate

IN THE COURT OF THE HON'BLE ADDL. SENIOR CIVIL JUDGE: AT BHONGIR
O.S.NO. 19 OF 2019

BETWEEN:
Belthazar Slazzack Philips ...Plaintiff
AND
Akula Venkatesh and others ...Defendants

NOTICE

1. Swarna Estates, represented by its Managing Partner, V. Ravinder S/o. Venkata Kistaiah, aged about 50 years, Occ: Business, R/o. Plot No. 59,Thirumalanagar, Meerpet, Hyderabad.
2. Swarna Estates, represented by its Managing Partner, M. Meghava Reddy S/o.Janga Reddy, aged about 55 years, Occ: Business, R/o. Plot No. 268,Prashanth Hills, Meerpet, Hyderabad.
3. C. Maruthi S/o. Obbaiah, aged about 66 years, Occ: Business, R/o. H.No. 12-117/7, Ramanthapur colony, Hyderabad. ...Defendants 10 to 12

Please take notice that the above named plaintiff filed the above suit for Perpetual Injunction and to declare the registered Sale Deed as null and void against the above named defendants 10 to 12 in respect of the suit scheduled property and the above suit is posted to 25-04-2024 for your appearance. In spite of this notice if you the above named defendants 10 to 12 fails to appear before the above said court on 25-04-2024 at 10:30 AM either in person or through an advocate you will be set ex-parte and the Hon'ble Court will be passed appropriate Orders.

// By order of the court //
Sd/- **Ch. Narendra Prasad, P. Sreedhar, Kistaiah, N. Mahender**
Advocates,Bhongir.
Cell No. 9247121003.

IN THE COURT OF THE HON'BLE PRL.SENIOR CIVIL JUDGE MEDCHAL-MALKAJGIRI DISTRICT: AT: MEDCHAL
O.S.NO.18 OF 2022

Between:
Smt.C.Sandhya Rani ...Plaintiff
AND
Shri.Gottumukkala Narayana Venkata Srirama Ravi Varma and others ...Defendants

NOTICE

To,
Kailash Jain @ Kailash Chand Gandhi, S/o: Late Mohanlal Jain @ Mohanlal Gandhi, Aged About: 50 Years, Occ: Business, R/o:H.No.6-2-644, Opp: Allwyn Hospital, Chintal Basthi, Khairatabad Hyderabad-500004. ....Defendant No-4
Vuyyuri Naga Venkata Varma S/o:V.Surya Narayana Raju, Aged about: 34 Years, Occ: Private Employee, R/o: Plot No.614, H.No. 2-23-570, HMT Hills, Opp: JNTU, KPHB, Hyderabad-500085 ....Defendant No-5
Canfin Homes Limited Having Office at: Unit No.201, Vijay Sai Towers, above Reliance Digital Building , Opp: BJP Office, Kukatpally, Hyderabad-072 ...Defendant No-6

That the plaintiff had filed Suit for Specific performance against you before Hon'ble Principal Senior Civil Judge at Medchal and Honble court was pleased to order notice to you **on 21-03-2024** and posted the matter for your appearance **on 23-04-2024 at 10.30 A.M** therefore appear either personally or through advocate to answer the claim of the plaintiff falling which the case will be heard and necessary orders will be passed accordance with law basing on record. Given under my hand and seal of the court on this day **21-03-2024** at Medchal

// By order of the Court //
G.V.N. BABU
Pavan Kumar Palakurthi
Advocates
Flat No-108, 1st Floor, Alluri Residential Complex Bhagya nagar Colony, Street No-1A Kukatpally, Hyderabad-500 072
Cell No : 9848591871

IN THE COURT OF THE HON'BLE XIV ADDL.CHIEF JUDGE CITY CIVIL COURT AT: HYDERABAD
O.S.NO. 286 OF 2023

Between:
SMT.RAJPURNA DEVI & 6 OTHERS ...PLAINTIFFS
And
T.Ajay Raj Singh & others ...DEFENDANTS

To
T.Maharana Pratap Singh S/o Late T.Suraj Singh Aged about 40 yrs, Occ: Private service R/o.H.No.2-2-647/119/1 to 7 Central Excise Colony, Bagh Amberpet Hyderabad 500 013 ...Defendant No.3

Please take notice that the Plaintiffs have filed the above case for partition and separate possession against the defendants, the defendant No.3 not appear before this Hon'ble court after issue of summons in several times, finally this Hon'ble court ordered to publication against the defendant No.3 and the Hon'ble court directed to appear before the Hon'ble court **on 29- 04-2024 at 10.30 a.m.,** for your appearance and filing objections.

(BY ORDER OF THE COURT)
E.S.VARA PRASAD
Advocate
#2-3-260/1, Himayathnagar Besides Royalenfield showroom Hyderabad 500,029
, Cell: 9391319607

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL DISTRICT JUDGE AT SANGAREDDY
I.A.No. 987 of 2023
in
O.S.No. 88 of 2023

Between:-
Pitla Raju and another ...Petitioners/Plaintiffs
AND
B. Subba Reddy and (6) others ...Respondents/Defendants

NOTICE

To
Subrahmanyam Abhi S/o. Brahmaiah Abhi, aged about 36 Occ: Business, R/o. House No.8-3-884/1, A-28, Madhuranagar, Sanjeevareddy Nagar, Ameerpet, Hyderabad. ...Respondent/Defendant No.3

Whereas, the petitioners/plaintiffs filed the above I.A.No.987 of 2023 in O.S.No.88 of 2023 against you and others on the file of Hon'ble Principal District Judge at Sangareddy for interim injunction in respect of the suit schedule-A and B property and the said I.A. is now stands posted on 22-04-2024 for your appearance.

Hence, you are hereby informed to appear before the Hon'ble Principal District Judge at Sangareddy on 22-04-2024 at 10.30 a.m., either in person or though counsel, failing which, the matter will be decided ex-parte as per law.

(By order of the Court)
(C. NARSING RAJ)
Advocate, Sangareddy.
Cell: 9440451769

IN THE COURT OF THE HON'BLE ADDL.JUNIOR CIVIL JUDGE-CUM-VII METROPOLITAN MAGISTRATE: RANGA REDDY DISTRICT AT: HAYATHNAGAR
O.S.No.238 of 2024

Between:
1.Smt.Mandadi Sadguna, W/o. late Sri.Mandadi Satya Sheela Reddy, Aged 68 years, Occ: Housewife, R/o.H.No.8-2-293/82/F/69-A, Flat No-301, Film Nagar, Hyd-96.
2.Smt.Paripati Shalini Reddy, W/o.Sri.Paripati Prashanth, Aged 48 yrs, Occ: Software Employee, Presently residing at 2815, Azalea Bluff Dr, Cumming, GA, USA-30041.
3.Sri.Mandadi Vivek Reddy, S/o. late Sri.Mandadi Satya Sheela Reddy, Aged 46 yrs, Occ: Soft ware Employee, R/o.H.No.8-2-29 3/82/F/69-A, Flat No-301, Film Nagar, Hyderabad, Presently residing at 2325, Cotsworld Ct, Cumming, GA, USA-30041. ...Plaintiffs
And
1.Sri.D.Malla Reddy, S/o.late Sri. D.Sati Reddy, aged about 45 years, Occ: Business, R/o.H.No.3-11-275/3, Road No.3, Sri Shankar Colony, SIRIS Road, L.B.Nagar, Hyd-35.
2.All Concerned ...Defendants

To
D2)All Concerned ...Defendant No.2

NOTICE

Please take notice that the above named plaintiffs i.e., 1)Smt. Man dadi Sadguna, W/o.late Sri. Mandadi Satya Sheela Reddy, R/o.H.No.8-2-293/82/F/69-A, Flat No-301, Film Nagar, Hyderabad, 2)Smt.Paripati Shalini Reddy, W/o.Sri.Paripati Prashanth, prese ntly residing at 2815, Azalea Bluff Dr, Cumming, GA, USA-30041 & 3)Sri.Mandadi Vivek Reddy, S/o. late Sri.Mandadi Satya Sheela Reddy, R/o.H.No.8-2-293/82/F/69-A, Flat No-301, Film Nagar, Hyderabad, presently residing at 2325, Cotsworld Ct, Cumming, GA, USA-30041, have filed the above said suit against the defendants i.e., 1)Sri.D.Malla Reddy, S/o.late Sri.D.Sati Reddy, R/o.H.No.3-11-275/3, Road No.3, Sri Shankar Colony, SIRIS Road, L.B.Nagar, Hyderabad-35 & 2)All concerned, for declaration, declaring that they are the legal heirs of late Sri.Mandadi Satya Sheela Reddy, S/o. late Sri.Mandadi Venkat Reddy, and also they are the absolute co-owners, sharers & possessors of the suit schedule property i.e., All that the plot bearing No.33, admg 300 Sq.yards, equivalent to 250.8 Sq.mts, in Sy. Nos.234, situated at Kuntloor Village, Abdullapurmet Mandal, erstwhile Hayathnagar Mandal, Ranga Reddy District; and bounded by: **North:** Plot No.34, **South:** Plot No.3, **East**:Neighbour's Land & **West:**30' Wide Road, vide O.S. No. 238 of 2024, on the file of the Hon'ble Addl.Junior Civil Judge-Cum-VII Metropolitan Magistrate :Ranga Reddy District at Hayath nagar; and the same is posted **on 29-04-2024 at 10-30 A.M,** for submitting your objections if any and also appearing either in person or through an advocate and if you fail to appear before the above said Hon'ble Court on that day the case will be decided on merits in your absence.

(BY ORDER OF THE COURT)
Sd/
M/s.M.Prabhakar Rao, T.M.Shanti Kumar, N.Haricharan & P.Sangameshwar, Advocates,
Counsels for the Plaintiffs
Gandghinagar, Hyderabad,
Ph.No.9848022569



అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని కాపాడుదాం

- సీఐటీయూ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి జె.చంద్రశేఖర్

నవతెలంగాణ-సిటీబ్యూరో



అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని కాపాడుదామనీ, కార్మికుల హక్కుల కోసం పోరాడుదామనీ, బీజేపీ ప్రభుత్వాన్ని ఓడించాలని సీఐటీయూ మేడ్చల్- మల్కాజిగి రి జిల్లా కార్యదర్శి జె.చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. స్త్రీ పురుషులకు సమాన వేతనం ఇవ్వాలనీ, ప్రభుత్వమే స్కీం వర్కర్లకు కనీస వేతనం ఇవ్వకుండా దోపిడీ చేస్తున్నారని తెలిపారు. ఈఎస్ఐని నిర్వీర్యం చేస్తున్నారనీ, ఈఎస్ఐ పరిమితి రూ.21వేల లోపు ఉన్న కార్మికులు మాత్రమే వైద్యం అందుతున్నదన్నారు. చాలా మంది కార్మికులకు వైద్యం అందటం లేదనీ, వేతనం రూ.21వేలు దాటిన వారికి కూడా వైద్యం అందించాలని కోరారు. జాతీయ సంపదను వికేంద్రీకరించాలని రాజ్యాంగంలో ఉందనీ, నేడు బీజేపీ ప్రభుత్వం సంపదను కార్పొరేట్ వ్యక్తులకు దారా దత్తం చేస్తుందన్నారు. మన దేశంలో పోషకాహార లోపంతో చిన్నారుల మరణాలు పెరుగుతు న్నాయన్నారు. పిల్లలు ఆరోగ్యంగా ఉన్నారా..? అనే విషయాలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్న అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లకు ఇతర పనిభారం పెరిగిందన్నారు. రోజూ ఒక గుడ్డు తినమని ప్రభుత్వమే చెబుతున్నప్పటికీ స్కూల్ పిల్లలకు అందిస్తున్న గుడ్లు, కూరగాయలు, గ్యాస్ బిల్లు డబ్బులను ఇప్పటి వరకు ప్రభుత్వం మధ్యాహ్న భోజన కార్మికులకు ఇవ్వలేదన్నారు. ఆశా వర్కర్లు పనిలో చనిపోతుంటే వారికి బీమా సౌకర్యం, నష్టపరిహారం, ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కేంద్ర ప్రభుత్వం ఇవ్వడం లేదన్నారు. మున్సిపల్, గ్రామపంచాయతీ కార్మికులకు ప్రతినెలా వేతనం వారికి కావాల్సిన సుబ్బు, నూనె, యూనిఫామ్ ఇవ్వడం లేదన్నారు. ఉద్యోగ విరమణ తర్వాత ఎలాంటి దక్షణ లేదనీ, చనిపోతే వారి కుటుంబా నికి రక్షణ ఇవ్వడంలో మొండిచేయి చూపిస్తుందన్నారు. భవన నిర్మాణ కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ద్వారా ఈఎస్ఐ సౌకర్యం కల్పించి వారికి వైద్యం అందే విధంగా కృషి చేయాలన్నారు. ఆటో, హమాలీ కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలనీ, వీరిని కూడా కార్మికులుగా గుర్తించి ఈఎస్ఐ సౌకర్యం కల్పించి వైద్యం అందే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. రాజ్యాంగంలో 95 అధికరణ ప్రకారం యూనియన్ ఏర్పాటు చేయడానికి హక్కు ఉండేదనీ, నాలుగు లేబర్ కోడ్లు తీసుకురావడం ద్వారా యూనియన్ ఏర్పాటు చేయ డం కార్మికులకు కష్టతరంగా మారిందన్నా రు. విద్యాలయంలో ఎస్సీ, ఎస్టీ పిల్లలకు సీట్లు కేటాయిం చాలి కానీ.. ప్రయివేటు యూనివర్సిటీను ప్రోత్సహించడం ద్వారా ఎస్సీ, ఎస్టీ పిల్లలకు అన్యాయం జరుగుతుం దన్నారు. ప్రభుత్వ రంగ పరిశ్రమలను ప్రయివేటీకరణ చేయడం ద్వారా రిజర్వేషన్ నిర్వర్యం అవుతుందన్నారు. ప్రభుత్వ రంగంలో పర్మినెంట్ ఉద్యోగాలను రిక్రూట్ చేయకుండా అవుట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగులుగా తీసుకోవడం వల్ల రిజర్వేషన్ అమలు కావడం లేదన్నారు.



అంబేద్కర్ మాటలు..

నేను, నా దేశం ఈ రెండింటిలో నా దేశమే అత్యంత ముఖ్యమైనది.

ఏ కారణం లేకుండా నీపై విమర్శలు వస్తున్నాయంటే.. నువ్వు విజయం సాధించబోతున్నావని అర్థం.

మూఢ విశ్వాసాలను హేతువాదానికి నిలబడని వాదనలను నమ్మకూడదు.. సమాజం చైతన్యవంతం కావాలంటే, కాలానుగుణంగా సాగిపోవాలి

కులం పునాదుల మీద దేనిని సాధించలేం. ఒక జాతిని, నీతిని నిర్మించలేం.

క్రూరత్వం కంటే.. నీచత్వమే అత్యంత హీనమైనది.. ఎవ్వరినీ నీచంగా చూడకండి











అంబేద్కర్

అంబేద్కర్ అంటే ఒక వ్యక్తి కాదు వ్యవస్థ
అంబేద్కర్ అంటే ఒక యుగపురుషుడు
అంబేద్కర్ అంటే ఆదర్శనీయుడు
అంబేద్కర్ అంటే మార్గదర్శి
అంబేద్కర్ అంటే మొక్కవోని ఉక్కు సంకల్పం
అంబేద్కర్ అంటే స్ఫూర్తి
అంబేద్కర్ అంటే రగిలే నిప్పుకణం
అంబేద్కర్ అంటే సాహసం
అంబేద్కర్ అంటే తలవంచని వ్యక్తిత్వం
అంబేద్కర్ అంటే నీతి, నిజాయితీ
అంబేద్కర్ అంటే భారతీయుడి గుండెచప్పుడు
అంబేద్కర్ అంటే ఆదర్శం
అంబేద్కర్ అంటే ఒక విశ్వవిద్యాలయం
అంబేద్కర్ అంటే పేద, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి
అంబేద్కర్ అంటే ఒక మేధావి
అంబేద్కర్ అంటే భారతరత్నం
అంబేద్కర్ అంటే ఒక నాయకుడు
అంబేద్కర్ అంటే ఒక శాస్త్రవేత్త
అంబేద్కర్ అంటే ఒక విద్యావేత్త
అంబేద్కర్ అంటే అందరివాడు
అంబేద్కర్ అంటే వివక్షతకు ఎదురొడ్డి నిలిచిన జ్వాల
అంబేద్కర్ అంటే రెపరెపలాడే త్రివర్ణ పతాకం
అంబేద్కర్ ఆశయాలు, సిద్ధాంతాలు, లక్ష్యాలు అమలు చేయడమే అసలైన నివాళి
అంబేద్కర్ రచనలు చదవడం, చదివించడం అక్షర నివాళి.

– డాక్టర్. ఎస్. విజయ భాస్కర్.




















గీతా కన్నన్...
పోలియోతో బాధపడుతున్న ఈ చెన్నై మహిళ ఒకప్పుడు కదలలేని స్థితిలో మంచానికే పరిమితమయ్యింది. ఇప్పుడు స్విమ్మింగ్ ఛాంపియన్‌గా మారింది. పోలియో ఉందని తెలిసిన తర్వాత జీవితంలో సుదీర్ఘమైన, కష్టమైన ప్రయాణం చేసింది. అయినప్పటికీ పారా స్విమ్మర్ ఆమెకు స్వేచ్ఛనిచ్చింది. తన శరీరంపై తిరిగి నియంత్రణ పొందేందుకు నీరు, స్విమ్మింగ్ పూల్‌ను ఎంచుకున్న ఆమె విజయ ప్రస్థానం నేటి మానవిలో...

'దూకడం, పరుగెత్తడం, ఆడడం ఎలా ఉంటుందో అని ఆలోచిస్తూ నా చిన్నతనాన్ని గడిపాను. కొన్నేండ్ల తర్వాత ఈ కోరిక కూడా నీటితో నా బంధాన్ని బలపరిచింది. కోల్పోయిన నా చిన్ననాటి క్షణాలను తిరిగి పొందుతున్నాను'

స్విమ్మింగ్ ఛాంపియన్‌గా మారింది

గీతా కన్నన్‌కు చిన్నతనంలో పోలియో సోకింది. అలాగే నీటిని చూసినా ఆమెకెంతో భయం. మెడ కింది భాగం నుంచి శరీరాన్ని కదపలేని ఆమె చిన్నతనమంతా భయం భయంగా గడిపింది. నీరు, మునిగిపోవడంలో ఆమెకున్న ఓ చేదు జ్ఞాపకం కారణంగా ఆమె మరింత భయపడేది. 'నేను స్నానం చేయడానికి కూడా భయపడేదాన్ని. అక్కడ నేను చిక్కుకుపోయాను, నా ఊపిరితిత్తులలో నీరు ప్రవేశిస్తుందని నేను భావించాను' అని గీతా చెప్పారు. ఏది ఏమైనప్పటికీ, ఆమె శరీరం, దాని కదలికలపై నియంత్రణను తిరిగి పొందేందుకు చేసిన వైద్య ప్రయత్నాల ఫలితంగా ఆమె నీటితో కూడా సంబంధాన్ని అభివృద్ధి చేసుకుంది.

భయపడుతుండేది

రెండేండ్ల వయసులో గీతకు ఓ రకమైన పోలియో ఉన్నట్లు నిర్ధారణ అయింది. దీని వల్ల ఆమె దాదాపుగా కదలలేని స్థితికి చేరింది. ప్రాథమిక పనుల కోసం కుటుంబ మద్దతు అవసరం. ఆమె కుటుంబం భారతదేశంలోని వివిధ నగరాల్లో నివసించింది. అతని తండ్రి భారత సాయుధ దళాలలో ఉన్నారు. తల్లి కూతురు కోసం వారు వెళ్లిన ప్రతిచోటా చికిత్స కోసం ప్రయత్నించేది. ఈ ప్రయత్నాలతో ఆమె తన కాళ్ళను మినహాయించి తన శరీరంలోని ప్రతి భాగాన్ని కదిలించగలదు. దాంతో మంచం నుండి వీల్‌చైర్‌కి మారింది. తన పాఠశాలలోని ప్రతి విద్యార్థి పీటీ క్లాస్ కోసం ఎదురుచూస్తుంటే గీత మాత్రం చాలా భయపడుతుండేది.

కన్నీటిని మిగిల్చింది

'ఇక నేను ఎప్పుడూ ఆటలు ఆడలేనని తెలుసు. అందుకే నా శక్తిని చదువులో పెట్టాను. పబ్లిక్ పరీక్షల సమయంలో పాఠశాలలో చేరాను' అని ఆమె అన్నారు. పోలియో గీత ఎడమ కాలును, కుడి కాలుకంటే కొన్ని మిల్లీమీటర్లు తక్కువ చేసింది. తన వయోజన జీవితమంతా రెండు కాళ్లపై కాలిపర్స్ సహాయంతో నడిచింది. అంతేకాదు ఆమెకు గూని కూడా వచ్చింది. వైద్యం వల్ల వెన్నెముక వంకర తిరిగింది. ఈ సంఘటనతో ఆమె జీవితానికి ముంగిపు పలుకుతుందని అందరూ భావించి ఉంటారు. అయితే 2016లో గీత కారు ప్రమాదంలో చిక్కుకుంది. అది ఆమె ఎడమ రోటేటర్‌లో కన్నీటిని మిగిల్చింది. నాలుగు కండరాలు, స్నాయువుల సమూహం భుజం కీలుకు ఇబ్బంది వచ్చింది. ఆమె ఎడమ చేయి పని చేయకపోవటంతో కుడి చేతిని ఎక్కువగా ఉపయోగించేది. అందువల్ల ఎముకల్లో క్షీణతకు దారితీసింది. ఆ ఏడాది మొత్తం (2016–2017) మంచానికే అతుక్కుపోయింది. నొప్పులను భరించలేక ఆపరేషన్ కూడా చేయించుకోలేదు. ఆ సమయంలో స్నేహితుడు, సెరిబ్రల్ పాల్సీ ఉన్న



సతీష్ కుమార్ ఆమెను చెన్నైలోని వికలాంగులతో పనిచేసే 39 ఏండ్ల విద్యా సాగర్ అనే సంస్థలో టీమ్‌కి పరిచయం చేశాడు.

జీవిత గమనాన్ని మార్చింది

విద్యా సాగర్ సంస్థలో గీతా పారా స్విమ్మర్ మాధవి లతను కలుసుకున్నారు. ఆమె హైడ్రోథెరపీని ప్రయత్నించమని ప్రోత్సహించింది. ఇది ఆమె జీవిత గమనాన్ని మార్చింది. 'భూమిపై నేను ఎన్నడూ చేయని పనులను సాధనతో చేయగలనని నమ్మాను. నాలుగేండ్లు నేను పడిన బాధంతా కేవలం 15 రోజుల్లో మాయమైంది' అంటూ ఆమె గుర్తుచేసుకున్నారు. చాలా ఏండ్ల తర్వాత ఆమె తన జీవితంలో మొదటిసారి ఈత ద్వారా ఆట స్ఫూర్తిని అనుభవించారు. 'దూకడం, పరుగెత్తడం, ఆడడం ఎలా ఉంటుందో అని ఆలోచిస్తూ నా చిన్నతనాన్ని గడిపాను. కొన్నేండ్ల తర్వాత ఈ కోరిక కూడా నీటితో నా బంధాన్ని బలపరిచింది. కోల్పోయిన నా చిన్ననాటి క్షణాలను తిరిగి పొందుతున్నాను' గీత జతచేస్తున్నారు. వెంటనే ఆమె స్విమ్మింగ్ కోచ్ డి.పురుషోత్తమన్‌ను కలుసుకుంది. 'అనేక విఫల ప్రయత్నాల తర్వాత కోచ్ నన్ను ఫ్రీ స్టైల్ స్విమ్మింగ్‌తో ప్రారంభించమని సూచించారు. రెండు నెలల్లో 25 మీటర్లు దాటగలిగాను' అంటూ ఆమె గర్వంగా చెప్పారు.

వంద మీటర్లు ఈదుతుంది

చెన్నై నెహ్రూ స్టేడియంలోని స్పోర్ట్స్ డెవలప్‌మెంట్ అథారిటీ ఆఫ్ తమిళనాడు (SDAT) పూల్‌లో ఆమె పురోగతిని చూసిన ఇతర స్విమ్మర్లు పోటీతత్వంతో ఈత కొట్టాలని ఆమెను కోరారు. నేడు గీత ప్రతి టోర్నమెంట్ కోసం రోజుకు 100 మీటర్లు ఈదుతుంది. ఆమె రోజు ఉదయం 6.30 గంటలకు ప్రారంభమవుతుంది. మధ్యాహ్నం 12.30 గంటల వరకు విదేశీ విద్యార్థులకు అకౌంటింగ్ టీచర్‌గా పని చేస్తున్నారు. తర్వాత భోజనం తిని మధ్యాహ్నం 2.30 గంటలకు తన స్విమ్మింగ్ ప్రాక్టీస్ కోసం బయలుదేరి సాయంత్రం వరకు పూల్ వద్దనే ఉంటారు. రాత్రి 9.30 గంటలకు ఇంటికి తిరిగి వచ్చి రాత్రి భోజనం ముగించి మళ్లీ పనిలో కూర్చుంటారు.

వికలాంగులకు సౌకర్యంగా...

ఇద్దరు మగ పిల్లలకు తల్లి అయిన గీత దక్షిణ చెన్నై శివారులోని తాంబరంలోని తన ఇంటి నుండి ఉత్తరాన పెరియమేడు వరకు ప్రతిరోజూ 34 కిలోమీటర్లు ప్రయాణిస్తుంది. ఇందులో రాంప్, కుర్చీ లిఫ్ట్‌తో కూడిన ఏకైక పూల్ ఉంది. కుర్చీ లిఫ్ట్ గీత నీటిలోకి వెళ్ళడానికి, బయటికి రావడానికి సహాయం చేస్తుంది. 'చాలా మంది యువ వికలాంగుల్లో క్రీడలలో చేరడానికి, ముఖ్యంగా స్విమ్మింగ్‌లో పాల్గొనడానికి ప్రతిభ, ధైర్యసాహసాలు ఉన్నాయి. నా భర్త నన్ను నడిపిస్తున్నాడు. అయితే చాలా మందికి నాలాగా కారు లేదు. దానివల్ల ప్రయాణం చాలా ఇబ్బందికరంగా, ఖర్చుతో కూడి ఉంటుంది. నగరం చుట్టూ మరిన్ని క్రీడలు, స్విమ్మింగ్ క్లబ్‌లు ఏర్పాటు చేస్తే వికలాంగులకు సౌకర్యంగా ఉంటుంది. క్రీడలు మా స్వేచ్ఛకు మాత్రమే కాకుండా, సురక్షితమైన భవిష్యత్తుకు కీలకం' అంటూ గీత తన మాటలు ముగించారు. ■

స్వర్ణం సాధించారు

ప్రస్తుతం 43 ఏండ్ల వయసులో గీతా పారాలింపిక్ స్విమ్మింగ్ ఛాంపియన్. ఈ ఏడాది మార్చిలో జరిగిన తమిళనాడు రాష్ట్ర స్థాయి పారాలింపిక్ స్విమ్మింగ్ ఛాంపియన్‌షిప్‌లో స్వర్ణం సాధించారు. 'ఒక విషయాన్ని గ్రహించాను. నేను నా సొంతంగా ఒక ప్రదేశం నుండి మరో ప్రదేశానికి వెళ్లగలిగే ఏకైక ఉపరితలం నీరు. ఇది నా జీవితంలో ఎన్నడూ అనుభవించని స్వేచ్ఛను నాకు ఇచ్చింది' అని గీత చెబుతున్నారు. నీటితో స్వాతంత్ర్యాన్ని రుచి చూసిన తర్వాత ఆమె వెనక్కి తిరిగి చూడలేదు. ఫ్రీస్టైల్, ఫ్రంట్, బ్యాక్‌స్ట్రోక్ టెక్నిక్‌లలో ప్రావీణ్యం సంపాదించారు. ఇప్పుడు గీత రోజులు ప్రణాళిక చేయబడ్డాయి. ఆమె ప్రతిరోజూ 14 గంటలు ఎంతో చురుగ్గా స్విమ్మింగ్ ప్రాక్టీస్ చేస్తున్నారు.





15న కేజ్రీవాల్ పిటిషన్ విచారణ

న్యూఢిల్లీ : తన అరెస్టును సవాలు చేస్తూ ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు సోమవారం విచారించనుంది. జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ దీపాంకర్ దత్తాలతో కూడిన ద్విసభ ధర్మాసనం ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టనుంది. ఈ నెల 1న ట్రయల్ కోర్టు కేజ్రీవాల్‌కు 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించిన సంగతి తెలిసిందే. కేజ్రీవాల్ జ్యుడీషియల్ రిమాండ్ ఏప్రిల్ 15తో ముగియనుంది. ఈ పిటిషన్‌పై అత్యవసరంగా విచారణ చేపట్టాల్సిందిగా కేజ్రీవాల్ తరపు న్యాయవాదులు ఎఎం సింఘ్వీ, షాదన్ ఫర్సాత్ ఈ నెల 10 సుప్రీంకోర్టును ఆశ్రయించారు.

యూపీలో 'ఇండియా' వేదికకు మద్దతు :ఆప్ ప్రకటన

ఉత్తర ప్రదేశ్‌లో పోటీ చేసే 'ఇండియా' వేదిక అభ్యర్థులకు బేషరతుగా మద్దతు తెలుపుతున్నట్లు ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) ప్రకటించింది. రాష్ట్రంలో ఎక్కడా తాము పోటీచేయబోమని, ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు, నిరంకుశ పాలనను అంతం చేసేందుకు ఈ నిర్ణయం తీసుకున్నామని తెలిపింది. లక్నోలో సమాజ్‌వాదీ పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి అఖిలేశ్ యాదవ్‌తో కలిసి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రాజ్యసభ సభ్యుడు, ఆప్ నాయకుడు సంజయ్‌సింగ్ మాట్లాడారు. ఢిల్లీలో ఆపరేషన్ కమలంపై పోరాటంలో మద్దతు ఇచ్చినందుకు సమాజ్‌వాదీ పార్టీకి కృతజ్ఞతలు తెలిపారు. ఇవి సాధారణ ఎన్నికలు కాదని, అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగాన్ని కాపాడి, అట్టడుగు, అణగారిన వర్గాల హక్కులను కాపాడేందుకు జరుగుతున్న ఎన్నికలని అన్నారు. నియంతృత్వ పాలన నుంచి దేశాన్ని కాపాడేందుకు ఇండియా వేదిక అభ్యర్థులకు మద్దతు ప్రకటిస్తున్నామన్నారు. ప్రచారంలో ఉన్న కాంగ్రెస్ అధిష్టానంతో చర్చలు జరిపిన తరువాత తమ పార్టీ పాత్ర, ప్రచారానికి సంబంధించి నిర్ణయిస్తామని చెప్పారు. ఆప్ కార్యకర్తలంతా ఎస్పీ అభ్యర్థులను గెలిపించేందుకు, ప్రజాస్వామ్యాన్ని రక్షించేందుకు కృషి చేస్తారని తెలిపారు. ఆప్‌కు అఖిలేశ్ యాదవ్ మద్దతు తెలిపారు. ఎన్నికల్లో ఓడిపోతామనే భయంతోనే తప్పుడు కేసులు పెట్టి ఢిల్లీ సీఎం కేజ్రీవాల్, జార్ఖండ్ సీఎం హేమంత్ సొరేన్‌ను మోడీ ప్రభుత్వం జైలుకు పంపించిందని విమర్శించారు.

మూడు గంటలపాటు ఇంటరాగేషన్

(మొదటిపేజి తరువాయి)

నిబంధనల ప్రకారం... ఢిల్లీ లోధి రోడ్ – జవహర్ లాల్ నెహ్రూ మార్గ్ లోని సీబీఐ ప్రధాన కార్యాలయంలో శనివారం ఆమె స్టేట్‌మెంట్ ను రికార్డు చేశారు. విశ్వసనీయంగా సేకరించిన సమాచారం ప్రకారం.. ప్రతి 48 గంటలకు ఒకసారి వైద్య పరీక్షలు నిర్వహించాలన్న కోర్టు ఆదేశాల ప్రకారం... తొలుత ఆమెకు సాధారణ వైద్య పరీక్షలు నిర్వహించింది. అనంతరం ఉదయం 10 గంటల తరువాత ఆమెను విచారణ గదికి తీసుకెళ్లారు. మౌఖికంగా, లిఖితపూర్వకంగా సీసీటీవీ పర్యవేక్షణలో కవితను విచారించారు. లిక్కర్ పాలసీ రూపకల్పన, పాలసీ అమలు, ఆమ్ ఆద్మీ పార్టీకి రూ. 100 కోట్ల ముడుపులు, సౌత్ గ్రూప్ నుంచి డబ్బు సమకూర్చడం, సహ నిందితులు, అప్రూవర్లుగా మారిన వారు ఇచ్చిన వాంగ్మూలాలు, వాట్సాప్ చాట్స్, ఇతర ఆధారాలపై కవితను ప్రశ్నించారు. ముఖ్యంగా కవిత సన్నిహితుడు అభిషేక్ బోయిన పల్లి, మాజీ సీఏ బుచ్చిబాబు, ఇండో స్పిరిట్ లో కవిత బినామీగా ఆరోపిస్తోన్న అరుణ్ రామ చంద్ర పిళ్లై, శరత్ చంద్రా రెడ్డి స్టేట్‌మెంట్లపై ఆరా తీశారు. అలాగే అప్రూవర్లుగా మారిన వైసీపీ ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి, ఆయన కుమారుడు రాఘవ రెడ్డి, దినేశ్ అరోరాల వాంగ్మూలాలపై ప్రశ్నించింది. ప్రధానంగా బుచ్చిబాబు ఫోన్లో దొరికిన వాట్సాప్ చాట్స్, ఫోన్ కాల్స్, ఇతర ఆధారాల ముందు పెట్టుకొని క్రాస్ ఎగ్జామిన్ చేశారు. లిక్కర్ పాలసీ రూపకల్పన లో భాగంగా ఢిల్లీ, హైదరాబాద్ లోని పలు హొటల్స్ లో జరిగిన సమావేశాల ఫోటో గ్రాఫ్స్ పై కవిత స్టేట్‌మెంట్లు రికార్డు చేశారు. కాగా, ఈనెల 11న తీహార్ జైలులో జ్యుడీషియల్ కస్టడీలో ఉన్న కవితను సీబీఐ అరెస్ట్ చేసింది. 12న ఆమెను రౌస్ ఎవెన్యూ కోర్టులో హాజరుపర్చగా... కవిత విచారణకు సహకరించడం లేనందున, మరో ఐదు రోజులు కస్టడీకి ఇవ్వాలని సీబీఐ కోరింది. అయితే ఈ వాదనలతో ఏకీభవించిన కోర్టు... కేవలం కవితను మూడు రోజుల కస్టడీకి ఇచ్చేందుకు అనుమతించింది. తిరిగి ఈ నెల 15న ఉదయం 10 గంటలకు కవితను కోర్టు ముందు ప్రవేశపెట్టాలని ఉత్తర్వుల్లో పేర్కొంది. అయితే, గత నెల 15న లిక్కర్ స్కాం మనీలాండరింగ్ కేసులో కవితను ఈడీ అధికారులు అరెస్ట్ చేశారు.

కేజ్రీవాల్ టార్గెట్ గా ప్రశ్నలు

ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ టార్గెట్ గా కవితను విచారిస్తున్నారు. ఢిల్లీ లిక్కర్ పాలసీ రూపకల్పన కేజ్రీవాల్ డైరెక్షన్ లో జరిగితే... సౌత్ గ్రూప్ నుంచి కవిత కీ రోల్ పోషించినట్టు దర్యాప్తు సంస్థలు చార్జీషీట్ లో ప్రస్తావించాయి. అందువల్ల ఈ నేతలిద్దరి మధ్య లిక్కర్ పాలసీ లింకులపై స్పెషల్ ఫోకస్ చేసింది. ఇదే సందర్భంలో అప్రూవర్ గా మారిన మాగుంట శ్రీనివాసులరెడ్డి ఏకంగా కేజ్రీవాల్ ను కలిసి పాలసీ పై ఆసక్తి చూపినట్టు సీబీఐ పేర్కొంది. పాలసీపై కవితను కలవాలని కేజ్రీవాల్ సూచించినట్టు అందులో పేర్కొంది. దీంతో కేజ్రీవాల్, కవితల మధ్య పాలసీ రూపకల్పనపై చర్చ జరిగినట్టు ఆరోపిస్తోంది. అయితే కేజ్రీవాల్, కవితలు జోక్యం చేసుకున్నట్టు అయినట్లు కీలకమైన ఆధారాలను మాత్రం దర్యాప్తు సంస్థలు సేకరించలేకపోయాయి. అలాగే చేతులు మారిన రూ. 100 కోట్ల హవాల డబ్బు ఎక్కడిది, ఎక్కడికి పోయాయి అనే విషయలోనూ స్పష్టత రాలేదు. దీంతో తొలుత కవితను సాక్షిగా చూపిన దర్యాప్తు సంస్థలు... ఈ కేసులో అప్రూవర్లు, సహ నిందితుల స్టేట్‌మెంట్లు, వారి ఫోన్లలో లభ్యమైన వాట్సాప్ చాట్ ల ఆధారంగా కవితను నిందితు రాలిగా చూపిస్తున్నాయి. అయితే, ఈడి 10 రోజుల కస్టడీ, ప్రస్తుత సీబీఐ కస్టడీలోనూ కవిత గతంలో ఇచ్చిన స్టేట్‌మెంట్లకే కట్టుబడి ఉన్నట్టు విశ్వసనీయ సమాచారం. ఈ కేసులో తనకు సంబంధం లేదని, పలు విషయాలను మరిచిపోయానని, తెలియదనే సమాధానం ఇచ్చారు.

కవితను కలిసిన భర్త అనిల్, న్యాయవాది మోహిత్ రావు

సీబీఐ కస్టడీలో ఉన్న కవితను తొలి రోజు భర్త అనిల్, న్యాయవాది మోహిత్ రావు, పీఏ శరత్ లు కలిసారు. కస్టడీలో ఉన్న సమయంలో ప్రతి రోజు సాయంత్రం 6 నుంచి 7 గంటల మధ్య కవితను కలిసేందుకు వీరికి కోర్టు అనుమతించింది. తొలుత అరగంట న్యాయవాది కవితను కలిసేందుకు అనుమతి ఇచ్చింది. మరో 15 నిమిషాలు కుటుంబ సభ్యులు కలవొచ్చని ఆదేశాల్లో పేర్కొంది. దీంతో శనివారం సాయంత్రం 5:50 గంటలకు భర్త అనిల్, మోహిత్ రావు, శరత్ లతో కలిసి సీబీఐ ప్రధాన కార్యాలయానికి చేరుకున్నారు. తొలి రోజు కావడంతో... కోర్టు ఆదేశాల కాపీ, వ్యక్తిగత సమాచారాన్ని అందించిన తరువాత వీరిని కవితను కలిసేందుకు అనుమతించారు.

బోర్నవీటా హెల్త్‌డ్రింక్ కాదు

(మొదటిపేజి తరువాయి)

దేశంలోని ఆహార చట్టాలలో 'హెల్త్ డ్రింక్' అని ఎక్కడా వినియోగించకూడదని రెగ్యులేటరీ బాడీ తెలిపింది. ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ చట్టం 2006లో హెల్త్ డ్రింక్ అని దేన్నీ నిర్వచించలేదు. ఈ క్రమంలోనే బోర్నవీటా సహా అన్ని పానియాలను హెల్త్ డ్రింక్స్ కేటగిరీ నుంచి తొలగించాలని ఆదేశాలు జారీ చేసింది. ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎఫ్ఎస్ఐ)కి సమర్పించిన నియమాలు, నిబంధనల్లో బోర్నవీటాను హెల్త్ డ్రింక్‌గా నమోదు చేసినట్టు వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ తెలిపింది. ఇకపై హెల్త్ డ్రింక్ పేరుతో అమ్మకాలు నిర్వహిస్తే సదరు కంపెనీలపై చర్యలుంటాయని తెలిపింది.

బీజేపీ నేతలకు కాంగ్రెస్ తీర్థం

(మొదటిపేజి తరువాయి)

పుచ్చుకున్నారు. సీఎం వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా మక్తల్ నియోజకవర్గానికి చెందిన బీజేపీ నేత జలంధర్‌రెడ్డి, ఉమ్మడి మెదక్ జిల్లా సంగారెడ్డి అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌ఛార్జీ పులిమామిడి రాజు తదితరులు రేవంత్‌రెడ్డి సమక్షంలో హస్తం గూటికి చేరుకున్నారు. కార్యక్రమంలో మహబూబ్‌నగర్ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డి, మంత్రి కొండా సురేఖ, టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షులు జగ్గారెడ్డి తదితరులున్నారు.



400 సీట్లు.. గోబెల్స్ ప్రచారమే

అభద్రతా భావంతోనే బీజేపీ దుశ్చర్యలు

ఓటమి భయంతోనే ఈడీ, సీబీఐ దాడులు

400 సీట్లు అనేవి ఓ గోబెల్స్ ప్రచారమే..

బీజేపీకి అవినీతి గురించి మాట్లాడే హక్కు లేదు :సీపీఐ(ఎం) ఖమ్మం జిల్లా విస్తృతస్థాయి సమావేశంలో పొలిట్‌బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు

నవతెలంగాణ– ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

కేంద్రంలో పదేండ్ల నుంచి అధికారంలో ఉన్న బీజేపీ, ఎన్డీఏ కూటమిని గద్దె దించడమే ప్రధాన ఎజెండాగా పార్లమెంట్ ఎన్నికల్లో సీపీఐ(ఎం), ఇండియా కూటమి ముందుకెళుతుందని ఆ పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు స్పష్టం చేశారు. దేశాన్ని ప్రమాదకరస్థాయికి మోడీ ప్రభుత్వం తీసుకెళ్లిందన్నారు. ఎన్డీఏ కూటమి మళ్లీ అధికారంలోకి వస్తే భారతదేశ రాజ్యస్వభావమే పూర్తిగా మారిపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ఎన్నికల్లో ప్రధాన భూమికను నిర్వహించాలని మార్క్సిస్టు పార్టీ నిర్ణయించిందన్నారు. మోడీ, కార్పొరేట్‌శక్తులు, వారి అనుకూల మీడియా దేశంలో కృత్రిమ వాతావరణాన్ని సృష్టించాలని ప్రయత్నం చేస్తున్నాయన్నారు. పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు యర్రా శ్రీకాంత్ అధ్యక్షతన శనివారం స్థానిక సుందరయ్య భవనంలో ఏర్పాటు చేసిన సీపీఐ(ఎం) ఖమ్మం జిల్లా విస్తృత స్థాయి సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రంతో కలిసి రాఘవులు మాట్లాడారు. బీజేపీకి 370, ఎన్డీఏకు 400కు పైగానే సీట్లు వస్తాయని అనుకూల కార్పొరేట్ మీడియా సంస్థలు సర్వేలు చేసినట్లు ప్రచారం చేస్తున్నాయని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా తమ కీర్తి ప్రతిష్టలు పెరిగాయని అంతర్జాతీయ మీడియా సంస్థల ద్వారా బీజేపీ ప్రచారం చేయిస్తోందన్నారు. గోబెల్స్ ప్రచారం తప్ప ఇందులో వాస్తవం లేదన్నారు. ఊదరకొట్టి లేనిది ఉన్నట్టు ప్రచారం చేయిస్తే ఈ దుష్ప్రచారాన్ని నమ్మి ప్రజలు ఓట్లు వేస్తారనే ఆశతో బీజేపీ ఉన్నట్టు కనిపిస్తోందన్నారు. గెలుస్తామని ఇంత గట్టి విశ్వాసం ఉంటే ప్రతిపక్ష రాజకీయ పార్టీల ప్రముఖులు, ముఖ్యమంత్రులు కేజ్రీవాల్, హేమంత్ సోరైన్ లాంటివారిని అరెస్టు చేయాల్సిన అవసరం ఏంటని ప్రశ్నించారు. ఎక్కడన్నా ఎవరన్నా బీజేపీకి ప్రమాదకరంగా ఉన్నారంటే ఈడీ వెళ్లి దాడులు చేస్తుందన్నారు. రాజకీయంగా వీరు తమకు వ్యతిరేకంగా ప్రచారం చేస్తే ప్రజలు ఓట్లు వేయరనే భయంతోనే బీజేపీ ఎన్నికల ముందు ఈ అరెస్టులు చేయిస్తున్నదన్నారు. మాట వరసకు అవినీతిపరులనుకున్నా ఎన్నికలయ్యాక అరెస్టు చేయొచ్చు కదా? అని ప్రశ్నించారు. లోక్‌సభ ఎన్నికల్లో సీపీఐ(ఎం) తరపున పోటీ చేస్తున్న థామస్ ఐజాక్ గతంలో మంత్రిగా ఉన్నప్పుడు మౌలిక సదుపాయాల కల్పన కోసం ఆర్బీఐ అనుమతితో విదేశాల నుంచి రూ.6వేల కోట్ల మసాల బాండ్లు సేకరించి, విక్రయించారని విచారణ నిమిత్తం రావాల్సిందిగా ఈడీ నోటీసులు ఇచ్చిందన్నారు. ఐజాక్ కోర్టుకు వెళ్లడంతో ఎన్నికల తర్వాత విచారణ చేసుకోవచ్చుగా..? అని కోర్టు మొట్టికాయలు వేయాల్సి వచ్చిందని అన్నారు. పార్టీ ఖాతాల లెక్కలు చెప్పలేదని ఫెనాల్టీల మీద ఫెనాల్టీలు 2014 సంవత్సరం నుంచి వేసి కాంగ్రెస్ రూ.1700 కోట్లు, కేరళలో సీపీఐ(ఎం) గ్రామశాఖ అకౌంట్లో రూ.కోటి ఉంటే వాటిని లెక్కల్లో చూపలేదని ఫెనాల్టీగా రూ.16 కోట్లు చెల్లించాలని నోటీసులు ఇచ్చారని తెలిపారు. దీనిపైనా కోర్టు స్టే ఇచ్చిందన్నారు.

అభద్రతా భావంలో ఎన్డీఏ

బీజేపీ, ఎన్డీఏ పూర్తి అభద్రతా భావంలో పడిపోయి వ్యతిరేకంగా మాట్లాడే ప్రతిపక్ష పార్టీల నేతలపై కేసులు పెడుతూ.. భయభ్రాంతులకు గురిచేస్తూ పార్టీ మారేలా బీజేపీ ఒత్తిడి చేస్తోందని రాఘవులు విమర్శించారు.. సీట్లు, ఓట్లు వచ్చేటట్టయితే ఇతర పార్టీల నేతలను మార్పించటం ఎందుకని? ప్రశ్నించారు. బీజేపీ, ఎన్డీఏ ఓ వాషింగ్ మిషన్ అయిపోయిందని, మురికి గుడ్డలు ఎక్కడెక్కడుంటే వాటిని తెచ్చుకుంటుందన్నారు. లిక్కర్ స్కాంలో ఆరోపణలు ఎదుర్కొన్న వైసీపీ ఎంపీ శ్రీనివాసులరెడ్డిని టీడీపీలో చేర్చుకుని ఎన్డీఏ కూటమి తరపున టిక్కెట్ ఇవ్వడాన్ని ఏమనాలి? అని ప్రశ్నించారు. అవినీతిపరులను పోగు చేసి బీజేపీ గెలవాలని చూస్తుందని కేజ్రీవాల్ చేసిన వ్యాఖ్యలను ప్రస్తావించారు. ఈ దేశంలో ఎన్నికల బాండ్లు తీసుకోని ఏకైక పార్టీ సీపీఐ(ఎం) మాత్రమే అని అన్నారు. నీతినిజాయితీ గురించి మాట్లాడే బీజేపీ ఎన్నికల బాండ్లు అత్యధికంగా తీసుకుందన్నారు. క్విడ్‌ప్రోకో పద్ధతిలో ఎన్నికల బాండ్లు వస్తున్నాయని, ప్రపంచంలోనే అత్యంత అవినీతికి నిదర్శనం ఈ బాండ్లని సీపీఐ(ఎం) కోర్టులో వేసిందన్నారు. దానితోనే ఎన్నికల బాండ్లు చెల్లవని కోర్టు తీర్పు ఇచ్చిందన్నారు. ఇన్ని అవినీతికరచర్యలు చేసిన బీజేపీకి అవినీతి గురించి మాట్లాడే హక్కు ఎక్కడిందని అన్నారు.

అధికారం, ప్రతిపక్షంలో ఎవరుంటారనేది తమకు ముఖ్యం కాదన్నారు. దేశంలో ప్రజాస్వామ్యం బతకాలని, దాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. బ్రిటిష్‌వారి కాలం కంటే ఇప్పుడు భారతదేశంలో అసమానతలు ఎక్కువయ్యాయని ఫ్రాన్స్‌కు చెందిన ఓ సంస్థ చెప్పిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. దేశంలో రాజ్యాంగ మౌలిక విలువలను రక్షించుకోవాలని, ప్రజలు ఈ పోరాటంలో భాగస్వాములు కావాలని రాఘవులు పిలుపునిచ్చారు. తెలంగాణలో బీజేపీ ప్రమాదం ముంచుకొస్తోందని, మతోన్మాద వాతావరణాన్ని సృష్టించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. బీజేపీ రాష్ట్రంలో ఒక్క ఎంపీ స్థానం కూడా గెలవకూడదనే లక్ష్యంతో ముందుకెళ్తున్నామన్నారు. కాంగ్రెస్‌ను లౌకిక పార్టీగా అంగీకరిస్తున్నాం తప్ప ఆ పార్టీపై మోజు ఏమీ లేదన్నారు. తెలంగాణలో ఆ విజ్ఞత కాంగ్రెస్‌కు లేదన్నారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్, జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, కార్యదర్శివర్గ సభ్యులు పొన్నం వెంకటేశ్వర్లు, బొంతు రాంబాబు, వై.విక్రమ్, కళ్యాణం వెంకటేశ్వర్లు, చింతలచెర్వు కోటేశ్వరరావు, బుగ్గవీటి సరళ, మాచర్ల భారతి, భూక్యా వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

గిరిజనుల హక్కులపై మోడీ సర్కారు దాడి

• రాహుల్ గాంధీ

రాయ్‌పూర్ : కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఆదివాసీ పదం అర్థాన్ని మార్చేసిం దని, వారి హక్కులపై దాడిచేస్తోందని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ విమర్శించారు. కేంద్రంలో తమ పార్టీ అధికారంలోకి వస్తే.. దేశవ్యాప్తంగా కులగణన చేపడతామని తెలిపారు. ఛత్తీస్‌గఢ్ బస్తర్ జిల్లాలో శనివారం కాంగ్రెస్ అభ్యర్థి ఖవాసి లక్మాకు మద్దతుగా నిర్వహించిన ర్యాలీలో ఆయన ప్రసంగించారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము గిరిజన మహిళ అయినందున అయోధ్యలో బాలరాముడి ప్రతిష్టాపన కార్యక్రమానికి రాకుండా అడ్డుకున్నారని, బీజేపీ మనస్తత్వానికి ఈ ఘటన అద్దం పడుతుందని అన్నారు. గిరిజనులను ఆదివాసీలని అందరూ పిలుస్తారని, మోడీ వనవాసి అని పిలుస్తున్నారని చెప్పారు. ఆదివాసీ అంటే నీరు, అడవి, భూమిపై హక్కులు కలిగి ఉంటారని, వనవాసి అంటే అడవుల్లో జీవించే వారనే అర్థమని అన్నారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్‌లు మతం, గిరిజనుల సిద్ధాంతాలు, చరిత్రపై దాడి చేస్తున్నాయని విమర్శించారు. గిరిజనుల భూములను బీజేపీ బిలియనీర్లకు కట్టబెడుతోందని అన్నారు. మోడీ పాలనలో 22 మంది వ్యాపారవేత్తలు 70 కోట్ల మంది భారతీయులకు సమానమైన సంపాదనను కూడబెట్టారని విమర్శించారు.

అణగారిన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్



నవతెలంగాణ-హైదరాబాద్ డెస్క్/అంబర్‌పేట్

బాబా సాహెబ్ అంబేద్కర్.. పరిచయం అవసరం లేని పేరు. అణచివేతకు గురవుతున్న వర్గాలకు ఆశాజ్యోతిగా నిలిచిన పేరు. ఇప్పటికీ రాజకీయంగా, సామాజికంగా, సాంస్కృతికంగా, విద్యాపరంగా వివక్షకు గురవుతున్న వర్గాలకు ఆదరవుగా నిలు స్తున్న పేరు అంబేద్కర్. న్యాయ కోవిదుడిగా, స్వతంత్ర భారత దేశ తొలి న్యాయశాఖ మంత్రిగా, రాజ్యాంగ నిర్మాతగా, సామా జిక ఉద్యమ కారుడిగా దేశ ప్రజలకు ఎనలేని సేవలందించిన బీమ్‌రావ్ రాంజీ అంబేద్కర్ జయంతి నేడు. ఈ సందర్భంగా అంబేద్కర్‌పై ప్రత్యేక కథనం.

అంబేద్కర్ బాల్యం

భీమ్‌రావ్ రామ్‌జీ అంబేద్కర్ భారతదేశంలోని మధ్యప్రదేశ్ లోని మోవ్‌లోభీమాబాయి, రాంజీ దంపతులకు 14వ కుమారు డిగా 1891 ఏప్రిల్ 14వ తేదీన జన్మించారు. అంబేద్కర్ తండ్రి రాంజీ ఆర్మీలో సుబేదార్‌గా పని చేసేవారు. అంబేద్కర్ పాఠశాలలో చదువుకునేటప్పుడు అతనితో పాటు ఇతర దళిత విద్యార్థులను అంటరానివారిగా పరిగణించేవారు. తనతో పాటు ఇతర దళిత విద్యార్థులను ఏమీ ముట్టుకో నివ్వకపోవడంతో ప్యూన్ సహాయంతో నీళ్ల తాగేవాడు. 1894 లో ఆర్మీ నుంచి అంబేద్కర్ తండ్రి రిటైర్ అయ్యారు. ఆ తరు వాత వారి కుటుంబం సతారాకు వెళ్లింది. ఆ తరువాత కొద్ది రోజులకే అంబేద్కర్ తల్లి భీమాబాయి కన్నుమూశారు. సతారా లో స్థానిక పాఠశాలలో అంబేద్కర్ చేరారు. అయితే, ఈ పాఠశాలలోనూ అంబేద్కర్‌కు కుల వివక్షతప్పలేదు. అనం తరం వారి కుటుంబం బొంబాయికి వలస వెళ్లింది. 1906లో అంబేద్కర్‌కు, తన 15 ఏండ్ల వయస్సులో 9 ఏండ్ల రమాబాయితో వివాహం జరిగింది. అంబేద్క ర్‌కు 21 ఏండ్ల వయస్సు ఉన్నప్పుడు తండ్రి రాంజీ సత్పాల్ మరణించారు.

విద్యాభ్యాసం

తన సోదరులు మరియు సోదరీమణులందరిలో అంబే ద్కర్ మాత్రమే పరీక్షలో ఉత్తీర్ణత సాధించి ఉన్నత పాఠశాలకు వెళ్ళాడు. తరువాత 1908లో ఎల్ఫిన్‌స్టోన్ హై స్కూల్ నుంచి అంబేద్కర్ మెట్రిక్యులేషన్ పూర్తి చేశారు. 1912లో బొంబాయి యూనివర్సిటీ నుంచి ఆర్థిక శాస్త్రం, రాజనీతి శాస్త్రం పాఠ్యాంశాలుగా డిగ్రీ పూర్తి చేశారు. అనంతరం బరోడా రాష్ట్ర ప్రభుత్వంలో అంబేద్కర్ ఉద్యోగం పొందాడు. 1913లో, సాయాజీరావు గైక్వాడ్ శ్రీ ద్వారా మూడేండ్ల స్కాలర్‌షిప్ లభించడంతో ఆయన అమెరికాకు వెళ్లారు న్యూయార్క్‌లోని కొలంబియా యూనివర్సిటీలో చేరారు. ఎకనమిక్స్‌లో 'భారతీయ ప్రాచీన వాణిజ్యం' టైటిల్‌తో థీసిస్ సమర్పించి మాస్టర్స్ డిగ్రీ పొందారు. 1916లో లండన్ స్కూల్ ఆఫ్ ఎకనమిక్స్ లో చేరారు. అక్కడ 'రూపాయి సమస్యలు.. కారణాలు, పరిష్కారాలు' అనే సబ్జెక్ట్‌పై పీహెచ్‌డీలో చేరారు. ఆ తరు వాత భారత్ వచ్చి బొంబాయిలోని సిడెన్హమ్ కళాశాలలో పొలిటికల్ ఎకానమి ప్రొఫెసర్‌గా విధుల్లో చేరారు. అందుకు బొంబాయి గవర్నర్ లార్డ్ సిడెన్హమ్ సహ కరించారు. ఆ తరువాత సొంత ఖర్చులతో 1920లో మళ్లీ ఇంగ్లండ్ వెళ్లి లండన్ యూనివర్సిటీ నుంచి డీ.ఎస్సీ పట్టా పొందారు. అనంతరం జర్మనీలోని బాన్ యూనివర్సిటీలో ఎకనమిక్స్ చదివారు. 1927లో కొలంబి యా వర్సిటీ నుంచి ఎకనమిక్స్‌లో పీహెచ్‌డీ పట్టా పొందా రు. అంబే ద్కర్ న్యాయశాస్త్రం, ఆర్థిక శాస్త్రం, రాజకీయ శాస్త్రంలో తన పరిశోధనలకు పండితుడిగా ఖ్యాతిని పొందాడు.

అంటరానితనానికి వ్యతిరేకంగా పోరాటం

భారతదేశంలో అంటరానితనానికి వ్యతిరేకంగా 1927లో అంబేద్కర్.. మహా ఉద్యమాన్ని ప్రారంభిం చారు. మంచినీరు, దేవాలయాల ప్రవేశం కోసం పెద్దఎత్తున పోరాటాన్ని కొనసాగించి మహద్‌లో మంచినీటి సత్యాగ్రహాన్ని ప్రారంభించాడు. దేశంలో కులవ్యవస్థకు పునాదులు వేసిన సామాజిన అసమా నతలకు మూలమైన మనుస్మృతిని వేలాదిమంది అనుచరులతో కలిసి 1927, డిసెంబర్ 25న తగల బెట్టాడు. 1930లో 15వేలమంది వాలంటీర్ల సహాయంతో కలరామ్ దేవాలయ ఉద్యమాన్ని ప్రారంభించి మిలటరీ బ్యాండ్ స్కౌట్ గ్రూప్, మహిళలంతా కలిసి క్రమశిక్షణగా ఈ ఉద్యమాన్ని చేసి మొదటిసారి దేవున్ని దర్శించుకున్నారు.

రాజకీయాల్లోకి

1935లో ముంబైలోని ప్రభుత్వ న్యాయకళాశాల ప్రిన్సిపాల్‌గా అంబేద్కర్ నియమితులై యూనివర్సిటీ ఆఫ్ ఢిల్లీ గవర్నింగ్ బాడీ చైర్మెన్‌గా పనిచేశారు. అనంతరం 1936లో ఇండిపెండెంట్ లేబర్ పార్టీని స్థాపించి 1937 బొంబాయి సెంట్రల్ లెజిస్లేటివ్ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీచేశారు. అనంతరం ఆ పార్టీని షెడ్యూల్డ్ క్యాస్ట్ ఫెడరేషన్‌గా మార్చారు. స్వాతంత్ర్యానంతరం ఏర్పడిన నెహ్రూ ప్రభుత్వంలో న్యాయశాఖ మంత్రిగా తన ప్రతిభను నిరూపించుకున్నారు.

రాజ్యాంగ ముసాయిదా కమిటీకి చైర్మెన్‌గా..

అంబేద్కర్ భారతదేశ స్వాతంత్ర్య ప్రచారం, చర్చలలో పాల్గొన్నారు. స్వాతంత్ర్యం తరువాత, అతను భారత రాజ్యాంగ ముసాయిదా కమిటీకి చైర్మె న్ అయ్యాడు. స్వతంత్ర భారత దేశ రాజ్యాంగాన్ని రూపొందించే బృహత్తర బాధ్యతను కాన్‌స్టిట్యుయెంట్ అసెంబ్లీ అంబేద్కర్‌కు అప్పగించింది. కాన్‌స్టిట్యూషన్ డ్రాఫ్టింగ్ కమిటీకి చైర్మెన్‌గా అంబేద్కర్‌ను నియమిం చారు. అనంతరం స్వతంత్ర భారతదేశ తొలి న్యాయ శాఖ మంత్రిగా అంబేద్కర్ సేవలం దించారు. సమా జంలోని అన్ని వర్గాలు సమానమయ్యేందుకు రాజ్యాంగం ప్రాతిపదిక కావాలని అంబేద్కర్ కోరుకు న్నారు. అలాగే రాజ్యాంగాన్ని రూపొం దించారు. షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల వారికి విద్య, ఉద్యోగాల్లో, సివిల్ సర్వీసెస్‌లో రిజర్వేషన్లు కల్పించారు. అంబేద్కర్ 1956లో బౌద్ధమ తంలోకి మారాడు. అప్పట్లో అందరినీ సమానంగా చూసిన మతం బౌద్ధమే కావడంతో ఆయన ఆ నిర్ణయం తీసుకున్నారు. 1948లో అంబేద్కర్ మధుమేహం బారిన పడి ఏడేండ్ల పాటు పోరాటం చేసి డిసెంబర్ 6 1956న తన ఇంట్లో నిద్రలోనే కన్నుమూశారు. కాగా, ప్రతి ఏడాది ఏప్రిల్ 14న అంబేద్కర్ జయంతి వేడుకలు దేశ విదేశాల్లో నిర్వహిస్తారు.

అంబేద్కర్ మాటలు

మీ బానిసత్వాన్ని మీరే పోగొట్టుకోవాలి.. అందుకే దేవుడి మీద కానీ, మహానుభావుల మీద కానీ.., ఆధారపడొద్దు.

ఎంత ఎక్కువ కాలం బతికామన్నది కాదు.. ఎంత గొప్పగా జీవించామన్నదే ముఖ్యం.

దేశం అభివృద్ధి చెందడమంటే.., అద్దాల మేడలు, రంగుల గోడలు కాదు, పౌరుని నైతికాభివృద్ధే నిజమైన దేశాభివృద్ధి.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

నవతెలంగాణ

బిజినెస్

భారత రియాల్టీపై విదేశీ ఇన్వెస్టర్ల అనాసక్తి

- పెట్టుబడుల్లో 55 శాతం పతనం
- వెస్టియన్ రిపోర్ట్



న్యూఢిల్లీ : భారత రియల్ ఎస్టేట్ రంగంపై విదేశీ ఇన్వెస్టర్లు అనాసక్తిగా ఉన్నారు. ఈ రంగంలో ప్రస్తుత ఏడాది జనవరి నుంచి మార్చి కాలంలో 55 శాతం పతనంతో 552 మిలియన్ డాలర్ల (రూ.4600 కోట్లు)పెట్టుబడులు మాత్రమే పెట్టారని గ్లోబల్ ప్రాపర్టీ కన్సల్టెంట్ వెస్టియన్ ఓ రిపోర్ట్‌లో తెలిపింది. 2023 ఇదే త్రైమాసికంలో 1.23 బిలియన్ డాలర్ల (రూ.10వేల కోట్లు) పెట్టుబడులు నమోదయ్యాయి. 2024 మార్చి త్రైమాసికంలో స్టాక్ మార్కెట్లలో ఈ విభాగంలో ఏకంగా 99 శాతం పతనంతో 11 మిలియన్ డాలర్ల పెట్టుబడులు చోటు చేసుకున్నాయి. ఈ విభాగంలో గతేడాది ఇదే త్రైమాసికంలో 791.4 మిలియన్ డాలర్ల విదేశీ నిధులు నమోదయ్యాయి. మరోవైపు గత జనవరి- మార్చితో ముగిసిన త్రైమాసికంలో దేశీయ ఇన్వెస్టర్లు రియాల్టీ సూచీల్లో 21 శాతం వృద్ధితో 541.1 మిలియన్ల పెట్టుబడులు పెట్టారు. అంతర్జాతీయంగా సూక్ష్మ ఆర్థిక పరిస్థితులు, భౌగోళిక ఆందోళనలు, అనిశ్చితి నేపథ్యంలో విదేశీ ఇన్వెస్టర్లు పెట్టుబడుల అంశంలో అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారని వెస్టియన్ సిఇఒ శ్రీనివాస్ రావు పేర్కొన్నారు. గడిచిన మార్చి త్రైమాసికంలో వాణిజ్య ఆస్తులపై అత్యధికంగా 231.6 మిలియన్ల పెట్టుబడులు పెట్టారు. గతేడాది ఇదే సమయంలో ఏకంగా 484.8మిలియన్ల పెట్టుబడులు నమోదయ్యాయి.

హెచ్‌పి నుంచి కొత్త ఎఐ ల్యాప్‌టాప్‌లు



హైదరాబాద్ : ప్రముఖ కంప్యూటర్ల తయారీదారు హెచ్‌పి కొత్తగా కృత్రిమ మేథా (ఎఐ)తో కూడిన ల్యాప్‌టాప్‌లను విడుదల చేసింది. శనివారం హైదరాబాద్‌లో ఒమెన్ ట్రాన్సెండ్14, హెచ్‌పి ఎన్వీ ఎక్స్360 14 మోడళ్లను హెచ్‌పి ఇండియా కన్స్యూమర్ అండ్ గేమింగ్ పిసి హెడ్ గణేష్ టి ఆవిష్కరించారు. వీటి ధరలను వరుసగా రూ.1,74,999, రూ.99,999గా నిర్ణయించామన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ ల్యాప్‌టాప్‌లు మరింత వేగంగా, సమర్థంగా పనిచేయడానికి వాటిలో ఎఐ ఫీచర్లను జోడించామన్నారు. హెచ్‌పి ఎన్‌పియు ఫీచర్‌తో ఇవి వేగంగా, సమర్థంగా పనిచేస్తూ వినియోగదారుల అవసరాలను తీరుస్తాయన్నారు. ఒమెన్ ట్రాన్సెండ్14 విండోస్ 11 హోం ఆపరేటింగ్ సిస్టమ్, ఇంటెల్ కోర్ ఆల్ట్రా 9 ప్రాసెసర్, 14 అంగుళాల డిస్‌ప్లే, 11.5 గంటల బ్యాటరీ బ్యాకప్, ఎన్‌వీడియా జిఇఫోర్స్ ఆర్‌టిఎక్స్ 4060 గ్రాఫిక్‌కార్డుతో లభిస్తుందన్నారు. హెచ్‌పి ఎన్వీఎక్స్ 360 14 4జిబి గ్రాఫిక్ మెమరీ కెపాసిటీ, ఇంటెల్ 7 ప్రాసెసర్, 1టిబి ఎస్‌ఎస్‌డి, 16 జిబి ర్యామ్‌తో అందుబాటులోకి తెచ్చామన్నారు.

గ్రాన్యూల్స్ విశాఖ యూనిట్‌లో ఎఫ్‌డిఎ తనిఖీలు



హైదరాబాద్ : ప్రముఖ ఔషధ ఉత్పత్తుల కంపెనీ గ్రాన్యూల్స్ ఇండియాకు చెందిన విశాఖపట్నం అనకాపల్లిలోని యూనిట్‌లో అమెరికా ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ (యుఎస్ ఎఫ్‌డిఎ) తనిఖీలు పూర్తి చేసింది. ఏప్రిల్ 8 నుంచి 12వ తేదీ మధ్య విజయవంతంగా తనిఖీలు పూర్తి చేసిందని గ్రాన్యూల్స్ పేర్కొంది. 483 పరిశీలనలతో జీరో అని తేలిందని వెల్లడించింది. ఈ ఆడిట్ ఆంకాలజీ, నాన్ ఆంకాలజీ ఉత్పత్తుల కోసం యాక్టివ్ ఫార్మాస్యూటికల్ ఇంగ్రిడియంట్స్ (ఎపిఐ), ఫార్ములేషన్స్ (ఎఫ్‌డిలు) కోసం ప్రీ అప్రూవల్ ఇన్‌స్పెక్షన్ (పిఎఐ), సిజిఎంపి ఆడిట్‌కు ఉద్దేశించినవని గ్రాన్యూల్స్ ఇండియా ఎండి కృష్ణ ప్రసాద్ తెలిపారు. తమ యూనిట్‌కు జీరో అబ్జర్వేషన్ సర్టిఫికెట్ లభించడమంటే అధిక నాణ్యత ప్రమాణాలు, అత్యుత్తమ ప్రపంచ ప్రమాణాలతో పోల్చదగినదన్నారు. మరిన్ని ఆరోగ్య సంరక్షణను మెరుగుపరిచే ఉత్పత్తులను తయారు చేస్తూ ముందుకు సాగుతామని తెలిపారు.

ఎఫ్‌డిలపై శ్రీరామ్ ఫైనాన్స్ వడ్డీ రేట్ల పెంపు



హైదరాబాద్ : వివిధ కాలపరిమితుల ఫిక్స్‌డ్ డిపాజిట్లపై వడ్డీ రేట్లను సవరించినట్లు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ తెలిపింది. పలు ఎఫ్‌డిలపై 0.05 శాతం నుంచి 0.20 శాతం వరకు వడ్డీ రేట్లను పెంచినట్లు పేర్కొంది. డిపాజిట్, రెన్యువల్ సమయంలో 60 సంవత్సరాలు లేదా అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న పెట్టుబడిదారులు సంవత్సరానికి 0.50 శాతం అదనపు వడ్డీని పొందుతారని తెలిపింది. మహిళా పెట్టుబడిదారులకు ఏడాదికి 0.10 శాతం అదనపు వడ్డీని అందిస్తున్నట్లు పేర్కొంది. ఎఫ్‌డిలపై గరిష్ఠంగా 9.40 శాతం గరిష్ఠ వడ్డీ పొందవచ్చని తెలిపింది.

భారత్‌లోకి ఎలన్ మస్క్ ఇంటర్నెట్ కంపెనీ..!



న్యూఢిల్లీ : ఎలన్ మస్క్‌కు చెందిన శాటిలైట్ ఇంటర్నెట్ సేవల సంస్థ స్టార్‌లింక్ భారత్‌లో ప్రవేశానికి ప్రయత్నిస్తోందని సమాచారం. టెస్లా కంపెనీ ప్రవేశానికి అనుకూలంగా ఇటీవల కేంద్రం విద్యుత్ వాహనాల పాలసీని రూపొందించిన విషయం తెలిసిందే. ఇక్కడ ప్లాంట్ పెట్టడానికి టెస్లా అధినేత ఎలన్ మస్క్ ఏప్రిల్ 21న భారత్‌కు రానున్నారు. టెస్లా ప్లాంట్ సహా స్టార్‌లింక్ అంశమై అధికారులతో చర్చించనున్నారు. శాటిలైట్ ఇంటర్నెట్ యూనిట్‌కు సంబంధించి లైసెన్స్ ప్రక్రియ ఇప్పటికే టెలికమ్యూనికేషన్స్ విభాగం(డిఓటి) పరిశీలనలో ఉంది. ఇటీవల శాటిలైట్ కమ్యూనికేషన్ సేవల కోసం లెటర్ ఆఫ్ ఇంటెంట్ (ఎల్‌ఓఐ), ట్రయల్ స్పెక్ట్రమ్‌పై పని చేసేందుకు డిఓటి అనుమతులు కూడా ఇచ్చింది. స్టార్‌లింక్‌కు అనుమతులిస్తే.. ఎయిర్‌టెల్, జియోకు గట్టి పోటీ ఎదురు కానుంది. ప్రముఖ ఇ-కామర్స్ సంస్థ అమెజాన్ సైతం శాటిలైట్ ఇంటర్నెట్ సేవల కోసం దరఖాస్తు చేసుకుంది.

నవతెలంగాణపై స్పందన
ఫోన్ చేయాల్సిన నంబరు : 9490099016

పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. నవతెలంగాణలో మీకు నచ్చిన, నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తెస్తే.. పత్రికకు మరింత పదునుపెట్టే వీలుంటుంది. ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం 6 గంటలవరకూ పత్రికపై మీ అభిప్రాయాలను 9490099016కు తెలియచేయవచ్చు. మీరు చెప్పేది స్పష్టంగా, సూటిగా, క్లుప్తంగా ఉండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే మా అడ్రస్ : స్పందన, నవతెలంగాణ తెలుగు డైలీ, ఎం.హెచ్ భవన్, ప్లాట్ నెం.21/1, ఆజామాబాద్, ఆర్టీసీ కళ్యాణ మండపం దగ్గర, బాగ్‌లింగంపల్లి, హైదరాబాద్ - 20.

బీజేపీ, కాంగ్రెస్ దొందూ దొందే

త్యాగాల పునాదుల మీద తెలంగాణ సాధించుకున్నాం

10 ఏండ్ల అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లాలి : మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు



నవ తెలంగాణ -దౌల్తాబాద్

ప్రజల్ని ఆదుకోవడంలో కేంద్రంలోని బీజేపీ, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వాలు దొందూ దొందేనని, ఆ రెండు పార్టీలను పార్లమెంట్ ఎన్నికల్లో చిత్తుగా ఓడించి బుద్ధి చెప్పాలని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే టి. హరీశ్‌రావు అన్నారు. సిద్దిపేట జిల్లా దౌల్తాబాద్‌లో జరిగిన నియోజకవర్గ స్థాయి బీఆర్‌ఎస్ యువజన విభాగం సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 10 ఏండ్లుగా కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ దేశానికి చేసిందేమీ లేదన్నారు. ఏటా 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన మాట ఏమైందని ప్రశ్నించారు. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించకుండా దేశంలో నిరుద్యోగ సైన్యాన్ని పెంచిన మోడీకి పార్లమెంట్ ఎన్నికల్లో ఎందుకు ఓటు వేయాలో చెప్పాలన్నారు.

పేదల సంక్షేమాన్ని విస్మరించి పెద్దల లాభాలు చేకూర్చడం తప్ప మోడీ చేసిందేమీ లేదన్నారు. మాయ మాటల రఘునందన్ గురించి దుబ్బాక ప్రజలకు తెలుసన్నారు. రాష్ట్రంలో ఆరు గ్యారంటీల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ వంద రోజుల పాలనలో చేసిందేమీలేదన్నారు. ధాన్యానికి రూ.500 బోనస్ ఇస్తామని రైతుల్ని గాలికి వదిలేసిన కాంగ్రెస్‌కు రైతులు ఎందుకు ఓటు వేయాలన్నారు. మిరుదొడ్డిలో మహిళా రైతులతో మాట్లాడితే మార్కెట్లో పోసిన ధాన్యాన్ని ఎవ్వరూ కొనడంలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారని అన్నారు.

మహాలక్ష్మి ద్వారా మహిళలకు ఇస్తామన్న రూ.2500, నిరుద్యోగ భృతి వంటి హామీల పరిస్థితి ఎండమావిగా మారిందన్నారు. జాయింట్ కలెక్టర్, కలెక్టర్‌గా పనిచేసిన పి వెంకట్రామరెడ్డి మెదక్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలందరికీ సుపరిచితుడన్నారు. త్యాగాల పునాదుల మీద తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామని, దానిని కాపాడుకోవాల్సిన అవసరం అందరిపైనా ఉందన్నారు. రాష్ట్రంలో బీఆర్‌ఎస్ హయాంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. సమావేశంలో ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి, మెదక్ బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట్రాంరెడ్డి, టీ ఎస్ రెడ్కో చైర్మన్ వై సతీష్ రెడ్డి, సీనియర్ నాయకులు మనోహర రావు, రొట్టె రాజమౌళి పంతులు, నమిలే భాస్కరాచారి, కత్తి కార్తీక, యూత్ నాయకులు సురేష్ గౌడ్, శేఖర్ గౌడ్, మహేష్ రెడ్డి పాల్గొన్నారు.

పిచ్చికుక్కల స్వైరవిహారం

- వృద్ధులకు, పశువులకు తీవ్ర గాయాలు




నవతెలంగాణ-నడికూడ

వరంగల్ జిల్లాలోని నడికూడ మండలంలోని సర్వాపూర్ గ్రామంలో పిచ్చికుక్కలు స్వైర విహారం చేస్తూ పశువులు, వృద్ధులపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచాయి. ఈ సంఘటన శనివారం జరిగింది. స్థానికులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. పిచ్చికుక్కల దాడిలో గాయపడిన అన్నబోయిన బుచ్చమ్మ (90), భోగి ఎల్లమ్మ (75)లను వెంటనే పరకాలలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే, వ్యాక్సిన్ అందుబాటులో లేకపోవడంతో తీవ్రంగా గాయపడిన బుచ్చమ్మను వరంగల్‌లోని ఎంజిఎం ఆసుపత్రికి, ఎల్లమ్మను కమలాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కుక్కలు అన్నబోయిన మల్లయ్య పశువులపైనా దాడి చేసి గాయపరిచాయి. అయితే రెండు నెలలక్రితం కుక్కలు వృద్ధులపైనా, చిన్నపిల్లలపైనా, పశువులపై దాడి చేసి గాయపరిచినా అధికారులు పట్టించుకున్న దాఖలాలు లేవు. సర్వాపూర్, కౌకొండ గ్రామాలలో ఐదు పశువులు మృతిచెందాయి. సర్వాపూర్‌లో గత సంవత్సరం నుండి వింత రోగాలతో కుక్కలు స్కిన్ ఇన్ఫెక్షన్లతో భయంకరంగా కనిపిస్తున్నాయి. ఇప్పటివరకు సంబంధిత అధికారులు పట్టించుకున్న దాఖలాలు లేవు.ఈ కుక్కల దాడితో గ్రామస్తులు భయాందోళనకు గురవుతున్నారు. పది రోజులు ఆగితే పాఠశాలలకు సెలవులు ప్రకటిస్తారు. ఈ పిచ్చికుక్కల దాడి నుండి పిల్లలను ఎలా రక్షించుకోవాలని తల్లిదండ్రులు కూడా జంకుతున్నారు. ఇప్పటికైనా అధికారులు చొరవ తీసుకొని గ్రామాలలో కుక్కలు లేకుండా చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

తాగునీటికి దక్షిణ మధ్య రైల్వే సన్నాహాలు

- జోన్‌లోని 170 స్టేషన్లలో 468 వాటర్ కూలర్లు
- డివిజనల్ స్థాయిలోనూ నిరంతర పర్యవేక్షణ

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

దక్షిణ మధ్య రైల్వే వేసవికాలం నేపథ్యంలో ప్రయాణీల దాహార్తిని తీర్చేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నది.తమ నెట్‌వర్క్‌లోని అన్ని స్టేషన్లలో తాగునీటిని అందించేందుకు సన్నాహాలు చేస్తున్నది.వేసవి కాలం,అధిక వడ గాల్పుల వీస్తున్న తరుణంలో జోన్‌వ్యాప్తంగా తాగునీటి అవసరాలపై దృషిపెట్టింది.ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తున్నది.తద్వారా రైలు ప్రయాణీకు లకు అవసరమైన మేరకు తాగు నీరు అందుబాటులో ఉండేలా జాగ్రత్తలుచ చేపట్టింది.అధికారులు, సిబ్బంది బందాలుగా ఏర్పాటు చేసి, నిబంధనలకు అనుగుణంగా ప్రయాణీకులకు స్వచ్ఛమైన తాగునీటిని అందించడానికి మండల, డివిజనల్ స్థాయిల్లో ముమ్మర ఏర్పాట్లు జరుగుతున్నాయి.ఇంజినీరింగ్, ఎలక్ట్రికల్ విభాగాల పర్యవేక్షకులతో సంయుక్త సమావేశాలు నిర్వహిస్తున్నారు తద్వారా అన్ని స్టేషన్లలోనూ నీటి అవసరాలు,సరఫరా తదితర అంశాలపై సమీక్షిస్తున్నారు. అత్యవసర పరిస్థితులు ఉత్పన్నమైతే ఇబ్బంది రాకుండా ముందస్తుగా అదనపు ఏర్పాట్లు చేస్తున్నారు. మండలంలోని 170 స్టేషన్లలో ఇప్పటికే 468 చల్లటి నీటి కూలర్లు అందుబాటులోకి తెచ్చారు.

డివిజనల్ సెంట్రల్ కంట్రోల్ ఆఫీస్ ద్వారా 24 గంటలు పర్యవేక్షణా వ్యవస్థను సైతం ఏర్పాటు చేశారు.సమస్య తలెత్తితే కేంద్ర నియంత్రణ ద్వారా సంబంధిత సూపర్‌వైజర్ల ద్వారా చర్యలు తీసుకుంటున్నారు.నాణ్యమైన నీటి సరఫరా కోసం ఎప్పటికప్పుడు పరీక్షలు సైతం నిర్వహిస్తున్నారు.వేగంగా నీటి సరఫరా జరిగేలా చూస్తున్నారు.

ప్రధాన స్టేషన్లల్లో తాగునీరు ఎక్కువగా అందు బాటులో ఉంచుతున్నారు.స్టేషన్లలోని నీటి కుళాయిల మరమ్మత్తులు సైతం యుద్ధప్రాతిపదికన చేస్తున్నారు.ఇందుకోసం ప్రత్యేక బృందాలను సైతం ఏర్పాటు చేశారు. ప్లాట్‌ఫారాల్లోని కుళాయిలపై పర్యవేక్షణ ఉంటుంది.మంచినీళ్ల అందుబా టులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నారు.అవసరాలకు అనుగుణంగా ఏర్పాట్లు చేస్తున్నట్టు సౌత్ సెంట్రల్ రైల్వే ఇతర ప్రదేశాలలో, అన్ని నిల్వ ట్యాంకుల్లో తగిన నీటి లభ్యతను నిర్ధారించడానికి నిరంతరం పర్యవేక్షించ బడుతున్నాయి.భూగర్భ జలాలను పెంపొందించేందుకు ఆయా స్టేషన్లలో ఏర్పాటు చేసిన వర్షపు నీటి గుంతలను కూడా నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. ఈమేరకు శనివారం రైల్వే శాఖ ఒక ప్రకటన విడుదల చేసింది.

ఊరంతా విషాదం...

- ఈత కోసం చెరువులో మునిగి.. ముగ్గురు యువకుల మృతి


(ఫైల్)

(ఫైల్)


నవతెలంగాణ-మాక్లూర్

ఈత కోసం వెళ్లి ప్రమాదవశాత్తు చెరువులో మునిగి ముగ్గురు మృత్యువాత పడ్డారు. ఈ విషాదకర ఘటన నిజామాబాద్ జిల్లా మాక్లూర్ మండలం ఒడ్యాట్‌పల్లి శివారులో శనివారం చోటుచేసుకుంది. గ్రామస్తులు, పోలీసుల వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన కళ్లెం వెంకటేష్ (16), మహేష్ (20), నవీన్ (19) సాయితేజ నలుగురు యువకులు గ్రామ శివారులోని చెరువులో ఈత కొట్టేందుకు వెళ్లారు. అందులో నుంచి సాయితేజ అనే యువకుడు చెరువు కట్టపైనే ఉన్నాడు. చెరువులో వెళ్లిన వారు ఎక్కువ సేపు బయటకు రాలేదు. దీంతో అటుగా గేదెలు తీసుకొని వస్తున్న మృతుడు మహేష్ చిన్ననాన్నకు సాయితేజ విషయం వివరించారు. దీంతో గ్రామానికి చెందిన గజ ఈతగాళ్లను రంగంలోకి దించారు. గల్లంతైన యువకులకోసం వారు చెరువులోనే గాలిస్తున్న క్రమంలో తొలుత వెంకటేష్, మహేశ్ మృతదేహాలు లభ్యం కాగా.. ఆ తర్వాత నవీన్ మృతదేహం చివరికి లభ్యమైంది. ముగ్గురు యువకులు మృతిచెందడంతో కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఘటనా స్థలానికి పోలీసులు చేరుకొని పంచనామా నిర్వహించారు. మృతదేహాలను జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

రేపటినుంచి 'ఎస్ఏ-2' పరీక్షలు

- 23న బడులకు చివరి పనిదినం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఒకటి నుంచి తొమ్మిదో తరగతి విద్యార్థులకు సోమవారం నుంచి ఈనెల 22వ తేదీ వరకు సమ్మేటివ్ అసెస్‌మెంట్ (ఎస్ఏ-2) పరీక్షలు జరగనున్నాయి. ఉగాది, రంజాన్ పండుగల నేపథ్యంలో ఈనెల ఎనిమిది నుంచి ప్రారంభం కావాల్సిన ఈ పరీక్షల షెడ్యూల్‌ను పాఠశాల విద్యాశాఖ మార్పు చేసిన విషయం తెలిసిందే. అన్ని తరగతుల విద్యార్థులకూ ఉదయం పూట పరీక్షలను నిర్వహిస్తున్నారు. ఒకటి నుంచి ఏడో తరగతి విద్యార్థులకు ఉదయం తొమ్మిది నుంచి 11.30 గంటల వరకు పరీక్షలు జరుగుతాయి. ఎనిమిదో తరగతి విద్యార్థులకు ఉదయం తొమ్మిది నుంచి 11.45 గంటల వరకు, తొమ్మిదో తరగతి విద్యార్థులకు ఉదయం తొమ్మిది నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహిస్తారు. ఎనిమిదో తరగతి విద్యార్థులకు ఫిజికల్ సైన్స్ పరీక్ష ఈనెల 20న ఉదయం తొమ్మిది నుంచి 11.45 గంటల వరకు, బయలాజికల్ సైన్స్ పరీక్ష అదేరోజు మధ్యాహ్నం 12.30 నుంచి 3.15 గంటల వరకు ఉంటుంది. తొమ్మిదో తరగతి విద్యార్థులకు ఫిజికల్ సైన్స్ పరీక్ష ఈనెల 20న ఉదయం తొమ్మిది నుంచి 10.30 గంటల వరకు, బయలాజికల్ సైన్స్ పరీక్ష ఉదయం 10.45 నుంచి మధ్యాహ్నం 12.15 గంటల వరకు నిర్వహిస్తారు. జవాబుపత్రాలను మూల్యాంకనం చేసి ఈనెల 23న ఫలితాలను ప్రకటిస్తారు. అదేరోజు తల్లిదండ్రుల సమావేశాలను నిర్వహించి మార్కుల రికార్డులపై వారి సంతకాలను తీసుకోవాల్సి ఉంటుంది. రాష్ట్రంలోని ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రయివేటు పాఠశాలలకు ఈనెల 23న చివరి పనిదినం. 24 నుంచి జూన్ 11 వరకు వేసవి సెలవులుంటాయి.

వరి ధాన్యం టెండర్లలో భారీ కుంభకోణం


- రెండు రోజుల్లో ఈడీ, సీబీఐకి ఫిర్యాదు : మాజీ ఎమ్మెల్యే ఏ .జీవన్ రెడ్డి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

వరి ధాన్యం టెండర్లలో రూ.1,450 కోట్ల భారీ కుంభకోణం జరిగిందని బీఆర్‌ఎస్ మాజీ ఎమ్మెల్యే ఏ.జీవన్ రెడ్డి ఆరోపించారు. శనివారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ బయట మార్కెట్లో ఉన్న ధరకన్నా తక్కువగా రూ.1,600కు కాంగ్రెస్ ప్రభుత్వం అమ్మిందని విమర్శించారు. ఈ కుంభకోణంపై రెండు రోజుల్లో ఈడీ, సీబీఐకి ఫిర్యాదు చేయనున్నట్టు వెల్లడించారు. వడ్ల కొనుగోలుకు కేంద్రం కమీషన్ కింద ఇచ్చే డబ్బులు ఎవరి చేతుల్లోకి వెళ్తున్నాయనే విషయంపై తన వద్ద ఆధారాలున్నాయని చెప్పారు. ఈ అవినీతిలో మోడీ సర్కార్ జోక్యం చేసుకొని దర్యాప్తు చేపట్టాలని డిమాండ్ చేశారు. బీఆర్‌ఎస్ సర్కార్ హయంలో వడ్లను ఎగుమతి చేస్తే, .రేవంత్ రెడ్డి సర్కార్ హయాంలో అవినీతి కరెన్సీని కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలకు ఎగుమతి చేస్తున్నారని విమర్శించారు. అధికారంలోకి వచ్చేందుకు ఎన్నికల ముందు రాష్ట్ర ప్రజలకిచ్చిన ఆరు గ్యారంటీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. పార్టీ ఫిరాయింపులపై నీతులు చెప్పిన రేవంత్ రెడ్డి, బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలను కాంగ్రెస్ పార్టీలో ఎందుకు చేర్చుకుంటున్నారని ప్రశ్నించారు.

హైదరాబాద్‌లో రెండు వేర్వేరు రోడ్డుప్రమాదాలు

- నలుగురు మృతి...ఐదుగురికి గాయాలు



నవతెలంగాణ-హయత్‌నగర్

హైదరాబాద్‌లో రెండు వేర్వేరు చోట్ల జరిగిన రోడ్డు ప్రమాదాల్లో నలుగురు మృతి చెందారు. వనస్థలిపురం, ఎల్‌బీనగర్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నల్గొండ జిల్లా మల్లెపల్లికి చెందిన ఇస్లావత్ ధన్ర శనివారం తెల్లవారుజామున టీఎస్ 05ఈ సీ 0123 నెంబర్ గల కారులో బీఎన్ రెడ్డి నుండి తుర్కయాంజల్‌కు వెళ్తున్నాడు. ఈ క్రమంలో సాగర్ హైవేపై గుర్రంగూడ వద్ద ఉన్న విపాసన ధ్యానకేంద్రం దగ్గర యూటర్న్ తీసుకుంటున్న సమయంలో డివైడర్ ఢీకొనడంతో కారు పల్టీలు కొట్టి అవతలి రోడ్డు మీద పడింది. అదే సమయంలో తుర్కయాంజల్ నుంచి బీఎన్ రెడ్డి వైపు వస్తున్న టీఎస్ 22టీ ఏ 0898గల కారు పల్టీలు కొట్టిన కారును ఢీకొట్టింది. దాంతో కారులో ఉన్న జగిత్యాల జిల్లాకు చెందిన బొల్లం ప్రణయ్ కుమార్(29), ప్రకాశం జిల్లాకు చెందిన కుంచాల రవీందర్ బాబు(30) అక్కడికక్కడే మృతి చెందారు. మరో ముగ్గురికి గాయాలయ్యాయి. అలాగే ఎల్‌బీనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో హాయత్‌నగర్ నుంచి గచ్చిబౌలిలోని ఏఐజీ హాస్పిటల్‌కు హాయత్ నగర్ నివాసి సుంకర మొగ్గయ్య(60), సడే వీరయ్య(49) క్యాబ్‌లో వెళ్తున్నారు. అయితే ప్రమాదవశాత్తు సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియం పక్కనే ఉన్న ప్రభుత్వ పెట్రోల్ బంక్ వద్ద ఆగి ఉన్న లారీని కారు ఢీకొట్టడంతో సుంకర మొగ్గయ్య, సడే వీరయ్య అక్కడికక్కడే చనిపోయారు. క్యాబ్ డ్రైవర్‌తో పాటు మరో వ్యక్తికి గాయాల య్యాయి. ఈ ఘటనలపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

కుక్కల దాడిలో చిన్నారి మృతి

అదేవిధంగా జీడిమెట్ల డివిజన్‌లోని గాయత్రినగర్‌లో దీపాలి(2) అనే చిన్నారిపై కుక్కలు దాడి చేయడంతో..ఆ పాప మృతిచెందినట్టు పోలీసులు తెలిపారు.

రాజ్యాంగమే తెలంగాణకు జీవం పోసింది..

- అంబేద్కర్ జయంతి సందర్భంగా సీఎం రేవంత్ నివాళులు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగమే తెలంగాణకు జీవం పోసిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఆయన స్ఫూర్తితోనే తమ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీలు, వెనుకబడిన తరగతుల అభ్యున్నతికి పాటుపడుతోందని తెలిపారు. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని సీఎం ఆయనకు ఘన నివాళులర్పించారు. రాజ్యాంగ నిర్మాతగా ఆయన దేశానికి చేసిన సేవలను స్మరించుకున్నారు. భారతావని భవిష్యత్తును ముందుగానే ఊహించి, దార్శనికతతో రాజ్యాంగాన్ని రూపొందించిన అంబేద్కర్ భావి తరాలకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. దేశ పురోగమనానికి ఆయన పునాదులు వేశారని నివాళులర్పించారు.

కాంగ్రెస్‌లో చేరిన మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్, పీఆర్టీయూటీఎస్ రాష్ట్ర మాజీ అధ్యక్షులు పేరి వెంకట్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వారికి శనివారం హైదరాబాద్‌లో కాంగ్రెస్ కండువాను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. విద్యారంగ, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమనీ, అండగా నిలబడేందుకే కాంగ్రెస్‌లో చేరామని వారి పేర్కొన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ప్రతినెలా మొదటి తారీకునే ఉద్యోగులకు వేతనాలు అందిస్తున్నందుకు సీఎంకు కృతజ్ఞతలు తెలిపారు. రానున్న కాలంలో ఉద్యోగులు, ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులు, ఏకీకృత సర్వీసు రూల్స్ సాధిస్తామని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బి మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌ను గెలిపించండి

- యూకే ఎన్నారై శాఖ విజ్ఞప్తి



నవతెలంగాణ-హైదరాబాద్

రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణలో బీఆర్‌ఎస్ అభ్యర్థులను గెలిపించాలని ఎన్నారై బీఆర్‌ఎస్ యూకే అధ్యక్షుడు అశోక్ , సలహా సంఘం వైస్‌చైర్మెన్ చంద్రశేఖర్ సిక్కా ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సంఘం యూకే కార్యవర్గ సమావేశం శనివారం లండన్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గడిచిన 100 రోజుల కాంగ్రెస్ పాలనలో విద్యుత్ సమస్యలు, నీళ్ల సమస్యలు ఉత్పన్నమయ్యాయని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఒక్క హామీ కూడా అమలుచేయకపోవడం పై ప్రజలు ఆగ్రహంతో ఉన్నారని గుర్తు చేశారు. ప్రజల పక్షాన నిలబడి పోరాడేది బీఆర్‌ఎస్ మాత్రమేనని అభిప్రాయపడ్డారు. పార్లమెంట్ ఎన్నికల్లో అన్ని నియోజికవర్గాల్లో బీఆర్‌ఎస్ అభ్యర్థుల్ని భారీ మెజారిటీతో పార్లమెంటుకు పంపాలని విజ్ఞప్తి చేశారు. సోషల్ మీడియా ప్రభావం అభ్యర్థుల గెలుపులో ఎంతో కీలకంగా మారిందని చెప్పారు. ఎన్నారై బీఆర్‌ఎస్ యూకే సోషల్ మీడియా వేదిక ద్వారా పార్టీకి ఎంతో సేవలందించిన సంగతి గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు నవీన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి రత్నాకర్ కడుదుల, కార్యదర్శి సత్యమూర్తి చిలుముల, ఎన్నారై బీఆర్‌ఎస్ నాయకులు రవి ప్రదీప్ పులుసు, అబ్దుల్ జాఫర్, వెంకట్‌రెడ్డి దొంతుల, సురేష్ గోపతి, వీర ప్రవీణ్ కుమార్, రమేష్ ఎసెంపెల్లి, రవి రేటినేని, సత్యపాల్ పింగిళి, పఠ్వీ రావుల, గణేష్ కుప్పలా, మధు యాదవ్ ఆబోతు తదితరులు పాల్గొన్నారు.

జగన్‌పై దాడికి కేటీఆర్ ఖండన

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఏపీ సీఎం జగన్‌పై జరిగిన దాడిని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్యంలో దాడులకు చోటు లేదని పేర్కొన్నారు. ఈ ఘటనను ఎన్నికల సంఘం సీరియస్‌గా తీసుకుంటుందని భావిస్తున్నట్టు తెలిపారు. ఇలాంటివి పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ఈసీని కోరారు.

కవిత అరెస్టుపై సీఎం స్పందించాలి

- బీజేపీ అధికార ప్రతినిధి రాణి రుద్రమ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ఎన్నికల వేళ ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ అరెస్టు అవసరమా? అని ప్రశ్నిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి లిక్కర్ స్కామ్‌లో కవిత అరెస్టు అవసరమా? లేదా? అనే దానిపై స్పందించాలని బీజేపీ అధికార ప్రతినిధి రాణి రుద్రమ డిమాండ్ చేశారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆమె మీడియాతో మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డికి జాతీయ రాజకీయాల పట్ల పూర్తిస్థాయి అవగాహన లేనట్లుగా కనిపిస్తోందని విమర్శించారు. ఐదు స్థానాల్లో గెలిచేందుకు బీఆర్‌ఎస్ పార్టీకి బీజేపీ సుపారీ ఇచ్చిందని దుష్ప్రచారం చేయడం రేవంత్‌రెడ్డికి తగదని సూచించారు. సుపారీ ఇచ్చి ఓటుకు నోటు కేసులో దొరికినవారే నేడు ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రి అవడం దురదృష్టకరమన్నారు.

నన్ను ఎదుర్కోలేకనే మీడియాకు లీకులు..తప్పుడు వార్తలు

- మెదక్ బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి, ఎమ్మెల్సీ పి.వెంకట్రామరెడ్డి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

తనను రాజకీయంగా ఎదుర్కొనే సత్తా లేకనే బీజేపీ, కాంగ్రెస్ నేతలు మీడియాకు లీకులు ఇచ్చి తప్పుడు వార్తలు రాయించి లబ్ది పొందాలని చూస్తున్నారని మెదక్ బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్సీ పి.వెంకట్రామరెడ్డి విమర్శించారు. ఈ మేరకు శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. గత ఎన్నికల్లో తాను పోటీ కూడా చేయలేదనీ, డబ్బులు తరలించినట్టు కట్టుకథ అల్లి అల్లటం బట్టకాల్చి మీద వేయడమేనని తెలిపారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు చేతులు కలిపి నన్ను ఓడించాలని దుష్ట పన్నాగం పన్నుతున్నాయని ఆరోపించారు. ప్రభుత్వ ఉద్యోగిగా, కలెక్టర్‌గా ప్రజలకు నిజాయితీగా సేవలందించానని తెలిపారు. ప్రజలకు మరింత సేవలు అందించడానికి ప్రత్యక్ష రాజకీయం లోకి వచ్చానని పేర్కొన్నారు.

బీజేపీ అంబేద్కర్‌ను ఎందుకు పొగుడుతుంది?



నాదెండ్ల శ్రీనివాస్
9676407140

దేశంలో ఎక్కడ చూసినా అంబేద్కర్ పేరు నేడు వినిపిస్తున్నది. అయితే వినిపించే వారెవరనుకున్నారు? భారతీయ జనతాపార్టీ అంబేద్కర్‌ను భుజాన వేసుకొని మోస్తున్నది. ఆ నేతలు అంబేద్కర్‌ను తెగ పొగిడేస్తున్నారు.అన్ని పార్టీలు,అందరు రాజకీయవాదులు అంబేద్కర్‌ను గౌరవిస్తుండగా ఇక కావాల్సిందేమున్నది? సామాజిక న్యాయం రాకేం చేస్తుంది? అనేవి నేటి ప్రశ్నలు.అయితే ఒకసారి జాగ్రత్తగా చరిత్రను పరిశీలిస్తే హిందూ మతం హింసతో జంతుబలులు చేస్తూ, యజ్ఞయాగాదులు జరుపుతూ వున్నా రోజులలోనే బౌద్ధం పుట్టింది.అహింసావాదాన్ని ప్రచారం చేసింది.సంఘంలో ఉన్న హెచ్చుతగ్గులు పోవాలని,స్త్రీ పురుషులు సమానం అనీ, మానవులంతా ఒకటేనని అన్నది.అందుకే ప్రజలు బౌద్ధాన్ని ఆరాధించారు.ఆదరించారు. అనుసరించారు.ఇక అప్పుడేం జరిగింది? హిందూ మతం పునరుద్ధరణ పేరిట,రాజుల సహాయంతో శంకరాచార్యులు మొదలైనవారు బౌద్ధాన్ని చంపేశారు.బౌద్ధ భిక్షువులను నాశనం చేసారు. బౌద్ధ ఆరామాలను కొన్నిచోట్ల దేవాలయాలుగా మార్చారు.అయినా బౌద్ధం పూర్తిగా నాశనం కాకపోయేసరికి,బుద్ధుడిని పొగడడం ప్రారంభించారు.నేడు అంబేద్కర్‌ను పొగిడినట్లే నాడు బుద్ధుడిని ఆకాశానికెత్తారు.తెలివిగా బుద్ధుడు కూడా దశావతారాల్లో ఒక్కడన్నారు. దేవుడు అనే భావనను దూరంపెట్టిన బుద్ధుడినే దేవుడిగా మార్చి కొలిచారే గానీ బుద్ధుడి భావాలు అమలు పరచలేదు.సమానత్వం అనే మూలభావాన్ని ఆచరించలేదు. అంతిమంగా బౌద్ధాన్ని పారదోలగలిగారు. మన దేశంలో బౌద్ధం నాశనంగావడం పునర్వికాసానికి,హేతువాదానికి, మానవ వాదానికి ప్రమాదంగా పరిణమించింది. కులాల హెచ్చుతగ్గులు మళ్లీ విజృంభించాయి.

> **బీజేపీ హఠాత్తుగా అంబేద్కర్ వర్ధంతులు,జయంతులు జరుపుతూ ఊరేగింపులు చేస్తుంటే ప్రయోజనం ఉండదు.అంబేద్కర్ కేవలం ద్వేషంతో,పగతో హిందువులలో అగ్రవర్ణాల వారిని,ముఖ్యంగా బ్రాహ్మణ ఛాందసులను తిట్టలేదు.సుదీర్ఘంగా పరిశోధించి,ప్రమాణాలతో విషయ పరిశీలన చేసి చూపారు.పరస్పర విరుద్ధ విషయాలను ఎత్తి ప్రస్తావించారు.మనువు తన ధర్మశాస్త్రంలో పేర్కొన్న అమానుష,క్రూర,ఘోర నియమాలు, నిషిద్ధాలు,అక్రమశిక్షలు,నిచ్చెనమెట్ల సమాజాన్ని బిగించిన తీరు చూపారు.అంటరానితనాన్ని శాస్త్రోక్తంగా సమర్థిస్తున్న ధర్మాలను అంబేద్కర్ చూపారు.ఇవేవీ తెలియనట్లు బీజేపీ నటిస్తోందా? లేక అవన్నీ మరచిపోదాం అంటోందా?**

బౌద్ధులకు, హిందువులకు జరిగిన పోరాటంలో అంటరానితనం పుట్టింది. సంస్కరణవాదులు ఎందరు పైపైన ప్రయత్నించినా,హిందూ సమాజంలోని దోషాల్ని తొలగించలేకపోయారు. ఈ దోషాలకు మూలాధారంగా పవిత్ర మత గ్రంథాలు, శాస్త్రాలు నిలిచాయి.వాటి జోలికి పోకుండా తలపెట్టిన సంస్కరణలు హిందూ మతాన్ని, వాటిలో దోషాల్ని తొలగించలేకపోయాయి. 20వ శతాబ్దంలో అంటరానితనాన్ని పాటించే హిందూ సమాజం ప్రపంచం దృష్టిలో తలవంపులకు గురైంది. అలాంటి స్థితిలో అంబేద్కర్ వచ్చి కూలంకషంగా హిందూ సమాజంలోని దోషాల్ని పరిశీలించారు. వాటిపై పోరాడారు.అంటరాని కులాలు,శూద్రులు సమాజంలో గణనీయంగా వున్నారు.వారి ఓట్లు లేనిదే ఏ పార్టీ గెలవదు గనుక కొత్త ఎత్తుగడలతో,తాత్కాలికంగా ఓటర్లను మభ్యపెట్టే వ్యూహాలు అనుసరిస్తున్నాయి. అందులో భాగంగా నేడు అంబేద్కర్ ను తెగ పొగిడేస్తున్నారు.అది విని అటు షెడ్యూల్ కులాలు,ఇటు శూద్రకులాలు సంతోషపడి ఓట్లు వేయాలనేది బిజెపి ఉద్దేశం.అంబేద్కర్ సిద్ధాంతీకరించిన వాటిని ఆమోదించి ఆచరిస్తామంటే అభ్యంతరం ఏమిటి అనే ప్రశ్న రావచ్చు.కానీ పొగుడుతూ, గోతులు తవ్వి అంబేద్కర్ ను పూర్తిగా చంపేయాలనే ఎత్తుగడ అయితే, జాగ్రత్త పడాలి. ఆ విషయం శ్రద్ధగా,లోతుగా పరిశీలించాలి. అంబేద్కర్ పేరిట, కొందరు బయలుదేరి ప్రభుత్వానికి విజ్ఞప్తులు చేస్తూ కమిటీలు వేయమనీ, విగ్రహాలు? ప్రతిష్ఠించమనీ, ఉత్సవాలు జరపమనీ కోరుతున్నారు. ఇలాంటి అంబేద్కర్ వాదులను సంతృప్తి పరచడానికి ప్రభుత్వాలు ఎప్పుడూ సిద్ధమే.అది కూడా అంబేద్కర్ వాదాన్ని ఉరితీయడానికి పన్నుగడే. ఈ విషయం గ్రహించడానికి అంబేద్కర్ వాదులకు కొంతకాలం పట్టొచ్చు ఈలోగా ప్రమాదం జరిగిపోతుంది. అంబేద్కర్‌కు ప్రస్తుతం దేశంలో కొత్త అభిమానులు ఏర్పడ్డారు.

బీజేపీ తమ ఎత్తుగడలో అంబేద్కర్‌ని కూడా చేర్చడం గమనార్హం.కానీ ఈ ఎత్తుగడ విఫలంగాక తప్పదు. అంబేద్కర్‌లో బీజేపీ ఆమోదించే అంశమేదీ కనిపించడం లేదు.కేవలం ఓట్ల కోసమే అంబేద్కర్‌ను శ్లాఘిస్తున్నా,అది మరీ కృత్రిమంగా కొట్టొచ్చినట్లు కనిపిస్తూనే వుంది.ఇటీవలే బిజెపి వారు అయోధ్యలో రామమందిరాన్నైని నిర్మించారు.రామరాజ్యం నిర్మిద్దాం అంటూ, అయోధ్య మందిర నిర్మాణానికై దేశవ్యాప్తంగా బీజేపీ కార్యకర్తలు రాళ్ళు మోసుకొని వెళ్ళారు కూడా.కానీ అంబేద్కర్‌ను పొగుడుతూ,ఆయన ఆశయాలను పాటిస్తామంటున్న బీజేపీ వారికి అసలు విషయం తెలియదనుకోలేం గదా! అందులో బాగా చదువుకున్న నాయకులు, అనుచరులు ఉన్నారు.వారిలో అందరూ కాకున్నా, కొందరైనా అంబేద్కర్ రచనలు చదివి వుంటారు. హిందూమతాన్ని గురించి, రాముడిని - రామాయణాన్ని గురించి అంబేద్కర్ రాసింది వారి దృష్టికి వచ్చే వుంటుంది.అంబేద్కర్ రచనలలో అముద్రితంగా రచనలు కొన్ని మహారాష్ట్ర ప్రభుత్వం ప్రచురించగా,అందులో రాముడి గురించిన విషయమై పెద్ద ఆందోళనే జరిగింది. బీజేపీ,శివసేన,హిందూ ఛాందసులు ఆ ఉద్యమంలో పాల్గొన్నారు. కనుక అంబేద్కర్‌లో బీజేపీవారు అంగీకరిస్తున్నదేమిటో, నిరాకరిస్తున్నదేమిటో జనానికి తెలియాలి.ఫలానా విషయం తృణీకరిస్తున్నామంటే,ఎందుకో కారణాలు కూడా బిజెపి చెప్పాలి.ఇదేమీ చేయకుండానే బీజేపీ హఠాత్తుగా అంబేద్కర్ వర్ధంతులు,జయంతులు జరుపుతూ ఊరేగింపులు చేస్తుంటే ప్రయోజనం ఉండదు.అంబేద్కర్ కేవలం ద్వేషంతో,పగతో హిందువులలో అగ్రవర్ణాల వారిని, ముఖ్యంగా బ్రాహ్మణ ఛాందసులను తిట్టలేదు. సుదీర్ఘంగా పరిశోధించి, ప్రమాణాలతో విషయ పరిశీలన చేసి చూపారు.పరస్పర విరుద్ధ విషయాలను ఎత్తి ప్రస్తావించారు.మనువు తన ధర్మశాస్త్రంలో పేర్కొన్న అమానుష, క్రూర, ఘోర నియమాలు, నిషిద్ధాలు, అక్రమశిక్షలు, నిచ్చెనమెట్ల సమాజాన్ని బిగించిన తీరు చూపారు. అంటరానితనాన్ని శాస్త్రోక్తంగా సమర్థిస్తున్న ధర్మాలను అంబేద్కర్ చూపారు.ఇవేవీ తెలియనట్లు బీజేపీ నటిస్తోందా? లేక అవన్నీ మరచిపోదాం అంటోందా?

అంబేద్కర్ ఆశయాలు అమలు జరగాలంటే,కొన్ని శాస్త్రాల్ని, గీతను,వేదాలను, రామాయణ, మహాభారతంలోని అంశాలను, ధర్మశాస్త్రాల్ని పక్కన బెట్టాలి. పాఠ్య గ్రంథాలలో యీ అంశాలు రాకుండా చూడాలి.అంటరానితనాన్ని పాటించే ఆశ్రమాధి పతుల్ని ఖండించాలి.ఇవి చేయడానికి బీజేపీ సిద్ధపడితే మనం సంతోషించాలి, ఆహ్వానించాలి.అంతేగానీ కేవలం అంబేద్కర్‌ను పొగిడితే అది ఓట్ల వ్యూహంగానే భావించాలి.హిందూమతం ప్రజాస్వామిక విలువలకు చోటు ఇప్పుడు లేదని అంబేద్కర్ ఫిలాసఫి ఆఫ్ హిందూయిజంలో స్పష్టం చేశాడు. సాంఘిక న్యాయానికి తోడ్పడని హిందూమతాన్ని అమానుషమైనదిగా సహజంగానే అంబేద్కర్ నిర్ధారిం చాడు. బీజేపీ వారు అంబేద్కర్ తత్వాన్ని, వాదనల్ని ఏ మేరకు అంగీకరిస్తున్నారో,ఎక్కడ ఎందుకు నిరాకరిస్తున్నారో తెలపాలి. అంటరానితనం పోవాలని చిలుకపలుకులు ఉచ్ఛరిస్తే సరిపోదు.అంబేద్కర్ ను వాడుకుని ఓట్లు తెచ్చుకుందామనే బీజేపీ ఆలోచనల్ని దేశ ప్రజలు పసిగట్టి తిప్పికొట్టకపోతే నష్టపోయేది ప్రజలే. ■



రాజ్యాంగ రక్షణే నేటి తక్షణ కర్తవ్యం



జి. కిషోర్ కుమార్
9440905501

స్వతంత్ర భారత రాజ్యాంగాన్ని రూపొందించడంలో ప్రధాన పాత్రను నిర్వహించడమే కాక, మనదేశంలో అస్పృశ్యతా నివారణకు, కుల నిర్మూలన, ఛాందస భావాలకు, మూఢవిశ్వాసాలకు వ్యతిరేకంగా తన జీవితాంతం కృషిచేసిన మహావ్యక్తి డా॥ బి.ఆర్. అంబేద్కర్ 133వ జయంతిని దేశం జరుపుకుంటోంది.

కఠోరమైన పరిశ్రమ, నిరంతరమైన పఠనా వ్యాసంగం, అచంచలమైన దీక్ష ఆయనను ప్రపంచంలో ప్రథమశ్రేణిలో నిలబెట్టినాయి. అంబేద్కర్ పుస్తకాలకే ఎక్కువ ఖర్చుపెట్టేవారు. ఆయన లండన్‌లో ఒక్క నిమిషము కూడా వృధాకాకుండా చదివేవారు. బ్రిటీష్ మ్యూజియంలోని గ్రంథాలే కాక ఇండియా ఆఫీసు గ్రంథాలయం, నగర గ్రంథాలయంలో ఎక్కువసేపు గడిపేవారు.

న్యాయశాస్త్రం ఒక్కటే కాకుండా అర్థశాస్త్రంలో యమ్.యస్.సి. డాక్టరేట్ పట్టాకోసం విశేష కృషిని సల్పి రెండేళ్ళ వ్యవధిలో మూడు పట్టాలు సాధించారు. 1921లో లండన్ విశ్వవిద్యాలయానికి 'ప్రొవిన్షియల్ డీసెంట్రలైజేషన్ ఆఫ్ ఇంపీరియల్ ఫైనాన్స్ ఇన్ బ్రిటీష్ ఇండియా' అనే పరిశోధనా పత్రాన్ని సమర్పించి యమ్.యస్.సి. పట్టా పొందారు. 'ప్రోబ్లమ్ ఆఫ్ ది రూపీ' అనే వ్యాసం సమర్పించి బి.యస్.సి. పట్టా పొందారు. అంబేద్కర్ బారిష్టర్ వృత్తిలో ఉన్నప్పుడు ఒక సందర్భంలో బొంబాయి గాంచ్ కోర్టులో ఒక కేసు విషయమై ఏడుగంటలు ఏకధాటిగా ఇంగ్లాండ్, భారతదేశ న్యాయస్థానాల తీర్పులను ఉదహరిస్తూ వాదించారు. 'నేషనల్ డివిడెండ్ ఆఫ్ ఇండియా - ఎ హిస్టారికల్ అండ్ అనలిటికల్ స్టడీ' అనే దానిపై ఆయన రాసిన పరిశోధన వ్యాసానికి కొలంబియా విశ్వవిద్యాలయంవారు డాక్టరేట్ ఇచ్చారు.

డాక్టర్ అంబేద్కర్ తన చిన్నతనంలోనూ, స్కూల్‌లో చదువుకునే రోజుల్లోనూ అనేక అవమానాలు స్వయంగా అనుభవించారు. ఆ అనుభవాలు ఆయనలో వ్యవస్థ పట్ల ద్వేషాన్ని పెంచాయి. విద్యాభ్యాసం చేసి అమెరికా నుండి తిరిగి వచ్చినప్పటినుండి ఆయన అణగారిన వర్గ ప్రజలలో చైతన్యాన్ని పెంపొందించి, వారిలో బానిస ప్రవృత్తిని నిర్మూలించేందుకు, మానవ హక్కులు, సమానత్వం కోసం వారు పాటుపడేటట్లు నిర్విరామంగా కృషిచేశారు. బహిరంగ చెరువుల్లో నీరుతాగే హక్కుకోసం మహద్‌లో 1927లోనూ, 1930లో నాసిక్ దేవాలయ ప్రవేశం కోసం పోరాడేందుకు అస్పృశ్యులనబడే వారిని సమీకరించి పోరాటాలు నిర్వహించారు.

ప్రభుత్వం ఎలా ఉండాలి అనే అంశంపై 1930 నవంబర్‌లో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడుతూ 'నేడున్న ఆర్థిక, సాంఘీక అసమానతలను తొలగించేందుకు భయపడని ప్రభుత్వం మనకుండాలి. ఆ పాత్రను బ్రిటీష్ ప్రభుత్వం ఏమాత్రం పోషించజాలదు. ప్రజలచే, ప్రజలకోసం ఎన్నుకోబడే ప్రజా ప్రభుత్వమే దాన్ని నిర్వహించడం సాధ్యమవుతుంది' అని స్పష్టం చేశారు. మొత్తం రాజకీయ పరిష్కారంలో భాగంగా దళిత వర్గాల సమస్య కూడా పరిష్కరించబడాలని, వారికి స్థానం ఉండేలా రాజకీయ యంత్రాంగం మారాలని ఆయన చెప్పారు.

1937 సెప్టెంబర్‌లో మసూర్‌లో జరిగిన దళిత మహాసభలో అధ్యక్షోపన్యాసమిస్తూ 'సాంఘీక, ఆర్థిక సమానత్వం' అనే లక్ష్యాల ద్వారా మాత్రమే సామాన్య మానవునికి తన అభిమతానుసారం స్వేచ్ఛగా పురోగమించడానికి అవకాశాలు ఏర్పడగలవని, ఉత్పత్తి సాధనాలు కొద్దిమంది చేతుల్లోనే ఉండి దోపిడీ చేయడానికి వీలున్నంతవరకు సామాన్య మానవుడు అభివృద్ధి చెందడానికి ఏమాత్రం అవకాశం ఉండదని డా॥ అంబేద్కర్ అన్నారు. 1938లో కొంకణ్‌లో భూస్వామ్య వ్యవస్థ రద్దుకోసం జరిగిన రైతాంగ ప్రదర్శలో పాల్గొన్నారు.

ప్రపంచ చరిత్ర అంతా వర్గ సమాజ చరిత్రే. ఇందుకు ఇండియా మినహాయింపుకాదు. వర్గంలోనే కులం ఇమిడివుందని ఆయన మనదేశంలోని వర్గ వ్యవస్థ గురించి వివరించారు. 'రాష్ట్రాలు - మైనారిటీలు' అన్న అంశం మీద రాజ్యాంగం నిర్మాణ సభకు షెడ్యూల్డు కులాల ఫెడరేషన్ తరుపున సమర్పించిన డాక్యుమెంట్‌లో డా॥ అంబేద్కర్ ప్రణాళికాబద్ధ ఆర్థిక విధానాన్ని కోరుకున్నారు. మౌలికమైన కీలక పరిశ్రమలు, ఇన్సూరెన్స్ ప్రభుత్వ ఆధీనంలో ఉండాలని, సాగుకు అనుకూలమైన భూములకు పరిహారం చెల్లించి, ప్రభుత్వం స్వాధీనం చేసుకుని, పేదరైతులకు, భూమిలేని పేద వ్యవసాయ కార్మికులకు పంచాలన్నారు. సమిష్టి వ్యవసాయ క్షేత్రాలను నెలకొల్పాలని, మైనారిటీలకు తగు రక్షణ కల్పించాలని కోరారు.

> **హిందూ కోడ్ బిల్లు ద్వారా స్త్రీలకు ఆస్తి హక్కు కల్పించేందుకు ఆయన చేసిన కృషికి నెహ్రూ ప్రభుత్వం ఆటంకాలు కల్పించడంతో రాజీనామా చేశారు. హిందూ మతంలోని వర్ణ వ్యవస్థ అసమానతలతో, వివక్షలతో కూడి ఉన్నదని, బౌద్ధమతం సమాజాన్ని మానవత్వంతో పునర్‌నిర్మించగలదని, బుద్ధుడు చెప్పిన దు:ఖం అన్నదానిని నిరుపేదరికంతోనూ, దోపిడీతో సమాన అర్థంగా భావించారు. ప్రయివేటు ఆస్తులను రద్దుచేయడం ద్వారా దీనిని నివారించవచ్చని ఆయన భావించారు. అందుకే లక్షలాది మంది తన అనుచరులతో బౌద్ధమతం స్వీకరించారు.**

గొప్ప మేధావి, న్యాయశాస్త్రంలో నిష్ణాతుడైన డా॥ అంబేద్కర్‌ను స్వాతంత్ర్య భారతదేశంలో కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు చేసిన కేంద్ర ప్రభుత్వంలో మంత్రిగా తీసుకున్నారు. హిందూ కోడ్ బిల్లు ద్వారా స్త్రీలకు ఆస్తి హక్కు కల్పించేందుకు ఆయన చేసిన కృషికి నెహ్రూ ప్రభుత్వం ఆటంకాలు కల్పించడంతో రాజీనామా చేశారు. హిందూ మతంలోని వర్ణ వ్యవస్థ అసమానతలతో, వివక్షలతో కూడి ఉన్నదని, బౌద్ధమతం సమాజాన్ని మానవత్వంతో పునర్‌నిర్మించగలదని, బుద్ధుడు చెప్పిన దు:ఖం అన్నదానిని నిరుపేదరికంతోనూ, దోపిడీతో సమాన అర్థంగా భావించారు. ప్రయివేటు ఆస్తులను రద్దుచేయడం ద్వారా దీనిని నివారించవచ్చని ఆయన భావించారు. అందుకే లక్షలాది మంది తన అనుచరులతో బౌద్ధమతం స్వీకరించారు.

మనం స్వాతంత్ర్యం సాధించుకుని 76 సంవత్సరాలు అయినప్పటికీ, నాడు డా॥ అంబేద్కర్ ఏ వివక్షతకు వ్యతిరేకంగా జీవితాంతం పోరాడారో ఆ వివక్షత నేటికీ కొనసాగుతూనే వుంది. జనాభాలో 70 శాతంకి పైగా ఉన్న దళితులు, గిరిజనులు, వెనుకబడిన తరగతుల వారు అనాగరికమైన కుల వివక్షతకు గురవుతూనే ఉన్నారు. అణచివేత, అత్యాచారాలు నిరంతరం సాగుతూనేవున్నాయి. వీరిలో అత్యధికులు వ్యవసాయ కార్మికులు, పేద, సన్నకారు రైతులు, చేతివృత్తుల వారుగా ఉండి ఆర్థిక దోపిడీకి కూడా గురవుతున్నారు. కులపరమైన దోపిడీ వీరి బతుకులను మరింత దుర్భరం చేస్తున్నాయి. ఈ వివక్షతకు వ్యతిరేకంగా, సమానత్వం కోసం అనేక ఉద్యమాలు సాగుతున్నాయి. వాటిలో భాగస్వాములం కావడం డా॥ అంబేద్కర్ ఆశయసాధన కృషిలో భాగం కాగలదు. డా॥ బిఆర్ అంబేద్కర్ బోధించినట్లు సామాజిక న్యాయానికి భంగం కలిగిస్తున్న, ప్రజల జీవన ప్రమాణాలను దిగజారుస్తున్న విధానాలను అధ్యయనం చేద్దాం. వీటికి వ్యతిరేకంగా ప్రజానీకాన్ని సమీకరిద్దాం. ఉద్యమాలు నిర్వహిద్దాం. అదే ఆయనకు మనమర్పించే నిజమైన నివాళి. ■

తెలంగాణ రాష్ట్ర ఉనికి

1. విస్తీర్ణం

- తెలంగాణ రాష్ట్ర భౌగోళిక విస్తీర్ణం 1,12,077 చ.కి.మీ. ఇది భారతదేశ భౌగోళిక విస్తీర్ణంలో తెలంగాణ శాతం 3.41% అనగా దేశ భౌగోళిక విస్తీర్ణంలో తెలంగాణ రాష్ట్రం 12వ స్థానంలో ఉంది.
- తెలంగాణ మొత్తం జిల్లాల సంఖ్య 31(పూర్వం 10 జిల్లాలతో వుండేది) దేశంలో జిల్లాల సంఖ్యలో తెలంగాణ 9వ స్థానం

తెలంగాణలో విస్తీర్ణం రీత్యా అతిపెద్ద జిల్లాలు:

1. భద్రాద్రి కొత్తగూడెం (7,483 చ.కి.మీ.)
2. నల్గొండ (7,122 5.5.2.చ.కి.మీ)
3. నాగర్ కర్నూల్ (6,924 చ.కి.మీ)
4. జయశంకర్ భూపాలపల్లి (6,175 చ.కి.మీ)
5. మహబూబ్‌నగర్ (5,285 చ.కి.మీ.)

తెలంగాణలో విస్తీర్ణం రీత్యా అతిచిన్న జిల్లాలు:

1. హైదరాబాద్(217 చ.కి.మీ.)
2. మేడ్చల్ మల్కాజ్‌గిరి (1,084 చ.కి.మీ)
3. వరంగల్ అర్బన్ (1,309 చ.కి.మీ)
4. రాజన్న సిరిసిల్ల (2,019 చ.కి.మీ)
5. కరీంనగర్ (2,128 5.5.2.చ.కి.మీ)

రాష్ట్రంలో సగటున జిల్లాల విస్తీర్ణం 3,615 చ.కి.మీ. తెలంగాణలో అతిపెద్ద పట్టణం హైదరాబాద్.

2. సరిహద్దులు

- తెలంగాణ రాష్ట్రానికి ఉత్తరం వాయువ్య దిశలో మహారాష్ట్ర, ఈశాన్యదిశలో చత్తీస్‌ఘడ్ రాష్ట్రం, పడమర దిశలో మహారాష్ట్ర, కర్నాటక రాష్ట్రాలు, దక్షిణం మరియు తూర్పు దిశలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విస్తరించి వుంది.
- రాష్ట్రంలోని 31 జిల్లాల్లో 17 జిల్లాలు ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, కర్నాటక, చత్తీస్‌ఘడ్ సరిహద్దులతో విస్తరించి వున్నాయి.
- ఆంధ్రప్రదేశ్ సరిహద్దు గల జిల్లాలు 7:- అవి:

1. ఖమ్మం 2. నల్గొండ
3. జోగులాంబ గద్వాల 4. వనపర్తి
5. సూర్యాపేట 6. నాగర్ కర్నూల్
7. భద్రాద్రి కొత్తగూడెం

చత్తీస్ ఘడ్ సరిహద్దు గల 2 జిల్లాలు :- అవి:

1. భద్రాద్రి కొత్తగూడెం 2. జయశంకర్ భూపాలపల్లి

మహారాష్ట్రతో సరిహద్దుగల జిల్లాలు 7:- అవి:

1. జయశంకర్ - భూపాలపల్లి
2. కోమరం భీం ఆసిఫాబాద్
3. కొమరం భీం ఆసిఫాబాద్
4. కామారెడ్డి
5. నిర్మల్ 6. మంచిర్యాల
7. ఆదిలాబాద్



కర్నాటక సరిహద్దు గల జిల్లాలు 5:- అవి:

1. సంగారెడ్డి 2. కామారెడ్డి
3. వికారాబాద్ 4. మహబూబ్‌గర్
5. జోగులాంబ - గద్వాల

అధిక జిల్లాలతో సరిహద్దు గల రాష్ట్రం

1. ఆంధ్రప్రదేశ్(7) 2. మహారాష్ట్ర (7)

ఏ రాష్ట్రంతో సరిహద్దులు లేని జిల్లాలు 14:- అవి:

1. జగిత్యాల 2. వరంగల్ అర్బన్
3. సిద్ధిపేట 4. మేడ్చల్ మల్కాజిగిరి
5. పెద్దపల్లి 6. వరంగల్ రూరల్
7. యాదాద్రిభువనగిరి 8. హైదరాబాద్
9. కరీంనగర్ 10. జనగామ
11. మెదక్ 12. రంగారెడ్డి
13. రాజన్న సిరిసిల్ల 14. మహబూబాబాద్

తక్కువ జిల్లాలతో సరిహద్దు గల రాష్ట్రం - చత్తీస్‌ఘడ్ (2)
(జయశంకర్ భూపాలపల్లి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలు)

తెలంగాణలో అధిక జిల్లాలతో సరిహద్దును పంచుకొనే జిల్లాలు:-

1. సిద్ధిపేట (8) 2. రంగారెడ్డి (8)

రాష్ట్రంలో తక్కువ జిల్లాలతో సరిహద్దులను పంచుకొనే జిల్లాలు :-

1. ఆదిలాబాద్ (2)
2. హైదరాబాద్(2)
3. జోగులాంబ గద్వాల్ (2)

రెండు రాష్ట్రాలతో సరిహద్దు పంచుకునే జిల్లాలు -4 అవి:

1) కామారెడ్డి (కర్నాటక, మహరాష్ట్ర)
2) జోగులాంబ గద్వాల (కర్ణాటక, ఆంధ్రప్రదేశ్)
3) జయశంకర్ భూపాలపల్లి (చత్తీస్‌ఘడ్, మహారాష్ట్ర)
4) భద్రాద్రి కొత్తగూడెం (ఆంధ్రప్రదేశ్, చత్తీస్‌ఘడ్)

తెలంగాణ భూ పరివేష్ఠిత రాష్ట్రం(లాండ్ లాకుడ్ స్టేట్) (భారతదేశంలో గల మొత్తం భూపరివేష్ఠిత రాష్ట్రాలు 5 అవి:- హర్యానా, చత్తీస్‌ఘడ్, జార్ఖండ్, మధ్యప్రదేశ్, తెలంగాణ)

3. అక్షరాస్యత

- తెలంగాణ రాష్ట్ర అక్షరాస్యతరేటు - 66.54%
- తెలంగాణ రాష్ట్ర స్త్రీ అక్షరాస్యత రేటు - 57.99%
- తెలంగాణ రాష్ట్ర పురుష అక్షరాస్యత రేటు 75.04%
- అక్షరాస్యత అత్యధికంగా గల జిల్లాలు

1. హైదరాబాద్ (83.25%)
2. మేడ్చల్ మల్కాజ్‌గిరి (82.49%)
3. వరంగల్ అర్బన్ (76.2%)
4. రంగారెడ్డి (72.0%)

అక్షరాస్యత తక్కువ గల జిల్లాలు:-

1. జోగులాంబ గద్వాల (49.87%)
2. నాగర్ కర్నూల్ (54.4%)
3. వనపర్తి (55.7%)
4. మెదక్ (56.1%)
5. కామారెడ్డి (56.5%)

రాష్ట్రంలో అత్యధిక అక్షరాస్యత గల మండలాలు:-

1. మల్కాజ్‌గిరి (మేడ్చల్ మల్కాజ్‌గిరి) (88.26%)
2. బాచుపల్లి (మేడ్చల్ మల్కాజిగిరి) (88.18%)
3. అల్వాల్ (మేడ్చల్ మల్కాజిగిరి) (86.11%)
4. వార్డు నెం.100 (హైదరాబాద్) (86.10%)

రాష్ట్రంలో అత్యల్ప అక్షరాస్యత గల మండలాలు:-

1. కలూరు తిమ్మనదొడ్డి (జోగులాంబ గద్వాల) 33.77%)
2. గట్టు (జోగులాంబ గద్వాల) (37.59%)
3. పల్మెల (జయశంకర్ భూపాలపల్లి (37.81%)
4. ధరూర్ (జోగులాంబ గద్వాల) (41.09%)

అడవులు (2017-18 సర్వే ప్రకారం):

తెలంగాణలో మొత్తం అటవీ విస్తీర్ణం -
27,291.99 2.5.2. (24.04%)

తెలంగాణలో అత్యధిక అటవీ విస్తీర్ణం గల జిల్లా :-

1. జయశంకర్ భూపాలపల్లి (4,505.05 చ.కి.మీ.)
2. భద్రాద్రి-కోత్తగూడెం (4,286.98 చ.కి.మీ)

తెలంగాణలో అటవీ విస్తీర్ణం అతి తక్కువగా గల జిల్లా :-

1. హైదరాబాద్ (1.43 చ.కి.మీ)
2. కరీంనగర్ (3.47 చ.కి.మీ)

తెలంగాణలో అటవీ విస్తీర్ణశాతం అధికంగా గల జిల్లా:

1. జయశంకర్ భూపాలపల్లి (72.96%)
2. భద్రాద్రి- కొత్తగూడెం (57.29%)

తెలంగాణలో అటవీ విస్తీర్ణశాతం తక్కువ గల జిల్లా:-

1. కరీంనగర్ (0.16%)
2. జోగులాంబ గద్వాల (0.23%)

4. జనాభా- 2011 లెక్కల ప్రకారం

- తెలంగాణ రాష్ట్ర జనాభా - 3,50,03,674 (పురుషులు 1.76కోట్లు), (స్త్రీలు 1.73 కోట్లు)
- గ్రామీణ జనాభా - 2,13,95,009(61.12%)
- పట్టణ జనాభా 1,36,08,665(38.88%)
- భారతదేశ జనాభాలో రాష్ట్ర జనాభా శాతం 2.89%
- భారతదేశ జనాభాలో తెలంగాణ రాష్ట్రం -12వ స్థానం
- తెలంగాణ జనాభా వృద్ధి రెటు (2001-11) - 13.58%
- 2001-11 మధ్య పట్టణ జనాభా పెరుగుదల 38.12%
- తెలంగాణ రాష్ట్ర జనసాంద్రత - 312

తెలంగాణలో అత్యధిక జనాభా గల జిల్లాలు:-

1. హైదరాబాద్ (39,43,323)
2. మేడ్చల్ మల్కాజ్‌గిరి (24,66,098)
3. రంగారెడ్డి (24,26,265)
4. నల్గొండ (16,18,416)
5. నిజామాబాద్ (15,71,022)

తెలంగాణలో అతి తక్కువ జనాభా గల జిల్లాలు :-

1. కుమ్రం భీం ఆసిఫాబాద్(5,15,812)
2. రాజన్న సిరిసిల్ల (5,52,037)
3. జనగాం (5,66,376)
4. వనపర్తి (5.78లక్షలు)
5. జోగులాంబ గద్వాల్ (6,09,990)
6. నిర్మల్ (7,09,418)

- **తెలంగాణలో పిల్లల జనాభా (0-6 ఏండ్లు) :-** 38,99,166
- **తెలంగాణలో పిల్లల జనాభా ఎక్కువ గల జిల్లాలు:**

1. హైదరాబాద్ (4,69,126)
2. రంగారెడ్డి (3,00,511)
3. మేడ్చల్ మల్కాజ్‌గిరి (2,85,044)
4. మహబూబ్‌నగర్ (1,96,382)
5. సంగారెడ్డి (1,94,974)

తెలంగాణలో పిల్లల జనాభా తక్కువ గల జిల్లాలు:

1. రాజన్న సిరిసిల్ల (48,751)
2. జనగామ (55,056)
3. కొమ్రం భీం ఆసిఫాబాద్ (66,206)
4. పెద్దపల్లి (66,812)
5. వరంగల్ రూరల్ (67,134)

రాష్ట్రంలో జనసాంద్రత ఎక్కువ గల జిల్లాలు :-

1. హైదరాబాద్ (18,172)
2. మేడ్చల్ మల్కాజ్‌గిరి (2,069)
3. వరంగల్ అర్బన్ (826)

రాష్ట్రంలో జనసాంద్రత తక్కువ గల జిల్లాలు :-

1. కొమ్రం భీం అసిఫాబాద్ (106)
2. జయశంకర్ భూపాలపల్లి(115)
3. నాగర్ కర్నూల్ (124)

తెలంగాణ రాష్ట్ర లింగ నిష్పత్తి - 988

- గ్రామీణ ప్రాంతాలలో లింగ నిష్పత్తి 999
- పట్టణ ప్రాంతాలలో లింగ నిష్పత్తి 970
- ఎస్.సి. లలో లింగ నిష్పత్తి - 1008
- ఎస్.టి. లలో లింగ నిష్పత్తి - 977
- తెలంగాణ రాష్ట్ర పిల్లల లింగ నిష్పత్తి 932
- ఎస్.సి. లలో బాలబాలికల లింగ నిష్పత్తి 954
- ఎస్.టి. లలో బాలబాలికల లింగ నిష్పత్తి- 906

తెలంగాణ రాష్ట్ర లింగ నిష్పత్తి ఎక్కువ గల జిల్లాలు:-

1. నిర్మల్ (1046) 2. హైదరాబాద్ (1044)
3. జగిత్యాల (1036) 4. కామారెడ్డి (1033)
5. మంచిర్యాల (1027)

రాష్ట్రంలో లింగ నిష్పత్తి తక్కువ గల జిల్లాలు :-

1. రంగారెడ్డి (950) 2. హైదరాబాద్(954)
3. మేడ్చల్ మల్కాజ్‌గిరి (957) 4. వనపర్తి (960)
5. సంగారెడ్డి (965)

తెలంగాణలో పిల్లల లింగ నిష్పత్తి ఎక్కువ గల జిల్లాలు:

1. భద్రాద్రి కొత్తగూడెం (964)
2. సంగారెడ్డి (955)
3. నిజామాబాద్ (953)
4. సిద్ధిపేట (952)
5. జగిత్యాల (948)

తెలంగాణలో పిల్లల లింగ నిష్పత్తి తక్కువ గల జిల్లాలు:

1. వరంగల్ అర్బన్ (903)
2. మహబూబాబాద్ (903)
3. వనపర్తి (903)
4. నాగర్ కర్నూల్ (909)
5. మంచిర్యాల (911)

తెలంగాణ రాష్ట్ర ఎస్సి జనాభా - 54,08,880

- తెలంగాణ రాష్ట్ర ఎస్సి జనాభా శాతం - 15.44%
- తెలంగాణ రాష్ట్ర ఎస్సి జనాభా ఎక్కువ గల జిల్లాలు:-

1. రంగారెడ్డి (3,37,023)
2. నల్గొండ (2,92,951)
3. ఖమ్మం (2,79,319)
4. సంగారెడ్డి (2,76,971)
5. హైదరాబాద్ (2,47,927)

తెలంగాణ రాష్ట్ర ఎస్ సి జనాభా తక్కువ గల జిల్లాలు:-

1. కుమ్రం భీం ఆసిఫాబాద్ (81,596)
2. వనపర్తి (93,182)
3. ఆదిలాబాద్ (99,422)
4. రాజన్న సిరిసిల్ల (1,02,110)
5. మహబూబాబాద్ (1,04,508) ■